అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము,
5 వ గ్రంథము.

చెలికాని లచ్చారావు,
సంపాదకుఁడు.

రంగనాథ రామాయణము.

(ఉత్తరకాండము.)

ఇది

మీసరగండ కాచభూపతి, విఠ్ఠలరాజు

అను సోదరకవులచే

రచియింపఁబడినది

చిత్రాడ,
శ్రీరామవిలాస ముద్రాక్షరశాల,
1920.

వెల రు 1—0—0.

HYDERABAD

పీఠిక.

రంగనాథరామాయణము.

ఉత్తరకాండము.

ఇయ్యది కాచవిభుఁడు, విఠ్ఠలరాజు ననునిరువు రన్నదమ్ములు తండ్రి (కోన బుద్ధరాజు. ఈతఁడే పూర్వకాండమును రచించెను.) యాజ్ఞచే రచించిరి. ఇదితప్ప వేఱొకగ్రంథము చేసినట్లుఁ గానరాదు. వీరుక్షత్రియు లనఁబడుచున్నారు. కృష్ణాతీరవాసులు. దీనిని 12 వ శతాబ్దాంతంబున రచించినట్లు కానఁబడుచున్నది. అనగా యిప్పటికి 700 సం॥లు కావచ్చుచున్నవి. ఇయ్యది భాస్కరరామాయణంబునకుఁబూర్వమా, పరమా, సమకాలికమా యని విమర్శనీయంబు భాస్కర, రంగనాథరామాయణ విరచిత కవులిరువురు రాజునొద్దకు తమగ్రంథంబుల తీసుకొనివెళ్ళ రాజు రంగనాథరామాయణంబును గుడిచేతితోను, భాస్కరరామాయణంబును యెడమచేతితోను నందుకొనినట్లును యందుపై భాస్కరుఁడు కినిసి నీకిచ్చుటకంటె గుఱ్ఱపువానికిచ్చుట మంచిదని వెళ్ళిపోయినట్లొక గాథకలదు. ఇందునుబట్టి నివి సమకాలికునివిగాఁ గన్పట్టుచున్నవి. ఈగాథవిశ్వాసనీయము కాదని పలువురయభిప్రాయము.

ఇఁకఁబూర్వమా పరమాయని ఆలోచింతము. పూర్వకాండము పూర్వమేయని శైలినిబట్టియుఁ, గవిత్వసరణినిబట్టియు, యిదివరకు నెవ్వరైనను జేసినట్లును ప్రస్తావించకుండుటనుబట్టియు, సంస్కృతకవులనే స్తుతించుటనుబట్టియు, దేవునిపేరున రచించుటనుబట్టియు, ప్రాచీనకవిత్వ లక్షణాదిక్రమమునఁ బోవుటఁబట్టియు పద్యకవిత్వంబునకుముందే ద్విపద కవిత్వముండుట మొదలగు కారణంబులఁబట్టి యిదిప్రాచీన ప్రథమరామాయణంబని దేలుచున్నది. ఉత్తరరామాయణముకూడ కవనధోరణిఁబట్టిపూర్వకాండము రచించినవారే అయియుండవచ్చునని కం॥ వీరేశలింగంపంతులు వారంటివారుకూడ యభిప్రాయపడుచున్నారు. అదిసరియైనదికాదని మానమ్మకము. ఏలయన సాధారణముగాఁ దాళపత్రగ్రంథాదులందు నక్కడక్కడ పోయిన భాగములందు నాపూర్వగ్రంథశైలితో గలియుపదములఁబూరించ యత్నించుచుండుటయు, ఒకకవీశ్వరునిశైలి నలవడఁజేసికొనుటకుఁ గుతూహలమున్నప్పుడు అదిపట్టువ

మాటకు నాతని గ్రంథములు చదివియు, శైలికుదుర్చుకొనఁ బ్రయత్నించుటయు చూచుచునేయున్నారము. అదిగాక యీతఁడు ఘనపండితుఁడు. లాక్షణికులుఁగూడ నాతనిని లాక్షణికకవిగా నంగీకరించియున్నారు. మఱియు వీరల తండ్రి పూర్వకాండమును, తాము ఉత్తరకాండమును ఉభయంబులు ద్విపదకావ్యంబులే రచించుటయు పూర్వకాండకవనంబుతో నభేదముగా కలిసిపోయి యేకగ్రంథముగా వచ్చునట్లు ప్రయత్నించి వ్రాయకూడదా. వీరు మంచివిద్వాంసులని చెప్పఁబడుచున్నవారలుగదా. కవనధోరణి పోలియున్నంత మాత్రన నాతఁడే దీనిరచియించెనని యూహింపవలనుపడదు. తండ్రియాజ్ఞచే రచించినదియు, శైలిసరణిఁబట్టియు నిదియుఁగూడ నాతనికాలము నాటిదియే యని స్థిరపడుచున్నవి. కాననిదికూడ భాస్కరరామాయణాదులకు ముందైయుండవచ్చును. ఆంధ్రదేశంబున నింకేరామాయణంబునకు దీనికి వచ్చినంతవ్యాప్తి వచ్చియుండమియే దీనిప్రాశస్త్య ప్రాచీనత్వాదులు వెల్లడియగుచున్నవి. ఇయ్యది సలక్షణంబై, సరసకవితానిపుణతకలిగి, పదలాలిత్యంబుకలదై, సమంచితధారాప్రవాహమై, సహజశైలిని వ్రాయఁబడి పండితపామర జనానురంజకమై భక్తిరసమున నొప్పుచున్నది. వాఙ్మయాభివృద్ధికెంతయుఁ దోడ్పాటగుచున్నది. పండితవరుఁడగు బుద్ధరాజే వీరలగుఱించి “బహుపురాణజ్ఞులు బహుకళాన్వితులు, బహుకార్యకోవిదుల్ ... నాకులదీపకుల్ నాకూర్మిసుతులు” అని స్తోత్రించుటయె వీరలపాండిత్య ప్రకర్షణరసజ్ఞత్వాదులు వెల్లడియగుచున్నవి. గుణగ్రహణ పారీణులగు చదువరులిందలి రసమునుగ్రహించి కృతార్థులయ్యెదరుగాక.

ఇందుఁ గొంతభాగము లేటుపోలవరంజమీందారుగారి సరస్వతిపత్రికలోఁ బ్రచురితమైనది. ఇదియును మిగిలిన తాళపత్రగ్రంథంబును “ఆంధ్రపరిశోధకమహామండలి”కి స్వార్థత్యాగబుద్ధితో నొసంగిన శతావధానులు దివాకర్ల తిరుపతిశాస్త్రిగారికి నాకృతజ్ఞతావందనంబు లర్పించుచున్నాఁడ.

ఇట్లు,

చిత్రాడ,
9—7—21.

చెలికాని లచ్చారావు,
సంపాదకుఁడు, అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము.

శ్రీరస్తు.

రంగనాథరామాయణము.

ఉత్తరకాండము.

(ద్విపదకావ్యము)

శ్రీనాథచరణరాజీవసేవకుఁడు, భానుకోటిప్రభాభాసమానుండు
ఘనచరిత్రుఁడు శత్రుమత్తమాతంగ, ఘనఘటాపాటనకంఠీరవుండు
కోనవంశార్ణవకువలయప్రియుఁడు, నానొప్పుకోనగన్నక్షితీంద్రునకు
ననుకూలయై యున్న యన్నమాంబికకుఁ, దనయుండు సాహిత్యతత్త్వకోవిదుఁడు
దానప్రసిద్ధుండు ధర్మశీలుండు, భూనుతాచారుండు బుద్ధభూవిభుఁడు.
అఖిలపురాణేతిహాససమ్మతము, నిఖిలలక్షణగుణాన్వితము నగుచుఁ
దెలుఁగున నొప్పఁగా ద్విపదరూపమున, నలిఁ బూర్వరామాయణము మున్నుఁ జెప్పి
సకలేశుఁడగు రామచంద్రువర్తనము, సకలంబు రచియించి సకలపుణ్యముల
సకలలోకులుఁ దన్ను సన్నుతిసేయ, నకలంకమహిమల నందెదఁగాక
యనినిశ్చయముచేసి యంతరంగమునఁ, దన యిష్టదేవతాధ్యానంబు సేయ
గరుడాధిరూఢుఁడై కరపంకజముల, నరుదుగా శంఖశార్ఙ్గాదులు మెఱయ
నురమున శ్రీదేవి ముద్దియై పరఁగి, చిరలీలఁ గౌస్తుభశ్రీ చెన్నుమిగుల
భువనకారకునకుఁ బుట్టినిల్లైన, నవవికసితనాభినళినంబు మెఱయ
సరిదివారాత్రులు సంగడిఁ బొలయఁ, గరమొప్పరవిశశుల్ కన్నులై వెలుఁగ
ననిమిషుల్ గొలువఁగ నచ్చరలాడ, సనకాదియోగీంద్రసన్నుతుల్ చెలఁగఁ
పీతాంబరం బొప్పఁ బృథులనీలాద్రి, భాతి మేనప్పురంగఁ బంకజోదరుఁడు
భానుకోటిప్రభాభాసితుండగుచు, మానసంబునఁ దోఁచి మహితవాక్యముల
నీవు నాకెంతయు నెరయ భక్తుఁడవు, నీవు పుణ్యుండవు నీవు మాన్యుఁడవు
గావున నీభక్తిఁ గైకొంటి మేము, నీవింక మముఁగూడి నెమ్మి నెత్తెమ్ము
నీవాంఛితార్థంబు నిర్వహింపంగ, నీవరనందనుల్ నిపుణమానసులు

వారినియోగింప వారునీకోర్కెఁ, గారవంబునఁజేయఁగలవారుమీఁద
ననిపల్కె విచ్చేసె నాదేవునాజ్ఞ, మనమునధరియించి మముఁబిల్వఁబంచి
యాతతప్రీతితో నా తెలుంగెల్ల, మాతోడవినిపించి మముఁగటాక్షించి
మీరుపుణ్యాత్ములుమిహిరప్రతాపు, లారూఢభుజశక్తులధికవైభవులు
చండభుజాదండసకలారిదండ, ఖండనోదగ్రు లఖండవిక్రములు
కవిరాజభోజులు కమనీయతేజు, లవిగళ సూనృతు లతికృపాన్వితులు
హరిపదాంబుజభక్తు లార్యానురక్తు, లురుతరప్రావీణ్యు లుదధిగాంభీర్యు
లున్నతాయుష్మంతు లుత్తమోత్తములు, సన్నుతాచారులు సౌభాగ్యయుతులు
బహుపురాణజ్ఞులు బహుకళాన్వితులు, బహుకార్యకోవిదుల్ బహుదానపరులు
నాకులదీపకుల్ నాగుణాన్వితులు, నాకీర్తివర్ధనుల్ నాకూర్మిసుతులుఁ
గాననాపూనినకథయెల్లజనులు, మానుగాఁ గొనియాడ మధురవాక్యముల
నెమ్మిఁజెప్పఁడుమీరు నిపుణులైయనుచు, మమ్ముఁబంచిన మేము మాతండ్రిప్రతిన
చిరకీర్తులెసగఁగఁజెల్లింపఁగనుట, పరమధర్మంబని భక్తితోఁగోరి
శ్రీదేవి దేవియై చిత్తంబులోన, నేదేవదేవుని నెలమి భావించు
నేదేవుముఖమున నింద్రుండుశిఖియు, భూదేవతలు మున్ను పుట్టిరింపెసఁగఁ
బొలుపార నేదేవు భుజములఁబొడమి, రలఘుతేజోమూర్తులైనపార్థివులు
ధీరులైవైశ్యు లేదేవుని తొడల, నారంగజనియించిరంచితద్యుతులు
సురుచిరచిత్తులై శూద్రులేదేవు, చరణాంబుజంబుల జనియించిరెలమి
నేచిమూఁడడుగుల నేదేవుఁడఖిల, భూచక్రమునుగొనిపోయినయపుడు
పదతలంబున నేడుపాతాళములును, బదపంకజంబులపై రసాతలము
నిరవార జంఘలనెల్లపెన్నిధులు, సరిదపాంపతులును జానుదేశముల
ననిమిషాచలమందరాద్రు లంఘ్రులను, దనరువిశ్వేదేవతలు కటిస్థలిని
మూలప్రజాపతి ముష్కంబునందు, లీలమైమదనుండు లింగంబునందుఁ
దగునాభిక్రిందను దనుసంధులందు, మొగిమరుత్తులు కుక్షి మూఁడులోకములు
నందముఖంబులు నందదేవతలు, సంధులనదులు నిష్టాపూర్తములును
వసువులువీపునే వామహస్తమున, నసమానగతిరుద్రు లంసభాగమునఁ
బ్రకటనంభోధులు బాహుదండముల, దిక్కులునమృతదీధితి మానసమున
నక్కన నజుఁడును నంబుజోదరుఁడు, ముక్కంటియును దేవముఖ్యుఁడింద్రుండు
గళమున శ్రుతియు గళరేఖలందు, విలసితద్యుతులతో విద్యలన్నియును

సురదార సప్తర్షు లాననాబ్జమున, మెఱయు వేదంబులు ముఖగహ్వరమున
నవమౌక్తికంబులు నవ్యదంతములు, వివిధసంస్కారముల్ వివిధసూక్తులును
నమరు ఫాలంబున నఖిలశాస్త్రములుఁ, గమలయు ధర్మార్థకామమోక్షములుఁ
బరఁగ నోష్ఠముల నంబరము నశ్వినులుఁ, గర మొప్ప నూర్పుల గంధవహుండుఁ
జెన్నొందు భారతి జిహ్వాగ్రవీథిఁ, గన్నుల రవిసుధాకరమండలములు
కలితకాంతులు కృత్తికలు మున్నుగాఁగ, నలువార నొప్పల నక్షత్రములును
నారంగ శిరమున నమరలోకంబుఁ, దోరంపు శిఖయందు ధ్రువమండలంబుఁ
బెక్కురూపులు దాల్చి పెంపారుచుండు, నొక్కరూపగుచుండు నొక్కరూపమున
సకలభూతములందుఁ జరియించుచుండు, సకలభూతోద్భవస్థానమై యుండు
దేవవంద్యుఁడు రమాధీశుండు సకల, దేవతలకుఁ దానె దిక్కైనవాఁడు
ధర్మవ్యవస్థలు దానము లెల్ల, ధర్మైకసాక్షియై తగఁ జూచువాఁడు
నవిజేయుఁడై యుండు నఖిలదానవులఁ, బవరంబులోపలఁ బరిమార్చుచుండుఁ
గల్పాదిగతులెల్లఁ గనుఱెప్ప పెట్టు, నల్పకాలములోన నడఁగించుచుండు
వేధయై నిర్మించు విష్ణుఁడై మనుచుఁ, గ్రోధించి కడతేర్చు రుద్రుఁడై యుండి
యణుమాత్రుఁడై యుండు నధికమై యుండు, నణిమాదిగుణముల కందరాకుండు
వెలినుండు లోనుండు వెలితిగానుండుఁ, గలఁడన్నచోట నక్కజముగా నుండు
నెఱిఁగించునాతఁడు నెఱిఁగెడు నతఁడు, నెఱుకకు విషయంబు నెఱుకయుఁ గూడి
నెఱిఁగినయటమీఁద నేకరూపమునఁ, దెఱపిలేకున్న యాదీప్తియై యుండు
సకలదానవ్రతజపతపఃక్రతువు, లకలంకగతిఁ జేయు నంచితాత్ములకు
ఫలరూపమై యుండు ఫలదుఁడై యుండు, వెలినుండు లోనుండు వెలితిగాకుండు
నిర్మలజ్యోతియై నిగమార్థవీథిఁ, గర్మకలాధీన గతిఁ బొందకుండు
యోగాత్ముఁడై యుండు యోగమై యుండు, యోగీంద్రుఁడై యుండు యోగియై యుండు
ముక్తికాముల కెల్ల ముక్తియై యుండు, భక్తులు భావించు భావమై యుండు
మధుమాధవాదిగా మాసనామముల, నధికనిరూఢిఁ గాలాత్ముఁడై యుండుఁ
బురుషోత్తమాచ్యుత పుండరీకాక్ష, హరి విష్ణు నారాయణాది నామముల
దివ్యస్వరూపుఁడై దీపించుచుండు, నవ్యక్తుఁడై యుండు నందరాకుండు
నజ్ఞానతమ మంతరంగగేహమున, విజ్ఞానదీపంబు వెలుఁగునఁ దొలఁగ
ననిశంబుఁ దలపోయు ననఘులందుండు, నని మత్కులస్వామి యగు విష్ణుఁ గొలిచి
కల్మషంబులు దూలఁ గణనాథుఁ గొలిచి, వాల్మీకిఁ గొనియాడి వాణిఁ గీర్తించి.

యారంగ మత్స్యకూర్మాది దివ్యావ, తారంబులం దెల్లఁ దలపోసి చూడ
రామావతారంబు రమణీయమగుట, రాముపావనచరిత్రము దివ్యభాష
లోకానురంజన శ్లోకబంధములఁ, జేకొని వాల్మీకి చెప్పినజాడ
మాతండ్రి బుద్ధక్షమానాథుపేర, సాతతఘనుపేర నవఘునిపేర
ఘనుఁడు మీసరగండ కాచభూవరుఁడు, నని జనుల్ గొనియాడ నఖిలలోకేశు
వినుతనూతన పదద్విపదకావ్యమున, ఘనమైన పాకంబు గాటమాశయ్యఁ
బ్రాకటంబుగ నాంధ్రభాషఁ జెప్పంగఁ, గైకొన్నయుత్తరకథయొట్టిదనిన.

కథాప్రారంభము.

శ్రీరామచంద్రుండు సితకీర్తు లలర, ఘోరాజి రాక్షసకోట్ల నిర్జించి
మరల నయోధ్యకు మహిమతో వచ్చి, చిరలీల రాజ్యంబు సేయుచున్నెడను
శుభమూర్తి నమ్మహాశూరు దీవింప, నభిలాష జనుదెంచి రఖిల సంయములు
నొగితూర్పుదిక్కుననుండి కౌశికుఁడు, తగయవక్రీతుఁడను తాపసోత్తముఁడు
గాలవుండను పేరుగల తపోధనుఁడు, నోలికణ్వుండు గార్గ్యుండును మఱియు
దక్షిణంబున నుండి తనుమునుల్ గొలువ, నక్షీణపుణ్యాత్ముఁ డగు నగస్త్యుండు
సురుచిరవ్రతుఁడైన సుముఖుండు నియమ, పరుఁడైనవిముఖుండు పడమటినుండి
మథితకల్మష మహామతి త్రిశంకుండుఁ, గ్రథనుండు దూర్వుండు ఘనుఁడు లోఁద్రకుఁడు
ధనదు దిక్కుననుండి తగభరద్వాజ, మునియు విశ్వామిత్రమునివరేణ్యుండు
జమదగ్నియును నత్రి సంయమీశ్వరుఁడు, నమితతేజుండు కశ్యపుఁడు గౌతముఁడు
నిరుపమ మహిమైకనిధి వసిష్ఠుండు, కర మర్థి బహుశిష్యగణములు గొలువ
నధికతపోధను లధికశాస్త్రజ్ఞు, లధికులు వేదవేదాంగపారగులు
సప్తార్చిరాదిత్యసమతేజు లట్లు, సప్తర్షులాదిగా సంయమీశ్వరులు
వీనులకింపారు వేదనాదముల, మానుగా వేతెంచి మహినొప్పిరంత
సకలసమ్మతిఁ గుంభజన్ముఁడందఱకు, నకలంకమతియుఁ గార్యజ్ఞుండు నగుచు
నగరివాకిలి జేరినరనాథచంద్రుఁ, దగనొప్పరఘురాముఁ దర్శింపఁ దలఁచి,
దౌవారికునిఁ జూచి తరమైనరామ, భూవరు నెఱిఁగింపఁ బొమ్ము నీవనిన
నతఁడేగి ముకుళితహస్తుఁడై నిలిచి, పతిదృష్టి తనమీఁదఁ బాఱుటఁ జూచి
జననాథ మిముఁ గానసకలసంయములఁ, గొనివచ్చియున్నాఁడు కుంభసంభవుఁడు
మొగసాల ననవుఁడు ముదితాత్ముఁడగుచు, జగదీశుఁ డెదురుగాఁ జనుదెంచి మ్రొక్కె

ఉత్తరకాండము.

పరువడిమై నర్ఘ్యపాద్యాదివిధుల, గురుభక్తిఁ బూజించి గోదానమిచ్చి
భక్తిఁదోఁతెఱనివచ్చి పరిచరజనులు, యుక్తకార్యముల నియోగింప వారు
భద్రకాంచనమయబహురత్నచిత్ర, భద్రాసనంబులపై దభ్రపటరుచి
చారుకృష్ణాజినాస్తరణముల్ చెలువ, మారంగ రచియింప నందుఁ గూర్చుండి
కుశలమే రఘురామ! కువలయజనులు, కుశలమా! యనినీకుఁ గుశలంబె కాదె
పరుషవిక్రము నకంపను జంబుమాలి, నురుబాహుబలుని యుధాజిత్తుమత్తు
నక్షీణబలు విరూపాక్షు సంగ్రామ, దక్షుతగలమహోదర ఘటోదరుల
శూరోత్తముని బ్రహ్మసుతునరాంతకుని, ఘోరవిక్రముల నికుంభకుంభులను
నంతకసముని దేవాంతకు వికటు, సంతతాహవజయశాలి దుర్ముఖుని
నతులబలోదగ్రుఁడగు మహావీరు, నతికాయు ఘనకాయుఁడగు కుంభకర్ణు
వీరాదిగాఁగల వీరరాక్షసుల, ఘోరాజిఁ జంపితి కువలయాధీశ
సుతబంధుయుతముగా సురలోకవైరి, నతిరయంబునఁ జంపితా దశాననుని
నీవువిల్లందిన నిఖిలంబుఁ బెదరు, రావణుండన నెంత రఘువీర నీకు
ననిమిషదుర్జయుండగు తండ్రికంటె, నినకులోత్తమ చాలనెక్కుడు గాదె
యింద్రాదిదివిజుల హృదయశల్యంబు, నింద్రజిత్తును గెల్వ నెవ్వఁడుచాలు
నతికాయు నడఁప నీయనుజుండు దక్క, నితరుఁ డెవ్వఁడు గలఁడిన్నియు నేల
నక్షీణబలుఁడు బ్రహ్మాస్త్రప్రయోగ, దక్షుండు కపటయుద్ధముల దుర్జయుఁడు
కాలుని గెలిచిన కడిమివీరుండు, త్రైలోక్యజయశాలి దశకంఠసుతుఁడు
మేఘనాదునికి సౌమిత్రిఁ దప్పించి, రాఘవ నిలుతురె రణమున నొరులు
అభియాతికులమెల్ల నణఁచిలోకముల, కభయమిచ్చితి శుభంబగుఁగాక మీకు
సమరంబులోపల సకలరాక్షసుల, సమయించి వచ్చి రాజ్యమును గైకొన్న.
నినుఁజూడఁగంటిమి నిండె మాతపము, అనఘాత్మ ధన్యులమైతి మేమనిన
ముకుళితహస్తుఁడై మునులనీక్షించి, సకలేశుఁడగు రామచంద్రుఁడు పలికె
ననికి దక్షులు విరూపాక్షాదు లుండ, ఘనసత్త్వుఁడగు కుంభకర్ణుఁడుండఁగను
భుజవిక్రమాటోపభువనభీకరుఁడు, రజనీచరేంద్రుండు రావణుండుండ
మేఘనాదుని మీరు మిగులఁ బేర్కొంటి, రాఘను బలమును నధికవిక్రమము
సామర్థ్యమును నెట్టిచందంబు తండ్రి, కేమికారణమున నెక్కుడై నాఁడు
వరములే గతిఁ గొన్నవాఁడంతవట్టు, కరమర్థి విననిచ్చ గలదు నాకనిన
ననఘుఁడు మునివరుఁడగు నగస్త్యుండు, నతినయోక్తుల రాఘవాగ్రణికనియె

మఱి మేఘనాదుని మహితప్రభావ, మెఱుఁగఁ జెప్పెద మనుజేంద్ర మున్న తని
తనయుఁగాఁ బడసిన దశకంఠుకులము, జననప్రకారంబుఁ జరితంబు వినుము
ప్రథమయుగంబున బ్రహ్మపుత్రుండు, ప్రథితోరుతరకీర్తిఁ బరమార్థవిదుఁడు
నిరుపమచరితుఁడు నిర్మలధర్మ, పరుఁడు పులస్త్యుఁడన్ బ్రహ్మర్షివరుఁడు
సంపూర్ణగుణముల జనకుని భంగిఁ, బెంపార సురలకుఁ బ్రియమైనవాఁడు
దివిజారిచేరువఁ దృణబిందుఁ డనఁగ, నవిరళవ్రతనిష్ఠ నధికుఁడై వెలయు
నట్టియా రాజర్షి యాశ్రమంబునకుఁ, బట్టుగా భానుప్రభాభాసియగుచు
నిర్మలస్వాధ్యాయనిరతుఁడై విహిత, ధర్మక్రమంబునం దపమాచరింప
నరలోకనాయక నాగకన్యకలు, కరమర్థి రాజర్షికన్యకాగణము
నప్సరోలేమలు నమరకన్యకలు, నిచ్చలు నేతెంచి నేర్పుమైనచటఁ
బాడుచు నింపార బహువాద్యగతుల, నాడుచునుండఁగ నాపులస్త్యుండు
కనుఁగొని కోపించి కన్నియలార, ననుఁగలంపఁగ వచ్చినారిట్లు మీర
లేకన్య నావల నిమ్ముగాఁ జూచు, నాకన్య ధరియించు నపుడ గర్భంబు
నని శపియించిన నతిభీతిఁ బొంది, కనుఁగొని యటఁ బాసి కాంతలు చనిరి
పరుషోగ్రమైన యాపలుకులు వినక, తిరమైనవేడుక తృణబిందుపుత్రి
యాదెసమెలఁగుచు నన్నతిమారమున, వేదవాక్యధ్వని విని చేరవచ్చి
యమ్మహాత్ముని జూడ నష్టగర్భంబు, క్రమ్మఁగాఁ గనుఁగొనిక మభీతిఁ బొంది
యిదియేమి నూఁడెనో యింతలోననుచు, మదిలోన శంకించి మరల నేతెంచి
తనతండ్రిముందర దైన్యంబుతోడఁ, దనకారుసిగ్గునఁ దలవంచియున్న
నాతృణబిందుండు నద్భుతస్తిమిత, చేతస్కుఁడై పుత్రి చేడ్పాటుఁ జూచి
యకట నీకిదియు ననర్హంబుగాదె, వికృతభావం బేమివిధమున వచ్చె
నెవ్వరికెగ్గు నీవేమి కావించి, తెవ్వరు శపియించి రేదికుఁ జనితి
తప్పక నాతోడఁ దలఁకు నీవుడిగి, చెప్పుమగా కన్నఁ జేతులు మొగిచి
జనక! పులస్త్యునాశ్రమసమీపమునఁ, జనఁ జొచ్చియచట నాసఖులు లేకున్న
వెదకుచో నిట్లైన వేషమాక్షణమె, విదితమై వచ్చితి వెఱచి మీకడకు
ననవుడు తృణబిందు వాత్మలోనంతఁ, గని కూఁతుఁ దోడ్కొని కడువేగ నరిగి
యాపులస్త్యునితోడ ననియె నీకన్యఁ, దాపసోత్తమ మీరు దయఁ జూడవలయు
నెలమిఁ దపోనిష్ఠ నింద్రియజయము, గలదీకు శుశ్రూషఁ గావించుఁ గాక
యనినఁ బులస్త్యుఁడాయబలఁ గైకొన్న, దినకరతేజుండు తృణబిందుఁ డరిగె

స్వము చిత్తస్థితినంత సంయమీశ్వరుఁడు, విమలధర్మాచారవినయశీలములఁ
దనకు సంతతమును దగిలి శుశ్రూష, లొనరింప నమ్ముని వనిత నీక్షించి
నళినలోచన నీకు ననుఁబోలునుభయ, కులకీర్తి నిచ్చితిఁ గొడుకుఁబౌలస్త్య
నాఁమును దావిశ్రవసుఁడను పేరి, వాఁడునై తగునని ధ్వనివింటిఁ గాన
ననిపలుక గర్భంబు నభివృద్ధిఁ బొంది, వనజాక్షిసుతువిశ్రవసుఁ గాంచె నంత
ననఘాత్మ కాళింది కాపులస్త్యునకు, ఘనుఁడు పౌలస్త్యుండు కరమర్థిఁ బుట్టి
ముజ్జగంబుల ధర్మమును బేరుకొనఁగ, సజ్జనుఁడై వేదశాస్త్రము లెఱిఁగి
నృపవరయశేఁషుననియతితో ఘోర, తపముసేయఁగ భరద్వాజుఁడే తెంచి
వర్ణింపఁదగురూపవతి యైనదేవ, వర్ణినియనుకూఁతు వానికి నిచ్చె
నతఁడును నాపత్ని యందొకకొడుకు, నతులతేజోనిధి నవనీశ వడసె
నంబుజాసనుఁడంత నచటికి సంత, సంబున దేవర్షి సహితుఁడై వచ్చి
వినుతింప నీతఁడు విశ్రవసునకు, జనియించెఁ గాన వైశ్రవసుఁడన్ పేర
నమరుఁగాకనుడు హుతాగ్నియుఁబోలి, విమలతేజోభూతి వెలుఁగుచునంత
వేయేండ్లనశనవిధిఁ జేసెఁ దపము, వాయువాహారమై వర్తించి పిదప
వింతగాఁ దపమున కంతరంగమున, సంతోషమందుచు జలజసంభవుఁడు
నింద్రాదిసురలతో నేతెంచి యతని, యింద్రియజయమున కెంతయునలరి
వర మేమి సంయమివర వేఁడుమనినఁ, బరిపూర్ణతరలోకపాలత్వమడిగె;
నడిగిననపుడు నాలవలోకపాలుఁ, బొడమింపఁ దలఁపు నాబుద్ధిలోఁ గూడె
వాసవసమవర్తి వరుణులతోడ, వాసికెక్కుచు ధనేశ్వరుఁడవై యుండు
మినసమప్రభగల యీపుష్పకంబుఁ, గొనుమంచు వరమొసంగుచుఁ బోయెనజుఁడు
ధనపతియును నింత తండ్రిసన్నిధికిఁ, జనుదెంచి వినతుఁడై సకలంబుఁ జెప్పి
జలజాసనుఁడు నివాసస్థానమనఁగఁ, బలుకఁడు నాకునిక పట్టేది యనినఁ
బసిఁడికోటలు ప్రభాభాసితరత్న, విశదచిత్రములైన వివిధసౌధములు
భర్మనిర్మిత సాలభంజికాకలిత, నిర్మలకలధౌతనిబిడహర్మ్యములు
మహనీయహాటకమణిగోపురములు, బహురత్నతోరణప్రచురమార్గములు
నరుదులై మెఱయంగ నమరేంద్రుపురముఁ, బురణించు లంకయన్ పురలలామంబు
దక్షుఁడై సకలంబుఁ దగవిశ్వకర్మ, రాక్షసులకునుండ రచియించినాఁడు
తనయుండ నీవందుఁ దగు రాజ్యసుఖము, లనుభవించుచునుండుమని పలుకనతఁడు
తోయధిపరిఘమై దుర్భేద్యమగుచు, నాయతస్థితిఁ ద్రికూటాద్రిమధ్యమునఁ

ఇంపార లంకకుఁ బ్రియముతో వచ్చి, యింపార నప్పురం బెలమి నేలుచును
నిచ్చలు గంధర్వనిర్జరస్తుతుల, నచ్చరలేమల యాటపాటలను
మనికొప్ప నుదయార్కుమాడ్కిఁ దేజమునఁ, బొదలుచు లీలమై పుష్పకం బెక్కి
తక్కనిభక్తితోఁ దల్లిదండ్రులకు, మ్రొక్కిపోవుచునిట్లు ముదముతో నుండె
ననవుఁడు నతినిర్మ లాగ్నియుఁబోలె, జనపతి తలయూఁచి సంయమిఁజూచి
యెలమిరాక్షసులకు నీలంకమున్న, కలుగుట విదితంబుగా వింటినేఁడు
పొరిఁబులస్త్యునివంశంబున నిశాచరులు, పరఁగుట విందు నప్పౌలస్త్యునందు
ఘనుఁడు రావణకుంభకర్ణుల కంటె, ననుపమబలుఁడు ప్రహస్తునికంటెఁ
గడిమి నవ్వికటుని కంటె రావణుని, కొడుకులకంటె నెక్కుడు బాహుబలము
గలవాఁడు తొంటిరాక్షసు లెవ్వరికి, బలవంతుఁడరివీరభయుఁ డెవ్వఁడరయ
నతితరజయశీలుఁ డగుచున్న విష్ణు, చేత నేగతిఁబరాజితులైరివారు
విన వేడ్కఁబుట్టెడు వివరించి చెప్పుఁ, డనన మ్మహాత్ముండు ననియె రామునకు
నరనాథ కొండజనలువ యుగాదిఁ, బొరి జలంబులలోనఁ బుట్టించె నంత
వారు నాఁకలినీరువట్టును బట్టి, వారిజాసనుగానవచ్చి కేల్మోగిచి
యేమెట్లుమనువార మిటమీఁద మాకు, నేమివర్తనమన్న నించుక నవ్వి
యుదకంబు రక్షించు నొగినంచుఁబలికె, మదివారిపలుకులు మహితాత్ముఁడెఱిఁగి
రక్షింతుమనువారురమణ రాక్షసులు, శిక్షింతుమనువారు క్షితియక్షులనియె
రాక్షసకులమున రఘువరకడిమి, నీక్షింప హేతిప్రహేతులన్వారు
మధుకైటభులఁబోలి మహినిశాచరుల, కధిపతులై పుట్టి రందుఁ బ్రహేతి
పరిణయం బొల్లఁడు పరఁగంగ హేతి, వరియించె నుభయ వైవస్వతానుజుఁడు
అంతవిద్యుత్కేశుఁ డనువాఁడు పుట్టె, నంతకు చెలియాలి కాహేతివలన
నతఁడును సోదకంబగు మేఘలీల, నతిశయిల్లుచు నూత్నయౌవనుఁడైన
సాలకటంకటా సంజ్ఞాభిధానఁ, బోలసంధ్యాదేవి పుత్రిపుత్త్రునకు
హేతి పెండిలిసేసె నెలమితో నదియు, జాతగర్భస్థితి జని మందిరమున
సుతుఁగాంచి యటనొక్కచోఁ బాఱవైచి, రతికిఁ గ్రమ్మఱ వచ్చె [illegible]నికడకు
బాలుఁడు నాననపంకజంబునకుఁ, గేలు మాటుగఁజేసి గిరిగుహల్ చెలఁగ
నెలుఁగెత్తి పిలిచె బీరెండ నోరెండఁ, బలుమాఱు నుక్షిమి[illegible]గివాపోవ
నందివాహనముపై నగరాజసుతయు, నిందుమౌళియు మింట నేగుచునుండి
విని గౌరి కరగంది వింటివే దేవ, కనుఁగొంటివే వీనిఁ గనుఁగొనవలయు

నరుదైన దయపుట్టె నటుగాన విూరు, పరమేశ యీబాలుఁ బాలింపవలయు
ననివిన్నవించిన నప్పుడు వాని, కనుపమస్థితిఁ దల్లి యంతప్రాయంబు
నమరత్వమును నిచ్చె నమ్మహాదేవుఁ, డమరఁ గర్భంబున నపుడ జన్మంబు
తమ సవిత్రులపాటిదగువయఃస్థితులు, నమరుచు వరమిచ్చె నొగిరాక్షసునకు
నంతసుకేశాఖ్యుఁడై వాఁడు జనని, యంతప్రాయమున వాఁడమరుఁడునగుచుఁ
బురహరాత్తమహిమతో భువనంబు లద్రువ, వరగర్వమునఁ గ్రొవ్వి వర్తించుచుండ
గ్రామణియనుపేరి గంధర్వుఁడతని, సామర్థ్యమూహించి సమ్మదం బెసఁగ
వరరూపవతి వేదవతియనుకన్యఁ, బరఁగంగ నతనికిఁ బత్నిఁగా నిచ్చె
లీలనాతఁడు సుమాలిని మాల్యవంతు, మాలిని గనియె నమ్మత్యాక్షివలన
మూఁడగ్నులను రుద్రు మూఁడు నేత్రముల, మూఁడు మంత్రంబుల మూఁడు వాయువులఁ
బోలి యామువ్వురుఁ బొలుపార మేరు, శైలంబునకు నేగి సకలలోకములు
భయమందఁ దపములు పరమేష్ఠిఁ గూర్చి, నియతితోఁ జేయంగ నీరజాసనుఁడు
కనకాద్రికేతెంచి ఘనులార! వేఁడి, కొనుఁ డేమివరములు కోర్కి మీకనిన
ముగురు విచారించి ముకుళితహస్తు, లగుచు వారతిభక్తి నాబ్రహ్మఁ జూచి
యొనసి మేమన్యోన్యహితులమై యుండ, వినుతతేజంబుల విలసిల్లుచుండ
నరుల కజేయులమై యుండనిమ్ము, చిరజీవులై యుండఁ జేయుము మమ్ము
ననిన నవ్వరములు నబ్జజుఁడొసఁగి, తనలోకమునకేగెఁ దదనంతరంబ
వారిజాసనదత్తవరశక్తిఁ జేసి, వారును మదమంది వారింపఁబడక
ననిమిషుల్ మొదలుగా నఖిలలోకముల, జనులఁ బాధించుచు జనలోకనాథ!
దుర్మదచరితు లాదుర్జను [illegible] విశ్వ, కర్మయొద్దకు వచ్చి ఘనుఁడ నేర్పెసఁగ
నీవు నివాసముల్ నిర్మింతు సకల, దేవతాగంధర్వ దితిసుతాదులకు
మాకు నింపెసఁగంగ మందరాద్రిపైనైన, శ్రీకిఁ బట్టగు హేమశిఖరిపైనైన
హిమవంతమునైన నెల్ల సంపదలఁ, గమనీయరచనలు గలపట్టనంబు
నిర్మింపు నీవన్న నెరయంగ విశ్వ, కర్మయు వారితోఁ గరమర్థిఁ బలికె
వినుఁడు పురాతనవృత్తాంతమొకటి, యనఘుండు నారదుఁ డఖిలలోకములఁ
దిరిగి యొక్కెడ వాయుదేవుని గాంచి, యురుదార నతనితో ననియె నీకీర్తి
నిన్నొక్కటడిగెద నిక్కంబుఁ జెప్పు, మిన్నిలోకములకు నెక్కుడు బలము
గలవారు వీరని గణుతింపుమనిన, నలరుచు నిట్లను నాగంధవహుఁడు
త్రిగుణాత్మకమైన దేదీప్యమైన, ముగురువేలుపులకు మొగయాకసంబు

కన్న నేనధికసత్త్వాఢ్యుండనైతి, ననిననీకంటె సత్త్వాఢ్యులు లేరె
నీయవనీతలం బెల్లధరించు, నాయనంతుండు సత్త్వాఢ్యుండు గాఁడె
యనిన నవ్వుచు నిట్టులనె గంధవహుఁడు, వినుము శేషుండు నావిక్రమమునకు
నెనగాఁడు చెప్పెద వేల! మునీంద్ర, యనిన నావచనంబు నాత్మలో మఱి
కనఘుండు చనుదెంచు నాశేషుఁడెల్లి, ననిశేషువరునొద్ద కాప్రొద్దె పోయి
వినిపించె సకలంబు విశదంబు గాఁగ, విని యనంతుం డతివేగంబె కదలి
కనకాద్రికడనున్న కరువలిఁ గాంచి, వినుమని పలికెఁ బ్రవీణత మెఱసి
బలవిక్రమంబులు పలుమాఱుఁ జెప్ప, నిలువక పాఱెదు నీతోడిదేమి
లక్షయోజనముల లలిఁ బొడవగుచు, నక్షీణశిఖరాళి నలరు నీయద్రిఁ
గప్పెదఁ బడగలఁ గదలించితేని, నిప్పుడు నీసత్త్వ మెఱిఁగెద ననుచుఁ
జాటించి మణిఫణాసహస్రాలచేత, హాటగిరిఁ గప్పె నపుడ శేషుండు
నన్నివాయువుల నొక్కంతగాఁ గూర్చి, పన్నగవరుఁ గరువలి తాఁకుటయును
నలవడ యోగంబునం దెల్లప్రొద్దుఁ, జలియింపకుండెడి శంభుండపోలి
యున్ననావాయువు లాగిలోకపంక్తు, లన్నియు గుండ్లుబెండ్లాడంగ దాఁగెఁ
నోడఁగిన దేవతల్ తుప్పఁదూలి, వడిబ్రహ్మయొద్దకువచ్చి కేల్మోగిచి
దేవలోకములెల్లఁ దెగిచెడిపోవు, నీవాయువెడపక నిటువీఁచె నేని
యనిననాబ్రహ్మ శేషాహియొద్దకును, జనుదెంచియిట్లను జతురవాక్యముల
విశ్వంభరునిఁ దాల్చి విశ్వంబుఁ దాల్చి, శాశ్వతకీర్తియు క్షమగలనీకు
నీయెడ లోకంబులెల్ల నశించు, వాయువుతో స్పర్ధ వలదు నాగేంద్ర
యని పద్మభవుఁ డాడ నయ్యనంతుండు, తనలోనఁ బరమశాంతంబును బొంది
యొకపడ గించుక యోరసేయుటయు, నకలంకమగువాయు వందులఁ జొచ్చి
ధృతినొక్కశిఖర ముద్వృత్తిని విఱిచి, యతివేగమున దక్షిణాబ్ధిలో వైవ
నదియ త్రికూటమై యమరుచు నెపుడుఁ, బదిలమై యత్యంతబలమయై చూడ
నక్షత్రవలయంబు నడుమ గాఁ బెరిఁగి, దక్షిణవారాశి తనఁ జుట్టియుండ
నమరుఁ ద్రికూటాద్రి యాత్రికూటమున, నమరేంద్రుపనుపున నమరించినాఁడఁ
జెలువార నతిచిత్రచిత్రహర్మ్యములు, కలధౌతబహురత్నకలితశిల్పములు
గలగృహప్రాకారఘనగోపురాదు, లలవడఁగా లంక యనునొక్కపురము
నదివిపక్షాభేద్యమగుచుఁ బక్షులకు, గదియంగ రాకుండ గగనంబుఁ దాఁకె
ఘనుండు రాక్షసులుండి గహనాత సెలమిఁ, బొందుగాఁ బొందు నప్పురమునకనిన

వాయునాలంకకు వడినేగుదెంచి, ...
తగసుమాలికి నిచ్చెఁదనపెద్దకూఁతు, మగఁటిమివారునమ్మాల్యవంతునకు
నెలమిరెండవకూఁతు నిచ్చెసౌభాగ్య, నిలయ మూఁడవకూఁతు నిచ్చెమాలికిని
బదపడి వారలప్పడఁతులఁగూడి, మదనరసాసక్తమతులతో బడలి
సంతోషమున రతుల్ సలుపుచునుండి, రంతసుమాలియు నాకేతుమతియు
నతులశూరుల బ్రహ్మహణునకంపనుని, వితతప్రతాపుని వికటుఁడన్వాని
ఘనభుజున్ గరటముఖశ్యావదంతు, లనువారి సంహ్రాదియనుమహాబలుని
భాసురయశునిసుపార్శ్వునిఁ బ్రజుని , భాసకర్ణుని నిబహ్వసిధూమ్రాక్షు
నమరఁ బుష్పోత్కట యనుకోమలాంగిఁ, గమనీయశుభమూర్తికైకసియనియు
నమరఁగుంభీనసయను నామమెసఁగ, రమణీయమైయొప్పు రాజాస్యఁగనియె
నలఘుతేజోమూర్తియగుమాల్యవంతుఁ, డలరి యాసంకృతి యనుపత్నియందు
మొగివజ్రముష్టి దుర్ముఖు విరూపాక్షు, నగణితశత్రుఘ్ను నగ్నికోపనుని
మదమత్తుఁడనువాని మఱియొక్కకూఁతు, నధికతేజస్విని ననలాఖ్యఁగాంచె
మాలికిఁ గొడుకులు మహిమతోఁబుట్టి, రోలినవ్వసుధపైనురుతరతేజు
లనలుండు ననిలుండు హరుఁడుసంపాతి, యనువిభీషణుమంత్రులుర్వీశవారు
ఇవ్విధంబునను నయ్యింతులవలన, మువ్వురుసంతతుల్ ముదముతోఁబడసి
మృత్యుఘోరాకృతి మిగులసంతతము, నత్యంతబలవంతులై సమీరణము
మాడ్కి నెల్లందుఁగ్రుమ్మరుచు జనముల, వేడ్కతోఁజెఱుపుచు విపులదర్పమునఁ
గొడుకులుఁదారునైకొనియు లోకములఁ, గడలేనిబాధలఁగావించుచుండ.
దిక్కెవ్వరునులేక దివిజులు మునులు, ముక్కంటికడకేగి మొగిఁగేలుమొగిచి.
గౌరీశ ! పరమేశ ! కందర్పదహన, కారుణ్యమునమముఁగావంగవలయు.
వనజసంభవుచేత వరములువడసి, కినుకతోనడరి సుకేశనందనులు
మునులయాశ్రమములు మునుకొనిచెఱుతు, రనిశంబుబాధింతు రఖిలదేవతల.
వేల్పులనాకంబు వెడలంగఁద్రోలి, వేల్పులమేమంచు విహరింతురచట
నేనెవిష్ణుండను నేనెరుద్రుఁడను, నేనెపద్మజుఁడను నేనెయింద్రుఁడను
నేనెకృతాంతుఁడ నేనెపార్థివుఁడ, నేనెచంద్రుండను నేనెభాస్కరుఁడ
ననిపల్కుచుందు రానిశాచరులు, చను మమ్మురక్షింప సకలలోకేశ !
కడుఘోరరూపంబుఁ గైకొనువారి, నడఁగించి మాకు నీవభయ మిమ్మనినఁ
దలఁచి సుకేశనందనులపైఁగూర్మి, బాలియింపఁజాలక భూతేశుఁడనియె.

వారు నాకరయంగ వధ్యులు గారు, వారల వధియించు వారిజోదరుఁడు
విష్ణునివరములు వేఁడుఁ డాసర్వ, జిష్ణుఁడు మీకెల్ల సేమంబు సేయు
ననిపల్కి శివునకు నతిభక్తి మ్రొక్కి, మునులును సురసంఘములు నేగుదెంచి
హరిఁగాంచి ముకుళితహస్తులై దేవ, కరుణించి మము నీవ కావంగఁదగుదు
వనజసంభవదత్తవరులు సుకేశ, తనయులు సురమునిస్థానంబుఁగొనిరి
వారు లంకాపురి వర్తింతురమర, వైరులఁగడతేర్ప వలవదే మీకు
దనుజమర్దన వారి తలలు చక్రమునఁ, దునుమాడి జముఁగూర్పు దుష్టరాక్షసుల
నభయంబు నేఁడు మాకానతియిమ్ము, త్రిభువనాధీశ్వర దేవనీవనిన
నిర్జనంబుగ వారి నిర్జింతునింక, నిర్జరవరులార నెమ్మదినుండుఁ
డనిపల్కి వారు నయ్యసురాంతకునకు, వినతులై చనఁ గనావృత్తాంత మెఱిఁగి
మనమునఁదలపోసి మాల్యవంతుండు, తనసహోదరులతోఁ దగనిట్టులనియె
మునులును సురలును ముక్కంటిఁగాంచి, వినతులై వేఁడిన “వివరింపవారు
నాచేతఁజావరునలినలోచనుఁడు, మీచింతఁబాపెడు మీరేగుఁ” డనుచు
నాభూతపతిపల్క నమరాదులబ్జ, నాభుని కడకేగి నమ్రులై నిలిచి
మనబాధ లెఱిఁగింప మనల నిర్జింప, దనుజారి సమయంబు దగఁజేసినాఁడు
విశదోరుయశు మహావీరు హిరణ్య, కశిపుఁజంపెను బలింగడతేర్చిపుచ్చె
రాధేయువధియించె రణభూమి నముచి, సాధించి వాతాపిసమయించెఁగడఁగి
శుంభునిదునిమె నిశుంభు మర్దించె, శుంభదంశుల యమార్జునుల నిర్జించె
నిరుపముండగు కాలనేమి భంజించెఁ, బరిమార్చె మఱిలోకపాలుఁడవ్వాని
హార్దిక్యు నణఁచెసంహాతు సంహరించె, దుర్దములగుచున్న దుష్టరాక్షసుల
మఱియును బల్వురమర్దించె దీని, నెఱిఁగి యావిష్ణుతో నేలవైరంబు
జగములబాధలు చాలించిసంధి, తగఁజేసి మనుటయుఁ దగినకార్యంబు
నయమార్గ మెఱిఁగిననామాటవినిన, భయమేది నెమ్మది బ్రతుకంగవచ్చు
శిష్టైకరక్షణ శీలుఁడాహరికి, దుష్టమర్దనమదిదోషంబుగాదు
వినుఁడన్నమాటలు వీనులఁజొరక, తనరుతెంపునవారు తమయన్నకనిరి
వేదంబులోగిఁజదివితిమి యజ్ఞములు, వేదోక్తవిధులఁ గావించితి మెలమి
వివిధదానంబులు విహితధర్మములు, నవిరళరాజ్యంబు నమరఁజేసితిమి
కడుఁదేజమునఁ బెద్దకాలంబు మంటి, మడరియోడించితి మఖిలలోకముల
యశముఁగంటిమి విష్ణుఁడైనఁగానిమ్ము, పశుపతిగానిమ్ము బ్రహ్మగానిమ్ము

ఘనలఁ గయ్యంబున మార్కొనఁగలరె, మనమిఁక లంకలో మసలక వెడలి
వైరకారణులైన వాసవాద్యమర, వీరులఁ బొలియించి వెసవత్తమనుచు
ఖరిహయస్యందనకమఠశార్దూల, శరభభేరుండాజసింహవాహనులు
గురుమృగపన్నగక్రోడోగ్రకరటి, నరగోవిహంగమనక్రవాహనులు
నఖిలాయుధోజ్జ్వలహస్తులు నగుచు, నిఖిలసేనలతోడ నేలయల్లాడ
భీకరాకృతులతోఁ బేర్చి రాక్షసులు, నాకంబుపై నెత్తి నడువంగ నపుడు
తలపోసి గృహదేవతలు నిష్ఠురంబు, లలిఁ దూలఁగలదంచు లంక వెల్వడిరి
వారిదంబులు రక్తవర్షముల్ గురిసె, వారాసులుప్పొంగి వడి మేరఁదప్పె
నట్టట్టుగా దొర్లె నలకులాచలము, లట్టహాసముతోడ నాడె భూతములు
చరణంబులెజ్జనై సరి నూరుకములు, గొరవంకలును బాఱె ఘోరంబులగుచు
సుడియుచుఁ బొడచూపె సురగాలి పెల్లు, యెడనెడ వఱపు బిట్టెదుట వాపోయె
వలయమై సేనపై వడి గ్రద్దలాడెఁ, గలఁగుచు నుగ్రంబు గాఁ గాకులఱచెఁ
బలుమాఱు నిటు మహోత్పాతముల్ వొడమ, దలఁకక రాక్షసుల్ దర్పంబు లెసఁగ
మొగి మాల్యవంతుండు మున్నుఁగా నొక్కొ, తెగువతో నడచిరి దిశలెల్ల నిండ
నంత నిర్జరదూత లసురాంతకునకు, నంత వృత్తాంతంబు నటయెఱిఁగింప
కలసి విద్యాధరగంధర్వసిద్ధ, విలసితగానముల్ వీనులఁ బొలయ
నమరులు గొలువంగ నఖిలసైన్యములు, సముచితస్థితితోడఁ జనుదెంచుచుండ
మెఱసి వక్షస్థలి మించు కౌస్తుభము, మెఱుఁగు దిక్కులనిండ మిఱుమిట్లుగొలుప
జంగమరోహణాచలతుంగశృంగ, సంగతిగల నీలజలదంబుభంగి
విక్రమోదగ్రుఁడై విహగేంద్రు నెక్కి, చక్రగదాఖడ్గశార్ఙ్గంబు లోలిఁ
గరపంకజంబులఁ గరముల్లసిల్లఁ, బరుషభూరిభేరి భాంకృతుల్ చెలఁగ
నాభీలగతి దిక్కులద్రువంగ వనజ, నాభుండు నాజికి నడచె నయ్యెడను
గరుడపక్షానిలగమనవేగమునఁ, దరులెత్తి వడిఁ బాఱఁ దారలు చెదర
వినువీథి రవితేరు విముఖమై పఱవ, ఘనమాలికలు తూలికలభంగిఁ దూల
మున్నీరు గడలెత్తి మ్రోయ మిన్నేరు, పెన్నెల నెగసిన పెందూళి యనఁగ
విఱిగి మహాచలవిపులశృంగములు, దఱుగుచు నిలఁ గూల ధరణి కంపింపఁ
గువలయహితబింబగురుకాంతి నమరు, ధవళాతపత్రంబు దవ్వులఁ గాంచి
జయశాలి విష్ణుండు చనుదెంచె ననుచు, భయమంది రాక్షసబలమెల్లఁ గలఁగ
నంత నద్దేవున కభిముఖులగుచు, నెంతయుఁ గడకతో నేర్పులు మిగుల

దినకరకరజాల తీవ్రార్చులడర, ఘనమాంసశోణితకలితంబులైన
పరశుతోమరకుంతపట్టసప్రాస, పరిఘాసిముద్గరప్రముఖాయుధములఁ
దిరిగినొప్పించుచు దితిజారిమేను, శరవృష్టిఁ గప్పిరి సకలరాక్షసులు
ధారాధరంబులు ధరణీధరంబు, వారిధారలఁ గప్పు వలనొప్పమిగులఁ
విలయకాలంబున విశ్వలోకములు, కలఁగియద్దేవుని ఘనశరీరంబుఁ
జొచ్చినవిధమునఁ జొచ్చిలోనణఁగ, నచ్చెరువడరంగ నయ్యంపగములు
భుజబలదర్పముల్ పొలుపారనంత, రజనీచరాధముల్ రథికులతోరథియుఁ
గరముఁ దాఁ గరివాఁడు కరివానితోడఁ, దురగంబువానితోఁ దురగంబువాఁడుఁ
దరిమిపదాతిపదాతితోఁ దాఁకి, పోరిఁ బోరఁ జలమెక్కి పోరుచున్నెడను
వడివము జళిపించి యంగముల్ ద్రుంచి, కడిఁది బొమిడికలు గదలచేఁ జదిపి
నెఱినారసంబుల నెఱకులఁ ద్రుంచి, మెఱుఁగువజ్రంబుల మెడలుదున్మాడి
చేతికినందక సెలకట్టెలెత్తి, వేతొడల్ గాడిపో వీఁకతో వైచి
కడుగట్టిరథములఁ గమనొగల్ గొట్టి, పాడలెత్తి పాడిగాఁ గబుడమితోఁ జఱచి
రంతరాక్షసముఖ్యు లగుమహావీరు, లంతకాకృతులతో నార్పులునిగుడ
సరిఁ దోమరంబులశక్తులనొంచి, శరవృష్టిగప్పిరా సకలలోకేశు
నప్పుడువిష్ణుండు నలిగిశార్ఙ్గంబు, కొప్పునకొప్పగా గుణమెక్కఁ ద్రోచి
జిష్ణుగాధిపకల్పశింజినీరవము, బ్రహ్మాండకోటరభరితంబుగాఁగ
మిడుగుర్లుమంటలు మింటఁ జెల్లడవఁ, బిడుగులఁ బోలెడు భీకరాస్త్రములు
గరులపెన్గాడ్పున ఘనపంక్తిమాల, నిరుఁ దెసఁ గొనివడినిగిడింప నవియు.
నెడనిశాచరులేయు నిషుపరంపరలు, వడిఁ ద్రుంచివైచుచు వచ్చిరాక్షసుల
మస్తకంబులద్రుంచి మరువులు చించి, హస్తములద్దునుమాడి యంగముల్ద్రుంచి
నెఱకులుగొనికాఁడి నేలభేదించి, మఱియును బహురక్తమాంసముల్ తొరఁగఁ
జరణముల్ జానువుల్ జత్రువుల్ జంఘ, లురములూరులు బాహులుదరముల్ కాళ్లు
నిటలంబులాదిగా నిఖిలాంగకములు, చటులవేగమునజర్ఝరితముల్ చేసి
వేదండకుంభముల్ విదళించి తురగ, పాదంబులతిఘోర భంగిగాఁ ద్రుంచి
కేతుదండములుర్విఁ గిరికొల్పి మెఱయ, నాతపత్త్రావళు లందంద నఱకి
రథికులఁ బొలియించి రక్తవాహినులు, పృథివీతలంబునఁ జెల్లుగాఁ బఱపి
వెలయ మేఘధ్వనివిధముగా బెట్టు, జలజనాభుఁడు పాంచజన్యమొత్తుటయు
జలజభవాండమ్ము సంధులు ప్రిదిలెఁ, గలఁగెనబ్ధులు దారకంబులు డుల్లెఁ

జలియించె దిక్కులు శక్రాదిసురలు, చెలఁగి నిశాచరసేన మూర్ఛిల్లె
వనజాప్తబింబంబు వలనఁ బెల్లడరు, ఘనరశ్మిజాలంబు గతి వెలుంగుచును
గనుఁగొని లయవేళ కడలి వెల్వడిన, పెనుప్రవాహంబుల పెలుచ మ్రోయుచును
నరుదార నద్రిగహ్వరముల వెడలు, నురగసంఘము భంగి నుగ్రంబులగుచు
తతభుజాదండ కోదండంబువలన, నతిగాఢముక్తంబు లైనబాణములు
వీక్షింపగణనకు నెక్కుడుగాఁగ, రాక్షసావలి నెల్ల రణభూమిఁ గెడపి
కడునలుక శరభంబు కనలి సింహంబుఁ, గడిమి మైసింహంబుఁ గరియూధములను
గలయంగ గరిభయంకరలీలఁ బులులఁ, బులి తురంగంబులఁ బోఁదోలుకరణి
గరుడవాహనుఁ డుగ్రగతిఁ దోలనోలిఁ, బరువడి రాక్షసభటుల రూపణఁచెఁ
బుంఖానుపుంఖవిస్ఫురితబాణముల, శంఖశార్ఙ్గధ్వనుల్ సైరింపలేక
నతిభీతి హతశేషులగువారు విఱిగి, ధృతిమాలి యాలంకదిక్కు పాఱుటయు
నుడిగొన్న తమసేనఁ జూచి సుమాలి, యెడసొచ్చి యనువుగా నిషుపరంపరల
నసురారి నొప్పించి యాకసంబద్రువ, వెస నార్చి నిలిచె దిగ్వివరంబు నిండ
నాజిమున్ విఱిగిన యానిశాచరులు, తేజంబు లూహించి తెఱవుఁ గ్రమ్మఱి
దానవాంతకుఁ డంతఁ దనరారు నలుక, వాని సారథి తల వడిఁ గూల నేయ
నరద మీడిచికొంచు నశ్వముల్ బెదరి, మరలి పాఱఁగఁ జూచి మాలియు నంతఁ
బసిఁడి పింజెల నొప్పు బాణముల్ దొడఁగి, యసురారిపై నేయ నవియు నందంద
సితకరద్యుతులతోఁ జెలువారు హంస, వితతులు క్రౌంచాద్రి వెసఁ జొచ్చుకరణిఁ
బరువడి వెలుఁగుచు విడివడి చొచ్చె, నరుదారవిలసిల్లు నవ్విష్ణు మేన
దాని కొక్కింతయుఁ దలఁకక నిలిచి, దానవాంతకుఁ డంత ధనువు మ్రోయించి
కులిశోపమములైన ఘోరబాణంబు, లలుకతో నడరించి యతని నొప్పించి
విముఖునిఁ గావించి వెసఁ గిరీటంబు, సమరోర్విఁ బడవైచి చాపంబుఁ ద్రుంచి
కేతువు ఖండించి కీలాలధార, లాతతగతి దోర్గ హరులపోరణఁచి
మఱియును దఱుమంగ మాలి తేరెక్కి, యురగభీకరగదాయుత బాహుఁడగుచు
గిరిశృంగములనుండి కేసరి యెగసి, కరముల లంఘించుగతి నేలకుఱికి
యదరులు చెదరంగ వాభీలలీల, గదగొని వడి నేసె గరుడుని శిరము
కులిశసన్నిభ గదాఘోరఘాతమున, నలఘు శిలాకల్ప మగు శిరం బవిసె
మఱుఁగున నగ్గరుత్మంతుఁ డాలోన, బిరుదు ముందరయైనఁ బెలుచ విష్ణుండు
కలత నానారత్న ఘనదీప్తులడరఁ, విలయార్క పరివేషవిస్ఫూర్తి దోఁపఁ

గాలానిలావర్తగతి గానఁబడఁగఁ, గాలచక్రాకృతి గలచక్రమెత్తి
పెడచేతివాటున పృథుమస్తకము, మిడుకుచుఁ బడవాని మెడఁ ద్రుంచివైచె
నవునవునని మింట నందంద పేచి, దివిజసంఘములార్చె దిక్కులనిండ
మాలిపాటునకంత మాల్యవంతుండు, దూలెసుమాలియు దుఃఖంబునొందె
నసములు సెడి భీతి నందఱులంక, దెసమోముగా వైనతేయుండు తెలిసి
పక్షవిక్షేపన పవనవేగముజ, రాక్షసకోటుల రణభూమిఁద్రోలఁ
దలలు వీడఁగ నాయుధంబులు విడచి, వలనేఁది పాఱెడు వారి వెంబడిలి
పటుశిలీముఖముల పాలుసేయుచును, నటునింగినిండిన యానిశాచరుల
వారిదాకృతిఁబోలి వారాశిలోన, ఘోరాశుగంబులఁ గూలనేయుచును
వెండియుఁ బోనీక వెసఁ గూడఁ దఱిమి, పుండరీకాక్షుండు భూరికోపమున
నరుణారవిందాక్షుఁడై విక్రమించి, పాఱఁబాఱఁ జంపె నప్పుడు నిశాచరుల
నెట్టనఁ గరవాల నిష్ఠుర హతులఁ, దెట్టలై నడుములు తెగిపడ్డవారు
గ్రీవులు నెమ్ములు పిశిత ఖండములు, ప్రోవులై గదలచేఁ బొలిసినవారు
విక్రమోదగ్రులై వెసఁదాఁకి వీఁకఁ, జక్రంబువాటున ద్రుక్కినవారుఁ
గవచముల్ భేదించి గరులంటనమ్ము, లవయంబులు గొన్న యముఁ గన్నవారు
వారణంబులతోడ వాజులతోడఁ, దేరులతోఁగూడఁ ద్రెళ్లినవారు
నెరసిన కీలాలనిర్ఝరంబులను, బరువడిఁ దునియలై పడిన కైదువులు
దూలిన గొడుగులు తుమురైన రత్న, కీలితాభరణముల్ గిరిగొంచు సమర
నధికవేగమున నిట్లసురారి మసఁగి, వధియింప నమ్మాల్యవంతుఁడు మగిడి
కనలుకోపంబునఁ గన్నులకెంపు, దనరారఁ బలికె నద్దనుజారిఁ జూచి
తొలుఁగవె రణధర్మమేల చంపెదవు, వెఱచిపాఱెడువారి వెనువెంటఁ దగిలి
సమరభయార్తులఁ జంపినవారి, కమరలోకము దూర మతిపుణ్యులైన
నని చెప్పఁగా వినుమనికోడువారిఁ, జనునె జనార్దన చంపనిబ్భంగి
నదె చక్రమదె చాపమదె గదాదండ, మిదె సంగరంబునకే వచ్చినాఁడ
మీఁకే నీతోఁ లావుమెఱయుమునింకఁ, బాఱెడువారలపనియేమి నీకు
ననిపల్కుదనుజారి యన్నిశాచరుని, గనుఁగొని నీచేతఁగడునొచ్చి సురలు
శరణువేఁడిన నేను సకలరాక్షసులఁ, బరిమార్పఁ బ్రతినలుపట్టినవాఁడ
మెచ్చివరంబులు మీతపంబులకు, నిచ్చినవిధి వెన్క నిడికొన్ననైన
సురిగిపాతాళంబుఁజొచ్చిననైనఁ, జొరిగొందు మిమ్మేలఁబోనిత్తుననిన

ఘంటికల్ మెఱయంగ ఘనశక్తి పూని, మంటలారఁగ వాఁడు మధువైరిపైఁ జేఁ
చేసరం బడినాటఁ బ్రఘలవిద్యుతుల, వారిదాకృతి నొప్పి వనజనాభుండు
దానిన కొని వైవ దారహారముల, తో నొప్పునాతని తోరంపుటురము
కవచంబు భేదించి గాఁడవై చుటయు, నవశభావము చెందియాలోనఁ దెలిసి
కింకిణుల్ మెఱయఁగఁ గేలసంకించి, హుంకృతితో వక్ష ముగ్రశూలమున
ఘనవైచి పిడికిట వీఁకఁ దాఁకింప, నసురారికవియెల్ల నవలీలలైనఁ
బిఱుఁదికి నొకవింటిపెట్టొసరించి, యఱచేతఁ జఱచె బిట్టసురారిశిరము
గరుడుఁడు ఱెక్కలగాలి చొక్కకు, కరణిఁ దోఁపఁగ నుగ్రగతిఁ దోలెవాని
వాఁడును సేనతో వసుధేశ పాఱె, వాఁడిమి చెడిలంకవడిఁ జొచ్చెనంత
నసురారి దెస శంక నాలంకయందు, మసలక రాక్షసుల్ మఱియుండ వెఱచి
కొడుకులతో బంధుకోటులతోడఁ, బడఁతులతోఁ గూడఁ బాతాళమునకు
భూలోకనాయక పోయిరి వీరు, సాలకటంకట సంతతివారు
పఙ్క్తిరథాత్మజ బాహుదర్పమునఁ, బఙ్క్తికంఠునకంటె బల్లిదుల్ వీరు
ధరనీవు చంపినదశముఖప్రముఖు, లరయఁ బులస్త్యు నన్వయము వా రధిప
నారాయణుఁడు దక్క నరలోకనాథ, వీరి నిర్జింప నేవీరుండు లేఁడు
ఆదిత్యకులజ నీవా చతుర్భుజుఁడ, వాదినారాయణుండైన దేవుఁడవు
శరణాగతప్రియ సకలరాక్షసులఁ, బరిమార్పఁ బుట్టితి భానువంశమున
యుగయుగంబుననునీవొక్కొక్కమూర్తి, నెగడుదు ధర్మంబు నిలిపెడు కొఱకు
ననిపల్క మఱియును నవనీశుఁ జూచి, మనుజేంద్ర వినుము సుమాలియన్వాఁడు
తనయఁ గైకేశియన్దానిఁ దోడ్కొనుచుఁ, జనుదెంచి ధరణిపైఁ జరియించునెడను
నేపారఁ బుష్పకంబెక్కి మోదమున, నా పులస్త్యునిమన్మఁడగు కుబేరుండు
ముద మందఁ దండ్రికి మ్రొక్కఁ బోనతని, సదమలతేజంబు చక్కఁగాఁ జూచి
యరుదంద సుతఁ జూచి హరిణాక్షి! నీకుఁ, బరిణయకాలంబు పరికింపనిదియ
యతఁ డేలమనకిచ్చు ననుచు నావలన, నతివ! శంకించి నిన్నడుగ రెవ్వరును
నుభయకులంబుల నుజ్జ్వలాకార, విభవగణంబుల విలసిల్లువరుని
నిలలోన నొకని నన్వేషించి నిన్నుఁ, దలమోఁచుకొనిపోయి తరుణి యీవలసె
నాఁడుబిడ్డలఁ గన్నయప్పుడె కాదె, వాఁడిమి చెడియుండవలయుఁ దండ్రులకు
లలితలక్షణగుణలావణ్యములను, నెలజవ్వనమునొప్పు నెలనాఁగ నీకు
నటుగాన నీయంత నైన నేఁబనుప, గుటిలకుంతలవరుఁ గోరి పోఁదగుదు

పతివపద్మజుసుతుఁడైనపులస్త్యు, సుతువిశ్రవసుఁ బొందు సోయగంబమర
మగువనీకొడుకులు మన్మలు నితని, పగిదిఁదేజస్వులై పరఁగెదరనినఁ
బ్రియమంది రఘువీర పితృనియోగమున, భయదసంధ్యావేళఁ బరికింపకరిగి
వనితయునవ్విశ్రవసుఁడగ్నిహోత్ర, మొనరించుతఱినగ్నియనుబోలెవెలుఁగ
బ్రవిమఁబొనడఁచుచువిలసితాననము, తోడన యుజ్జ్వలాక్షుని బ్రోలనిలిచి
కంతునిజయలక్ష్మికరణిఁ జెన్నొందు, నంతఁ బౌలస్త్యుండు నయ్యింతిఁజూచి
శ్రోణీభరంబును సురచిరకాంతి, నేణలాంఛనకలితేందుబింబంబు
నవ్వ నెమ్మొగముగు నలినాక్షినీవు, నెవ్వరికూఁతుర వేదినీపేరు
వచ్చినపనియేమివామాక్షియనిన, నచ్చెల్వ ముకుళితహస్తయైపలికెఁ
జెనుపొందమాతండ్రి పేరుసుమాలి, యనఘాత్మకైకశి యనుకన్యనేను
ననుఁదండ్రిపుత్తెంచె నారాకతెఱఁగు, మునినాథవిూచిత్తమునఁ జూడుఁడనిన
నత్తెఱంగెల్లను నాత్మలోనెఱిఁగి, మత్తేభగమననీమది కోర్కెఁగంటి
కోమలిననుఁబొంది కొడుకులవడయఁ, గామించివచ్చితిగానఁ గైకొంటి
వనితసంధ్యావేళవచ్చుటఁజేసి, తనయులనిచ్చితి దారుణాత్మకులఁ
గ్రూరబుద్ధియుతుండుఁ గ్రూరవర్తనుఁడుఁ, గ్రూరుండునగు పెద్దకొడుకందులోన
ననవుడుఁ గైకసియమ్మునీశ్వరుని, గనుఁగొని దయవొడఁగా నిట్టులనియె
ధాత్రిభారకుల నదయచిత్తులను న, పాత్రులఁగృపసేయఁ బాడియెదేవ
యనుటయుఁ జంద్రబింబాస్యనీకూర్మి, తనయులకిద్దఱ తఱిఁబుట్టువాఁడు
హరిపదాంబుజభక్తుఁడనురాగచిత్తుఁ, డురతరయశుఁడు మహోజ్జ్వలుఁడగుచు
లోకకుఁబతియునై లలినీమకులముఁ, గొంకకపాలించుఁ గోర్కెలింపార
ననివిశ్వవసుఁడాడ నట్లకాకనుచు, మనమున సంతోష మంది యాలేమ
బాగైనభక్తితోఁ బరిచర్యసేయఁ, గాఁగొంతకాలంబు గడచిన యంతఁ
జకితాత్ములై చిత్తచలనంబులేక ... ...
క్రమమొప్పఁగా నెల్లకాలంబులందు, సముఖులై యామునీశ్వరు నాశ్రమంబు
నేరువనొకజమ్మి చెట్టుమీఁదటను, బూరిపుంజములచేఁ బొలుచుమందిరము
లారంగరచియించి యందుఁ జెంపొందఁ, దారును పుత్రమిత్రసమేతముగను
నున్నచో నొకపక్షి యువిదయండములు, పన్నుగాఁ బొదుగుచుఁ బాయకున్నంత
నానాతినాథుండు నతిముదంబలర, మానుగా నమృతోపమానంబులైన
ఫలరసంబులఁ దెచ్చి పరిపాటి నిడుచుఁ, బొలుపారనొకనాఁడు ప్రొద్దుమాపైనఁ

దాసమీపమునున్న యాసరోవరము, నాసమీరముల నీరాసనందరుగ
నందలి కెందమ్ము లాసౌరభంబు, మందమారుతముచే మఱిచాల బ్రమసి
పెన్నిధిఁగన్న యాశ్వేదచందమున, వన్నెగా తనమనోవాంఛఁ బోఁగ్రోలి
మత్తుఁడై యున్నెడ మార్తాండుఁ డెలమి, నత్తఱి నస్తాద్రి కరిగె నర్గుటయుఁ
గమలంబులెల్ల నొక్కట మోడ్పఁ బక్షి, రమణుఁడు పూమందిరములోనఁ జిక్కి
వెలువడ లేక నిర్విణ్ణుఁడై జలజ, పలయంబులోపల వర్తించుచుండి
యామందిరమ్మున వేమఱుఁ దిరుగు, నామార్గమున వేగనఁ లెనుఁ బక్షి
కులములు నెలుఁగింపఁ గుముదముల్ మగుడఁ, దలకొని చంద్రుఁ డస్తాద్రికి నరుగఁ
గమలతో వెసనొఁగకమలంబు లెత్తఁ, బ్రమదాబ్ధిలోనఁ దెప్పలు దేలుచుండ
నాసమయంబున నాసరోజాప్తుఁ, డాసుపర్వాగ్రజుఁ డటు తేర గడప
భాసమానోదయపర్వతంబునకు, భాసురగతి నేఁగి భాసిల్లునంత
విరిసిన నెత్తమ్మి వెడలి యాపక్షి, పరిపక్వమైనట్టి ఫలములు గొనుచు
వెఱపును మోదంబు వీడు జోడాడఁ, దరుణిమందిరము కంతట నేఁగుదెంచి
కొమ్మని యిచ్చినఁ గొనక నీవలచు, కొమ్మలకే యిచ్చి కోర్కెలింపార
మనమున బ్రియమైన మాడ్కెనందంద, చని సుఖింపుముగాక చాలు మాకింక
నని తూలనాడిన నతివ కాపక్షి, ఘనుఁడు నిక్కము దోపఁగాఁ నిట్టు లనియె
వనజాక్షి తామరవనము కేనరిగి, గొనకొని పూఁదేనెఁ గ్రోలునత్తఱిని
ఇనుఁడస్తమించిన నెల్ల తామరలుఁ, గనుమూసినట్టు తక్కకమూయఁబడిన
నందొక్క కమలంబు నందుండి వెళ్ళఁ, బొందుగానకయున్న పొందింతె గాని
యితరకాంతలతోడ నిచ్చమైఁ జిక్కి, మతిమఱుమటగాదు మసలుటలేదు
వలవదకారణవైరంబు మనకుఁ, గలిగిన నవ్వారె ఘనులైనవారు
మిన్నక యిట్లాడ మెలఁతరో తగునె, యన్ననప్పుడు నవ్వి యలచేనిపంట
కొయ్యలు చెప్పెడిఁ గుటిలకుంతలుల, పయ్యాటములనైన చందనపంక
మొఱపుమై నీమేన నుండఁగానిట్లు, మఱియు నూరార్చె దేమనఁ గలనింక
నీమసుసెఱుఁగను నిజమును గల్ల, లోమనోహర నీవు నుచితోక్తులింక
మానుము నీవన్న మగువరో యిదియు, నానీరజపుధూళి యంతియొకాని
వారకాంతల కుచద్వయమందునున్న, సారంపు మృగమద సారంబుగాదు.
వారిజసుమముల వాసనగాని, వారిజాయతనేత్ర వలదు శంకింప
నింత యవిశ్వాస మేటికి నాదు, నంతరంగమున నొండరమరలేదు.

ధారుణి సాక్షి వేదంబులు సాక్షి, తారకంబులు సాక్షి తరువులు సాక్షి
గా మగువల నాదు కలలోననంట, నో ముగ్ధ విడుము నీ వాడఁబడవేని
వారక నా విశ్రవసువు దాఁ జేయు, ఘోరపాతకము చేకొని చనువాఁడ
ననవుఁడు వెఱఁగంది యంత నా లేమ, వినయోక్తు లెసఁగ నవ్విభున కిట్లనియె
నీ సదాచారున కీ జితేంద్రియున, కీ సత్యరతునకు నీ శుభమూర్తి కీ
కీ దయాంభోనిధి కీ పవిత్రునకు, నే దెస వర్తించె నే దోషమనిన
నల సుకేశాఖ్యున కా సంశ్రుతికిని, వెలయ జన్మించిన విపులప్రతాపుఁ
డా మాల్యవంతుని యనుజాని పట్టి, భామినీ మణియనఁ బరఁగు కైకేసి
సంతానవాంఛ నీ సంయమీశ్వరుని, నంతయుఁ బ్రార్థించ నట్లకాకనుచుఁ
బలికె బోఁకునఁ గాని భామిని కోర్కి, తలకూర్పలేక తద్దయు నున్న వాఁడు
ఋతుకాలముల నొక్క ఋతువుఁ దప్పినను, గతిలేదు తమ పితృగణముల కట్లు
తరుణి పుష్పవతియై తక్కియుండఁగను, బురుషుఁ డొం డారికిఁ బోవంగఁ దగదు
పోయిన దోషంబు పొందెడు నతని, కాయంబులోన దుఃఖంబులు పెరుఁగుఁ
దమనివాసముల నెంతయుఁ బ్రేమనుండి, తమి యెల్ల నావేళఁ దప్పించిరేని
యల బ్రహ్మకును భ్రూణహత్యాదోషంబు, నలవడఁ బ్రాపించు నాఁట మర్త్యులెంత
పదిఋతువులు దప్పె భామినికిపుడు, కదియఁడు నా దోష గతి యెంత లేదు
అని పక్షి తన ప్రియురాలితోఁ జెప్ప, విని సమ్మతించె నవ్విధి తన్ను గుఱిచి
యూనిన భక్తితో నున్న కైకేసి, పూనిక యెఱిఁగి యప్పుడు విశ్రవసుఁడు
తనయాత్మ ఋతువుల దశకంబు నిలిపి, గొనకొని యాయింతిఁ గూడెఁ గూడుటయు
నంతే నా నెలఁతయు ననురాగమందెఁ, గొంతకాలమునకు గురుగర్భయైన
నిమదకోటులు మేఘనీలదేహంబు, మిడుగుఱుల్ రాలెడి మిడి కన్నుఁగవయు
నిరువదిచేతులు నీరైదుతలలు, మురతరోష్ఠంబులు నుగ్రతేజంబుఁ
గలపుత్రు నొక్కనిఁ గాంచె నాలోనఁ, గేయ నెత్తురువాన ఘనరాసి గురిసె
నినుని తేజము మాసె నిలఁ జుక్కలురిలెఁ, పెను గాలి విడివలెఁ బృథివి కంపించెఁ
మఱియును నుత్పాతముల్ మఱియెల్ల చోటఁ, దఱచయ్యె నంత నాతనయుని జూచి
యలవడ గుణనామమని విశ్రవసుఁడు, తలపోసి యాతని దశకంఠుఁడనియె
మనుజేంద్ర యావెనక మహనీయశీలుఁ, డనుపమ భుజగానుఁ డఖిల నిర్జయుఁడు
శతబాహువిక్రమసమవర్తి సముఁడు, కతినాత్ముఁడగు కుంభకర్ణుని గనియె
నప్పుడు దిగ్భ్రమయు పర్వె, భాస్కరుఁడు, చెప్పనగ్గలముగా సృష్టివాపోయె

కలఁగె పయోధులు కంపించె ధరణి, కులగిరుల్ గదలె దిక్కులు ప్రక్కలయ్యె
నాకంబు చెదరెఁ బినాకి కంపించెఁ, జీకాకుపడియె నశేషలోకంబు
కోఱగానివేషంబు ఘోరమై తోఁప, మఱిశూర్పణఖయును మలినాంగిఁ గనియెఁ
బిదపఁ ధర్మాత్ము విభీషణుఁ గాంచి, మదిముదంబందె నామత్తేభగమన
మఱిసుమాలిని పుత్త్రి మదిరాయతాక్షి, వఱలుపుష్పోత్కట వడసె నస్తాని
కరమర్థిఁ బుత్త్రార్థిఁ గవయుటఁ జేసి, ఖరదూషణాదులఁ; గాంతయుఁ గనెను
కరమర్థిఁగొని కొంతకాలంబు చనఁగఁ, దరుణి యెంతయుఁ బోయెఁ దనమేను దొరఁగి.
వారంతఁ బెరిఁగిరి వనధామములందుఁ, గ్రూరులై చరియించి కుంభకర్ణుండు
పరమధర్మాత్ములఁ బట్టి బిట్టల్కఁ, బొరిఁబ్రింగుచుండును భువనంబులదర
రావణుం డఖిలవిద్రావణుండగుచు, దేవగంధర్వాది దివిజులనెల్ల
గారింపుచును గడుఁ గష్టవర్తనల, వారక చరియించు వారని కడిమి
నిగమశాస్త్రాభ్యాస నిరతుఁడై నియతి, జగములోనన విభీషణుఁడు వర్తించు
ఖరదూషణాదులు కడకతోఁ బోయి, యరుదైన దండకాటవినుండిరంత
మనుజేంద్ర యొకనాఁడు మహనీయభూతిఁ, దనరుపుష్పకమెక్కి తండ్రికి మ్రొక్క
ఘనవీథిఁ జనుదేరఁ గైకేసి ధనదుఁ, గనుఁగొని దశకంఠు కడకు నేతెంచి
చూచితె యీయన్న సురుచిరతేజుఁ, డీచందమున నీవు నెన్నఁడొప్పెదవు
నామనోరథమార నందనయాత్మ, నామెయి గైకొనుమయ్య నీవింక
ననవుడు తల్లితో నాతఁడిట్లనియెఁ, గొనకొని పరమేష్ఠిఁ గోరి మెప్పించి
యీతనికంటె నే నెక్కుడు పొలుతు, నోతల్లి వత్తు నీడొందె నీతనికి
నెమ్మది వగవక నీవుండుమనుచుఁ, దమ్ములుఁ దానును దశకంఠుఁడజుని
గనుభక్తితోడ గోకర్ణాశ్రమంబు, కడకేగి తపములు గావించిరనిన,
నేవెంటతపములం దెవ్వరు చేసి, రేవరంబులు గాంచి రెఱిఁగింపుమనఘ
యనవుఁడు మునినాథుఁ డవనీశుఁ జూచి, వినుకుంభకర్ణుండు విమలాత్ముఁడగుచు
మహనీయపంచాగ్ని మధ్యంబునందు, విహితక్రమంబుల వేఁడివేసవుల
వీరాసనస్థితి విలసిల్లి వాన, వారక నానుచు వానకాలమున,
నాకంఠజలమగ్నుఁడై ఘోరనియతి, చేకొనివిడువక శీతకాలమున
నరుదారనిబ్బంగి నతినిష్ఠఁదపము, చరియించెఁ బదివేలసంవత్సరములు
అకలంకమానసుండై విభీషణుఁడు, సకలేంద్రియంబులు సరినిగ్రహించి
యొమువేలబ్దంబు లవనిపై నేక, పాదస్థుఁడై యూర్ధ్వబాహుఁడై మఱియు

నైనవేలేండ్లు నుగ్రాంశుఁగన్గొనుచు, నాదరంబునఁజేసె నత్యుగ్రతపము
అతినిష్ఠదశకంఠుఁడనశనవ్రతము, మతిఁబూనివేయేండ్లు మసలకసూది
మొనమీఁదనిలిచి యిమ్ముగఁజేతుననుచు, ఘనమైన తపము సంకల్పంబుసేసి.
కమలగర్భునినాత్మ కమలమందునిచి, విమలదీక్షస్థితి వేడ్కతో నిలిచి
యాహారతృష్ణనిద్రలన్నియుమాని, యూహించి నిష్ఠతో నుండె వేయేండ్లు
అంతట బ్రహ్మ తన్నాలింపకున్న, సంతోషమునుబొంది చలముపెంపెక్క
నేకపాదస్థుఁడై యెలమిఁబెంపొంది, చేకొని యిరువదిచేతులు మొగిచి
యూనిననిష్ఠతోనుండెవేయేండ్లు, దానికి నాబ్రహ్మ దయఁజూపకున్న
ధరణిపై నక్షీణతోఁ దలక్రిందుగాఁగ, వర్షకాలంబునఁ జడిబట్టబైట
శీతకాలంబునఁ జిత్రమౌచుండ, లోఁతైనకొలఁకులలోపలనుండి
మంచువేసవికారుమంటలు నిగుడ, యొండొండకలిసిన నోడకనిలిచి
భానుమయూఖముల్ పైఁబాఱుచుండ, మానైనపంచాగ్ని మధ్యంబునందు
నేవికాలత్రయ మెడపకనియతి, నాచరించెను దపమ్ము వేయేండ్లు
అంత వారిజగర్భుఁడాత్మలోఁదన్ను, నెంతయుఁ దలఁపక యెఱుఁగనట్లున్నఁ
దగహోమగుండంబుఁ ద్రవ్వించియచటఁ, దగినద్రవ్యంబులు తానె తెప్పించి
నిగమకల్పితతంత్రనిచయంబుతోడ, నగణితంబుగ వేడ్క నగ్నిసంధించి
పద్మాసనంబిడి పఙ్క్తికంధరుఁడు, పద్మజుఁదనమనఃపద్మమందునిచి
ప్రథమమస్తకముఁ దాఁబటుగతిఁద్రుంచి, ప్రథమాహుతియుఁగాఁగఁ బావకులోన
వేల్చెనథర్వణవేదమంత్రముల, వేల్చిన నదిగాల్ప వెఱచియుండుటయు
నగ్నితోఁగోపించి యప్పుడునూఁద, భగ్నమయ్యెను దలపావకులోన
నూటేండ్లకొక తలనూకడగాఁగ, మాఱులేకిబ్భంగి మసలనీకదిమి
తరిగొనియొక్కొక్క తలఁగోసికోసి, యురుగ్రుమ్మియిటువలె నత్తెఱనొకటి
తక్కకతొమ్మిది తలలోలివేల్చి, చిక్కినతలఁగోయఁ జేయిచాఁచుటయు
నందెమంటలు మింటనాయింద్రపురము, నందినభీతిల్లి యప్పురందరుఁడు
నమరులు తనుగొల్వ నధికవేగమునఁ, గ్రమమొప్పఁగమలజుకడ కేగుదెంచి
యవధారుదేవదశాస్యుండు నేఁడు, తవిలియు నతిఘోరతపమథిఁబూని
తలలు తొమ్మిదిగోసి తడయకవేల్చి, తలయొక్కటియు వేల్పఁదలకొన్నవాఁడు
ఆతలవేల్చిన నాయగ్నియెగసి, భూతలంబంతయుఁ బొరిపొరిఁగాల్చ
విగిడి లోకములెల్ల నీఱుగావించు, మిగులనాక్రోశించి మిన్నులఁబ్రాఁకు

పాకశాసనసన్నిభ వచ్చి యోయాయసుర, వాలించి వరములు వడసినీవన్న
బ్రహ్మహత్యయు నెంత ప్రబలి లోకముల, బ్రహ్మాదిసురలను బాధింపకున్నె
యనఘాత్మ పాలింపు. మాలనిశేషము, నని విన్నపము సేయ నంబుజోదరుఁడు
మనమునఁ గరుణించి మహితాత్ముఁడగుచుఁ, జనుదెంచి సురమునిసంఘముల్ గొల్వ
వచ్చి యాదశకంఠు వద్దన నిల్చి, యిచ్ఛదవరము నీయిష్ట మేమనఁగ
మనమున దశకంఠుఁ డాక్రోశమునను, తనతలఁ జూచి యాధాతకిట్లనియె
నడిగినవరముల నధికతో నాకుఁ, గడుఁగృపనిచ్చినఁ గైకొందుఁగాని
దేవతలొగి మెచ్చఁగ నిపరి యీశిరము, పావకజ్వాలలఁ బడవేల్తుననిన
నోవత్స వత్స తెంపునకు నీవింక, భావింపఁగా నీవు పటుసాహసుఁడవు
మెచ్చితిఁ దపము నీ మెడవీఁడి వాలుఁ, బుచ్చమే మిటు వరంబులు వేఁడుమనిన
ననురాగమును బొంది యపుడు విధాతఁ, గనుఁగొని వినతుఁడై కరములు మొగిచి
నరవానరాదులు నాకొక తృణము, సరకుగాఁగొన నల్ప జంతుజాలములఁ
బక్షీంద్రగంధర్వపన్నగదివిజ, యక్షరాక్షసదానవాదులచేత
సరసిజాసన నాకుఁ జావు లేకుండఁ, గరుణించి వరమిత్తుఁగాక నీ వనఘ
యడిగెదఁ దెగినచో నామస్తకములు, గడిమినప్పుడు మొల్వఁగా నిమ్మ యొకటి
పీఁకతోఁ ద్రిభువనవిజయంబు నాకుఁ, గైకొని భోగింపఁగా నిమ్మ యొకటి
యనవుఁడు నాబ్రహ్మ యగుఁగాక యనుచుఁ, గొనకొన్న కృపతోడఁ గోరి యిట్లనియె
ననఘాత్మ యీకుండలాకృతి నిప్పు, డనయంబు దీపించు నమృత మీనాభి
గనుఁగొన నొరులకుఁ గానరాకుండ, నొనరించుకుండ మాయొగి నేమటకుము
అమృతంబునుండిన యంతకాలంబు, నమృతత్త్వమూలమై యాననాబ్జములు
మొలపించు నది వోవ మొలవకయుండుగు, ననఘ బలోదగ్ర యమృత మేమటకు
మనిపలికి వరమిచ్చె నంతటిలోన, దనుజాధిపతికి నత్తలలొలి మొలచె
నంత నాపద్మజుఁడా విభీషణుని, సంతోషమునఁ గాంచి సదయుఁడై పత్త్రి—
వదనునకిచ్చినవరములన్నియును, ముదమొందఁగాఁ జెప్పి మొగినిట్టులనియె
ననఘాత్మ యీదశాననునాభినమృత, మనలాస్త్రమునఁ గ్రుంకునని యొఱింగించి
మఱినూటతొమ్మిది మాఱులదాఁక, నరయసుధాస్పర్శనంబునఁ జేసి
మొలచును తలలు నిమ్ములనటమీఁదఁ, దలకొని యతఁడొంటితలతో ననుండు
ననుచు రహస్యంబులైన వాక్యములు, వినిపించి యతనితో వేధ యిట్లనియె
వరమేమి వేఁడుము వత్స! నీవనుడు, వరద నాకెంతయు వాత్సల్యమొప్ప

నిర్మలగుణజాలు నెఱిగుణశీలుఁ, గర్మవిదూరు లోకత్రయాధారుఁ
బురుషోత్తమాచ్యుతుఁ బుండరీకాక్షు, చరణాబ్జముల భక్తి చాల నాకిమ్ము
పడయరానివి లేవు పరమధర్మములు. పడయ దుర్లభమైన బ్రహ్మాస్త్రమిచ్చి
కమలసంభవ నన్నుఁ గరుణింపుమనిన, నమర నారెంటితో నమరత్వమిచ్చి
సదయాంచితబుద్ధిఁ గుంభకర్ణునకు, వరమిచ్చువేడ్క నవ్వాణి చేగుదేర
ముకుళితహస్తులై ముందట నిలిచి, సకలదేవతలు నాచతురాస్యుఁ గనిరి
వారిజాసన వీరు వరములీవలదు, క్రూరాత్ముఁ డగుచున్న కుంభకర్ణునకు
వాఁడిమిఁ గడుఁ బ్రాలి వరశక్తిలేని, వాఁడ వ్రగతిలేని నందనచరుల
నచ్చరలేముల నమరకన్యకల, విచ్చలవిడిఁ బట్టి వెసఁ బ్రమింగుచుండు
మఱియును నరుని మాంసాశియగుచు, వెఱపించు లోకముల్ వీఁడు సంతతము
వరముల నిచ్చిన వాసవప్రభృతి, సురలకతఁడు మనశ్శల్యంబుగాఁడె
మూఁడులోకంబులు మొగిఁ బొఱఁబ్రమింగు, వేఁడిమి చూపఁడె వీఁడేపు మిగిలి
యటుగాన వరరూపమగు శాపమిచ్చి, కుటిలాత్ముఁ డాతని క్రొవ్వార్పవలయు
ననివిన్నవించిన నవుఁగాక యనుచు, వనజాసనుఁడు సరస్వతిఁ దలంచుటయు
భారతియును వచ్చి పద్మజుఁ బ్రోల, గారవంబున హస్తకమలముల్ మొగిచి
పనియేమి నావుడు పరమేష్ఠి పలికె, వనజాక్షి నీవెల్ల వారిజిహ్వలను
గల్గియుండుదు కుంభకర్ణుని జిహ్వ, నెలకొని తప్పాడు నీవంచుఁ బనిచి
వనజాసనుఁడు వచ్చి వరమేమి వేఁడు, కొనుము నీవనిన నాకుంభకర్ణుండు
యాఱేసి నెలలు నిద్రావస్థనుండి, తేఱుట తుదినొక్క దివసంబునందుఁ
గలుగంగ నాకిమ్ము కరుణతో ననుడుఁ, బలుక నవ్వరమిచ్చి బ్రహ్మ దాఁ జనియె
నప్పుడు వాణియు నాకుంభకర్ణు, తప్పులు పలికించి తాఁ బాసి చనఁగ
నీమాట నానోటి కేలొకో వచ్చె, నేమని వేఁడితి నీవరం బకట
యిగవంద నిదియున్న హృదయంబులోనఁ, గరమర్థిఁ దలఁచిన కార్యంబు కాదు
పరికింప దైవంబు ప్రతికూలమవుట, నరవేది నాకొక్క విపరీతమయ్యె
ననుచు విచారింప నంత రావణుఁడు, తనరు తేజముతోడ దండముల్ గొనుచు
ననుపమశ్లేష్మాతకాహ్వయంబైన, వనములోపలి కేగి వర్తించుచుండ
వారిజాసనుచేత వరములు వడసి, వారువచ్చుటవిని వసుమతీస్థలికిఁ
బాతాళమున నుండి పరివారసహితుఁ, డైతనూజులు మంత్రులగు విరూపాక్షు
శూలోత్తముని బ్రహస్తుని మహోదరుని, మారీచుఁ గొనుచు సుమాలి యేతెంచి

పౌలస్త్యపుంగవుఁ బఙ్క్తికంధరుని, నాలింగనముఁ జేసి యతనితో ననియె
ఘనుఁడ చిత్తంబునఁ గలమనోరథము, లనువార సిద్ధించె నధికభాగ్యమున
ప్రావాలు తేజంబున వరములు వడసి, త్రిలోకమున నీకు నెదురెవ్వరింక
వినుము విష్ణున కేము వెఱచి పాతాళ, మున కేగితిమి భయంబున లంక విడచి
యసమానవిక్రమ యావిష్ణు వలన, నెసఁగినభయము మాకిటమీఁద లేదు
బహుకాలమీలంక పాలించినాము, మహిమతో మేమున్న మనపట్టణంబు
నెలకొని సొంపార నీయన్న ధనదుఁ, డెలమి నప్పర మిప్పు డేలుచున్నాఁడు
పరఁగ నెయ్యము మున్న పాటించి యుండు, పరిహరించిన లంక బలిమిఁ జేకొనుము
లంకాధిపత్యంబులం బొందు నీవు, కొంకక రాక్షస కులముద్ధరింపు
మాకు రాజవు నీవ మఱి దిక్కు నీవ, కైకొని పాలింతుగాక నీవనిన
నతనితో రావణుం డనియె వైశ్రవణుఁ, డతులతేజుఁడు నాకు నధిక మాన్యుండు
పితృసమానుఁడు గాఁడె పెద్దవాఁడెందు, హితమైనఁ దగునె మీకిట్లాడ ననుచుఁ
ద్రోచిపుచ్చిన ప్రహస్తుండును నవస, రోచితంబగు వాక్య మొక్కటిఁ బలికెఁ
దలఁపక దశకంఠ తగునె యీపలుకుఁ, బలుక శూరులకు సౌభ్రాత్ర మెక్కడిది
యక్కయుఁ జెల్లెలు నగువారు గారె, యక్కశ్యపుని పత్ను లదితియు దితియు
నన్నదమ్ములు గారె యన్యోన్యశత్రు, లన్నెలంతల పుత్రులగు సురాసురులు
వనశైలసాగరపతియైన వసుధ, తనరఁ గశ్యపునకై దైత్యులేలఁగను
వారి నాలములోన వధియించి విష్ణుఁ, డారంగఁ ద్రైలోక్య మమరుల కీఁడె
దేవాసురులకైనఁ దెఱఁగుచింతించి, నీవు గైకొను రాజనీతిమార్గంబు
ననిపల్క మదిలోన నాదశాననుఁడు, ననువుగా నూహించి యౌఁగాక యనుచుఁ
బలికె నిశాచరబలముతోఁ గూడి, యలరి యప్పుడు త్రికూటాద్రికి నరిగి
యెలమిఁ బ్రహస్తుని నీక్షించి పలికె, నలఘు విచారనివర్ధకు కడకుఁ
బ్రియమారఁ జని యాకుబేరునితోడ, నయశాలివై పల్కు నాపల్కు గాఁగ
ముదమున నీలంక మొదలు సుమాలి, మొదలైన రాక్షసముఖ్యులుండుదురు
మావారిపురమిది మాకు నీవిచ్చి, పోవుట తగవని పొందుగాఁ బలుకు
మనఁ బ్రహస్తుండేగి యామాటలెల్ల, వినిపింప నతనితో విత్తేశుఁ డనియె
విను రాక్షసులు లంక విడచినపిదపఁ, దనర నిందున్నాఁడఁ దండ్రి పంపునను
మానుగా నేను సమస్త రాక్షసుల, దానవనాథులఁ దగసత్కరించి
యీలంక యేలితి నిదినాకుఁ దనకుఁ, బోలంగ నూహింపఁ బొత్తులపురము

తగవుతో నీలంక తనకును నేల, నగునంచుఁ బల్కి యాతనివీడుకొల్పి
చని విశ్రవసునకు సద్భక్తి మ్రొక్కి, ధనదుఁడు నప్పుడాతండ్రితో ననియెఁ
దనరారు నీలంక తనపురంబనుచు, ననఘాత్మ దశకంఠుఁడడుగఁ బుత్తెంచె
నేమియానతి నాకు నిటమీఁదననుడు, నామహాఘనతేజుఁ డతనితో ననియె
నీలంకఁగొనియెడ నేనంచునతఁడు, పౌలస్త్యనాతోడఁ బలుమాఱుఁ జెప్పెఁ
జెప్పినఁ గోపించి చెడవిచారించి, యొప్పఁగాపలవదీ యుద్యోగమనిన
వరగర్వమునఁ జేసి వాఁడు నామాట, సరకుచేయకపోయెఁ జండకోపమున
నీవింక నాలంక నిలువఁగవలదు, వేవేగ బలసమన్వితుఁడవై వెడలి
చారుసంపదలతో సామగ్రి మెఱసి, గారవంబున రమ్ము కైలాసగిరికి
నంబుభానుప్రభ నమరు హేమార, విందదళీయుతవిమలోరుకమల
యనుపమసారసహంసనాదములఁ, దనరారుచున్న మందాకిని గలదు
కిన్నర గంధర్వ గీర్వాణవరులు, చెన్నార నప్సర స్త్రీలును నందు
కమలకల్హారాది గంధవాసనల, నమరు సైకతముల్మనాడుచుండుదురు
వరగర్వితుండైన వానితో వైర, మరయనీకేటికి ననఁ గుబేరుండు
తనయులఁ గాంతలఁ దగ మంత్రివరుల, నొనరంగ భృత్యుల నోలిఁ బౌరులను
వరరత్నకాంచన వాహనాదులను, వెరవారఁగాఁ గొని వెడలి వేచనియె
ధనపుఁ డేగినవెనకఁ దత్పురం బొప్పెఁ, గనకనానారత్న ఖచితసౌధముల
నంత దశగ్రీవుఁ డనుజులుఁ దాను, సంతోషమును బొంది సచివులతోడ
బహురత్నతోరణబహుకేతునికర, మహనీయవీథుల మహిమఁగన్గొనుచు
భటభుజార్గళ హేతి బహువిస్ఫులింగ, పటలంబు దినకరప్రభల, గిట్వరప
విలసిల్లులంకాప్రవేశంబుఁ జేసి, యలరి ప్రహస్తుని యనుమతంబునను
బరఁగ లంకారాజ్యపట్టాభిషేక, మిరవందఁ గైకొని యెలమి శోభిల్లె
ధనదుఁడు నటయంతఁదండ్రివాక్యమున, ననువందరజతాద్రి కరిగితానచట
నమరేంద్రుపురికంటె నభిరామలీల, నమరంగరచియించె నలకయన్పురము
నాపురంబునరాజ్యమర్థితో ధనదుఁ, డేపారఁజేయంగ నిటలంకలోన
దశకంధరుండును దమ్ములతోన, విశదంబుగా నర్థవిధి విచారించి
యొలమి విద్యుజ్జిహ్వుఁడీశూర్పణఖకుఁ, దలపోసిచూడఁగాఁ దగువరుండనుచు
నమరఁ బెండిలిసేసె నంతటమీఁద, రమణితో మృగయాభిరతి నొకనాఁడు
దిరుగుచు వనభూమి దితిసూను మయుని, దరలాక్షి నాతని తనయనీక్షించి

యీవనంబున జను లెవ్వరు మెలఁగ, రీవేళ వతిఁ తుష్టియింతితోడ
ననిన నామయుడంత నతని వీక్షించి, తనదువృత్తాంతమంతయుఁ జెప్పఁదొడఁగె
యామినీచరనాథ యాకశ్యపునకు, భామయౌ దితికిని బ్రభవించినాఁడ
నేమయుఁ డనునాఁడ హితబుద్ధితోడ, యామినీచరనాథ యమరులు నాకు
హేమనా నచ్చర నిచ్చిరేనందుఁ, బ్రేమతో నిచ్చినఁ బ్రీతిఁగైకొంటి
మఱవక వేయేండ్లు మన్మథసుఖము, పరమానురక్తిమై పాటించుచుండఁ
బదునాలుగేండ్లకు భామావియోగ, మది దైవగతిఁగల్గె నంత నేనలసి,
నాహేమవతిఁగాంచు నాహేమగృహము, లోహేమకై వగలుడుపంగలేక
పరమతపోవృత్తిఁ బరమేశుఁగూర్చి, యరయసంతానేచ్ఛ నర్థితోఁ జేయ
గరళకంధరుండంతఁ గరుణించి నాకు, వరరూపవతియైన వామాక్షినిచ్చె
నరయ మందోదరి యనఁదగినట్టి, పేరనొప్పుచునున్న పువ్వులబోఁడిఁ
గమనీయకాంతి నిక్కన్యకననిన, నమరకంటకుఁ డంత నాశ్చర్యమంది
యనఘాత్మ నీకన్యనా సదాశివుఁడు, గొనకొని నీకెట్లు కూఁతుగానిచ్చె
వినిపింపుమనవుడు వేడ్కతోననియె, ఘనభుజుఁడగు పత్రికంఠుతో మయుఁడు
తలకొని హిమనగాత్మజ యొక్కనాఁడు, యలర మై మర్దనఁ మథిఁగావించి
దేహపంకంబెల్లఁ దెఱఁగొప్పఁ బెట్టి, యూహింప నరుదైన యొప్పగువనిత
రూపంబుసౌభాగ్య రూపురేఖలను, నోపికతోడుత నొకబొమ్మఁజేసి
పరమేశునకుఁ జూపి ఫాలాక్షుఁ దీని, కిరవంద నాయువు నేపారనొసఁగి
సమరోర్వి నమరుల సాధించునట్టి, యమితబలోదగ్రుఁ డగువానికిమ్ము
అనవుడు హరుఁడప్పు డౌఁగాక యనుచు, ననయంబుఁ గరుణించె నంతట నదియు
నజరామరత్వంబు నతిరూపునగుచు, భుజగకంకణుఁ బ్రేమఁ బొలుపారనిలువ
నరయ మందోదరి యనునామమిచ్చి, కరమర్థి నాయింతి గనుఁగొని మదిని
నంగజహరుఁడంత నతికాముఁ డగుచు, నంగజసుఖలీల ననుభవించుటయు
నమరెడు గర్భంబు నగుట దాఁజూచి, పురహరుతోఁ గోపమొదవ నిట్లనియె
నిరుపమంబగుచున్న నీకీర్తి దూలి, పరకాంతఁ గలసితి పాతకంబనక
నశుచిత్వకారణ మటుమీఁదఁ గలుగఁ, జళుబుద్ధి యిది దేవ భావింపవైతి
విదియు నానేరమ యొసఁగిన తెరవు, నదయత నిను దూర నదిపనిలేదు
ఇంక నీరూపంబు నిట్లుండెనేని, పంకజాక్షిని నీవు పాయఁగలేవు
గాన నీరూపు నీకాంతకు వలవ, దానేరమె చాలు నట్లయినదాని.

నైన మండూకమై యమరఁగా నీయు, మనవుకు శివుఁడంత నట్లకావింప
వెరవుగా మండూకవేషంబుఁ దాల్చి, యిరవుగా నున్నంత హిమశైలసుతయు
భూతేశు తొల్లింటి పుణ్యరూపంబు, నే తెఱంగునఁ గల్గు నిటుమీఁద ననిన
నంతటఁ గరుణించి యాపినాకియును, నింతితో వెఱవొప్ప నిట్లని పలికెఁ
గొంతకాలమునకుఁ గువలయంబునను, సత్యక్షిమయుఁ డని జన్మించితనకు
సంతతివేఁడ నిచ్చటికి నే తేర, నంతటనిన్నిత్తు నతని కాత్మజగ
సంతోషమున నీదు సౌందర్యమప్పు, డెంతయు వేడ్కతో నీవు ధరించి
వరగర్వమునఁ జేసి ప్రాలుచునుండు, వరుఁడు రావణునకు వనితవుగమ్ము
ఆవరగర్భంబు నందు జన్మించు, నావరవరుఁడు దానవుల గెలిచి
తరువాత రఘుకులోద్భవుఁడైన రాము, ధరణీంద్రు ననుజు చేతఁ జగముల్ బొగడ
మృతిఁబొంది లక్ష్మీసమేతుఁడౌ వాని, గతివేగఁ గనువాఁడు కమలాయతాక్షి
యనవుఁడు మండూకమై యుండెనదియు, గొనకొని పదివేల ఘోరవర్షములు
నంతట నీవునునావిశ్రవసున, కెంతయుఁ బ్రియమార నెలమిజన్మించి
తేనును జనుదెంచి యీశు సర్వేశు, మానినిభక్తి నామనమున నిలిపి,
పుత్రార్థినై తపంబొనరింప శైల, పతిజావిభుండు నీపాలఁతి నాకిచ్చి
నిచ్చినఁ దోడ్కొని చేనునాపురికి, వచ్చిన నొకనాఁడు వాత్సల్యమొప్ప
నారంగఁ బ్రార్థించి యడుగ నవ్విధము, నీరూపమెల్లను నీపుత్రినాకుఁ
బరమపరిజ్ఞానభావదానగుట, నరయంగఁ దన తెఱంగంతయుఁ జెప్పె
నటుగాన నీసాధ్వి నమరులకంటెఁ, బటుతేజమమరత్వ భాతిఁ జెన్నొందె
వరుఁడు నీకన్యకు వలయుటఁజేసి, వరునిన్నుఁ గోరిచి వచ్చినవాఁడఁ
నాఁడుబిడ్డలఁగన్న యటుమీఁద నెట్టి, వాఁడువాడిమి చెడవలయునవ్వలకు
నందనులిరువురు నాకు మాయావి, దుందుభులనఁగ నుద్ధురపరాక్రములు
నని చెప్పి నీ తెఱంగంతయుఁ జెప్ప, మునిన నమ్మెయిఁ జూచి యాదశాననుఁడు
లలితమై యొప్పు పులస్త్యవంశమున, నెలమిఁబుట్టినవాఁడ వేదశాననుఁడ
ననిపల్కువిని కూఁతునతనికీఁదలఁచి, మనమున సంతోషమగ్నుఁడైమయుఁడు
ఆపఙ్క్తికంధరు హస్తంబుఁబట్టి, యీపంకజానన నిచ్చితి నీకుఁ
బౌలస్త్యకులవర్య పత్నిగానింక, నీలేమ వరియింపు మింపుసొంపార
నమరమండోదరియనఁగ నీవికచ, కమలాస్యననుఁ జనకన్య వీక్షించి
లక్షణరూపాదులకు మెచ్చియగ్ని, సాక్షిగా వరియించె సమ్మదంబలర

నీశక్తి సౌమిత్రి నిలఁగూలనేసె, నాశక్తియును గాంచె నమ్మయుచేత
బలపరాక్రమశాలి పఙ్క్తికంధరుఁడు, లలనాసమేతుఁడై లంకకేతెంచి
బలిమన్నరాసైన పద్మాయతాక్షి, యలమవహ్నిజ్వాలయనుదానిఁ దెచ్చి
వర్ధిల్లఁదగినవివాహంబు కుంభ, కర్ణున కొనరించెఁ గడుసమ్మదమున
సరమయన్ కన్యక శైలూషుఁడనఁగఁ, బరఁగుగంధర్వాధిపతిపుత్రిఁ దెచ్చి
సముచితస్థితి సర్వసామగ్రితోడ, నమరఁ బెండిలిసేసె నా విభీషణున
కంతనాపౌలస్త్యులతిపలుఁదారు, నెంతేయుఁ బ్రియమున హృదయంబు లలరఁ
దగ నందనమునఁ గంధర్వులఁబోలె, నొగి వినోదించుచునుండిరంతటను
నిలనింద్రజిత్తని యొప్పనిజనులు, పిలుతురెవ్వని నట్టి పృథులవిక్రముని
శితికంఠువీర్యవిశేషంబువలన, సుతుని మండోదరి సొంపారఁగాంచె.
నతఁడు జన్మించిన యప్పుడు ధాత్రి, ధృతిఁదూలి యదరె నాదిగ్గజాలు బెదర
నుదుతర మేఘంబు లుఱిమిన భంగిఁ, బురజనంబులు భీతిఁ బొందిరచ్చటయు
నందనునకు మేఘనాదుఁడన్నామ, మందంబుగాఁ జేసె నాదశాననుఁడు
నగరిలో నామేఘనాదుఁడునంత, నొగినాఁడునాఁటికి నొదవంగ నచట
నిమ్ముల మును బ్రహ్మయిచ్చిననిదుర, గ్రమ్మటియును గుంభకర్ణుండువచ్చి
నన్ను నిద్దుర దశాననుఁడ! బాధించు, చున్నది నాకుండ నొకయిల్లువలయు
ననవుడు దశకంఠుఁడప్పుడు తక్షకులఁ, బనిచె ననేకుల బహుశిల్పనిధుల
వారును వెస నేగ వరచిత్రరచన, లారంగఁ దమనేర్పులవంద మెఱసె
తారాచలోన్నతిఁ దనరారి లోన, మేరుగుహాంతరమితి నొప్పమిగిలి
వివరింప బారలవేలుపొడవునూఱు, లవి మూఁడువేలును నన్నూరునిడుపు
గలిగిసముజ్జ్వల ఘనపులఁ దనరి, లలిరత్నతోరణాలంకృతం బగుచు
హాటకరత్నమయస్తంభతతులఁ, బాటిల్లు మణిసాలభంజికావళుల
రమణీయబహురత్నరచితవేదికలఁ, గమనీయగతి నొప్పఁ గట్టిరి గృహము
నకుంభకర్ణుండు నమ్మందిరమునఁ, బెక్కువేలేండ్లను బెనుమబ్బు గవిసి
నిదురఁబోవఁగ లంక నిచ్చలు పఙ్క్తి, వదనుండు వెలువడి వసుధఁ గ్రుమ్మరుచు
సురల భూసురల యక్షులఁ బన్నగులను, బోరివెట్టి చంపుచు భువనముల్ బెదర
నందనోద్యానాది నానావనంబు, లందుఁ జరించుచు నధికదర్పమున
నాఁకలేకేపారు ననిలుండు పోలె, వీఁక వృక్షంబులు విఱిచివైచుచును
మదపుటేనుఁగుభంగి మట్టిమల్లాడి, నదులుఁగోరాడుచు నలిరేగి మఱియుఁ

జటులవజ్రముఁబోలె శైలశృంగములఁ, బటుభుజార్గళమునఁ బగులవేయుచును
బుడమిపైఁగలయట్టి పుణ్యాశ్రమంబు, లెడపక చెఱుపుచు నిజభంగిఁదిరుగ
దశకంఠుఁడటుజగద్బాధకుండగుట, విశదంబుగావిని వెసఁగుబేరుండు
తనతమ్ముఁడైన యాదశకంధరునకు, నొనర బుద్ధులు సెప్పనొగిఁబంపమాత
చనుదెంచి యతఁడును సంతోషమెసఁగ, ననువిభీషణుఁగాంచి మొగిఁ బూజ వడసి
ధనపతికుశలంబుఁ దక్కినబంధు. జనుల సేమంబులు సకలకార్యములుఁ
నలర విభీషణుఁడడుగంగఁ జెప్పి, వలఁతియై యెఱిగించె వచ్చినపనులు
నంతదశగ్రీవు డధికతేజమున, నెంతయు నలరి కొల్విచ్చియుండఁగను
సమ్మదమ్మున విభీషణుఁడు తోడొచు, నిమ్ముల మొఱఁబెట్టనెలమి మ్రొక్కుచును
విత్తాధిపతిమాత వినయంబుతోడ, దత్తావధానుఁడై దశకంఠుఁజూచి
తగలోకవార్తలు దడవుచో సమయ, మగుటయు ముకుళితహస్తుఁడైపలికెఁ
ప్రీతి మీయన్నకుబేరుండు నన్ను, దూతగాఁబుత్తెంచె దోషాచరేంద్ర
మీకులంబున కెల్ల మేలైనపలుకు, లాకుబేరుఁడు సెప్పుచున్నాఁడు వినుము
పెక్కనాచారముల్ పేర్చికావించి, తెక్కుడుమదముతో నేఁచితి సురల
నందనవనతరుల్ నఱిమిఱివిఱిచి, తందంద బాధించి తఖిలసంయముల
కులములన్నియు నొక్కకులముగా బలిమిఁ, గలఁచితెంతయు నన్నుఁగైకొనవైతి
వెఱుఁగక పిన్నవాఁడెంత చేసినను, నెఱిబుద్ధిసెప్పుట నీతిపెద్దలకు
నీయనాచారంబు లిటమీఁదసైనఁ, జేయకధర్మంబుఁ జేకొనినడువు
చెడుత్రోవ వల దేనుశివునకుఁ దొల్లి, తడయక తుహినాద్రిఁ దపము సేయఁగను
పరమేశుతోడ నాపార్వతీదేవి, చరియింపుచుండ నాచంద్రశేఖరుని
వలలంగఁ జూచుచో వామనేత్రమున, నెఱుఁగక పొడగంటి హిమశైలపుత్రిఁ
దడయక నాకన్నుదగ్ధమై చూడఁ, గడునొప్పు దూలి పింగళవర్ణమగుడు
నంతనక్కడనుండ కందువేఱొక్క, వింతయాశ్రమమేను వెసనాశ్రయించి
యచటనె నూఱేఁడులాహారముడిగి, యచలితస్థితిఁదప మాచరించుటయుఁ
గామారిమెచ్చి నాకడ కేగుదెంచి, యీమహాతపము మున్నేఁజేసినాఁడ
నీవుగావించితి నిష్ఠతోనిప్పు, డీవెంటసిద్ధింప దింకనన్యులకు
జగములనాతోడ సఖ్యంబునీకు, తగునటుగానమత్సముఁడవునీవు
కడునుగ్రగతి నద్రికన్యాప్రభావ, మడరి నేత్రముదగ్ధమైనది గాన
నేకపింగాహ్వయ మింకలోకముల, నీకొప్పునని నన్ను నీలకంధరుఁడు

నిరుపమదయఁ జూచి నిజనివాసమున, కరుగంగ నటనేను నలకకేతెంచి
వరగర్వమున నీవువారిలోకములఁ, దిరిగి యేఁచుట తెల్లఁదెల్లంబువింటి
నిచేతఁబడిన యానిర్జరుల్ మునులు, వేచి నీచెడుత్రోవ వెదకుచున్నార
అనిచెప్పమనియె మీయన్నవాక్యములు, వినిన మేలగునీకు వినుగాకనిన
భ్రుకుటిరేఖాభీల భూరిఫాలముగ, వికటనేత్రస్ఫుర ద్విస్ఫులింగముగఁ
గనిసభకంపింపఁ గరములు చఱచి, కొని మొగంబులు బాముకొని రోషమునఁ
చిటులు మంటలు మేను, చెమరింప నోష్ఠ, పుటములు గటములుఁ బొరిబొరి నదరఁ
బరుషస్వరంబునఁ బలికెనిట్లనుచుఁ, దిరముగాఁ జెప్పితి తెలియంగ వింటి
నినుఁబట్టిచంపెద నిన్నునాకడకుఁ, బనిచినధనదునిఁబట్టి చంపెదను
శివునితో సఖ్యంబు చేసితిననుచు, నవమారఁబుత్తెంచె నగుఁగాక నేమి
యిదినాకు నెంతయు హితవుగాకునికి, మదిలోన నెఱుఁగుదు మఱవనీమాట
పితృసమానుఁడు నాకు పెద్దవాఁడగుట, నితనిసైరించితి నింతకాలంబు
కాలంబులోన నేనతనితో లోక, పాలురనందఱ భజింతుననుచు,
నలుకతో వాలెత్తి యాదూత వ్రేసి, బలిరాక్షసులకును భక్షింపనైచి
పుణ్యాహవాచనపూర్వకంబుగను, బుణ్యాఘోషములతోఁ బొలుచు తేరెక్కి
మూఁడులోకంబులు మునుమిడి గెలుతు, వాఁడిమి నను గెల్చువాఁ డెవ్వఁడనుచు
నతను బలోదగ్రుఁడగు మహోదరుఁడు, నతిఘోరవిక్రముఁ డగుప్రహస్తుండు
సొరిది మారీచుండు శుకుఁడు సారణుఁడు, నరిభయంకరుఁడు ధూమ్రాక్షుఁడన్వాఁడు
సచివులార్వురితోడఁ జనుఁదేరఁ బెక్కు, లచలముల్ నదులు మహారణ్యములును
దప్పకయొకముహూర్తంబునఁ గడచి, శివుఁడు పార్వతితోడఁ జెలఁగుచునున్న
కైలాసశిఖరంబు కడకేగి కడిమి, వ్రాలువీరుల యక్షవరులఁదోలుటయు,
వారునగ్గిరిపైకి వడినేగి ధనదు, నారంగనటు గాంచి హస్తముల్ మోడ్చి
ఘోరరాక్షసులను గొని రావణుండు, వారకకడిమి దుర్వారుఁడై పేర్చి
నీతమ్ముఁ డేపున నీతోడ సమర, మాతతగతిఁజేయ నరుదెంచివాఁడు
అనిన గుబేరుఁ డయ్యక్షులఁ జూచి, యని సేయుఁ డని పంచె నంతనెంతయును
నతులవిక్రములైన యక్షరాక్షసుల, కతిభయంకరమైన యాహవంబయ్యె
నానిశాచరమంత్రు లార్వురు నపుడు, నానాశరంబులునాటి తూలుటయుఁ
జాలనొచ్చిన తనసైన్యంబుఁ జూచి, పౌలస్త్యుఁడును దిశల్ వగుల నార్చుచును
మహిమతో నసువ నమాత్యు లార్వురును, బహుసహస్రములతో బవరంబు సేయ

వెసలుగప్పిరి ప్రాసవివిధశక్తులను, ముసలంబులను ఖడ్గములఁ దోమరముల
నోలినొప్పించుచు నొక్కింతపోరఁ, గాలదండముఁ బోలు గదఁ బుచ్చుకొనుచు
వాయువుచే నేచి పరపఙ్క్తిఁ బట్టి, పోయిన యడవులు పొరిఁగాల్చుభంగి
రాక్షసేంద్రుఁడు చొచ్చి రణభూమిలోన, యక్షుల సమయించి యందందఁ గదిసి
యామహోరఘముఖ్యు లగు నమాత్యులను, భీమాట్టహాసముల్ బెరయంగఁ జేసి
పటు తెంచి యయ్యక్షబలముతోఁ బోరుచుఁ, దఱుచుగాఁ గొందఱు ధరపైనఁ బడిరి
వెనుకకుఁ గొందఱు వెనవులు గలఁచి, కొనుచునుండిరి తమకోలఁది కాకున్న
నోపవిశ్లథితి నాయుధములు వైచి, యొనఁగుచుఁ గొంద ఱొండొరులపైఁ బడిరి
యంత నారసముల నాహవగతుల, నంతకంతకు నిండె నాకాశపథము
ధనదుఁడు నప్పుడు తనసేన విఱిగె, ననుచేరఁ గనుఁగొని సంభ్రమించుచును
ఘనవిక్రముఁడైన సంయుగకంటు, కుండాదిగా నాయకుల నెల్లఁ బనిచెఁ
కడిమితో సంయుగకంటకుండంతఁ, దొడరి రాక్షసులతో దురము సేయుచును
మారీచునొప్పింప మఱి మూర్ఛనొంది, యారాక్షసుండును నప్పుడు దెలిసి
యలుకతో ననిసేయ నాతఁడు విఱిగె, బలుపడిఁ బరపంగఁ బఙ్క్తికంధరుఁడు
కనకచిత్రిత రత్నఖచితంబు నగుచుఁ, దనరు నప్పురవరద్వారంబుఁ జొచ్చి
నగరివాకిటకేగ నడతెంచి యచటఁ, దగు సూర్యభానుఁడన్ ద్వారికుండు
నిలుపంగ నిలువక నిర్జరారాతి, బలవంతుఁడై పోవఁ బరుషరోషమున
నమితబలుండగు నత డద్రిశృంగ, సమమైనతోరణస్తంభంబుఁ బెఱికి
వ్రేసి నక్కఱంబంబు వెసఁ బుచ్చుకొనుచు, నాసూర్యభానురూపణచె రావణుఁడు
నాయుగ్రవిక్రమోదగ్రతకంత, నాయుధంబులు వైచి యక్షులందఱును
నగరద్వారముఱకు నదులకుఁ బాఱె, బెగడఁ జొచ్చిన నాకుబేరుండుఁ జూచి
బలవంతుఁడగు మాణిభద్రుఁడన్వాని, నలయుచుఁ గనుఁగొని యతనితో ననియెఁ
బాపాత్ముఁ డగుచున్న పఙ్క్తికంధరుఁడు, చేపున నిటవచ్చి యెంతయుఁ గడిమి
దీపింప యక్షులఁ దివిరి చంపెడిని, యాపాపవర్తను నటు నేలఁ గూల్చి
నతిభీతులగుచున్న యాయక్షులెల్ల, పవిన్నిమై పోయి పరిమార్పుమనినఁ
నక్షీణవిక్రము లగు నాల్గువేలు, యక్షవీరులతోడ నతఁడేగుదెంచి
యాలంబు సేయంగ నతిఘోరలీల, నాలోన నందఱు నాయక్షవరులు
ఘోరముద్గరములు కుంతముల్ గదలు, తోరంపుశక్తులు తోమరంబులును
ముసలాయుధంబులు మొగిఁ బూని సమర, మసమానగతిఁ జేసి యరులఁ దోలుటయు

నావిక్రమంబున కలిగి నిర్జించి, వేవుర యక్షుల వెసఁ బ్రహస్తుండు
పరువడిఁ బురముపైఁ బడ మహోదరుఁడు, కరమలరి వేవుర గదపాలు సేసి
నంతలో ధూమ్రాక్షుఁడని కెప్పవెట్టు, నంతలో యక్షుల నారెండువేల
మడియించినది చూచి మాణిభద్రుండు, తడయక ధూమ్రాక్షుఁ దలపడ నతఁడు
వడి ముసలంబెత్తి వక్షంబు వ్రేయఁ, గను నొచ్చి వాఁడును గదద్రిప్పివైచె
నురుగదాహతి మూర్ఛ నొంది యాతండు, ధరణిపైఁబడఁ జూచి దశకంధరుండు
చండకాలానలచటులరోషమున, మండి పై నడవ నమ్మాణిభద్రుండు
వడిమూఁడుశక్తుల వైచె వైచుటయుఁ, గనునలరి నీతఁడు గదఁబుచ్చుకొనుచు
వెసవాని మకుటంబు విఱుఁగవేయుటయు, నసమానభుజశక్తి నంతనుండియును
మాణిక్యరుచిరోరుమౌళిభంగమున, మాణిభద్రుఁడు పార్శ్వమౌళినాఁ బరఁగి
యటుభంగమునఁ బొంగి యతఁడు రాక్షసులు, పటుతరధ్వనినిల్వఁ బారెఁ బారుటయు
నధికుఁడై దశకంఠుఁ డప్పద్మశంఖ, నిధులతో నొప్పారు నిఖిలపుణ్యములు
దనరంగఁ జెంపారు ధనదునిఁ గాంచ, ధనదుఁడు ననియె నాదశకంఠుతోడ

కుబేరుండు రావణునకు బుద్ధిచెప్పుట.

నతిరోషుఁడగు నీకు నతిమదాంధునకు, హితబుద్ధి బుద్ధుల నెన్ని చెప్పినను
నాపలుకులు విన వైతి నానపోవిడిచి, యీపాపఫలము నీవెఱిఁగెదుగాక
తగదన కెవ్వఁడు తల్లిదండ్రులను, మిగుల నాచార్యుల మేదినీసురుల
నవమానితులఁ జేయు నాదురాత్మకుఁడు, వివిధోగ్రనరకముల్ విడువక పొందు
నొడలు నెమ్మినుండ నొడగూడియుండఁ, జెడనిధర్మము సేయఁ జిత్తంబు చొరక
కానిమి సెవ్వఁడు గర్వించి పలుకు, వానికి నరకమవశ్యంబుఁ గలుగు
మహితధర్మము సేయ మహనీయ రాజ్య, సహితసంపదలతో సౌఖ్యంబు గల్గుఁ
గడఁగి యధర్మంబుఁ గావింప మీఁదఁ, గడలేనిదుఃఖంబు గల్గుఁ గావునను
బరమసుఖార్థినై పాపంబు విడచి, కరమర్థి ధర్మంబు గావింపవలయు
గుఱిలేనిపాపంబు ఘోరదుఃఖంబు, కొఱకుఁ జేయుదు వీవు క్రూరుండ వగుటఁ
గడిమిఁ బాపము సేయఁ గావచ్చుఁ గాని, కడిమి మైవలసినగతికిఁ బోరాదు
గైకొని యెవ్వఁడు కర్మంబుఁ జేసె, నాకర్మఫలము వాఁడందక పోఁడు
దురితంబు గావించి దుస్సహంబైన, నరకంబుఁ బొందనున్నాఁడవు గానఁ
బాపాత్ముఁడవు నీవు పాపభీరులముఁ, బాపకర్ములతోడ భాషింపఁదగదు

మారీచాదులు కుబేరుతోఁ బోరుట.

ఆనిపల్కి మారీచుఁ డాదిగా నప్పు, డనికి రావణమంత్రు లందఱుఁ గడఁగి
పౌరిఁ గుబేరునితోడఁ బోరి వీఁగుటయుఁ, బరుషవిక్రముఁ డైన పఙ్క్తికంధరుఁడు
నట్టహాసముతోడ యక్షేశుఁ గదియఁ, గట్టల్క నాతఁడు గదఁ ద్రిప్పివేసెఁ
దలఁకక దారుణద్వంద్వయుద్ధంబు, బలువిడిఁ జలిపి రప్పౌలస్త్యులప్పుడు
నెలకొని ధనదుఁ డాగ్నేయాస్త్ర మేయ, లలివారుణాస్త్రంబు లంకేశుఁ డేసె
నొలసి రారాజు వాయవ్యాస్త్ర మేయ, నలినిశాచరపతి నాగాస్త్ర మేసె
మఱియును బహుదివ్యమార్గణావళులు, పరఁగ నేయుచును నప్పౌలస్త్యవరులు
పైపైని మాయలు పన్ని శార్దూల, మైపోరి సూకరమై యాక్రమించి
జలదమై శలభమై జలధియై తోఁచి, యలుకతో నరుఁడై యటదైత్యుఁ డగుచు
నేపు రవడిని ట్లనేకంబులైన, రూపముల్ గైకొని రోషంబుతోడ
నపరి విజృంభించి యతనిచే వేటు, పడి యా కుబేరుండు బలుమూర్ఛఁ గదిసి
నిండి పైపైఁ గ్రమ్ము నెత్తుటఁ దోఁగి, ఖండితాశోకవృక్షము భంగిఁ బడియె
నెలకొని తొమ్మిది నిధులును ధనదు, వలతురై నందనవనములోపలికిఁ
గ్రమ్మరఁ గొనిపోవఁ గదిసినమూర్ఛ, నిమ్ముల నటతేర్ప నిట రావణుండు
అక్షీణభుజబలం బచ్చెరువార, యక్షాధిపతిఁ జూచి హర్షంబుతోడ
ననమానజయకరానల్పశిల్పముల, పసను గాఁ దీర్చిన పసిఁడికంబములఁ
బ్రచురప్రభాజాలబహువిధరత్న, ఖచితంబులగుచున్న లగుతోరణములు
కలితముక్తాదామకము లొప్పు కామ్య, ఫలదంబులగు దివ్యపాదపంబులును
లసితోర్వ్యమాణిక్యలలితంబులైన, పసిఁడిసోపానముల్ పసిఁడివేదికలు
మానుగాఁ జూడ్కికి మానసంబునకు, నానంద మొనరించు నరుదుచందములఁ
గలయ నొండొంటికిఁ గడువింతలగుచుఁ, జెలువొంద నానావిచిత్రచిత్రములు
ఘనమనోవేగంబుఁ గామరూపంబు, ననవద్యమహిమయు నాకాశగతియుఁ
గలిగి దివ్యుల మోవఁగా నొప్పుఁ గలిగి, నెలకొని బ్రహ్మచే నిర్మింపఁబడిన
తనదు పుష్పకము నుద్దామదర్పంబు, తనరఁ గైకొని యెక్కి తారాద్రి డిగ్గి
ఘనమైన కాంతితోఁ గార్తికేయుండు, జననంబు నొందిన శరవణంబునకు
నరిగి పుష్పకరత్నము లపరివెలుంగ, నరవిందబంధుఁ డోయన నద్రి నెక్కి
కొంకక వనంబట నొప్పారఁ గాంచి, యక్కడఁ బుష్పకంబరుగకుండుటయు

రావణుఁడెక్కి వెళ్ళుపుష్పకము నిలిచిపోవుట.

సచివులఁ జూచి యాశైలంబుమీఁద, నిచట పుష్పకమాఁగె నెవ్వఁడో యనఁగ
మదిలోన నూహించి మారీచుఁ డనియె, నిది యొక్క నెపము లేకిట్లేల నిలుచు
ధనదుఁడో కాఁగనో యొండె ధనదునిఁ గాని, తనరనన్యుల నిది దాల్పదో యనఁగఁ
గుఱుచ చేతుల తోడ గుజ్జురూపంబు, మెఱయ నందీశుఁ డామృడునకుఁ బ్రియుఁడు
పౌలస్త్యుఁ గిన్కతోఁ బల్కె నీవిచటి, కేల వచ్చినవాఁడ విటు శంక లేక
యిది మహాదేవుని యేకాంతభూమి, కదియ రాదీయద్రి కడు వేగ దిగుము
గరుడోరగామరగంధర్వయక్ష, వరనిశాచరభూతవర్గంబులందు
నెందు నెవ్వరు నిటు పొంతఁ బోరు, నిందు నీవే తేర నెవ్వఁడ వనిన
నిందుశేఖరుఁ డెంత యీకొండ యెంత, నింద నన్వారింప నెవ్వఁడు గలఁడు
త్రిణయనుతోఁ గూడఁ దృణలీలఁ గేల, బెనకి యీ శైలంబుఁ బెకలి వైచెదను
అని పుష్పకము డిగ్గి యచలంబు మొదలి, కనుపమ భుజబలం బరుదారఁ జేరి
గిరిచరాననముతో గిరిజేశు కెలన, నిరవందనున్న నందీశ్వరుఁ జూచి
మేఘము తిమిరభంగి మిన్నెల్ల నద్రువ, నాఘనభుజుఁ డట్టహాసంబు సేయ
వృషునకు మాఱట వృషుఁడైనయతఁడు, కడునల్క నాపత్తికంఠుతో ననియె
నగచరాననుఁడని నను జూచి పెలుచ, నగితి గావున దశానన నీవు నింక
నాయతభుజములు నరుదుకోఱలును, నాయుధంబులు గాఁగ నతిశూరులగును
నడగొండలనఁదగు నగచరోత్తములు, కడిమిమై నీకులక్షయముఁ గావింపఁ
బుట్టెద రిటమీఁద భువనంబులలరఁ, బుట్టి నీగర్వంబుఁ బుచ్చివైచెదరు
నీవు సేసినయట్టి నిష్ఠురపాప, మీవిధి నినుఁ జంపు నే నినుఁ జంప
ననిపల్క నామాటలవి లెక్కగొనక, తనరి నక్కినకతో దశకంఠుఁ డనియె
నిచట నీపుష్పకమెవ్వని శక్తిఁ, బ్రచలింపకున్నది ప్రభువును బోలె
నీయద్రిపై నెవ్వఁడున్నాఁడు, పాయక నాగర్వపర్వతారూఢు,
మన్నింపఁదగువారి మన్నింపనేర, కున్న ధూర్జటి దంబు డిపెద ననుచుఁ
బృథుశక్తి రజతాద్రి బిగియారఁ బట్టి, పృథివి వేయఁగనూఁచి పెల్లగించుటయు
నాకొండ కంపించె నందున్న ప్రమథు, లాకంపమును బొంది రాకంపమునకు
శైలేంద్రపుత్త్రియుఁ జంద్రశేఖరుని, నాలింగనము చేసె నతిభీతితోడ
నంత మహాదేవుఁ డాదేవదేవుఁ, డంతయు నెఱిఁగి పాదాంగుష్ఠమునను
లఘులీల నది భూతలంబున కొత్త, రఘునాథ యంత నారాక్షసేశ్వరుఁడు

దండంబులగు శిలాస్తంభోరుబాహు, దండముల్ గదియంగ ధరత్రోడఁ గదియ
నాకొండవడి వొత్త నటమీఁదికెత్త, లేక చేతులు దీయ లేక వాపోయి,
పికుగులువడునట్టి పెనుఱ్రోఁతగాఁగ, వినుతకయబ్భంగి వేనోళ్లనొరల
నతనిమంత్రులు వెఱఁగంది చింతింప, నతిభీతి చలియించె నఖిలలోకములు
నింద్రాది దివిజుల హృదయముల్ గలఁగెఁ, జంద్రసూర్యుల గతుల్ చలియించె నంతఁ
జిత్తంబుఁ దయఁ జెంది చిత్తజారాతి, యొత్తియాయంగుష్ఠ మొక్కింతవడల
ఘనభీతిఁ జేతులు గ్రమ్మనఁ దిగిచి, కొనియున్నయమరారిఁ గోమరఁ జూచి
విను దశగ్రీవ నీవిక్రమంబునకుఁ, జనుపైన ధృతికిని బ్రీతుండనైతి
భువనంబులన్నియుఁ బొరిభయంబంద, రవము చేసితి గాన రావణాహ్వయము
నీకు సార్థకమయ్యె నిఖిలలోకముల, నీకారణంబున నీ పేరఁ బరఁగు
నని ప్రీతుఁడై పల్కి యమ్మహాదేవుఁ, డనురాగమునఁ జంద్రహాసంబు నిచ్చి
యరయంగ మున్నాఁటి యతిసత్త్వవృత్తిఁ, బరఁగఁగఁ బనిసేయుఁ బ్రతివీరులందు
నింతనుండియు నీకు నీసాధనంబు, పంతమెడలఁ బోవుఁ బౌలస్త్యయింకఁ
బొమ్మింక వలసినఁ బుష్పకం బెక్కి, సమ్మదంబున ననుజ్ఞాతుండవైతి
నాచేత ననుమను నానాగభూషణున, కాచేతులను మోడ్చి యతిభక్తి మ్రొక్కి
యలరుచు నవ్విమానాధిరాజంబుఁ, బొలుపారఁగా నెక్కి భూమిఁ గ్రుమ్మరుచు
రాజులఁ గొందఱ రణభూములందుఁ, దేజంబులరంగఁ దివిరి భంగించుఁ
బరిమార్చుఁ గొందఱ బలసమేతముగ, శరణన్న గొందఱ సైఁచి మన్నించు

రావణుఁడు వేదవతిని జూచి మోహించుట.

నీ తెఱంగున బాధ లెసఁగఁ జేయుచును, నాతత స్థితి తుహినాద్రిపార్శ్వమున
నేపారువనమున కేఁగియందునను, రూపయౌవనకళారుచిరాంగి నొకతె
హరిణాజినాంబర సంచితవ్రతను, వరతపస్విని వేదవతియను కన్యఁ
బొడఁగాంచి యచ్చెరువంది పోలఁతియీ కడిది, నడవికి నియ్యౌవనమునకుఁ దగునె
నీ యొప్పుగనుఁగొని నియతాత్ములైనఁ, గాయజుగోచరుల్ గాకపోఁగలరె
యెవ్వఁడు నీ తండ్రి యెద్దినీ నామ, మెవ్వనిసతివి నీ విటనుండు టేమి
పోఁడిగా నెవ్వని బొందుదువీవు, వాఁడు కృతార్థుండు వనజాయతాక్షి
యాపదలడఁగింప నగజాస్త్రములుఁ, జూపు నీకడకంటి చూపింతె చాలు
నీ మేను గుందించు నీ తపంబునకు, నేమి ప్రయోజనం బెఱిఁగింపు మనిన
నాతిథ్య మొనరించి యా వేదవతియు, నాతురుండైన దశాస్యుతో ననియె

మాతాతసురమంత్రి మహనీయబుద్ధి, నాతండ్రికెనవచ్చు నాతఁడన్నఘుఁడు
మాతండ్రి ధర్మైకమతి కుశధ్వజుఁడు, బ్రాతిగానియతి నాబ్రహ్మర్షివరుఁడు
వేదంబుచదువ వావేళ నేఁబుట్టి, వేదవతీనామవిఖ్యాతనైతి
నను నంతఁగోరి గంధర్వులు సురలు, దనుజులు యక్షులు దైత్యులునడుగ
నెలమితో విష్ణున కిత్తునన్బుద్ధిఁ, బలుమాఱుఁ దమ్మెల్లఁ బరిహరించుటయు
రాతిరినై దైత్యరాజు శంబరుఁడు, మాతండ్రిఁ జంపె నేమఱుపాట వచ్చి
మాతల్లియునునంత మాతండ్రితోడ, వీతకల్మషబుద్ధి విహితమార్గమున
జేకొనితగ నేకచితిఁ బొందిపుణ్య, లోకంబునకుధర్మ లోలయైచనియె
నేనుమాతండ్రి హృదయంబుకోరికె, మానుగాఁదలపోసి మానసంబునను
భక్తవత్సలుఁడైన పంకజోదరుని, భక్తిభావంబున భర్తఁగాఁగోరి
తపముగైకొంటి నాతపమునకిదియె, నెపమూతపశ్శక్తి నిఖిలంబుఁగాంచు
నిను నెఱుఁగుదు నేను నీవుపౌలస్త్య, మనుమఁడ వీవిన్నమాటలేమిటికి
ననవుఁడుబుష్పకం బాతఁడుడిగ్గి, మనసిజశరభిన్న మానసుఁడగుచుఁ
గనకలతాచారుకాంతిపూరమునఁ, దనువొప్పునకన్యఁ దప్పకచూచి
తపమిదివార్ధకధర్మంబుగాని, చపలాక్షియౌవనాచారంబుగాదు
నుపభోగకాలంబు నూరకపుచ్చి, విపరీతచరితంబు వెలఁదినీకేల
లలితాంగినీవింక లంకేశునన్నుఁ, బొలుపారఁగైకొని భోగింతుగాక
పతినాకువిష్ణుండు భావింపననుచు, జితలోకుఁడగునాకుఁ జెప్పంగనేల
నీగర్వమేటికి నీమాటలేట, కేగుణంబుల నాకు నెనవచ్చునతఁడు
ననవుఁడుఁ గోపించి యాకన్యపలికెఁ, జనదిట్లు వలుక నాజగదేకవిభు
వేదంబులందున వెదుకఁజొప్పడని, యాదిదేవుండని యావిష్ణుమహిమ
కల్పాదికాలంబు గడపంగలేని, యల్పులకెఱుఁగంగ నలవిగాదనినఁ
దెగువతోఁ గదిసి యాదేవకంటకుఁడు, తగవుచింతింపక తలవట్టి దివియ
విడిపించుకొని రోషవిస్ఫులింగమ్ము, లడరన య్యింతియు నతని నీక్షించి
దయోడక తలపట్టితోరి ధృష్టాత్మ, పాడియె నామానభంగంబుసేయ
నేనాఁట నిది చెల్లు నేనాఁటదానఁ, గాన నిన్నిప్పుడు కడతేర్పఁజాలఁ
జేసినతపమెల్లఁ జెడిపోవుఁగాన, గాసిల్లిశపియింపఁగా మున్నె చాలఁ
బ్రమకేమిటికి పరిభవముతోననుచు, సొదఁ బేర్చుకొని యగ్నిఁ జొరనిశ్చయించి
నేమంబుగైకొని నిశ్చలవృత్తి, హోమంబునిచ్చలు నొనరింతునేని

కాలంబుపాత్రంబుఁ గడపకధర్మ, శీలనై దానంబు సేయుదు నేని
పొడమునింద్రియముల పొడ వడంగించి, కడునుగ్రతపమొప్పఁ గావింతు నేని
నాసుకృతంబుననక్షీణపుణ్య, భాసురుండగునట్టి పార్థివేంద్రునకు
నరయనయోనిజనై జనియించి, పరమపాతివ్రత్యపరతఁ బెంపొంది
దురితలోలుఁడవైన దుష్టులునిన్ను, దురములోఁ బతిచేతఁ దునిమింతుననుచు
నరవింద నాభుని యంతరంగమున, నరవింద ముఖి నిల్పి యనలంబుఁ జొచ్చె
వసుధనప్పుడు పుష్పవర్షంబుగురిసె, నెసఁగ సంతోషించిరెల్ల దేవతలు
ఆవేదవతియును నంత నాజనక, భూవరుండధ్వరభూమి దున్నింప
సీతాంతరంబునఁ జెన్నొందఁ బుట్టి, సీతాభిధానంబుచే నల్లసిల్లి
యసమానశుభమూర్తి నమరుచుజనక, వసుధేశుపుత్రియై వరియించె నిన్ను
నీవు విష్ణుండవు నీవు నీమహిమ, భావింప మానుషభంగిగా దెట్లు
వేదవతీకన్య వృత్తాంత మెఱిఁగి, యాదశాస్యుఁడు పుష్పకారూఢుఁడగుచు
సంవర్తుఁడను మహాసంయమీశ్వరుఁడు, సవిధానంబున సకలసంయములు
ననిమిషసంఘంబులలర మరుత్తుఁ, డనురాజు నధ్వరముఁ జేయింప
నావార్తఁ గటుపోవ నక్రూరుఁడున్న, దేవతల్వీక్షించి తిరుగఁబడఁగ
నిక్రూరుజను దెంచె నీయుగ్రుఁడైన, రక్కసు గెలువంగ రాదిప్పుడనుచు
నాకాధినాథుండు నెమలియై చనుఁడు, కాకరూపంబైనఁ గనుభీతినొంది
యాలోనవరుణుండు హంసయై పెంపు, మాలికుబేరుండు తొండయై మఱియుఁ
దక్కినసురలెల్ల ధైర్యంబు లెడలి, యొక్కొక్కరూపమై యేగి నోసరింప
వడిఁ జేర్చి యాయజ్ఞవాటంబుఁ జొచ్చి, యదరుగర్వంబున నారాజుఁ జూచి
భూపాలనాతోడఁ బోరికిఁ గడఁగు, మోపనియట్లైన నోడితిననుము
మిన్నకపోరాదు మెయితోడ నీవు, నన్నమరుత్తుఁడయ్యమరారిఁ జూచి
యీమాటలాడ నీవెవ్వఁడవనిన, నామాటకతఁడట్టహాసంబు సేసి
కిన్నరేశ్వరుతమ్ముగీర్వాణరిపుని, నన్ను రావణుఁడందు నరనాథ వినవె
నెఱసిననాబల్మి నిఖిలలోకములు, నెఱుఁగని యవ్వీరుఁ డెవ్వఁడు లేఁడు
భువనైకభీకర భూరిప్రతాప, ఘనుండ రిపుగజపంచాననుండ
నింద్రాది దివిజుల హృదయంబులదరఁ, జంద్రహాసముఁ గొనిచరియించువాఁడఁ
త్రిజగత్తులందును దివిజసంగ్రామ, విజయుండనైయుండు విపులసాహసుఁడ
నెవ్వఁడవనుమాట నిచట నే వింటి, నెవ్వఁడనో యింక నెఱిఁగెదుగాక

వడిఁ గుబేరుని నాహవంబునఁ దోలి, కడిమిమై నీపుష్పకముఁ గొన్నవాఁడ
ననుచు మరుత్తుఁడు నాదశగ్రీవుఁ, గనుఁగొని రాక్షస కసుఁగృతార్థుఁడవు
భ్రాతనోడించితి బవరంబులోన, నీతేజమొరులకు నేలసిద్ధించుఁ
దోయజగర్భుఁడు దుష్టాత్ముఁడైన, నీయట్టి కొఱగాని నిఁకఁ బుట్టించె
నంతకు పురికి నిన్ననుతు నాయెదుర, నంతకు బదిలుండవై నిల్వుమనుచు
బాణాసనంబును బటుబాణభరితె, తూణముల్ గొని తెంపుతో రణంబునకు
నరుగంగ సంవర్తుఁ డడ్డంబు సొచ్చి, నరనాథదీక్షితునకు నల్గరాదు
నేమంబుఁ గైకొని నిత్యైకనిష్ఠ, నీమహేశ్వరయాగ మీడేర్పవలయుఁ
గానవిప్రుల కులక్షయము వాటిల్లుఁ, గానవిక్రమవేళ గాదల్లుగాక
నెంచను దుర్జయుం డీదశగ్రీవుఁ, డెందు బ్రాలునో జయ మెఱుఁగంగరాదు
అనిన మరుత్తుఁడు నాత్మఁ జింతించి, ఘననిష్ఠ శాంతంబుఁ గైకొనె మదిని
ఆకోపమున విల్లు నమ్ముఁను విడిచి, చేకొని జన్నంబు సేయంగ వాఁడుఁగె
నకలంకుఁడై దైత్యుఁ డావిజయంబు, సకలదిక్కులయందుఁ జాటించి యాచిఱ
రోషోగ్రగతి నా మరుత్తుని గెలిచె, దోషాచరేంద్రుఁడు తొడిబడ మునుల
సమయించి యటువాసి చనియె దేవతలు, తమతమరూపముల్ దాల్చి రాలోన
నాకాధినాథుండు నెమలి నీక్షించి, నీకలాపమున నానేత్రముల్ వేయుఁ
గలిగి క్రొమ్మేఘంబు గర్జిల్లి కురియఁ, జెలఁగి తొబ్బలముగ సేవింపుమనుచు
నరుదుగా వరమిచ్చె నదిమొదల్ నమలి, పురి చిత్రవర్ణమై పొలిచె లోకముల
వరుణుండు హంసకు వరమిచ్చె శుభ్ర, తరవర్ణమై మేను దనరారి వెలుఁగఁ
జన్నుగాఁ గాంచనప్రభ మేను గలుగఁ, గిన్నరాధిపుఁడిచ్చెఁ గృకలాసమునకుఁ
గరుణ నంతకుఁడును గాకి నీక్షించి, జరచేతఁ దెవులచేఁ జావులేకుండ
మరణంబునొందిన మనుజులకెల్ల, నిరవంద ధరణిపై నిడినపిండములు
తిరముగాఁ గొని వారిఁ దృప్తులఁ జేయ, వరమిచ్చెనంత నధ్వరము దీరటయు
నిజనివాసములకు నిర్జరుల్ చనఁగ, రజనీచరేంద్రుండు రణకాంక్షుఁడైన

రావణుఁడు రాజులపై యుద్ధమునకుం బోవుట.

భూతలాధీశులపురములమీఁద, నాతతోద్ధతగతి నరిగి యానృపుల
కడిమిమై నాతోడఁ గయ్యంబుసేయఁ గడఁగుఁ డోటమి యొండెఁ గైకొనుఁ డనిన
ఘనుఁడైన సురథుండు గాధేయగయులు, ననవద్యతరతేజుఁడగు పురూరవుఁడు
మొదలుగాఁగల రాజముఖ్యులు పజ్త్రి, వదను నిప్పుడు గెల్వ వశముగాదనుచు
గొనరంగనూహించి యోడితిమనిన, వినిరావణుఁడు తనవిక్రమంబునకు

పలుకుదు నవరణ్యుఁ డనురా జయోధ్యఁ, జేవంద రాజ్యంబు సేయ నందఱికి
జననాథ నాతోడ సమరంబుఁ జేయఁ, జను దెమ్ము కాదేని చాల నే ననుమ
మిన్నక పోరాదు మృత్యుదేవతకు, నన్న నామాటకు నతఁడు కోపించి
నీరాక యెఱిఁగి నే నీతోడఁ బోర, ఘోరసైన్యముఁ గూర్చుకొని యున్నవాఁడ
శూరుఁడవై లావు చూపుదుగాక, యీరిత్తమాటలు నింకేటికనఁగ
నురుసత్వజవముల నొప్పారు కరులుఁ, జరువడి లక్షయేఁబదివేలు హరులు
బహురథశ్రేణులు పటురథాటోప, బహుళంబులగుచున్న భటసమూహములు
పెంపూళి యుగయంగఁ బృథివి గంపింప, నందందు వెలువడి యారాజసేన
దశకంఠు సేనతోఁ దలపడి సకల, దిశలనార్పులునిండఁ దెంపారఁ బోరి
దశముగాఁ బఱతెంచి దావాగ్నిఁ బడిన, శలభసందోహంబు చందంబునొందెఁ
దడయక విఱిగిన దనసేనఁ జూచి, యడరుకోపంబున నానరేశ్వరుఁడు
మొనసి మారీచుండు మున్నుగాఁ గలుగు, ఘనవిక్రముల దశకంఠు మంత్రులను
గడిమి మార్కొని చండకాండముల్ వఱపి, వడి మృగంబులఁ దోలు వసువునఁ దోలి
యమరారి కభిముఖుఁడై యింద్రధనువు, కొమరారు తనవింటి గుణము మ్రోయించి
దశకంఠుఁ గోటీరదశకంబు మీఁద, విశిఖంబు లేనూఱు వింట సంధించి
యడరింప నదియును నచలశృంగములఁ, బవివారిధారల భంగియై పడిన
నట్టహాసముతోడ నతిఘోరభంగి, నెట్టన లంఘించి నెత్తి వ్రేయుటయు
దారుణగతి రక్తధారలతోడ, నారాజు రావణు హస్తఘాతమున
నరదంబుపై నిల్వ కవనిపైఁ బడిన, గిరిశృంగశకలంబు క్రియ నేలఁగూలి
కప్పిన పెనుమూర్ఛ ననుమానియుండ, నప్పాటునకు నాదశాస్యుండు నగుచు
భూవర నాతోడఁ బోరికిఁ గడఁగి, నీవేమి గుడిచితి నీలావునమ్మి
యలఘుఁడో నాథాక కఖిలలోకములుఁ, గులశైలశరములుఁ గూడఁ గంపించు
జగదేకవిజయుఁడై చరియించు నాకు, పగఁటిమి యెవ్వరు మాఱు లేరనినఁ
గంతనాళముకుఁ గదిసి జీవంబు, కుంఠితమై యుండఁ గొంత కన్విచ్చి
రావణు నీక్షించి రాక్షస నన్ను, నీవు చంపెదననికిఁ బలెకెదవు
కాలంబు నెవ్వఁడుఁ గడపంగఁజాలుఁ, గాలగోచరుఁడైన. గడతేరవలయు
నీవొకట నెపమున నియతి నీ తెఱవు, గావింప నీవిటఁ గర్తవు గావు
కడుఁ గీడుజన్మంబు గలుగుటఁజేసి, పుడమిలో నరమాంసభోజివై తిరుగు
పథము నిన్నేమన నతిశూరుఁడైన, యధికుండు దన్నుఁ దా నగ్గించుకొనునె

ధరణిపైఁ గంఠగతప్రాణుఁడగుచు, దురవస్థతో నిట్లు తూలి జేరియున్న
నే నింకఁ గావింప నిటమీఁదఁ జాలఁ, గాననీవేమన్నఁ గైకొనవలసె
విమలైక ధర్మంబు విశ్రుతకీర్తిఁ, గొమరారు నిక్ష్వాకు కులములోపలను
నలువారఁ బుట్టిననాఁటను గోలెఁ, జెలువొంద దానంబుఁ జేసితినేని
విపులయాగములు గావించితినేని, దపమొనర్చితినేనిఁ దగవుతోఁ బ్రజల
నెలమిఁ బాలించితినేని యిక్ష్వాకు, కులజుఁడు నుత్తమగుణరత్ననిధియు
ననుపమతేజుండు నగు మహారాజు, ననిలోన నినుఁ జంపు ననిశాపమిచ్చె
సురదుందుభులు మ్రోసె సురపుష్పవృష్టి, యరుదార ధరణిపై నందందఁ గురిసె
నరనాయకుండంత నాకలోకమున, కరిగె రావణుఁడును నటువాసి చనియె
నని చెప్ప రఘురాముఁ డల్లన నవ్వి, మునినాథుఁ గనుఁగొని ముదముతో ననియె
ననఘాత్మ శూరశూన్యం బైననాఁడు, పొనుపడియుండెనె భువనంబులెల్ల
నాజికి నతనితో నడరంగ నెందు, రాజపుత్త్రులు లేరె రాజులు లేరె
యుఱక నారాజన్యు లోడితి మనిరె, వఱలు దివ్యాస్త్రముల్ వారికి లేవె
యోటమెన్నఁడు లేదె యుద్దామవిక్ర, మాటోపగతిఁ దూల నాదశాస్యునకు
నెందు నాతనిఁ జూచి యెదురంగ లేక, పంద లైపోయిరె పార్థివులనినఁ
బరమేశుఁ డగుచున్న పార్వతీపతికిఁ, బరమేష్ఠి చెప్పిన భంగినింపలర
దరహసితాస్యుఁడై తాపసోత్తముఁడు, ధరణీశుఁ గనుఁగొని తాఁ జెప్పఁ దొడఁగె
రావణు చేసిన రణమింక నొకటి, భూవరోత్తమ నీవు పోలంగ వినుము

రావణుఁడు కార్తవీర్యునిపై దండెత్తుట

యెల్లభూములమీఁద నేగి భూపతుల, నెల్ల సాధించుచు నేపునమిఁ జేయు
బలవైరిపురముతోఁ బాటియై ధరణిఁ, బొలుచు మాహిష్మతీపురమునకరిగి
కార్తవీర్యునితోడఁ గయ్యంబుఁ జేసి, కీర్తనీయంబగు గెలుపుఁ గైకొనఁగ
నేవచ్చినాఁడ మీరింత వేగమున, నీవార్త యతనికి నెఱిఁగింపుఁ డనిన
నారాజమంత్రులు నావాక్యములకు, నారావణునిఁ జూచి యతనితో ననిరి
విటపివాటికలొప్ప వింధ్యాద్రిచెంత, నటదూర్మియగుచున్న నర్మదలోనఁ
దరుణులతోఁ గూడఁ దగిలి మారాజు, సరిజలక్రీడలు సలుపుచున్నాఁడు
ఆహవోద్యోగంబు నతనితో నేల, బాహుపరాక్రమభవ్యుఁ డాఘనుఁడు
తెలియనేరవు మృత్యుదేవతయైన, గెలువదునే కార్తవీర్యునిదొడరి
వలవదాతనితోడ వైరంబు నీకుఁ, దొలఁగి బ్రతుకుమిట్లు దొల్గవేనియును

ఇంతకువచ్చు నొక్కింతయు నిలుము, యంతకుసైఁచ వేనచటికిఁ జనుము
అనవుడు నామాటకప్పుడె కదలి, తనరినకిన్క నాదశకంఠుఁడరిగె
నింగితో నొరయుచు నిబిడోరుమేఘ, సంగతిశృంగముల్ సరివేయు మెఱయ
మదగంధములఁ జెక్కుమరగింపుకరులు, వదలక చరియించు వనవీథులొప్పఁ
పరుషకంఠీరవ భైరవారావ, భరితంబులై గుహాభవనముల్ మెఱయఁ
బొలుచు సానువులపైఁ బొడవుననుండి, చెలఁగుచుఁ బఱతెంచు సెలయేఱులమర
లీలమై నచ్చరలేమల తోడఁ, గేళిసల్పుచునోలి కిన్నరోత్తములు
ఘనులై నసురలును గంధర్వవరులుఁ, దనుజపుంగవులు విద్యాధరాదులును
ననువారనుండుట నాకలోకమున, కెనవచ్చు పెంపున హిమగిరిఁబోలి
వినుతింపఁదగినయా వింధ్యాచలంబుఁ, గనుఁగొంచు వింధ్యోపకంఠదేశమున
బహువిహంగాకులపంకజాకరము, మహనీయతరపశ్చిమప్రవాహంబు
నగుచు దుప్పులు లులాయములు సింహములు, మొగిఁబులుల్ భల్లూకములు గజంబులును
గట్టెండ తాఁకునఁ గదుపులై చొచ్చి, మట్టాడి కలఁచిన మడువులు గలిగి
వర్తింప నెత్తమ్మి వదనమై కలువ, కర్ణావతంసమై కదియు జక్కవలు
కుచములై పొడగొన్న శైవలమ్మైన, కచభారమై చారుకైరవస్ఫురణ
దరహాసమై తుంగతరసైకతంబు, భరితనితంబమై పరఁగు ఫేనంబు
వెలిపట్టుపుట్టమై వెరవార మెఱయఁ, గలహంసమాలిక కాంచియై పొలుచు
నధికారుణద్యుతి నమరుబంధూక, మధరమై సుడి నాభియై తరంగములు
భ్రూలతలై లీలఁ బొలియు మీనంబు, లాలోలనయనంబులై తావులెసఁగు
హల్లకంబుల మీఁద నందంద తిరుగు, నల్లని తనువాయు వూప్పులై కవియ
రోలంబములచే సరోరుహావళుల, రాలుపుప్పొడి యంగరాగమై మెఱయఁ
పైకొన్న కేసరపఙ్క్తులు తొడవు, లై కనుఁగొన నుత్తమాంగనభంగి
వివిధవిలాసముల్ వింతలై మెఱయు, నవపద్మగంధి నానర్మదఁ గనియెఁ
గనిపుష్పకము డిగ్గి కదియనేతెంచి, తనరారుమదమునఁ దత్తీరభూమిఁ
జెన్నొందిబహుపుష్ప సేవితంబగుచు, నున్న సైకతవేది నొప్పఁగూర్చుండి
యతినిర్మలంబగు నంబుప్రవాహ, మతులపావనలీల నమరఁగఁ జూచి
మంత్రులతోడను మనకిందువలయు, మంత్రపూతములైన మహితకర్మములు
నచలైకనిష్ఠతో నంగజారాతి, నిచట సారాధింప నేను గోరెదను
దనవేయు కశ్మలఁ ధరణిపంపంగ, నినుఁడు నభోమధ్య మిదె చేరవచ్చెఁ

చెల్లంబునను జూచి తీవ్రతమాలి, చల్లనైయున్నాఁడు చంద్రుఁడుఁ బోలె
దళమైనమకరంద ధారలఁ దోఁగి, పాలుపారఁ బవనుండు పొలయుచున్నాఁడు
ఆలోలగతివీచు లాడంబరంబుఁ, జాలకమీనప్రచారంబులేక
మదిభీతిఁ బొందిన మగువచందమున, యిదిచూడుఁ డున్నది యిమ్మహాతటిని
శక్రేంద్రరిపులతోఁ జెక్కుకయ్యముల, నక్కజంబుగఁ బోరి యాతతక్షతులఁ
దొరఁగుపెన్నెత్తుట దోఁగియుద్ధూత, ధరణీరజోలిప్తతనులైనమీరు
నీపుణ్యజలముల నెలమిఁ గ్రీడించి, వేపోయికొనిరండు వివిధపుష్పములు
మనసున కింపుగా మహనీయలీలఁ, దనరారునీసైకతంబుపైనమరఁ
జంద్రబింబమునకు సరివచ్చునేఁడు, చంద్రశేఖరుఁడు ప్రసన్నుఁడై నన్నుఁ
గరుణించునని పజ్జఁ గంకుండు వలుక, సారిదిమారీచుండు శుకుఁడు సారణుఁడు
ధూమ్రాక్షుఁడును బ్రహస్తుఁడు మహోదరుఁడు, తామ్రలోచనరుచుల్ దట్టమైనిగుడఁ
దివిరిమందాకిని దిక్కుంజరంబు, లవగాహమొనరించు నట్టిచందమునఁ
బూతనిర్మలవారిపూరంబునైన, యాతరంగిణిఁ జొచ్చి యనురాగమెసఁగ
సరిజలక్రీడలఁ జల్పి నల్గడలఁ, బరికించి పరమేశ! భరితంబులైన
మవ్వంపుమధువులు మధుపముల్ గొనని, క్రొవ్విరుల్ గొనివచ్చి కొండగాఁ బోయ
నర్మదానదిఁ గృతస్నానుఁడై వెడలి, నిర్మలమతి రజనీచరాధిపుఁడు
సముచితంబగుచున్న సైకతంబునకు, నమరనేతెంచి రమ్యప్రదేశమునఁ
జెన్నైన బహురత్నచిత్రపీఠమునఁ, బన్నుగాఁ దాఁ గొల్చు పసిఁడిలింగంబు
నలువొంద నిడిగంధనవపుష్పదీప, విలసితధూపనైవేద్యాదివిధులఁ
బాటలనాటల బహువాద్యగతులఁ, బాటించి పార్వతీపతిభక్తితోడఁ
బూజింపఁదొణఁగెఁ దత్పూజాకలాప, మోజతోఁ బరిపూర్తి నొందించనేని
యాజి నెవ్వనినైన నవలీల గెల్చుఁ, బూజకు విఘ్నంబు పుట్టిననోడు
నతఁడు మదోన్మత్తుఁడౌట నీ తెఱఁగు, మతి విచారింపక మదనారిఁ గొలువ
నామహానదిలోన నట పశ్చిమమునఁ, గామినీజనులతోఁ గార్తవీర్యుండు
జలకేళి సలుపుచుఁ జటులదర్పమున, వెలసిన తనసత్త్వమెఱుఁగఁగఁ దలఁచి
సేతువుచందమై చేతులు వేడ్క, నాతతంబుగ నీటికడ్డము సాఁప
మడువులగలగంధమకరనక్రాదు, లెడలు దప్పఁగఁ బూరమెదురు దొట్టుటయుఁ
బులినముల్ మునుఁగంగఁ బోరిఁబోరిఁ బక్షి, కులములు నెగయంగఁ గూలముల్ గూల
వానకాలమునాఁటి వడువునఁ బేర్చి, ఫేనమాలికలతోఁ బెనుప్రవాహంబు

పూజనీరకమున్న పుష్పగంధాది, పూజోపకరణముల్ పూజలతోడ
వడినెత్తుకొనిపోవ వాసవారాతి, కడువిస్మయంబంది క్రమ్మఱలేచి
పూజకుమునుకొని పుల్లప్రసూన, రాజిదక్షిణహస్త రాజిరాజిల్ల
వామహస్తంబున వడిఁబట్టివిడచు, నామహావాహిని నలుకతోఁ జూచి
కరముప్పఁ బశ్చిమగామిని యగుచుఁ, జరఁగనన్నది తూర్పువాఱంగఁ దొణఁగె
నిదియేమి చిత్రమో యాతెఱంగెల్ల, విదితంబుగాఁ జూచి వేగరండనుచు
శుకసారణులదిక్కుఁ జూచి పంచుటయు, నకుటిలచిత్తులై యాసహోదరులు
వరుణదిగ్భాగంబు వదలకాకసము, నరయఁ జనఁబేగి యనతిదూరమున
వాహినివేగంబు వారించుచున్న, బాహాసహస్రంబు భయదమై మెఱయ
లోనేచుమదమున లోచనాంతంబు, లీనినకెంజాయ లొగిపెల్లునిగుడ
కామాకుచాఘాతరంగత్తరంగ, కోమలక్రీడల క్రొమ్ముడివీడఁ
దామసగుణమేచితమకంబుతోడఁ, గామాతురుండునై కాంతలననుమ
కరిణీగణాన్వితగజరాజలీల, సరి జలక్రీడలు సలుపుచున్న
యానరేంద్రునిజూచియచ్చెరువారు, మానసంబులతోడ మరలియేతెంచి
రావణుఁబొడఁగని రజనీచరేంద్ర, యీవిధంబంతయు నెఱిఁగివచ్చితిమి
అతివలతో నొక్కఁడనురాగలీలఁ, జతురుఁడై జలకేళి సలిపెను కొలకు
శీకరంబగుచున్న పృథుబాహుసంఘ, మాకులంబుగ నేటి కడ్డంబుసాఁప
వాదిఁగి పోఁజాలక నుదకప్రవాహ, మెదురుగ్రమ్మిన చందమీచందమనిన
నాతఁడు కార్తవీర్యార్జునుండగుట, ఖ్యాతిగా నెఱిఁగి యాపఙ్క్తికంధరుఁడు
కలహంబునకుఁ బన్నికడకతో నసురఁ, బ్రళయమేఘధ్వనిభంగి మిన్నుద్రువఁ
బరిగొని భూరేణుపటలంబు లెగయ, విరిగాలియొనుదుగా వీవంగఁ దొణఁగె
నంత నాదశకంఠుఁడతఁడున్న యెడకు, నెంతయు బలగర్వమెసఁగంగ నేఁగె
వనితలతో గీతవాద్యనృత్యంబు, లనుభవించుచు నధికానురాగంబు
నర్మోక్తులెసఁగ నానర్మదలోనఁ, బేర్మిమై జలకేళిఁ బెంపొందుచున్న
నక్షీణతేజు నయ్యర్జునుఁ గాంచి, రాక్షసేంద్రుఁడు క్రోధరక్తాక్షుఁడగుచు
మదినేచి యారాజుమంత్రులతోడ, నొదవంగ నోరెత్తి యోమంత్రులార
యిదె వచ్చినాఁడఁ దన్నెదిరింప నేఁడు, కదనంబునకుఁ బఙ్క్తికంఠుండ నేను
మీరెఱిఁగింపుఁడు మీరాజుతోడఁ, బోరాడునాతోడఁ బోరకతనకు
ననిన నాయుధపాణులగుచు వారనిరి వినిపింప నిప్పుడు వేళగాదతఁడు

జలకేళినున్నాఁడు సతులతోఁగూడి, యలరి యిప్పుడు గయ్యాళిగ నీకగునె
నేఁడింత సైరించి నిలుతుగాకెల్లి, వేఁడిమి యార్చిన వేడ్కఁ సల్పెడిని
అదిగాక నేఁడు నీకాహవక్రీడ, మదిఁ బ్రియంబగునేని మాతోడఁ బోరు
మము గెల్చి మఱికదా మారాజుతోడ, సమరంబు నీకన్న సైరింపకడరి
యారాజుమంత్రులనమరారిమంత్రు, లారంగఁ దొడఁగి శస్త్రాస్త్రఘాతములఁ
బరువడిఁ గెడపి శత్రుబలరక్తములఁ, బరితుష్టిఁ బొంది రాబలిమిఁ గన్గొనుచు
నసమానగతి నాదశాస్యుండు సేచి, ముసలగదాశూలముద్గరంబులను
బలువిడి నొప్పించి బహుళమై కదిసి, హాలహాలశబ్దంబు లందంద మెఱయ
సర్వసేనల నోలి సమయింప నతని, దుర్వారవేగంబు దూరస్థులెఱిఁగి
వెసఁబోయి యాకార్తవీర్యునితోడ, వసుధేశ సేనతో వచ్చి రావణుఁడు
మడియించుచున్నాఁడు మనసేనలెల్లఁ, గడకనాలింపుమా కలకలం బనినఁ
గెలఁకులఁ బరికించి కేళి చాలించి, చెలఁతల వెఱవక మీరుండుఁడనుచు
నతుల మదాటోపమడరంగ నుగ్ర, గతి వియద్గంగావగాహంబుఁ జేసి
వెడలు నైరావతద్విరదోత్తమంబు, వడువున నమ్మహావాహిని వెడలి
వెడఁద కన్నుల రోషవిస్ఫులింగములు, వెడలంగఁ గాలాగ్ని విధమున మండి
కనకవేష్టితమైన ఘనగదాదండ, మనువారఁగా గేల నమరించి మించి
రోలిఁ జేతుల నెల్ల నుజ్జ్వలాభరణ, జాలాంశులడరంగఁ జండాంశుఁ బోలి
పటువీరరాక్షసబలమహాతిమిర, పటలంబుఁ దోలుచుఁ బౌలస్త్యుఁ జూచి
గదకేలఁ ద్రిప్పుచు గరుడవేగమునఁ, గదియంగ నేతేరఁ గని ప్రహస్తుండు
రయమార వింధ్యంబు రవికడ్డువడిన, క్రియఁ దోఁప నెదసొచ్చి కినుకతో నిల్చి
పూనిక ముసలంబుఁ బూన్చివైచుటయు, దాని గదాహతిఁ దప్పంగ జడిసి
కడువడిఁ బఱతెంచి గద మీఁదికెత్తి, పెడిదంపులావున బిట్టు వ్రేయుటయుఁ
గులిశభగ్నాచలకూటంబువోలె, నలమిన మూర్ఛతో నతఁడుర్విఁ బడియె
నంత మారీచాదు లప్పాటుఁ జూచి, గంతులై రణభూమిఁ గడచి పాఱుటయు
నాహవక్రీడకు నడరి సహస్ర, బాహుఁడు వింశతిబాహునిఁ గదిసె
నుప్పొంగి లయవేళ నుజ్జ్వలమగుచు, నొప్పారు సాగరయుగళంబు భంగి
నడఁగొండలోయన నలిమదావేశ, ముడుగని దిగ్దంతి యుగముచందమునఁ
దగ వెల్గు దినకరద్వంద్వంబు నోజ, నొగి మండు దావాగ్ని యుగ్మంబు భంగిఁ
గవియు దర్పంబునఁ గడు నేచి తెనయఁ, దివురు కంఠీరవద్వితయంబు కరణి

నిరుపమ దమలోన నేపుదీపింప, నురుబలాటోపంబు లొండొంటిఁ దొరయ
నుద్దండభుజబలు లురుగదాపాణు, లుద్దామగతులొప్ప నొండొరుల్ దాఁకి
మండలీకృతగతుల్ మలఁగిపోవుటలు, మండిపట్టుట లొడ్డి మాఱుఁ వ్రేయుటలు
తప్పించుకొనుటలు దాఁటి పైఁబడుట, లుప్పరం బెగయుట లుత్తరించుటలు
పాయుటల్ డాయుటల్ ప్రతిహతుల్ చెలఁగ, వేయుటల్ జడియుటల్ వ్రేటులిచ్చుటయుఁ
వారక చెల్లంగ వడిఁబోరిరిట్లు, దారుణగతి సమద్వంద్వయుద్ధంబు
వర్తించునప్పుడు వాసవారాతిఁ, గార్తవీర్యుఁడు గదఁ గట్టల్కఁ వ్రేయ
మేఘంబుపై నొప్పు మెఱుఁగుచందమున, నాఘోరగదయొప్పె నతనివక్షమున
వెస దశగ్రీవుండు వ్రేయ నగ్గదయు, వసుమతీనాయకు వక్షంబునందుఁ
బరపైనకొండపైఁ బడిన మహోల్క, వరుసను దీపించెఁ బరువడి మఱియు
మేదిని చలియింప మెట్టిన ధూళి, మేదురగతి నెక్కి మిన్నందుకొనఁగ
లాఘవమెసఁగఁగ లాగించుగతుల, మేఘముల్ చెదరంగ మేటియగ్గలిక
దిగ్గజంబులు మ్రొగ్గఁ దివిరి భూతంబు, లగ్గలమగుభీతి నందంగ సఱవ
దృగ్గోళకంబులఁ దివురు కోపమున, నగ్గులు వెడలంగ నట్టహాసములు
భగ్గంచు వెలుఁగులుభయపహుంకృతులు, నగ్గించు పలుకులు నార్పులుఁ బెరయ
బలుఁడు నిర్జరుఁడు బోరుభంగి నిబ్భంగి, నలయక పోరుచో నయ్యార్జునుండు
భీకరగతిఁ బోని పృథుగదాదండ, మాకసంబున మంట లంటనంకించి
యానిశాచరువైవ నతనిపేరురము, తో నదిదాఁకి తుత్తునియలై పడఁగ
నుఱక యాపాటున కుల్లంబుఁ గలిగి, పిఱిదికి నొక వింటిపెట్టోసరించి
పాదివిన మూర్ఛతోఁ బుడమిపై నతఁడు, చదికిలఁబడు చోట సయ్యానఁ గదిసి
పక్షీంద్రు డురగముఁ బట్టినకరణి, నక్షీణబలమున నమరారిఁ బట్టి
బలి నేవి విష్ణుండు బంధించునట్లు, బలిమి బంధింప నా పటుశౌర్యమునకు
మోదించి సురసంఘములు పుష్పవృష్టి, మేదినిఁ గురియుచు మేలు మేలనఁగఁ

కార్తవీర్యుఁడు రావణుని బంధించుట.

దనపురంబునకు నా దశకంఠుఁ బట్టి, కొనిపోవ తెలివిఁ గైకొని ప్రహస్తుండు
పరిపంథిచేఁ బట్టువడి కట్టుఁబడిన, సురవైరిదైన్యంబుఁ జూచి కోపించి
వెస సేనతోఁ గార్తవీర్యునిఁ దాఁకి, వసుధేశ నిలునిలు వలనుగా దింక
విడువిడు దశకంఠు విపులదర్పమున, విడువక పోరాదు వినుము నాయెదుర
ననిపలుక రాక్షసులందఱుఁ గడఁగి, మునుకొని ఘనశూల ముసలాయుధముల

గనుకని వైవ నా కైదువ లూడిసి, తనవేయుచేతులఁ దగులఁగఁబట్టి
వారిన గైకొని వడి వారిఁ దోలి, యానరేంద్రుఁడు వోయి నట పురంబునకు
నింతయు సుతునిచే నెఱిఁగి పౌలస్త్యుఁ, డెంతయుఁ జింతించి హృదయంబులోన
బరికించి మనుమునిపైఁ గూర్మికలిమి, తిరముగా మాహిష్మతీపురంబునకు
నలువార నేతెంచి నగరివాఁకిటను, వెలుఁగు భానుఁడువోలె విలసిల్లుచుండ

పులస్త్యుఁడు మాహిష్మతీపురికి వచ్చి రావణుని విడిపించుట.

దౌవారికుఁడు దాని ధరణీశుతోడ, దేవ పులస్త్యుఁ డేతెంచినాఁడనిన
నాతతభక్తితో నయ్యర్జునుండు, చేతులు శిరముపైఁ జేర్చి మ్రొక్కుచును
అమరంగ ముందట నర్ఘ్యపాద్యములుఁ, గొమరార ధేనువుఁగొని పురోహితుఁడు
తనతోడరాఁ బులస్త్యబ్రహ్మకెదురు, సనుదెంచి చరణాంబుజంబుల కెరఁగి
యనుపమనిష్ఠతో నర్ఘ్యపాద్యములు, ననఘుఁడై యొసఁగించి యాగోవు నిచ్చి
యతులతేజోమూర్తి నా బ్రహ్మఁ జూచి, మతిలోన సంతోషమగ్నుఁడై పలికె
నెలకొన్న పెంపుతో నేఁడు నాపురము, పొలుపారె నమరేంద్రు పురముచందమున
నేనింద్రుఁ బోలితి నెల్లందు నాకు, మానుగాఁ గుశలంబు మది విచారింప
నేఁడు నా కులమొప్పె నిఖిలదేవతలు, పోఁడిగాఁ గొల్చు నిన్బూజింపఁగంటి
నేను ధన్యుఁడనైతి నిదె రాజ్యలక్ష్మి, నానందనుల్ వీరె నాసతుల్వీర
లేనిదె మీకార్య మేమైనఁగాని, యానతి యిమ్మన నా పులస్త్యుండు
ధరణీశ కుశలమె ధర్మంబులందుఁ, బరికింపఁగా నన్నిపరిచర్యలందుఁ
బలములందును నీకుఁ బన్నుగా ననుచు, నెలమితో సంతోష మేర్పడ నడిగి
నిరుపమంబగుచున్న నీవిక్రమంబు, నురుబాహుబలమును నొప్పఁ జేకొనఁగ
వ్రాలినకడిమి నెవ్వానిఁ జేకొన్న, గాలియు జలధులుఁ గదలంగ వెఱచు
నట్టి నా మనుమని నా దశగ్రీవు, పట్టి కట్టితివీవు బవరంబులోన
మూఁడులోకంబుల మొగిఁ గీర్తిఁ గంటి, పోఁడిమి ననునీవు బుద్ధిమన్నించి
రావణు విడువుము రాజేంద్ర నీవు, గావించుపూజలు గైకొందుమనిన
నగుఁగాక నాకు నీయానతికంటె, తగ నొండుకార్యంబు దలపోయఁగలదె
యనుచును బౌలస్త్యునప్పుడు విడిచి, తనగౌరవంబొప్పఁ దగఁ గట్టనిచ్చి
యుభయమదోద్ధతుల నొండొరుఁ జంపకుండ, సరి నగ్నిసన్నిధి శపథముల్ సేసి
వినయంబుతో బ్రహ్మ వీడ్కొని యెలమిఁ, దనగృహంబునకు నా ధరణీశుఁ డరిగెఁ
దనలోని సిగ్గునఁ దల లోలి వాంచి, తనవెనక వచ్చు నా దశకంఠుఁ జూచి

దనుమని యాబ్రహ్మ సంతోషమొప్పఁ, దనలోకమున కేగెఁ దదనంతరంబ
మనమున నిల్గొట మఱవి యంతయునుఁ, దనసేనఁగూడుక తగ దశాననుఁడు
నట పుష్పకారూఢుఁడై విజృంభించి, యిటునిటగా భూమియెల్లఁ గ్రుమ్మరుచు
రాజితఁడీతఁడు రాక్షసుం డనక, నాజికి నతిబలులగు వారినెల్ల

రావణుఁడు వాలిపై దాడివెడలుట

నలుకతో గెలుచుచు నధికదర్పమున, గెలుపుఁ గైకొంచుఁ గిష్కింధకు నరిగి
వ్రాలిన కడిమిమై వచ్చినవాఁడ, వాలితోఁ గయ్యంబు వలయు నాకనిన
దనుచరేంద్రునిమంత్రి తారుఁడన్వాఁడు, సురవైరిఁజూచి యాశూరపుంగవుఁడు
వాలియిక్కడ లేఁడు వ్రాలినన్పించి, యాలంబునకుఁజాల రమ్యులెవ్వారును
వాలుగంబుధుల నావగచరాధీశుఁ, డోలిసంధ్యావిధులొనరించివచ్చు
నాకిన్కంతనిలువుని యుద్ధతులెల్ల, దక్కినయ్యేడుఁగాక సంభ్రమంచేల
సమకొన్న నతనిలోఁ జచ్చినవారి, యెముకలపెనుప్రోవు లివియొకన్గొనుము
దశకంఠయమృతంబుత్రావినసైన, వశమెచావకయుండ వాలితోఁదొడరి
మరణంబువేగంబు మదిఁగోరితేని, యరుగుమిప్పుడు దక్షిణాంబుధికడకు
నుగ్రతేజముతోడ నుర్వీకిడిగిన, యుగ్రాంశువిధమున నొప్పారువాని
నక్కడఁగనియెద వవ్వాలినినిన, ధిక్కరించుచు నేఁగి దేవకంటకుఁడు
కనకాద్రినిభమైన గాత్రంబుతరుణ, దినకరబింబంబు తెఱఁగు నాననముఁ
గలిగి సంధ్యావిధుల్ గను నిష్ఠతోడఁ, జలిపెడి నయ్యద్రిచరవీరుఁ గాంచి
కడు తెంపుతోఁ బుష్పకముడిగ్గియతని, నడఁగఁ బట్టెదనంచు నల్లనఁ గదియఁ
గాలిచప్పుడు విని కనువిచ్చిచూచి, వాలియు నాదశవదను తెంపెఱిఁగి
కేసరి కరిఁబట్టు క్రియమహోరగము, గానిల్లగరుడుండు కబళించు కరణి
నీతనినవలిఁబట్టి యెముకలునలియ, నాతతగతిజంక నంటంగనిఱికి
శిథిలంబులై కాళ్లుచేతులుత్రేలఁ, బృథివిపై జనులెల్లఁ బ్రియమందిచూడ
నామూఁడుజలధుల నానిశాచరుని, దీమసంబడరంగఁ ద్రిప్పుదుననుచు
నూహించి జపనిష్ఠనుండి యాలోన, సాహసంబుననానిశాచరేశ్వరుని
నవలీలఁబట్టి కక్షాంతరాళమున, నవయవంబులసందు లందందనులియ
నిఱికియాకసమున కెగయంగఁజూచి, వెఱగందిపోనీక పిడిపింతమనుచు
దశకంఠుమంత్రులు దారుణగతుల, దిశలనార్పులునిండఁ దెగువతోనరిగి
యనిలవేగంబున నరుగునవ్వాలి, ఘనవాలవాతూల గతిసైఁపలేక

తూలికాలఘులీలఁదూలివేసారి, రాలంబునకుఁ బోవ నలవిగాకునికిఁ
దలలూఁచి పొగడుచుఁ దరుచరేశ్వరుని, దలపడ మనమెంత దశకంఠులావు
సమసియుండఁగ మనసాహసంబులును, గ్రమమున నేరవు గతిదప్పెననుచు
నంత నాకపివీరుఁడమరసంఘములు, సంతోషమునఁదన్ను సంస్తుతుల్ సేయఁ
బశ్చిమాంబుధికి నప్పౌలస్త్యుఁగొనుచు, నిశ్చలగతినేగి నేమంబుఁదీర్చి
వరుసను త్తరపూర్వవార్ధులయందు, వెరవొప్ప సాయాహ్నవిధులనుష్ఠించి
మరలికిష్కింధకు మహిమతో వచ్చి, పురసమీపంబునఁ బుడమిపై వైచి
నవ్వుచు నాదశాననుఁజూచి పలికె, నెవ్వఁడవిటకు నీవేతెంచుటేమి
నావుడు నమరేంద్రనందనయేను, రావణుఁడనువాఁడ రాక్షసేశ్వరుఁడ
మలసియాజికివచ్చి మశకంబుభంగి, బలమువమ్ముగఁ బట్టువడితి నీచేత
నాలుగుజలధుల నన్నునిబ్భంగి, నోలిఁద్రిప్పితి నీబలోద్ధతి మెఱయ
నీలావుకడునొప్పు నీధైర్యమొప్పు, వాలినగంభీర వర్తనంబొప్పు
ననవుడుఁ గోపించి యావాలికినిసి, యనిసేయనని వచ్చి యకట నీవింకఁ
బురమునకీమొగంబులతోడమరలి, యరుగుటయుచితమె యదియాలముడిగి
పరఁగ నీయానన పంకజంబులకుఁ, దరమిడి యస్త్రక్షతంబులువలయు
ననిపేర్చి నగరికి నద్దశాననుని, గొనిపోయి కందుకాంకునిగానొనర్చి

వాలి రావణుని నంగదునితొట్టెకుఁ గట్టుట

యంగదుతొట్లకు నటమీఁద వ్రేల, నంగకమగుదశాననకందుకంబు
నిరవందఁగట్టిన నింద్రుమన్నఁడును, నురునఖాస్త్రంబుల నురుశోణితంబు
దొరఁగంగదనుజనాథుని మోములందుఁ, బరువడినిడియాలపట్టులుగాఁగఁ
గడునుగ్రముగఁజేయఁ గఱకురాక్షసుఁడు, మిడుకుచు వాపోవమిన్నెల్లనద్రువఁ
గరుణించి యాపఙ్క్తికంఠునిజూచి, యిరవందనీకోర్కెలీడేరెననిన
వినిసిగ్గుపెంపున వెలవెలఁబాఱి, గొనకొన్నభీతితోఁ గూఁకెయిట్లనియె
నమరులకంటె నీవసురులకంటె, నమితవిక్రమలీల నధికుండవగుదు
భూరివేగముఁజూడ భుజగారికొండె, మారుతమునకొండె మనసునకొండె
నీకొండెఁగలదేను నెరయఁగయ్యముల, భీకరభుజశక్తిఁ బెంపొందినాఁడ
నీవును నేనును నిక్కంబుచెలిమి, గావింపఁదగుదుము కలసియుందుదము
నాసొమ్ములను నీవు నగచరాధీశ, నీసొమ్ములనిచూడు నీదుచిత్తమున
మనమగ్నిసాక్షిగా మైత్రిఁగైకొంద, మనవుడు విని వాలి యగుఁగాక యనుచు

నానిశాచరవీరుఁడగు దశాననుఁడుఁ, దానును మనమన్న దమ్ములమనుచుఁ
బావకుసన్నిధిఁ బరిరంభణములు, గావించి కీలితకరపద్ములగుచు
నొప్పారుమృగరాజ యుగళంబుభంగిఁ, జొప్పడఁ గిష్కింధ సొచ్చిరిర్వురును
నచటఁ గిష్కింధలో నద్దశగ్రీవుఁ, డుచితవర్తనమున నొకమాసముండి
వాలితోఁ దొడరంగవచ్చి రావణుఁడు, చాలకయిబ్భంగి సత్యంబుఁ జేసి
యలరుచుఁ బుష్పకమర్థితో నెక్కి, నలువార నాదశానను మంత్రులతని
గనుఁగొని మనమునఁగల కందువాప, నొనరనిశాచరుండుల్లంబుఁ బెంచి
యెలమిమంత్రులు గొల్వ నెల్లలోకముల, గెలుచుదర్పముల నాకిష్కింధ వెడలి
వసుధేశులులుకంగ వసుధఁ గ్రుమ్మరుచు, వసుధేశయొకపుణ్యవనభూమిలోన

రావణుఁడు నారదుంజూచుట

ననిమిష మునిముఖ్యుఁడైన నారదుని, గని మ్రొక్కి కుశలంబు కరమర్థి నడిగి
యీవనంబునకు మీరేతెంచుటేమి, నావుడు నతనితో నారదుండనియె
నీవుపుష్పకమెక్కి నెమ్మినాపలుకు, రావణవిను నీపరాక్రమంబునకు
నసమాన బలమున నమరయోధముల, వెసవిక్రమించిన విహగేంద్రుకరణి
మహనీయ భుజశక్తి మాకెందులేక, బహుసంగరప్రౌఢిఁ బరఁగు నీవలన
మనమున సంతోషమగ్నుండనైతి, వినఁదగు నీవొక్క విధములంకేంద్ర
వాసవాదులకు నవధ్యుండవగుచు, వాసికెక్కిన వీర వరుఁడవు నీవు
నిన్నుదవ్వులఁగని నిశ్చేష్టులగుచు, నున్నమర్త్యులతోడి యుద్ధంబులేల
జమునిలోకమునకు జవమున నేగి, జముగెల్వ నీబాహుసంరంభమెసఁగ
నలఘు విక్రమశాలి యైన యాజముని, గెలుచుట సకలంబు గెలుచుటయనిన
నారద వినుమేను నాకలోకంబు, వారినందఱినాహవంబున గెలిచి
నలువార నమృతంబునకుసముద్రంబు, బలువిడిఁ దెచ్చిన భంగి నేనడరి
యనిమిషలోకంబు లన్నియు గెలిచి, మునినాథ యమునిపైఁ బోయెద ననుచు
సమవర్తిలోకంబు సమయించికాని, యమరలోకము మీఁద నరుగంగవలదు
కీనాశుపైదశగ్రీవ నీవరుగు, సేనతో ననవుడు చిఱునవ్వునవ్వి
తలపోయ నరులపై దయనిట్లు నీవు, పలికెద వనఘునీ పలుకుఁ గావింతు
బలిమినందఱిలోక పాలుర గెలుతుఁ, బలికినట్లొల్లింటి ప్రతిన చెల్లింతుఁ
ప్రజలనందఱిఁ బట్టి బాధింతు జముని, భుజగర్వమంతయుఁ బుత్తు నీక్షణమె
యనిమ్రొక్కి పుష్పకంబతఁడు దక్షిణము, చననిచ్చె సంతసా సంయమీశ్వరుఁడు
తగుబలాబలములు తలపోసిచూచి, జగములెవ్వనిచేతఁ జాలభీతిల్లుఁ

రావణుఁడు యమునిపై దండెత్తుట

బోరపోరి సెవ్వఁడు పుణ్యపాపంబు, లరసియేర్పఱచు దా నఖిలజీవులకు
నట్టికాలుని గెల్తు ననిపల్కి నీతఁ, డెట్టుండునో కయ్య మేఁజూతు ననుచు
యమునొద్దకతివేగ మరిగె నారదుఁడు, ప్రమదంబుతో నర్ఘ్యపాద్యంబు లిచ్చి
అప్పు డాసమవర్తి యముఁడు ముందఱను, నొప్పార నెదురేగి యుచితోక్తు లమరఁ
మునినాథ కుశలమె ముదమొందధర్మ, మనిశంబుఁ జెల్లునె యనుచు మున్నడిగి
యేమి కారణము మీరిట రాక యనిన, నా మునిప్రవరుఁడా యమునితో ననియె
నాహవక్రీడకు నవి జేయుఁడైన, బాహుబలంబొప్ప పఙ్క్తికంధరుఁడు
పుడమిరాజుల నెల్ల భూరిదర్పమున, వడిగెల్చి నిను గెల్వ వచ్చుచున్నాఁడు
తెఱఁగొప్ప నీకు నిత్తెఱఁగు మున్నలుగ, నెఱిఁగింప వచ్చితి నిందు నేననఘ
యని చెప్పె నాముని యంతటిలోన, ఘనదీప్తు లలరంగ గగనమార్గమున
నడరు తేజముతోడ నరుణుండు వోడుచు, వడువునఁ గానఁగ వచ్చెఁ బుష్పకము
దారుణాకృతి నంత దశకంధరుండు, చేరి పన్నిన జము సేనఁ గన్గొనుచుఁ
బన్నుగాఁ దమ పుణ్యపాపముల్ గుడుచు, చున్నవారలఁ గాంచె నొక్కొక్కయెడను

యమపురవర్ణనము

గింకతో జమునుగ్ర కింకరుల్ దిగిచి, కొంకక చేసిన ఘోరపాపములు
ముదలించి బాధింప మొగిఁ బొరల్వారు, ...
పరులమర్మములాడు పరుషంపునోరుఁ, బురుసార్థ మెడలంగ బొంకెడునోరు
గ్రొవ్విపల్కెడునోరుఁ గొండెంపునోరుఁ, బ్రువ్వులు వొలఁగఁగఁ బొరలెడువారు
విస్రంభములు వెంచి వీచులు సారవ, నస్రప్రవాహినియైన వైతరిణిఁ
గడచు మంటలుఁ జాలఁ గాలిన యిసుము, నొడలఁ జల్లఁగఁ బడి వడి వేఁగువారు
నసిపత్రవనములో నంగముల్ దునిసి, వసముగాకుండఁగ వడిఁ ద్రెళ్ళువారు
క్షురధారనసిధారఁ గూలెడువారుఁ, గరము రౌరవమునఁ గ్రందుకొన్వారు
క్షారకల్లోలినీ కర్కశగ్రావ, ఘోరస్థలంబులఁ గ్రుమ్మరువారుఁ
బానతోయంబులు పలుమాఱు వేఁడి, కానక నోరెండఁగా నేడ్చువారు
నెన్నఁడు నోటికి నే కూడు లేక, యన్నంబు వెట్టరే యని వేఁడువారు
దారుణగతిఁ బట్టి తప్తలోహములు, వారక పోయంగ వడిఁ గ్రోలువారు
మంటలుగల లోహమయకంభములను, నంటఁగట్టిన నేచి యటు వేగువారు
నిప్పులయేటిలో నెరిఁ గాళ్ళువట్టి, యప్పళింపఁగ మండి యట మ్రగ్గువారు

భీతినాలుకలచేఁ బెదవులుదడవి, యాతతదురవస్థ లందెడువారుఁ
జెన్నంటిమడుగుల చీఁకట్లుగవియు, చున్నకూపంబుల నొగినుండువారు
వెలవెల్లనై తలల్ విడుచున్నవారు, మలపంకలిప్తులై మాసినవారు
నెంతయుబడుగులై యిమ్ములుదక్క, నంతకంతకుదీనులై యున్నవారుఁ
గనలఁగాఁగినపట్టు కాఱులబట్టెఁ, దనువులుగదియంగఁ దపియించువారు
నాయసతుండంబు లగువాయసములు, పాయక నొప్పింప భయమందువారు
ఘనదండనిహతులఁ గడుఁగూలువారు, మునుకొని పెనుగాలముల వ్రేలువారుఁ
గరకసంబులఁద్రెంచి కత్తులఁగోసి, గొఱపంబులనుడుస్సి కొఱవులఁజూఁడిఁ
వదరుచుఁ బెనములపైఁ ద్రోచివైచి, వదలక బాధింప వాపోవువారు
నవయంబులకండలవిగోసినోరి, కవిగొమ్మనుచు నీయనంటనివారుఁ
దలలుక్రిందుగ శూలతతులుగీల్కొలుప, మెలఁగలేకాసన్న మృతిఁబొందువారు
నిలువందగాదులు నిండింపమేను, లులుకంగనోర్వలేకొరలెడువారు
నవరంధ్రములఁగాఁగి నట్టినారసము, లవమాన్యతనొనర్ప నడలెడువారు
వ్రచ్చివడియులచేఁ బటురౌద్రమెసఁగ, నచ్చలంబునమోఁద నటువేగువారు
తెరలెడునూనిలోఁ దెచ్చివైచినను, నొరలుచు నిర్జీవమొందెడువారుఁ
జండకరోదగ్రశస్త్రసంఘములఁ, జెండివైవఁగభీతిచేఁ గ్రాఁగువారు
నీతులన్నియుఁదప్పి నెరినొచ్చిమిగుల, నాతతదురవస్థ లందెడువారు
నివిగాకమఱియును నెడపకచేయు, వివిధబాధలకోడి విలపించువారు
వరుసనానాగీత వాద్యనృత్యాది, వరసుఖక్రీడల వర్తించువారుఁ
దలకొనిమున్నన్న దానముల్ సేసి, పాలుచుదివ్యాన్నముల్ భుజియించువారు
గృహదానములుచేసి కీర్తింపఁదగిన, గృహరాజములలీలఁ గ్రీడించువారుఁ
దవిలి కాంచనరత్నదానముల్ జేసి, వివిధభూషణముల విలసిల్లువారు
ననిశంబుధర్మంబులర్థితోఁజేసి, వినుతతేజంబుల వెలుఁగొందువారు
నెక్కడఁజూచిన నెడలేకమాడ్కి, కక్కజమైతోఁప నందంద గాంచి
కడలేనిబాధలఁ గడుఁదూలువారుఁ, గడిమిమైవిడిపించు కాలకింకరులుఁ
గడకతో నాపజ్జ కంఠునకెదుర, నడతెంచి హలహల నాదముల్ చెలఁగ
నుద్గతద్యుతులతో నోలిశూలములు, ముద్గరంబులు పటుముసలఖడ్గములు
పరిఘలుశక్తులు పటుగదలడరి, వరుసఁబుష్పకముపై వైచిరిమఱియు
తగుబలౌఘముసేన వారెల్లవారు, విడువక తరుశిలా విశిఖముల్ వఱపి

దిక్కులు వెలుఁగనే తెంచుపుష్పకము, నొక్కింతదడవాఁగ నుడువీథినదియు
ఘనమేఖలంబైన కనకాద్రిశిఖర, మనఁదోఁచె యమకింకరావృతంబగుచు
బహుశిలాదులను బుష్పకమొంపఁబడియుఁ, బ్రహతంబుగాకుండె బ్రహ్మతేజమున
నంతరావణమంత్రు లలుకతోఁ గణఁగి, యంతకుమంత్రుల నతిఘోరలీల
దాఁకి మేనులురక్త ధారలుదొరఁగ, వీఁకదాఁకుచు వారివివిధాయుధములఁ
దెరలించిమరలించి దివిజారిమీఁదఁ, గురిసిరి నెత్తురుల్ గూలశూలములఁ
బుష్పితాశోకంబుఁ బోలిరావణుఁడు, పుష్పకంబుననొప్పి బొమలుగీలించి
సారిదికుంతంబులు శూలముల్ గదలు ... ...
నంతకుసేనపై నందందగురియ, నంతనాసైనికు లందందగడఁగి
తోరఁగుకుంతాదులు తునియలై చెదర, శరజాలమడరించి సరిఁజుట్టుఁదిరిగి
బిట్టుశూలంబుల భిందివాలములఁ, గట్టలుకనొప్పించి కడిమినార్చుటయుఁ
గనుఁగొని తనదొడ్డకవచంబుఁబూని, ఘనరోషమునఁ బుష్పకముడిగ్గనుఱికి
పురములేఁచిననాఁటి భూతేశులీలఁ, బరఁగవిల్ గొని పాశుపతముసంధించి
నిండారఁదెగఁగొని నిలునిలుఁడనుచు, మండియాజముసేన మడియంగఁజేసి
వసుమతికంపింప వడిసింహనాద, మొసగింపమంత్రులు నేచి తోనార్వ
వానాదమప్పుడా యంతకుఁడెఱిగి, మానైనతనసేన మడియించెననుచు
భూరిలోచనములఁ బొరినిప్పులురల, దేరుసారథిచేతఁ దెప్పించియెక్కి

యముఁడు రావణుతోఁ బోరుట.

పవిఘోరముద్గర ప్రాసముల్ బూని, తివిరిముందట మృత్యుదేవతనడువఁ
గాలదండము భయంకరలీలమెఱయఁ, గాలపాశమునగ్ని కల్పంబునగుచు
నిరుగెలంకులనొప్ప హేమముద్గరము, కరమొప్పియుపరిభాగంబునవెలుఁగ
జగములుకంపింప సకలరాక్షసులు, తగిలినపెనుభీతిఁ దనుజూచిపాఱఁ
జనుదెంచిమదిలోనఁ జలియింపకున్న, ఘనబాహుదశకంఠుఁ గట్టలుకఁదాఁకి
యలవునమర్మంబు లంటనందంద, బలువిడినొప్పించె బలగర్వమడర
దానికిఁగడునల్గి దశకంధరుండు, కీనాశుపైనగ్ని కీలలునిగుడ
శరములు వరఁగించె జముఁడునాశరము, లురుసాయకంబుల నొగిఁద్రుంచినైచి
వివిధాయుధంబుల వివశుఁగావించె, దివిజారియునుదోన తెలిసిమార్కొనియె
నంతకుండటునవ్వి యకటనీపలుకు, పంతంబులెటవోయెఁ బఙ్క్తికంధరుఁడ
పరుషవిక్రముఁడవు బవరంబులందు, నురకమూర్ఛలఁబొందు టుచితమే నీకు

భూతలంబున రాజపుత్రుల గెలిచి, నాతోడి యుద్ధంబునకు వచ్చితిట్లు
వారల గెలిచిన వసువు నన్ను, నేరీతి గెల్చెద వీ లావు నమ్మి
యేచిన మదమున నెందైన జనక, కాచిన మృత్యువు కడకు రాఁదగునె
వరగర్వమునఁ జేసి వచ్చితి వీవు, మరలి లంకకుఁ బోయి మనుట లేదింక
నీకు వరంబిచ్చి నిను బెద్ద చేసె, నా కంజభవుఁడు దానడ్డమై నిలిచి
కావు మీతని నన్నఁ గాఁ తులేకున్న, దేవారియగు నిన్నుఁ దెగటార్చి వైతు
కోరి యేతెంచి కైకొన్న యీ యాజిఁ, బారక నిలువుము బంటవై తేనిఁ
బ్రళయకాలము నాఁటి పావకశక్తి, గలిగి వెల్గొందు నా కాలదండంబు,
ఇది సమంత్రకముగా నే ప్రయోగింపఁ, దుదిముట్టఁ జేయు నిన్ దురము లోపలను
ననుచు రావణుఁడు మహారోషవహ్ని, పెనఁగొన్న నందంద పేర్చి యిట్లనియె
లోకకాలుఁడ నిన్ను నుగ్రకృత్యమున, గారవంబునఁ గర్తగాను బ్రహ్మ
చేసిన నాఁడె చెనక నీవశమె, భాసుర గతిఁ దపః ప్రౌఢి నేమున్న
పాశుపతాస్త్రంబు పటునిష్ఠతోడ, నీశు చేఁ బడసితి నిది నిన్నుఁ గిట్టి
నీరు సేయక పోదు నేఁ డాజిలోన, ధీరత వాటించి తిరుగకుమింక
యమదండమది యెంత యముఁడ నెంత, యమునికి యముఁడనై యరుదెంచి నాఁడ
నిజపరాక్రమ మొప్ప నీతోఁడఁ బోరి, విజయంబుఁ గైకొందు వేయును నేల
ననుదశాననుఁడును నాయంతకుండు, ఘనమున రోష సమగ్రులై కడఁగి
వివిధ ఘోర శక్తులు వెసనింగి ముట్ట, దివిజులు వొగడంగ దివినుండి చూడ
నీభంగి నిరువురు నేకవాసరము, లాభీలగతిఁ బోర నా బ్రహ్మ యొసఁగి
బంధుర తేజులై పరఁగు సంయములు, గంధర్వ సురసిద్ధగణములుఁ గొలువఁ
జనుదెంచె నంతనా సమరంబు వారు, కనుఁగొని వెరగంద గా దశాననుఁడు
దిక్కుల నందంద తిమిరంబు విరియ, నెక్కుడు వడితోడ విషపరంపరలు
వెక్కసమై యుండ వింట సధించి, మిక్కిలి కినుకతో మృత్యువు మీఁద
నారిఁ ద్రెమాయించుచు నాలుగమ్ములను ... ...
లక్షించి జముమీఁద లక్షబాణములు, నక్షీణగతి నేసె నంత నంతకుఁడు
యుగమునఁ గోపాగ్ని మూఁడులోకముల, నొగిఁ గాల్పఁ జాలు నట్లొదవినఁ జూచి
యమరులు సురలును నాశ్చర్యమంద, యముఁ గనుఁగొని మృత్యువనియె గోపమునఁ
నీ పాపకర్ముని నేనె నిర్జింతు, నేపారఁగాఁ బంపు మేనల్గి నస్త్ర
దశకంఠుఁడన నెంత తలఁప హిరణ్య, కశిపుండు నను మీఱఁగా లేక చనియె.

ననిన సంతసమంది యంతకుఁడతని, నని నేన చంపెదనని విజృంభించి
పారిఁగాలపాశంబు భూరిముద్గరము, నరుదార దుర్దముం డై వెలుంగుచును

బ్రహ్మ రావణునితో యుద్ధము మానుమని యముని వేఁడుట

వెసకాలదండంబు విస్ఫులింగంబు, లెసగంగఁ ద్రిప్పుచు నెల్ల రాక్షసులు
భయమంది పఱవ నప్పౌలస్త్యుమీఁద, వైవ నూహించుచో వడిబ్రహ్మ గదిసి
యీనిశాచరు మీఁద నిది ప్రయోగింప, కీనాశ! తగదు నీకినక— చాలింపు
సురలచేఁ జెడకుండ సురవైరికేను, వరతపంబున మెచ్చి వర మిచ్చినాఁడఁ
గై కసి తనయుఁడీ కాలదండమునఁ, జాక తక్కిననైనఁ జచ్చిననైనఁ
తప్పని నామాట తప్పు నబ్బుద్ధి, చెప్పితి నామాట సేయంగవలయు
ననిదుష్టదనుజాగులం దెవ్వఁడైనఁ, దనరు నావాక్యంబుఁ దప్పించునతఁడు
భువనంబులన్నియుఁ బొంకిపఁదలఁచు, నవిచారమతి యగునటుగాన నీవు
నిరుపమద్యుతినొప్పి నీచేతనున్న, సురకాలదండంబు నుపసంహరింపు
మనవుడు నొడయుఁడ వైన నీమాట, కనుమతించితినంచు నట్లగావించి
వరశక్తి నీతఁడవధ్యుండు నాకుఁ, బరికింప నింక నీ బవర మేమిటికి
ననిబ్రహ్మ వీడ్కొని యాదండధరుఁడు, తనగృహంబునకేగె దశకంఠుఁడంత
జముని గెల్చితినాకు సరియెవ్వఁడనుచు, సముచితస్థితమంత్రి జనులు కీర్తింప,

రావణుఁడు పాతాళమునకు దండెత్తి పోవుట

నాతతగతిఁబుష్పకారూఢుఁడగుచుఁ, బాతాళలోకంబు పైకెత్తి పోయి
భోగవతీపురిఁ బొలుపారుచున్న, భోగీంద్రులందఱుఁ బోరిఁదన్నుఁగన్న
మానుగాఁగై కొని మఱివారిచేత, మానితవిభవుఁడై మణిపురంబునకు
నవిరళోద్ధతి నేగి యందునివాత, కవచులన్వీరులఁ గయ్యానమర్థింపఁ
జెలఁగివారలు తమసేనలఁగూడి, పెలువడితలపడి వివిధాయుధముల
బలువిడి నొక్కటిపై మాఁడునెలలు, చలమునఁబోరంగ జలజసంభవుఁడు
వచ్చియాసమరంబు వారించివలదు, మచ్చరంబిటమీఁద మదివిచారింప
దేవదానవులకుఁ దెగువతోఁగడగి, రావణు గెలువఁగరాదుకయ్యముల
మీరలజేయులు మీకునితనికిఁ, బోరెలసమబలుల్ పొత్తొప్పననుచు
నరవిందసంభవుఁ డగ్నిదేవుండు, గురిగాఁగసఖ్యంబుఁ గొమరొప్పఁజేసి
రవిరళప్రియవాదులగు నానివాత, కవచులతోఁ గూడి కడువేడ్కతోడ
మణిపురంబదిలంక మాఱుగానందు, గణుతింపఁగా నేఁడుగాలంబునిలిచి

యొక్కటికడమగా నొగినూఱుమాయ, లక్కడవారిచే ననువుగా నెఱిఁగి
యొగినొప్పు కాలకేయులపురంబుల్మ, నగరంబుదానిపై నలువారసడచి
వేలసంఖ్యలుగల విపులవిక్రములఁ, గాలకేయులనెల్లఁ గడతేఱఁజంపి
నానాస్త్రములశూర్పణఖమగఁడైన, వానివిద్యుజ్జిహ్వు వధియించిమఱియు
నందంద దైత్యనాయకులనన్నూటిఁ, గ్రందుగావధియించి కడఁకతోనరిగి
విలసిత నవరత్నవివిధచిత్రములఁ, బొలుపారు వరుణుని పురముఖిఁగాంచి
సిరియందుజన్మించె, శితగోచియందు, సురచిరంబుగఁబుట్టె సుధయందుఁబొడమె,
నాపయోనిధి నిండ నధికదుగ్ధంబు, లీపురంబుననుండి యిదినిచ్చగురియు
గురుకీర్తినొప్పు నీగోవుసామర్థ్య, మరుదంచు సురభికి నటుప్రదక్షిణము
గావించిమ్రొక్కుచుఁ గడుతెంపుతోడ, వావిపుసొత్తించి యచట మార్పడిన
బలరక్షకులగెల్చి పరుషంబుగాఁగ, నెలుఁగెత్తివారితో నేపుమైఁబలికె
మీరు వేగమె పోయి మీరాజుతోడ, నారాకచెప్పుడ నాతోడననికిఁ
గడిమిమైరానిమ్ము కాదేనివచ్చి, తొడరంగలేనని తొల్లఁగిపొమ్మనిన
వరుణపుత్రులుఁ బౌత్రవర్గంబుఁదారు, నరుదారఁ బుష్కరుండను వీరవరుఁడు
తీరులవిలసిల్ల దీప్తకోపమున, ఘోరసైన్యముఁగొంచు గోవుతోవెడలి
దశకంఠుసేనతోఁ దలపడియెఁదు, దశకంఠుమంత్రులఁ దలమీఱికెడపె
నెసఁగునాశుగముల నెంతయునొంచి, వెసరథంబులతోడ వినువీధికెగయు
పటుసాయకంబులఁ బక్త్రికంధరుని, నటువోముగా నేసి యతనిమర్మములు
పొరిఁగాఁడనేయ నప్పుడు మహోదరుఁడు, సురవైరి నొచ్చుటఁజూచి కోపమునఁ
బృథుగదాపాణియై పృథులఘాతమున, రథహయంబులు ద్రమ్గ రథములు శృంగ
సారథుల్ నురుసుగాఁ జక్రరక్షకులు, తోరంపునెత్తుర్లతోడరూపఱఁగ
నాగ్రహంబునఁ గిట్టి యందఱఁజంపి, విగ్రహంబున నార్వవివశులై తొలఁగి
వారును నొక్కింత వడికి ధైర్యంబు, లారంగఁగైకొని యతనిదిట్టుచును
మండితభుజదండ మండితద్యుతులఁ, జండ కోదండకాంచన మణిప్రభలఁ
గలయంగదీపింప గలసిలంకేంద్రు, బలువిడిదాఁక నప్పక్త్రికంధరుఁడు
కనుఁగొని నెఱకులకాండముల్ద్రుంచి, ఘనముసలంబులు గదలుపరిఘలు
భయదశరంబులు పరుషపాషాణ, చయములు దుర్వారశక్తులుగురియ
రథములెకుడు విర్గిరణయత్నమెల్ల, శిథిలమై తారొంతుసేయుంగలేక
పంకస్థలంబున భద్రసామజము, లంకెలఁబడియున్న యట్లున్నఁజూచి

కలుపొరఁగా సింహనాదంబుఁజేసి, బలువారఁదఱచుగ బాణంబులేయ
వారును నయ్యురువడి నివారింప, సైరింపఁజాలక జగతిపైఁబడిరి
పడినగేహముఖుఁ బరిచరుల్ వారి, వడినెత్తుకొనిపోవ వరుణునిమంత్రి
వచ్చి సునాథుఁడన్వాఁడు లంకేంద్రు, నచ్చుగా మొగపడి యతనితో ననియె
నరవిందసంభవు నాస్థానమునకు, వరుణుఁడు చన్నాఁడు వరగీతగోష్ఠి
నిక్కడఁగలవారి నెల్లఁ గయ్యమున, నిక్కంబు గెల్చితి నీవేగమనిన
ననఘుంబు సుప్పొంగి యందఱువినఁగఁ, దనగెల్పు చాటించి దశకంధరుండు

రావణుఁడు బలిపురంబునకేగుట.

భీషణగతిదిశల్ భేదిల్ల నార్చి, పాషాణనగరంబు పైనెత్తిపోయి
విలసితనవరత్న వివిధచిహ్నములు, వెలయు తోరణములు విలసిల్లుదానిఁ
బసిడికంబంబులఁ బసమీఱుదాని ... ...
ఘటితవజ్రోపలకాంతి చెన్నొందు, పటికంపు సోపానపఙ్క్తులుదానిఁ
బ్రబలితవేదికలును భద్రపీఠికలు, మణికింకిణులు గల్గి మానైనదానిఁ
జంద్రప్రభాజాల చారుశిల్పముల, నింద్రుమందిరముతో నెనవచ్చుదాని
వారఁగఁగనుఁగొని యత్తెఱంగెల్ల, నారయుబుద్ధిఁ బ్రహస్తు నీక్షించి
యివ్విధంబుననొప్పు నిమ్మహాసదన, మెవ్వరినిలయమో యెఱిఁగిరమ్మనిన
నరిగి తల్వాకిట నాతఁడెవ్వారి, నరసికానక చొచ్చి యాఱువాకిళ్లు
మాడనిగతి జనశూన్యంబులగుట, నేడవవాకిలి కేతెంచి యచట
నిండుదేహప్రభల్ నిగుడంగఁగిరణ, మండలావృతుఁడైన మార్తాండుకరణిఁ
బొలిచివెల్గెడు నొక్కపురుషునిఁగాంచి, యలుకతో నతఁడట్టహాసంబు సేయ
నొలయుభయంబున నొడలిరోమములు, నిలువంగఁబడితాల్మి నిలుపంగలేక
మదిలోనశంకించి మరల నేతెంచి, త్రిదశారిఁగనుఁగొని దేవ నేనరిగి
వడినిర్జనములైన వాకిళ్లుగడచి, తడయక సప్తమద్వారంబునందు
భూరితేజునినొక్క పురుషునిగాంచి, వారనిభయమున వచ్చితిననిన
విని పుష్పకముడిగ్గి వింశతిభుజుఁడు, తనరు నవ్వాకిలికి తా నేగిచూడఁగ
ననలాగ్రజిహ్వయు నరుణనేత్రములు, నిరుపమద్యుతులచే నెగడునాసికయు
వినుతబింబద్యుతి వెలుఁగునోష్ఠంబుఁ, దనరారు హనువులు ధవళదంతములుఁ
గనలు పెంగోఱలు కంబుకంఠంబు, ...
మున్నతఘోణంబు నూర్ధ్వరోమములుఁ, గన్నులకతిభీతి గావించునొడలు

సురలోకముసలము లొప్ప నప్పురుషుఁ, డరుదారజంకెతో నడ్డమైనిలువఁ
గడుభీతిఁజిత్తంబు గలఁగంగ మేను, వడఁకంగరోమముల్ వడినిల్వఁబడఁగఁ
దనఘోరరూపంబుఁ దప్పకచూచి, తనరఁ జింతించు నాదశకంఠుఁజూచి
నలవుమైరాక్షస నాతోడనైన ... ...
కయ్యంబుసేయుముగాక నీవిట్లు, కయ్యంబునకువచ్చి కంపింపనేల
పటువిక్రమంబునఁ బరఁగురావణుఁడ, పటునీకుభయరోమహర్షణంబేల
ననవుడు రఘువరయామాటకతఁడు, మనమున ధైర్యంబు మానుగానిల్పి
యుద్ధంబుబలితోడ నొనరించుబుద్ధి, నుద్ధతివచ్చితి నుచితమింకేది
యదిసేయువాఁడనేననిన నాఘనుఁడు, మదివిచారించి యామాటకిట్లనియె
నలరుపెంపున దానవాధీశుఁడైన, బలిలోననున్నాఁడు పరికింపనతఁడు
సురుచిరాంగుఁడు దానశూరుఁడు విప్ర, గురుజనప్రియుఁడు దుగుణవిరుద్ధుండు
బాలార్కతేజుఁడు బహుగుణార్ణవుఁడు, కాలదండాభీల కాలసన్నిభుఁడు
సమరదుర్వారుండు సమరశూరుండు, సమరైకవిజయుఁడు సమరదుర్జయుఁడు
వినుతసత్వుఁడు మహావీరుఁడుశత్రు, జనదీప్తరోషుఁడు సత్పరాక్రముఁడు
ననిమిషదైత్యసంఘాదులవలన, ననిశంబు నిభయుండై యున్నవాఁడు
అట్టి యాబలితోడ ననిసేయఁదలఁపు, పుట్టెనేనియుఁ వేగఁబొమ్మన్నఁబోయెఁ
బోయినదశకంఠుఁ బొడఁగాంచి బలియు, నాయతధ్వని నట్టహాసంబుఁజేసి
పోలంగఁదలపోసి పొలుచుహస్తమునఁ, బౌలస్త్యరమ్మని పట్టిరాఁదిగిచి
తొడమీఁదనిడుకొని దోషాచరేంద్ర, కడగినీవచ్చిన కార్యంబునాకు
నెఱిఁగింపునీప్రియంబేనుగావింతుఁ, దెఱఁగొప్పననిన నాదివిజారివలికె
బలిఁబట్టి విష్ణుండు బంధించినాఁడు, బలిమిమైనని విని బంధనంబుడుపఁ
దలఁచివచ్చితి నేనుదనుజేంద్రయనుడు, బలినవ్విపలికె నప్పౌలస్త్యుతోడఁ
బూని వాకిటనున్న పురుషుఁ గృష్ణాంగు, మానుగాఁగంటె వమ్మహానీయమూర్తి
దనుజవీరులనెల్ల దండించినాఁడు, ననునిట్లు బంధించినాతఁడాఘనుఁడు
అతని నెవ్వఁడుగెల్చు నతఁడుగావింప, మితినెల్లభూతముల్ మృతిఁబొందుచుండు
బ్రహ్మయు నాతఁడు పరమప్రభుండు, బ్రహ్మాది సురలకుఁ బరికింపనతఁడు
నలువయు నాతఁడు నాకేశుఁడతఁడు, కలితవిక్రముఁడైన కాలుండునతఁడు
జగములుపుట్టింప సరిఁబెంపనడఁపఁ, దగునేర్పుగలవాఁడు తలపోయనతఁడు
తరిమిడి పరికింపఁ దాదృశుండైన, పురుషుఁడెవ్వఁడు లేఁడు భువనంబులందుఁ

పశువులఁ ద్రాళ్ళను బంధించినట్లు, దశకంఠ నిను నన్నుఁ దక్కినవారి
ముడిగొన సంసారమోహపాశముల, వడినంటఁ గట్టినవాఁడె యాఘనుఁడు
వికటరోషుండైన వృత్రుండు ధనువు, శకుఁడు శంభుండు నిశుంభశుంభులును
గాలనేమియు మధుకైటభకూట, కాలకేయులుఁ దక్షుఁడు దారకుండు
యమళార్జునుఁడు గయుండనియెడువాఁడు ... ...
ప్రచురవిక్రములు శంబరవిరూపాక్ష, ముచుకుందదుందుభుల్ మొదలైన [illegible]
యతులబలోద్ధతులడరంగఁ బోరి, యతనిచేతనె కూలి రఖిలంబు నెఱుఁగ
వేలసంఖ్యలుగల్గి వెల్గు నింద్రులను, వేలసంఖ్యలఁ బోల్చు విబుధసంఘముల
ముదమునఁ దమఁ గొల్చు మునిసహస్రముల, వదలక పాలించువాఁడు నాఘనుఁడు
అతఁడు కట్టిన కట్లు నాతండె దక్క, యితరుండు విడువంగ నెంతటివాఁడు
అనవుడు దశకంఠుఁ డామాటలెల్ల, వినియును మదిలోన వెఱవక పలికె
దనుజేంద్ర తగనిట్టు తపసి చందమునఁ, దనరు తేజము తటిత్తరళజిహ్వయును
శుభ్రఘోరదంష్ట్రలు శోణనేత్రములు, బభ్రుకేశంబులు భయదాననంబు
సరిమేన వృశ్చికసర్పరోమములుఁ, బెరుఁగు రోషంబునఁ బెనుమంటలెసఁగ
నత్యుగ్రపాశంబు నసుదారనడరు, మృత్యువు తోడుగా మెఱయునంతకుని
నని గెల్చినాఁడ నేనటుగాన వెఱవ, మనుకొని యేడవమొగసాలకడను
ఘనతరభీషణాకారు నిగంటి, వినుతింపఁబడిన యవ్వీరుడెవ్వాఁడు
వినియెద వినుపింపు విశదంబుగాఁగ, ననుమాట విని యాతఁ డతనితో ననియె
విశ్వలోకమునకు విభుఁడును గురుఁడు, విశ్వరూపుఁడునైన విష్ణుఁడా ఘనుఁడు
భావంబులకునెల్ల బయలైనవాఁడు, దేవదేవుఁడు సర్వదేవతామయుఁడు
సర్వభూతాత్ముఁడు సర్వచిన్మయుఁడు, సర్వరూపుండును సర్వకారకుఁడు
శిష్టరక్షణమతిం జేసి చక్రమున, దుష్టరాక్షసకోటిఁ ద్రుంచినవాఁడు
తనరనాత్మధ్యానతత్పరులైన, మునులకు మోక్షంబు మొగినిచ్చువాఁడు
తనభక్తి యెఱిఁగియుఁ దనపుణ్యకథలు, వినుతిసేసినఁ దన్ను వినినఁ జేరి
యాగంబు యాజ్యుఁడు నగుఁ దన్నుఁ గూర్చి, యాగంబుచేసిన నఖిలపాపములు
వలనఁ దొలంగించి వాంఛితార్థముల, నలువారఁగా నిచ్చు నారాయణుండు
బలదేవుఁడన బాహుబలలీలలందు, నలఘుఁడై వర్తించునని యెఱిఁగింప
నతివినయంబున నా బలీంద్రునకు, నతిఁ జేసి యతని యానతిఁ జేసి యపుడు
సురవైరి వెడలి యచ్చోట నప్పురుషు, నరసి కానక దిక్కులఁ ద్రువంగ నాచి

లోకభీకరలీల లోకలోచనుని, లోకంబుమీఁద నాలోకకంటకుఁడు
మెఱసిపోవుచు నడ్మ మేరుశృంగమున, నొఱపుగా విడిసి యందొకరాత్రిపుచ్చి
మఱునాఁడు చని హేమమణిగణద్యుతుల, వఱలు కేయూరముల్ వరకుండలములు
రక్తాంబరంబులు రక్తమాల్యములు, రక్తచందనమును రంజిల్లువానిఁ

రావణుఁడు సూర్యుఁడు మున్నగువారిపై దండెత్తుట.

గరముగ్రముగ వెల్గు కరసహస్రముల, దురవలోకుండగు తోయజప్రియుని
గని ప్రహస్తుని జూచి కడిది తేజమునఁ, గనలు నీభానుని కడకేగి నీవు
నిమ్ములనారాక యెఱిఁగించి యనికి, రమ్మనిపిలువుము రానోడెనేని
నోడితిననుమాట యుగ్రాంశుచేత, నాడించి రమ్మన నాతఁడు నరిగి
దండపింగళులను దౌవారికులను, దండివీరుండైన దశకంఠుమాట
వినిపింపదండుండు వెసనేగి మ్రొక్కి, చనుదెంచినాఁడు దశాననుఁడనికి
నాహవక్రీడకు ననువుగా దేవ, యూహించిచూచి నీవోడితిననుము
వినుమిందులో నొక్కవిధము లేకున్న, జనఁడా దశాస్యుండు జయకాముఁడగుట
ననవుడు విని యరుణుఁడతనితో ననియె, ఘనుఁడైన యాదశకంఠునితోడ
ననిఁజేసి గెలువరాదనిఁ జేయఁజాల, ననియేనువలికితి నని పల్కుమనిన
నాదిత్యుపనుపున నతఁడేగుదెంచి, యాదశాస్యునితోడ నందఱు వినఁగ
నమితవిక్రమశాలివైన నీతోడ, సమరంబుఁజేయంగఁ జాలఁడరుణుఁడు
నామాట రవిమాట నక్తంచరేంద్ర, నామాటవినుమన్న నామాటకలరి
యింద్రారిజయఘోష మెసఁగించిమించి, చంద్రలోకమునకుఁ జనుచు మేరువున
నారాత్రివసియించి యందొక్కపురుషుఁ, డారంగజలకేళి నలసి కన్మోడ్వఁ
గదియఁగాంచనకుంభ కఠినంబులైన, ముదుకనిచన్నుల మొనలొత్తదిగిచి
బలువిడి నచ్చరల్ పరిరంభణముల, మెలపుచు జనముల మేల్కొల్పఁ దెలిసి
దివ్యభూషణములు దివ్యాంబరములు, దివ్యానులేపముల్ దివ్యమాల్యములు
నమరంగఁదనొప్పిలినమరకామినులు, ప్రమదంబుతోఁ గొల్వఁ బసిఁడితేరెక్కి
కడుఁబేర్మి నెగయఁగాఁగని భూధరేంద్ర, వడినేగునీతేరివాఁ డెవ్వఁడితఁడు
దేవారివైన నాదెసఁగనుఁగొనక, పోవుచున్నాఁడు భూరితేజమున
తనభయంబెఱుఁగఁడీ దర్పాంధుఁడనినఁ, గనకాద్రి యాదశకంఠుతోననియెఁ
జతురాస్యుఁడితనిచే సంతుష్టుఁడయ్యె, నితఁడేగుచున్నాఁడు నిటమోక్షమునకుఁ
నలవునవత్స నీవఖిలలోకములు, గెలిచితి తపమున గెలిచినాఁడితఁడు

ఉత్తరకాండము.

శూరాగ్రణీ వినీవు చూడఁగనిట్టి, వారికైఁగోపంబు వలదన్న నుడికి
మఱియు నొకఁడు హేమమణిగణద్యుతుల, నెఱసినరథమెక్కి నెమ్మితోఁ
గనుఁగొని గిరిరాజ కన్యనింపుగాఁగ, ననిమిషుల్ పొగడఁగ నచ్చరలాడఁ
జనుచున్న యాసముజ్జ్వలతేజుఁ డెవ్వఁ, డనిన నాశైలేంద్రుఁ డనియె నాత[illegible]
నీతఁడు వైరుల కెదురుగా నడిచి, యాతతాయుధఘోరహతులకై కొంచి
వితతవిక్రమలీల వేడుకసలిపి, పతికి వంచనలేక ప్రాణంబులిచ్చి
సురుచిరగతి నిట్లు సురలోకమునకు, నరుగుచున్నవాఁ డటుగాకయుండఁ
బోలుపార వేడుక పుట్టినచోట, నెలమిమై విహరింప నేగుచున్నాఁడు
వినుమని యెఱిఁగింప వెండియునొకఁ, డనుపమాకృతితోడ నంతరిక్షమ్ము
నసమఁదేజమ్మున నాదిత్యుఁబోలె, నుడురాజబింబంబునోజ మోమలరఁ
గమనీయభూషణగంధమాల్యములు, విమలాంబరంబులు వింతలై మెఱయ
వలఁతులై నుతగీత వాద్యనృత్యముల, నలగఁజేయుచు నిర్జరాంగనల్ గొలువ
సమ్మదలీలఁ గాంచన విమానమున, నిమ్ములఁ జనఁ జూచి యాతఁడెవ్వఁడన
మానుగా నిశ్చలమతియై సువర్ణ, దానంబుఁ జేసినధర్మాత్ముఁడనుచుఁ
దెలియంగఁబలికిన దివిజారి వలికె, నెలమినీగతి నేగు నీవీరులందుఁ
జెలఁగి నన్నాజిలోఁ జెనయువీరుండు, గలఁడేని యెఱిఁగింపఁగలవె నీవన
నమరలోకంబున కరుగుచున్నారు, సమరమొల్లరు వీరు చరితార్థులగుట
రావణనీతోడ రణముగావించు, చేవయుఁ గలవీరుఁ జెప్పెద వినుము
ధీరుఁడై యోగి నేడుదీవులు నేలు, శూరుఁడౌ యువనాశ్వ సుతుఁడు మాంధాత
యనురాజుగలఁడొకఁ డతనికినీకు, ననిగల్గునని చెప్ప నచలేంద్రుఁజూచి

రావణుఁడు మాంధాతతో యుద్ధముచేయుట.

నిక్కంబు చెప్పితి నీవు మాంధాత, నెక్కడనతఁడుండు నెఱిఁగింపుమనిన
సర్వభూములు గెల్చి సత్కీర్తి దెసలఁ, బర్వనయోధ్యకుఁ బతియైనయాతఁడు
జనలోకవినుతుఁడై చనుదెంచునిటకు, ననఁగఁ గాంచనమయంబగు విమానమున
దొడవులు మణిగణద్యుతులతో నింపు, లడరించు దివ్యమాల్యానులేపములు
దిక్కులవాసింప దృష్టిజాలములఁ, జిక్కింపఁజాలిన చెలువంబుమిగిలి
మాంధాత చనుదెంచె మహిమతోఁ బత్తి, కంధరుఁడును వరగర్వితుండగుచుఁ
గదిసి భూవరునకుఁ గయ్యమీవలయు, మదవృత్తి ననుటయు మాంధాత నవ్వి
బ్రదుకనొల్లకయున్న పౌలస్త్య నీవు, కదనంబు నాతోడఁ గావింతుగాక

మాటలేటికినన్న మాంధాతపలుకు, పాటిసేయకనవ్వి పఙ్క్తికంధరుఁడు
మనుజేంద్ర వరుణుని మదిలెక్కసేయ, ధనదుఁగైకొనదండధరుని నేనెఱుఁగ
నాకనాయకుమెచ్చ నరుఁడైననిన్నుఁ, గైకొందునేయంచుఁ గనలుకోపమున
సమరదుర్మదులైన సచివులఁబనుప, నమితవిక్రములైన యానిశాచరులు
శరవృష్టిగురిసిరాజననాయకుండు, నరిది బాణములు ప్రహస్తునిమీఁద
జవమారశుకునిమీఁద సారణుమీఁద, నవిరళోద్ధతి విరూపాక్షునిమీఁద
నొగి మహోదరుమీఁద సుద్దామబాహుఁ, డగునకంపనుమీఁద నందందవఱపి
తగిలినకినుకతోఁ దనమీఁద మఱియు, నొగిఁ బ్రహస్తుండేయు నుగ్రబాణములు
పెల్లుగా వేయుచుంటఁ బెనుమంటలెసఁగ, భల్లంబులహరించి బలువిడిఁద్రుంచి
కార్చిచ్చుమిడుతల గమి నేర్చుకరణిఁ, బేర్చితోమరములు భిందివాలములు
శక్తులులోనుగా సకలాయుధముల, రక్తధారలతోడ రాక్షసుల్ గూలఁ
గరముగ్రగతివైచి కడిమిమైక్రౌంచ, గిరినఱికిన కార్తికేయుచందమున
నలుకరావణు వక్షమటయుచ్చిపార, బలువిడితోనైదు బాణంబులేసి
కనలు ముద్గరమెత్తి కడువడిఁద్రిప్పి, వినువీదికెగయంగ వేసవైచుటయును
వేసదానిపాటున వివశుఁడైద్రెవాలి, ముసరియాహారవంబులతోడితన్నుఁ
గనుఁగొని రాక్షసుల్ గడుభీతిఁబొంది, మనములఁజింతింప మఱుపులోనుండి
యొక్కింత దడవున కొయ్యనఁదెలిసి, యక్కజంబుగ నిల్చి యాదశాననుఁడు
పెక్కుబాణములేసి భీతిల్లఁజేసి, చిక్కించి యాతేరు చెక్కులుచేసి
చక్కడిహయములఁ జంపి కోపమున, వెక్కసంబుగ నిట్లు విక్రమించుటయు
విరథుఁడై మాంధాత విపులరోషమున, నురుతరరోచుల నొప్పారుశక్తి
ఘంటికాఘణఘణత్కారముల్ చెలఁగ, మంటలర్కాంశుల మారుమగ్గింప
నంకించివైచిన యతులశూలమున, లంకాధిపతి దానిలఘులీలఁద్రుంచె
నంతకాకృతినేచి యలుకతోఁజూచి, యంతకుచేఁగొన్న యమ్ముసంధించి
వింతకన్మాఁతతో వివశుఁడైయొఱగ, నెంతయు వడినన్నరేంద్రునివైచె
నంతరావణుమంత్రు లందఱునార్వ, నంతలోనతఁడును నామూర్ఛఁదెలిసి
యంతకంతకుదట్టమైదిగంతముల, నంతరిక్షమునఁ బెల్లడరులుచెదరఁ
బొరిపొరిపుంఖానుపుంఖముల్ గాఁగ, శరసంఘములనిశాచరునిపైఁబఱప
సర్వదిక్కులునిండఁ జండకాండముల, మార్వీరవంబుల మార్గణధ్వనులఁ
గలఁగినవారాసి గతిగానఁబడఁగఁ, జలియించిరావణు సైన్యంబుగలఁగ

ఉత్తరకాండము.

ఉలినంత మనుజేశ లంకేశులంత, బలువిడి నన్యోన్య బాహాదర్పములు
సరిఁజెల్ల నిరువురు జయకాంక్షులగుచు, బరసి యొండొరుమీఁదఁ బెక్కు బాణముల
గరిగరి దాఁకంగఁ గడువీఁకఁ బఱపి, నెరిఁ బరస్పరబాణ నిష్ఠురహతుల
నరుదార జర్ఝరితాంగులై రపుడు, పరుషరోషంబునఁ బఙ్క్తికంధరుఁడు
వెలుఁగు రౌద్రాస్త్రంబు వెస నేయ దాని, నిలిపి భూపాలుఁ డాగ్నేయ బాణమున
గంధర్వ బాణంబుఁ గడఁకతో వింట, సంధించి యానిశాచరు నేయుటయును
వడి మానవేంద్రుండు వారుణాస్త్రమున, నెడలించి బ్రహ్మాస్త్ర మెత్తి నెత్తుటయును
నా చందమంతయు శాస్త్రయోగమునఁ, జూచి యప్పుడు పులస్త్యుఁడు గాలవ్ర
నచటికి నేతెంచి యనిమాన్చి వారి, నుచితవాక్యమ్ముల నొక్కటిఁ జేసి
రయమునఁ జనిరంత రజనీచరేంద్రుఁ, డయుతయోజనమాత్ర మటుమీఁది కెగసి

రావణుఁడు చంద్రమండలమునకుఁ బోవుట.

భూరిహంసావళిఁ బోలు పారుప్రథమ, మారుతస్కంధంబు మానుగాఁ గడచి
యోలి నక్కలఁదిన యొండొంటిమీఁద, గాలికిఁ బట్టైన గగనమార్గమున
విలసిల్లఁగా నందు వివిధ మేఘములు, గలుగు నా రెండవ కణయంబు గడచి
సమ్మదంబున సిద్ధచారణుల్ గొలువ, నిమ్మైన మూఁడవ యెడయును గడచి
పొది వినాయకుతోడ భూతసంఘముల, పదనైన నాలవ భాగంబు గడచి
యలరు మందాకిని నవగాహకేళి, సలిపి దిగ్గజముల సరిగొండమీఁద
మదశీకరంబులు మానక కురియు, కదియు నా యేనవ కణయంబుఁ గడచి
పరివృతబంధుఁడై పక్షీంద్రుఁడునికిఁ, గరమొప్పు నాఱవ ఖండంబుఁ గడచి
చూడంగ బుధులచే శోభిల్లుచున్న, యేడవమండలం బెలమితోఁ గడచి
చల్లగా మిన్నేటి జలశీకరములు, చల్లు నా యష్టమస్థానంబుఁ గడచి
వెసమీఁద నెనుబది వేలయోజనము, లసమానగతి నేగ నంతటమీఁద
సకలలోకములకు సమ్మందబోదవ, నకలంకగతి రశ్ములవి కోటినిగుడఁ
దారకావళిఁ గొల్వ దనరి చంద్రుండు, దారుణాకృతిగల దశకంఠుఁ గాంచె
నా నిశాచరవీరుఁ డౌదశాననుఁడు, నా నిశాచరుఁ జేర నపుడు రాక్షసులు
కదియఁ జాలక యున్నఁ గని ప్రహస్తుండు, గదిసి రావణుఁ జూచి కరములు మోడ్చి
లలినింక నికడ లంకేంద్ర మేము, నిలువఁ జాలము సీతు నెఱయంగఁ దాఁకెఁ
గడుఁ జిత్రమిది శీతకరుఁడు గాల్పంగఁ, దొడరె నోర్వఁగ రాదు దొలఁగెదమనిన
గోపించి విలు వెసఁ గొని నారసములు, పైపై నిజంద్రుపైఁ బఙ్క్తికంధరుఁడు

పటువేంగ బ్రహ్మసంభ్రమముతో వచ్చి, యరుదారఁ గెడసొచ్చి యతనితో ననియె
శశిలోకములకెల్లఁ జల్లనివాఁడు, శశితోడఁ గయ్యంబు సనదు వేమరలు
రాత్రించరోత్తమ రణములో నీకు, శాత్రవకోటిచేఁ జావులేకుండ
నొకమంత్రమిచ్చెద నొప్పారననిన, ముకుళితహస్తుఁడై ముందటనిలిచి
ధాత నీకృప నేను ధన్యుఁడనైతి, బ్రీతుండనైతిని బెంపార నాకు
నరుదారనిచ్చెద నన్న యామంత్ర, మిరవందనాకు నీవెఱిఁగింతుగాక
నీమంత్రబలమున నేనజేయుండ, నామించి దేవాసురాదులవలన
నేభయంబును లేక యెల్లలోకముల, నాభీలభుజశక్తి నధికతేజంబు
గనియెదననిన నాకమలసంభవుఁడు, గనుఁగొని యాపఙ్క్తికంఠుతో ననియె
మృతిచేసినప్పుడు మృత్యుంజయంబు, మతిఁదల్పి చే నక్షమాలిక దాల్చి
పటునిష్ఠ జపియింపఁ బ్రాపించువిజయ, మటుగాక తక్కిన నని నోడుదనుచు
మనమారనతనికా మంత్రంబుఁ జెప్పి, తనరు తేజముతోడఁ దనలోకమునకు
లోలత నాచంద్రలోకంబు వెడలి, యాలోకనిభుఁడేగె నంత రావణుఁడు
మరలి శత్రులనెల్ల మడియంగఁజంపి, తిరుగుడుపడుచున్న దేవకన్యకలఁ,
గలయంగగంధర్వ కన్యకావళుల, నలసభావముగల యక్షకన్యకలఁ
గడఁగి విద్యాధర కన్యకోత్తమలఁ ... ...
గరమొప్పుకిన్నరకన్యకావళుల, నరలోకకన్యల నాగకన్యకల
నచ్చరలేముల నమరకన్యకల, నచ్చుగాఁ గైకొని యందందమఱియు
మెఱుఁగుఁదీఁగెలువోలు మేనులునలువు, గిరిగొన్న యలినీలకేశపాశములు
తరుణేందునుపమింపఁ దగులలాటములుఁ, గరివంకబొమలును గ్రాలుకన్గవయు
సుధలొలుకుపలుకులు సుషమదంతములు, మధురాధరంబులు మందహాసములు
చంద్రబింబమునొప్పు సరకుఁగాఁగొనక ... ...
తమ్మినెత్తావుల తలఁగింపఁజాలు, కమ్మనియూర్పులు కంబుకంఠములుఁ
బసిఁడిమించులనొప్పు బాహుమూలములుఁ, గిసలయంబులనవ్వు కెంగేలుగవయుఁ
గందర్పునభిషేక కలశంబులనఁగ, నొందిదర్పోన్నతి నొనరుచన్గవయు
సన్నపుహారినీలసరణిచందమునఁ, జెన్నైనయూరులు శిథిలమధ్యములు
నాభీసరోమార్గ నవ్యసోపాన, శోభాపరంపరల్ సూచించువళులు
గంభీరనాభులు ఘననితంబములు, రంభానిభాకృతి రంజిల్లుతొడలు

నునువృత్తజంఘలు నరుణాబ్జకాంతి, పనుపడి విలసిల్లు పదపల్లవములు
హంసకంబులు మనోహరములై మెఱయ, హంసశంకలఁజేయు నలసయానములు
నలినొప్పు చెయ్వులు నవవిలాసములు, నెలయు సోయగములు నెలజవ్వనములు
నొప్పారుకాంతల నొగివారినాకిఁ, గుప్పలుగాఁజంపి క్రూరుఁడైగదిసి
సేసముత్యములొలుక సీమంతవీథి, గాసిగాఁదెగి నూసకము మణుల్ రాలఁగ
రోలంబకులనీల రుచిరధమ్మిల్ల, మారుతి మల్లికామాలికల్ మాల
నలకలు చెదరంగ నలికంబు చెమటఁ, దిలకంబు గరఁగంగ దృష్టులు మగుడ
హారముల్ బెరఁగంగ నంగముల్ వడఁక, నారంగచరణంబులటు దొట్రుపడఁగ
లేఁతకానసియాడలీలఁ జూడుకలకు, బ్రాఁతైనచన్నులపై కొంగుదొలఁగ
ఘననితంబోన్నతి గలయంగఁ జాలు, కనకమేఖలవీడఁ గడునొప్పునడల
ఘుణఘుణంకృతులతోఁ జారుమంజీర, మణికంకణంబులు మహినూడిపడఁగ
బిగిచన్నుఁగవ బాష్పబిందువుల్ రాలఁ, దెగువతోఁ దలపట్టి దిగిచి పుష్పకము
నెక్కించుకొనిపోవు నెడవారిమతులఁ, బొక్కుచు విలపింపఁ బొడముశోకాగ్ని
నొండొండ వెడలు నిట్టూర్పులనొప్పి, యుండెఁ బుష్పకమగ్నిహోత్రంబువలెను
నప్పుడు పౌలస్త్యు నతిభీతిఁజూచి, యెప్పుడు మ్రింగునో యీనిశాచరుఁడు
ననుచుండ నందొక్క నలినాయతాక్షి, మనమున వగడంగ మఱియొక్కవనిత
ననుఁగ్రూరుఁడైపట్టి నక్తంచరుండు, తనుమాడునోయని తొడఁగి చింతింపఁ
గొందఱుమదిలోనఁ గూఱు నెవ్వగల, నందందతమవారి నందఱిఁదలఁచి
యక్కటా నామీఁద నర్మిలివోడము, తెక్కలిశోకాగ్ని ధృతినీరుగాఁగ
మరణంబుఁగోరుచు మాతల్లియెట్టి, దురవస్థఁబొందునో తుదిలేనివగలఁ
బ్రాణంబుగానను బాటించుతండ్రి, ప్రాణమేవిధమునఁ బట్టునోయింక
ననురాగమెసగంగ నలిఁబ్రేమఁజేసి, పెనిచినకొడుకులఁ బెడఁబాయవలసె
నెట్టుగానోఁచితి నేఁడు నాకూర్మి, పట్టులేపాటునఁ బడుదురో బెగడి
నాతోడఁబుట్టువుల్ నాబంధుజనులు, నీతెఱంగునకుఁ దామేమనువారొ
పరికింపనాపాలి భాగ్యదేవతయుఁ, బరమబంధుండైన పతినన్నుఁదలఁచి
చిన్నఁనై వదనారవిందంబు వాంచి, యెన్నిచింతించునో హృదయంబుపగుల
నట్టినాపతిఁబాసి యందఱఁబాసి, యిట్లున్న నాకింక నేమియాపదలు
తుదలేనియిడుములఁ దూలి నేఁజాల, మదిఁజూడ కష్టమీమనుజలోకంబు
నినునేను వేఁడెద నీలోకమునకుఁ, గొనిపొమ్ము మృత్యువ కోర్కిదీపింప

నని యని కోపింపనంగనల్ గొంద, ఱనదలమైతి మేమని చాలఁదూలి
విధిమాఱఁగొందఱవివ్విధమున మాకు, విధియుండ నేమని విలపింతుమనఁగఁ
గొందఱుమూర్ఛిల్లఁ గొందఱు దెలియఁ, గొందఱు పాపాత్మ! కూడు నేయనఁగ
నాఱనిశోకాగ్ని నటుగొందఱులియ, నాఁడెపడితి మేయని కొందఱలయ
గుఱిలేనివగలచేఁ గొందఱుగుంద, మఱియుఁ గొందఱు సతుల్ మతులనూహించి
నక్షత్రములమాపు నలినాప్తకరణి, నక్షీణవిక్రముం డైనరావణుఁడు
మనవారినందఱ మసఁగిరూపణఁచి, మనముల నిబ్బంగి మానముల్ దూలఁ
జాపచిత్తంబునఁ బరకాంతలనక, నేపునఁ జెఱపట్టె నీదురాత్మకుఁడు
దురములోపలఁ దన దుర్మదం బణఁపఁ, బరకాంత నెపమునఁ బడిపోవుఁగాక
పోయనియీపాప ఫలమునననుచు, వాయెత్తి పల్కె నవ్వాక్యంబుతోడ
ధరపుష్పవర్షముల్ దఱుచుగాఁ గురిసె, సురదుందుభుల్ మ్రోసె సారిదినాకసము
నంతనాదశకంఠు నాపతివ్రతలు, సంతాపమునుబొంది సైరింపలేక
శపియించుటయు నగ్ని సగమాఱినట్లు, విపులతేజముతోడ వెలితియైతోఁప,
నంతనాదశకంఠుఁ డామంత్రివరులు, సంతోషమునఁ దన్ను సన్నుతుల్ సేయ

రావణుఁడు తనపతిం జంపిన శూర్పణఖ యేడ్చుట

బలములుగొలువంగ బహుజయధ్వనులు, లలిమించ నేతెంచి లంకసొచ్చుటయు
మదిశూర్పణఖయును మగనిచావునకుఁ, బొదివినశోకాగ్నిఁ బొగులుచువచ్చి
యన్నిశాచరనాథు నడుగులకెఱఁగి, కన్నీరుపాద్యంబు గావింపనతఁడు
చెలియలివెసనెత్తి చిత్తంబులోన, నలయకునీవంచు ననునయం బెసఁగఁ
బలికిననందంద బాష్పముల్ దొరఁగఁ, దలవాలవైచి గద్గదకంఠయగుచుఁ
బౌలస్త్యపుంగవ పదుమూఁడువేల, కాలకేయులనీవు కడ తేర్చునపుడు
మఱఁదినాచెలియలి మగఁడితండనక, నుఱుకవిద్యుజ్జిహ్వు నుచితమెచంప
నొగమోటవలవదె ముందటఁబడిన, తగునె వధింపంగఁ దనబంధులనక
నిక్కంబుగా నాకునిర్నిమిత్తమున, నకటవైధవ్య మందంగవలసె
నేమందుశోకాగ్ని లేమిటనార్తు, నేమందువిధినిన్ను నేమందునన్నిన
నిదియేలశోకించె దేనుగయ్యమున, వదలకరిపుకోటి వధియించునపుడు
పరఁగునాశరవీథిఁ బడిచచ్చెఁగాని, పరికింపనాదృష్టి పథమునఁబడఁడు
కడచినవానికిఁ గడిశోకాగ్నిఁ, బడనేలతాలిమిఁ బాటింపుమింక
వగవకునీకును వలయునర్థంబు, నొగినిచ్చిఖరునొద్ద నునిచెదనిన్ను

ఖరుఁడు నీవనుజవుగాననీమాటఁ, పరమప్రియంబున బాటించినడుపు
రక్కసుల్ దండకారణ్యంబునందుఁ, దక్కకచరియింప దానవగురుఁడు
శపియించినాఁడది సత్యంబుగాన, విపులతేజమున నావిపినదేశమును
ఖరుఁడేలఁదగునంచుఁ గామరూపములఁ, బరఁగునిశాచరుల్ పదునాల్గువేలు
మానుగాఁగొలువంగ మహిమదూషణుఁడు, సేనాధిపత్యంబు సేయఁజాలించి
కోరినధనములు కొఱఁతలేకుండ, నారాక్షసునకిచ్చి యనుజనీవెలమి
ఖరునొద్దనుండుము గాకంచుఁబలికె, కరముగారవమార ఖరునిపీడ్కొలిపె
నతఁడును సేనతో నరిగి శాత్రవుల, తతిగొనిసమయించి దండకాటవిని
భీకరగతితోడఁ బ్రభులతేజంబుఁ, జేకొనిరాజ్యంబు సేయుచునుండె
నంతనికుంభిళ యనువనంబునకు, సంతోషమున నాదశగ్రీవుఁడరిగి
తిరముగానందంద దిశలువాసించు, సురగంధములనొప్పు హోమధూమములఁ
బెక్కుయూపంబులఁ బెక్కువేదికల, నక్కజంబగుచున్న యజ్ఞవాటమున
బహుపవిత్రోదకభరితమైకేల, మహనీయరుచిఁబొల్చు మణికమండలువుఁ
బొలుపాఱదర్భయు భూరివక్షమున, నలువారుకృష్ణాజినమునొలిమెఱయ
మేఘనీలద్యుతి మేనొప్పనొప్ప, మేఘనాదునిగాంచ మెదురప్రీతి
నడర విభీషణుఁ డర్థంబుఁగులము, గడతేర్చునడవడి గలిగివర్తించి
పన్నుగాసాధులఁ బట్టిబాధించు, చున్ననీకపకీర్తి యొకటివాటిల్లె
మనపెద్దతాతకు మాల్యవంతునకుఁ, దనయపుష్పోత్కట తత్పుత్రిమనకుఁ
దలఁపఁగుంభీనస ధర్మంబునందు, చెలియలు తగకీడు చెప్పెదవినుము
రావణమధువను రజనీచరుండు, నీవుజయార్థివై సెమ్మితోఁజనుట
నీతనూజుఁడు యాగనిష్ఠఁగైకొనుట, నాతతమతినేను నఘమర్షణంబు
దొరకొనినియతిమైఁ దుదిముట్టుదాఁక, నిరతంబుగాఁగనగ్నిష్టోమమఖము
గురుకొనిసేయంగఁ గుంభకర్ణుండు, నెరయనిద్రించుట నిజముగాఁదెలిసి
తనరనీలంకలోఁదనకడ్డువడిన, మనయమాత్యులనెల్ల మడియంగఁజంపి
యంతఃపురముసొచ్చి యచ్చెల్వఁగొనుచు, నెంతయువడినేగె నేనదివినియుఁ
దగవుతోఁబిలిచి యాతరళాక్షియొక్క, మగనేగివలచుట మగఁడుగానతఁడు
తగినవాఁడగుటయుఁ దగవిచారించి, తగదింకఁ దెగనంచుఁ దమకింపనైతి
నీతితోనూహించి నీకుఁబొందైన, యాతెఱఁగొనరింపు మనినరావణుఁడు
కన్నులఁగెంపారఁ గరమలుకఁజూచి, యెన్నఁగామధువననెవ్వఁడునాకు

వరదముల్ బన్నుఁడు హారులఁగట్టుండు, సరిజోళ్ళువెట్టుఁడు సామజంబులకు
నాటోపములతోడ నలవులుమెఱసి, మేటిరక్కసులార మీవాహనముల
మీరినజయశాలి మేఘనాదుండు, ఘోరవిక్రముఁడగు కుంభకర్ణుండు
మున్నుగాసందఱు ముదముతో నడువ, సన్నద్ధులైరంత సమరంబులోన
మధువను దానవు మర్దించిపిదప, నధికసంపదలకు నావాసమైన

రావణుఁడు దేవేంద్రునిపై యుద్ధమునకుఁబోవుట

యమరలోకమమీఁద నరిగికయ్యమున, నమరేంద్రునోడించి యతనిచేనేను
నీవాఁడననిపించి నిర్వైరమునను, నేవచ్చినెమ్మది నీలంకలోన
వలసినభోగముల్ వరుసఁగైకొనుచుఁ, జెలువొందరాజ్యంబుఁ జేసెదననుచు
నున్నయుద్భటబాహుయుగరోచులెసఁగఁ, బన్నియక్షౌహిణుల్ పదివేలుగొలువ
నంతనందఱఁజూచి యాదశాననుఁడు, సంతోషమున విభీషణులంకనునిచి
వడిమేఘనాదుఁడన్వాఁడుపెన్మోనకుఁ, గడఁగి ముందటఁగుంభకర్ణుఁడునడువ
వెనుకనైదానును వేదండఘటలుఁ, గనుపట్టురథముల ఘనఘోటకములఁ
గాసిల్లుఘోరోరగముల నుష్ట్రముల, వేసడంబులనెక్కి వెసనిశాచరులు
తెఱపిలేకుండంగ దిక్కులునిండి, తఱుచువాద్యములతో దళములతోడ
విడువకసురలతో వేరంబుఁగొన్న, కడిదిదానవులును గడఁకనీక్షించి
తనవెన్కఁజనుదేఱ దర్పరోషములు, మనమారఁజనిచొచ్చి మధువుపట్టనము
నంతకుంభీనస యదియెల్లనెఱిఁగి, చింతించిభయమునఁ జిత్తంబుగలఁగి
పఱతెంచియడుగులఁ బడినరావణుఁడు, వెఱవకలెమ్మని వెసఁగేలనెత్తి
యేమిప్రియంబైన నేఁజేయువాఁడ, నేమిటిఁదరుణి నీవెఱఁగింపుమనిన
నాకొఱకై దేవనాభర్త మధువు, గైకొనిప్రాణముల్ గావంగవలయు
నభయంబు నీవిప్పుడానతియిచ్చు, టభిమతంబిదినాకు ననిపల్కనతఁడు
కరుణగుంభీనసఁ గనుఁగొనినీకుఁ, బురుషుండుగాన నాబుద్ధినూహించి
మధువుఁగాచితినేను మధువేలరాఁడు, మధువుఁదోడ్కొనిరమ్ము మధువుతోఁగూడ
జంభారిగెలువంగఁ జనియెదననినఁ, గుంభీనసయునేగి కొమరొప్పఁగదిసి
నిదురవోవుచునున్న నిజనాథుమధువు, మృదుకరాంబుజముల మెల్లనతెలిపి
యధికుఁడుమాయన్న యగుదశగ్రీవుఁ, డధికసైన్యముతోడ నమరేంద్రుపురికిఁ
జనుచుండినినుఁబిల్వఁ జనుదెంచినాఁడు, మనకుబంధువుగాన మైత్రివాటించి
నీవుతోడేగుట నెరయఁగార్యంబు, నావుడునలరి యానక్తంచరుండు

వచ్చి రావణుఁ గాంచి వరుసతో వాని, నచ్చుగాఁ బూజింప నాదశాననుఁడు
మణిపీటవాఁడుండి మఱునాఁడు గదలి, మధువుతోఁ గొల్చి రామహిమతో నరిగి
కలధౌతగిరి మీఁదఁ గలయంగఁ సేన, నలవడ విడియించి యందుఁ దానమర
భానుప్రభాజాల పరితప్తభువన, మానందమును బొంది యల రసంబోధి
నిక్కంగ విరహుల నిట్టూర్పు లెసఁగ, దిక్కులఁ బొడవిన తిమిరంబు విరియ
సౌలమిఁ జకోరంబు లెదురులు సూడఁ, గలువలు నవచంద్ర కాంతముల్ గరఁగ
నలఁతమై కను మోడ్చు నాసేనతోడ, జలజముల్ నిద్రింపఁ జంద్రుండు వొడిచె
నప్పుడు దశకంఠుఁ డన్నగాగ్రమున, నొప్పంగ నేకాంత మొకచోట నుండి
మందాకినీముఖ్య మహానీయనదుల, నందంద కమల కల్హారమాలికలు
నలువారఁ బట్టుచు నవకర్ణికార, ములతోడ నళికులముఖరఝంకార
నవపుష్పగంధముల్ నలువొప్పఁ దెచ్చి, సవరిల్లఁ బుప్పొడిఁ జల్లుచు నుండ
నుల్లంబు వికసింప నొయ్యన వీచు, చల్లనిగాలికిఁ జాల మెచ్చుచును
విత్తేశుకొలువన వీనులకింపు, లొత్తనచ్చరలేమ లొగిఁ బాడ వినుచు
నిటమీఁదఁ దనమీఁద నేవెల్లి వచ్చు, పటుభంగి మరు నంపపువుల మాఁడ్కి
మారుతాహతిలతల్ మవ్వంపువిరులు, సూరెలఁ జల్లఁగా సుఖము గైకొనుచు
శేఁగిన నవపుష్ప రేణువుల్ దొప్ప, దోఁగి పూఁదేనియల్ దొరఁగఁ గైకొనుచుఁ
గ్రందుగా బహుపుష్పగంధముల్ చల్ల, మందమారుతముచే మానంబు దూలి
కాముఁడీవిభవంబు కడుమించి తన్నుఁ, గామమోహితుఁ జేయఁగా వెచ్చనూర్చి

రావణుఁడు రంభం జూచుట

యందంద రుచిజాల మడరంగ వెలుఁగు, చందురుఁ జూచు నా సమయంబునందు
రోలంబకులనీలరుచిఁ బొల్చు కచము, బాలచంద్రుని బోలు ఫాలరేఖయును
సోముఁడు కామారి సూడు సాధింపఁ, గామునమ్ములు విల్లుఁ గైకొన్న కరణి
మురిపెంబు నిండారు ముఖమండలమున, సొరిది చెన్నగు వాఁడి చూపులు బొమలు
యవిరళరేఖమై నమరంగఁ బొల్చు, నవకుందకళికల నవ్వుదంతములు
పానాభిరతిఁ దన్నుఁ బట్టినవారి, మానుపఁ జాలని మధురాధరంబు
కందుసుధాధారఁ గడిగిన వెలుఁగు, నిందుబింబముతోడ నెనవచ్చు మోము
కంబుసన్నిభమైన కంఠంబు పసిఁడి, పంబిన జిగిమించు బాహుమూలములఁ
గరమొప్పు నవపుష్ప కాంతిఁ జెన్నారు, కరపల్లవంబులు గల బాహులతలు
నిండారు పెంపున నిక్కి క్రిక్కిఱిసి, యొండొంటితో రాయు నురుకుచద్వయము

నారు చెన్నారుట నాస్తి వాదమున, కారంగనవకాశమైన నెన్నడుము
రోమావళీధూమ రుచిరమైకాము, హోమకుండము క్రియ నొప్పునాభియును
మదనుజయోత్సవ మహిమసూచించు, కదళికాయుగళంబు గతియూరుయుగము
రతిరాజవరతపోరాశి నాఁదనరు, నతిదీర్ఘమేఘలంబగు నితంబమును
భావజువాటించు పసిఁడితూణికల, కైవడిచిత్తంబుఁగలఁచు జంఘలును
జిత్తంబులలరంగ జిగురులగడచు, మెత్తనియడుగులు మెఱుపారునడపు
కనకరేఖాకాంతి గడగడపఱచు, తనువల్లికయు వీణఁ దలఁపించు నెలుఁగు
చెన్నారునప్సరస్త్రీలలోనెల్ల, మున్నెన్నఁదగు జగన్మోహనస్ఫురణ
చారులక్షణకళా సౌభాగ్యవతుల, కారయనుపమాన మగుచున్న రంభ
యున్నత స్తనకుంభ యుగళభారమున, నన్నువుకాఁదీగె యసియాటకులికి
చెలువున సేమంబు చింతించెననఁగ, గొలఁదిభూషణములు కొమరారఁబూని
కొన్నియువిరులొప్పఁ గొప్పనఁదుఱిమి, సన్నపునునుబూఁత చదునుగాఁబూసి
కట్టినపుట్టంబు కప్పుదనర్ప, మెట్టుచో మట్టియల్ మెలపునఁదాఁక
మనసిజమంత్రంబు మఱవకలోన, మునికినట్లందియల్ మొగినొయ్య మొఱయ
నవిరళగతిఁగాముఁడమరించు కోలు, దివిరియాకెంగేలు దీప్తిరాగిల్ల
వలనొప్పమన్మథ ధ్వజమీనరుచుల, గెలిచిదృష్టులుభీతి గెలఁకులఁబొలయఁ
దాలిమిదూలించి తావిలేజెఁమట,
తరళభావంబగు తమకంబుతోడ, నరుగంగఁబోడఁగని యడ్డమే తెంచి
నలినసంకోచంబు నకుమ్రోయుమధుప, వలయంబుగతిరత్న వలయంబు మొఱయ
బిగియాఱఁ గెంగేలు పెనుగేలఁబొదివి, మొగముదప్పక చూచి ముదముతోఁబలికె
నీగతిరంభ నీవెవ్వనికడకు, భోగింపఁజనియెదు పుణ్యుఁడెవ్వాఁడు
కలికికన్నులు నల్ల గల్వలనవ్వ, పోలఁతిపున్నమచంద్రుఁ బోలునీమోము
అధరామృతము నిందుక్రీడమరంగఁగ్రోలు, విభమునఁగ్రాలెడు విటవీరుఁడెవఁడు
పాఠీనలోచన పసిఁడికుంభముల, కాఠిన్యకాంతులఁ గడుఁగీడుపఱపఁ
జాలునీవట్రువ చన్నులేధన్యుఁ, డాలింగనముసేయ నర్హుఁడెవ్వాఁడు
కాంచనచక్రంబు గతినొప్పిరత్న, కాంచిఁ జెన్నారునీ ఘనసితంబమున
నెయ్యంబుసలిపెడి నేర్పరియెవ్వఁ, డియ్యొప్పుగలనీకు నెవ్వఁడుకోర్కి—
జగదేకశుభగుఁడ చతురుఁడ ఘనుఁడఁ, దగునెకామినినన్ను దాఁటినీవరుగఁ
దనుమధ్య యీశిలాతలమధ్యమొప్పు, ననురక్తి నిందు నన్నలరింపఁదగుదు

సకలలోకంబులు శంకింపలంక, నకలంకగతి నేలునట్టి రావణుఁడ
వెడనింటివానికి వెఱచినిన్న భయ, మడుగంగ ముకుళిత హస్తుఁడైనాఁడఁ
గైకొని రతికేళిఁ గాంతుగాకనిన, నాకంపమును బొంది యతనితోననియె
నాకు మామవు నీవు నక్తంచరేంద్ర, నీకుఁ గోడలమట్టి నీతియె తలఁప
భయము నాకొండెడఁ బాటిల్లకుండ, దయతోడ రక్షింపఁ దగియెదు నీవ
విరసంబుగా నిట్లు వీనులు చొరని, పరుసంపు పాపముల్ పలికితివనుచు
విన్ననై వదనారవిందంబు సాఁచి, యున్న యద్దశకంఠుఁ డుత్కంఠ మిగుల
నెక్కుడి కోడలవే పుత్రునాల, వెక్కుడి మామనే నెలనాఁగ నీకు
నీకేల బొంకన్న నీయన్న ధనదుఁ, డాకుబేరుని పుత్రుఁడగు గుణోజ్జ్వలుఁడు
నలకూబరుఁడు నాకు నాథుండు గాఁడె ... ...
యతనికి నేఁగూర్తు నాతఁడు నన్ను, మతి ననురక్తుఁడై మన్నించియుండు
గైసేసి యాతనికడకు నేఁ జనఁగ, దోసంబుఁ దలఁతువే దోషాచరేంద్ర
యిదియేల తడసెనో యింత ప్రొద్దనుచు, నెదురుచూచుచునుండు నింతకుఁ బ్రియుఁడు
ప్రొద్దుపోయెను నన్నుఁ బొమ్మను నీవు, పెద్దలు నడచిన పెనుత్రోవ నడువు
మారయ నధికుండవైనను నీవు, నీరువట్లైనచో నేయి ద్రావెదవె
యనుడు నప్పౌలస్త్యుఁ డనియె నీదిట్ట, మానము వేశ్యలకెందు ధర్మంబుగాదు
వెలయాలుఁ జెలమయు వీథియు వనముఁ, జలిపందిరయు సర్వజనులకు సమము
లంజ యెవ్వని యాలు లలన యీమేర, కంజనేత్రికి నీకు నప్సరాంగనలు
కాముదీపంబుల కరణి కాముకుల, తామసంబున ముంచి తమకంబు పెంచి
వలరాజువలకు దీవలఁతురుగాక, వలఁతు రెమదిలోన వారకామినులు
కుటిలంపుఁ గనుబొమల్ కొమరారు విండ్లు, పటుకటాక్షంబులు బాణజాలములు
భామినిపలుకులు బాణమంత్రములు, కాముకచిత్తముల్ ఘనశరవ్యములు
గాలీల మెలఁగు నిన్నను గొన్నమీఁదఁ, దాలిమి గలుగునె తనుమధ్య యనుచు
కాఁతిమించుల చూపులలితకక్షములుఁ, బ్రాఁతిచన్నులు దోఁపఁ బయ్యెద దొలఁగఁ
బలువిడి నంటఁగఁ బట్టి పూఁగొమ్మ, నలఁచినట్లాలింగనంబుఁ గావించి
కుంభికుంభస్థల గురునితంబమును, రంభానిభోరులు రణితమేఖలయు
గంభీరనాభియుఁ గడు కాంతుఁ బెనచి, సంభోగ మిమ్ముల జరపి పొమ్మనియె
అంత నారంభయు నంభోజసరసి, దంతి సొచ్చిన చొప్పుఁ దనకు వాటిలిన
చింతాపరంపరల్ చిత్తంబులోన, నంతకంతకు దట్టమై గడలొత్తఁగ

దలఁకుచుఁ గొంకుచుఁ దనలోనఁ దాను, బలుకుచుఁ బులిబారిఁబడి విడివడిన

—••—◆నలకూబరుండు రావణుని శపించుట◆—••—

హరిణిచందంబున నడతొట్రుపడుచుఁ, బిరిగొన్న దురవస్థఁ బ్రియుపాలికరిగి
యడుగులఁ బడిలేచి యందంద మేను, వడఁకంగవదనంబువాంచిహారములు
చెఱఁగొన నవయంబుఁ బ్రిదులలోఁ జెరివి, కొనినపువ్వుల గ్రంధిక్రొమ్ముడివీడఁ
దొంగలిఱెప్పలఁ దొరఁగుబాష్పములు, తుంగస్తనంబులఁ దోఁగినట్లున్నఁ
గనుఁగొని యిదియేమి కాంతనీచంద, మనవుడు నాలేమహస్తముల్ మొగిచి
నడకుచుఁ బలుకను నాలుకరాక, కడుఁదూలి గద్గదకంఠయై పలికె
నేమనీయొద్దకు నేతేరనింద్రు, పైనెత్తిపోవుచుఁ బఙ్క్తికంధరుఁడు
సేనతోఁగలధాత శిఖరిపైవిడిసి, తానందుననుగాంచి దర్పాంధుఁడగుచు
నేను గోడలనన నెరినంటఁబట్టి, నానమాలఁగబట్టుననుగాసిసేసె
కావున నీతప్పు గావంగవలయు, నావుడు నలిగి యానలకూబరుండు
యొకకొంతదడవాత్మ నూహించిచూచి, సకలంబుఁగని కృతాచమనుఁడై కేల
జలములుగొంచు నాజలజాక్షిఁజూచి, బలవంతుఁడైన యాపఙ్క్తికంధరుఁడు
కొంకక నినుబట్టికొనుటఁజూడంగఁ, బంకేరుహాసను బలిమియేయాను
ఇది మొదలుగఁ బత్నినెవ్వతెనైనఁ, గదిసి యిట్లుపహతిఁ గావించెనేనిఁ
బదిశిరంబులు నూఱువ్రయ్యలైదన్ప, మదరంగఁ జెడుఁగాతమని శపించుటయుఁ
గరమునశాపోదకములుర్విఁబడఁగఁ, బోరిపారివర్షించెఁ బుష్పవర్షములు
సురదుందుభులుమ్రోసె సురలుసంతోష, భరితమానసులైరి పరమేష్ఠినగియె
రావణుఁడదిమొదల్ రతికేళిబలిమి, గావింపకుడెనా ఘనశాపమెఱిఁగి
రాజేంద్రయాతఁడా రాత్రివేగుటయు, రాజిల్లుసేనతో రజతాద్రిగడచి
నడువంగఁబెనుమోర్చిత నాకంబునందుఁ, గడుఘోరమయ్యెనా కలకలంబరసి
యిచ్చలోఁదనమీఁద నెత్తిరావణుఁడు, వచ్చుచున్నాఁడని వాసవుండెఱిఁగి
వసువులరుద్రుల వఱలుతేజమున, నెసఁగునాదిత్యుల నెల్లసాధ్యులను
ఘనకీర్తులగు మరుద్గణములమహిమ, దనరువిశ్వేదేవతలఁ జూచిపలికె
నుద్ధతిమనతోడ యుద్ధంబుసేయ, బద్ధవైరముఁగొని పఙ్క్తికంధరుఁడు
చనుదెంచెనతిఘోర సైన్యంబుతోడ, ననికిమీరాయత మగుఁడంచుఁబలికె

—••—◆ఇంద్రుఁడు విష్ణుదేవునితో రావణుఁడు దాడివచ్చినది తెల్పుట◆—••—

రావణుగెలువంగ రామిచిత్తమున, భావించియటవిష్ణు పాలికేనరిగి

ముకుళితహస్తుఁడై ముందటనిల్చి, సకలేశ నాతోడ సంగరంబునకు
బాహుదర్పితుఁడైన పఙ్క్తికంధరుఁడు, వాహినీసహితుఁడై వచ్చుచున్నాఁడు
వారిజాసనదత్త వరశక్తిఁజేసి, వారిజోదరదుర్నివారుఁడైతిరుగు
నరకాసురునిపుత్త్రు నముచినాబలుని, బరిమార్చలేను నీబలిమినిగాదె
యాదినారాయణుం డవునీవుదక్క, నాదటమముఁ బ్రోవనన్యులెవ్వరురె
యిన్నిలోకములకు నేలికవీవు, నన్నింద్రుఁగావించి నాఁడవునీవు
దేవమాకెల్లను దిక్కువునీవ, కావుననసియుఁ జక్రముఁగేలఁబూని
దానవాంతకవచ్చి దశకంఠుఁడునిమి, మానుగారక్షింపుమమ్ము నీవిపుడు
ననవుడునవ్విష్ణుఁ డమరేంద్రుఁజూచి, వినుపురందరనాకు వేళగాదలుగ
శూరపుంగవులైన సురలతోఁగూడి, ఘోరనిశాచర కోటిమధ్యమున
ధాతవరంబున దర్పించియున్న, యాతఁడుదివిజుల కవిజేయుఁడరయ
నేనువచ్చితి నేని నెబ్బంగినైన, వానిఁగయ్యంబున వధియింపకుముగ
బ్రహ్మదేవతలందుఁ బరికింపఘనుఁడు, బ్రహ్మవరంబునే పాటింపవలయు
నటుగాకనీదగు నభిమతంబిపుడు, ఘటియింప దిటమీఁదఁగర్తవ్యమగుట
ననిమిషులలరంగ నానిశాచరుని, నని నేనెచంపెద నదియునట్లుండె
నమరులతోఁగూడి యతనితో నీవు, సమరంబుగావింపు సకలయత్నముల
వెఱవకపొమ్మన వినతుఁడై మరలి, వఱలు తేజముతోడ వజ్రియేతెంచె
నంతనాదిత్యాదులగు సురల్ వెడలి, సంతతసాయకాసారఘోషంబు
బహువిధాయుధదీప్తి బహుళంబుగాఁగ, నహమికతోడను నడరరాక్షసులఁ
దలఁపడఁగానందు దారుణస్ఫురణ, వెలుఁగుచునార్చుల వినువీదివగుల
మారీచుఁడను మహామాయాధికుండు, శూరముఖ్యుఁడు ప్రహస్తుఁడు మహోదరుఁడుఁ
గడునుగ్రుఁడు మహాకాయుండునుద్ధ, విడిమహాపార్శ్వుండు వెసమహాశనుఁడు
నగసన్నిభుఁడు మహానాదుండునెన్నఁ, దగినపోటరి మహాదంష్ట్రుఁడన్వాఁడు
ప్రకటవిక్రముఁడకంపనుఁడు సారణుండు, శుకుఁడు నికుంభుఁడు సూర్యశత్రుఁడు
భీషణాంగులు మహాభీషణసుప్త, దూషణదుర్ముఖ ధూమ్రకేతువులు
సరవీరదారాక్షసంధకులనఁగ, నరిదివీరులు విరూపాక్షుఁడన్వాఁడు
దీపించుమఖరుఁడుఁ ద్రిశిరుఁడుయజ్ఞ, కోపుండు దేవాంతకుఁడు నరాంతకుఁడుఁ
దనుగూడుకొని భుజాదర్పముల్ జూపఁ, గనలునిర్జరసేనఁ గడకతోఁజొచ్చి
రామసుమాలియన్ రాక్షసవీరుఁ; డామహావాహిని నలుకఁదాఁకుటయు

వడినప్పుడష్టమ వసువుసావిత్రుఁ, డడరంగ దేవగణాన్వితుఁడగుచు
మృత్యుదేవతభంగి మీరిరాక్షసుల, కత్యంతభయముగా నాజికిఁదొడఁగె
నందుఁబూషత్వష్టలనఁగనాదిత్యు, లందువాలినవీరు లందందగడచి
యసమానగతిఁదాఁక నవ్వీఁకఁజూచి, యసమడింపక తారునమ్మహాబలులుఁ
బెరపితోమరములు భిందివాలములుఁ, గరవాలములుఁ బరిఘలుశూలములును
శరములుఁజాపముల్ చక్రముల్ గదలుఁ, బరశువుల్ శక్తులుఁబట్టసంబులును
ముసలముల్ సబలముల్ మొదలుగానొక్క, వెసనాయుధంబులు వెరవులుమిగిలి
ధట్టినల్ మథనముద్ధతులుఁ బంతములు, నట్టహాసంబులు నన్యోన్యహతులుఁ
జండహుంకృతులును శస్త్రఘట్టనలు, నొండొరుఁగని మండునుగ్రకోపములు
నుభయసైనికులందు నొక్కటఁజెలఁగ, రభసంబుతోడనా రాక్షసుల్ దఱిమి
సురసేనఁగెడపనా సురలుకోపించి, బిరుసుమొత్తములకుఁ బెల్లుగాఁగడిసి
తొరఁగుశోణితములుఁ దునియునంగములుఁ, బొరిపొరితునియలై పొలియుకైదువులుఁ
డెగుబాహుదండముల్ దెఱచువక్త్రములు, ...
నఱుముగునెమ్ములు నలియునంగములు, విఱుగునూరులు వెలివెడలుప్రేవులును
డొల్లుమస్తకములు డుల్లుదంతములు, గుల్లలతిత్తులై కూలుబొందులును
బొడిపొడియైరాలు భూషణావళులు, నుసుపకవడిమ్రోయు నుగ్రపాతములు
నిలునిలుమనుటలు నిలిచిపెన్మంట, లలుగులుచెదరంగ నంటఁదాఁకుటలు
దారుణగతిఁజేసి దశకంఠుసేనఁ, బోరిలోఁగెడపిరి భూరిదర్పమున
నంతసుమాలియు నత్తెఱంగునకు, నెంతయుఁగినుకనానేకాయుధముల
దివిజసైన్యమునొంచి దివ్యబాణంబు, లవిరళగతిఁ బెక్కులడరించిమించి
ఘనరాజిఁబోలు పెన్గాలిచందమున, ననిమిషావలిఁదోలి యచటమార్పడిన
వీరులఁబటుశూల వృష్టినిఘోర, నారాచవృష్టిని నలిరేఁగిముంచె
నంతనాదిమవసువైనసావిత్రుఁ, డంతయుఁగనుఁగొని యధికరోషమున
సేనాసమేతుఁడై చెలఁగిప్రేరేఁప, వానినాతనిసేన వడిఁగుప్పగూల్చె
నారాక్షసునితోడ నఖిలాయుధములు, సారించివిడువక సరిపోరిపోరి
బలువిడినతఁడున్న పున్నగరథము, బలునారసములేసి భగ్నంబుచేసి
యింకనీమదమున నీయాయుధమున, కింకఁజొప్పడనేను గెడపెదననుచుఁ
గాలదండముఁబోలు ఘనగదాదండ, మోలిమంటలుమింట నొండొండనెగయఁ
గరముననమరించి కల్పాంతసమయ, పరుసార్కపరివేష భంగిగాఁద్రిప్పి

యురవడినుంకించి యురముపైవైవ, నరుదుగదాహతి నాసుమాలియును
అతిరోషనిర్ఘాత హతినద్రికూట, గతిఁగూలెఁగూలినఁ గనినిశాచరులు
వడిఁబాఱుటయుఁజూచి వసుధపైనేచి, మిడికికోపముతోడ మేఘనాదుండు
పాఱునారాక్షస భటులనెగ్గెత్తి, పాఱకుఁడిదియేల పాఱెదరనుచుఁ
గ్రమ్మఱమరలించి కామగంబైన, యమ్మహారథమెక్కి యమ్మహారథుఁడు
బహువిధాయుధదీప్తి పటలంబుచేత, సహజతేజంబులఁ జాలంగమెఱసి
వాఁడిమిదావాగ్ని పట్టినపొదలు, మాఁడించువిధమున మార్గణావళులఁ
బోరిపోరిసేనలఁ బోరిపోనడప, సురలునయ్యురవడి చూచికంపించి
నెఱసినభీతితో నిలువంగలేక, పఱచిరాదెసఁజూచి పాకశాసనుఁడు
వీఁడెనాతనయుండు విక్రమోజ్జ్వలుఁడు, వాఁడిమిఁగడుమీఱి వచ్చుచున్నాఁడు
పఱవకుఁడొక్కింత పదిలులైనిలుఁడు, వెఱవకమగుడుఁ డీవేగమీరనుఁడు
నాయుధపాణులై యాసురల్ మగిడి, రాయతద్యుతినప్డు డరదముమెఱయ
నాజయంతుండుద్భటాటోపమెసఁగ, నాజికిఁజనుదెంచె నంతపైనడరి
కింకరాక్షసులతో గెరలిదేవతలు, లంకేంద్రసుతుతోడ లలినింద్రసుతుఁడు
వెసనాయుధంబుల విస్ఫులింగంబు, లెసఁగంగఁదాఁకి రయ్యెడనింద్రజిత్తు
పసిఁడిపింజలనొప్పు బాణముల్ దొడిగి, యసమానగతి నాజయంతునిసూతు
గోముఖుండనువానిఁ గొనికాఁడ నేసె, నామహోద్ధతిఁజూచి యమరేంద్రసుతుఁడు
నింద్రజిత్తునిసూతు నేసెఁబెక్కమ్ము, లింద్రజిత్తునిమీఁద నేసినేయుటయు
భూరికోపంబున బొమలుగీలించి, యారాక్షసుండును నరుణాక్షుఁడగుచు
ఘనువింద్రధనువును దాను మేఘంబు, సునిశితాయుధమరీచులు మెఱుంగులుగ
భీమాట్టహాసముల్ బెడిదంపుటుఱుము, గామహోగ్రతతోడ ఘనబాణవృష్టి
సురరాజసుతుముంచి సురసేనమీఁద, నురుతరకోదండముగ్రమై మెఱయఁ
బోరిపోరిపుంఖానుపుంఖముల్ గాఁగ, శరములువఱపె నాశరపరంపరలు
దెసలునాకసమును దెలిపిలేకుండ, వెసఁగప్పినప్డు విశిఖముల్ దాఁకి
కడుభీతితో సురల్ గనుకనిపాఱ, నడరు నాఘనసాయకాంధకారమున
నితఁడు నక్తంచరుండితఁడు నిర్జరుఁడు, ప్రతివీరుఁడితఁడని పరికింపరాక
తొడిబడి రాక్షసుతోడ రాక్షసుఁడుఁ, గడిమినిర్జరుతోడఁ గడఁగినిర్జరుఁడు
ననుపమస్థితిఁబోరనప్డు పులోముఁ, డనియెడి దైతేయుఁడాయింద్రతనయు
వనికిఁ దొలఁగించియంభోధికడకుఁ, గొనిపోయె బృందారకులు భయంబంద

వాసవసుతుఁ దోలివడి మేఘనాదుఁ, డాసురగతి నేచి యఖిలరాక్షసులు
జలజభవాండంబు సందులువగుల, నలినార్వగా సింహనాదంబు సేసె
నప్పుడు దేవేంద్రుఁడతనివిక్రమము, తప్పకంతయుఁ జూచి తనపుత్రుఁడనికిఁ
దొలఁగిపోవుటఁజూచి తూలిదిక్కులకు, నిలువక పాఱెడు నిజసేనఁజూచి

ఇంద్రుఁడు యుద్ధమునకువచ్చుట

యెదిరి శాత్రవుగెల్వనిదివేళ యనుచు, మదినేచి తనసూతుమాతలిఁజూచి
సమరసన్నాహంబు సమకొల్పినాకు, నమరంగ రథముఁ దెమ్మని పల్కనతఁడు
జవనాశ్వములఁబూన్చి సకలాయుధములు, నవిరళద్యుతులార నమరించియున్న
తేరునానారత్నదీప్తిజాలంబు, ఘోరమైదీపింపఁగొనివచ్చె నెలమి
నంత రథారూఢుఁడై పురందరుఁడు, సంతోషమున దేవసమితిమధ్యమున
నచ్చరలాడంగ నమరులుగొల్వ, నచ్చుగావాద్యంబు లందంద మ్రోయ
వరమూర్తులెనమండ్రు వసువులునడువఁ, బరువడి రుద్రులు పదియునొక్కండ్రు
కోపించినడువఁ గైకొనక యాదిత్యు, లేపునఁబూని పన్నిద్దఱునడువ
నొనరు మొత్తంబులై యుఱుములతోడఁ, బెనుమెఱుంగులతోడఁ బిడుగులతోడఁ
గరము భీకరలీలఁగాలమేఘములు, కెరలుచుఁ దనకిరు గెలఁకులనడువ
నడచెనాజికినిట్లు నలిరేఁగినడుచు, నెడనెడఁ బెనుగాలి యెదురుగావీచె
నుగ్రాంశుమండలద్యుతిచాలఁదూలె, నుగ్రంబుగాఁగూలె నుల్కలెల్లెడల
నాసమయంబున నట్లురావణుఁడు, వాసవుఁడనిసేయవచ్చుటఁజూచి
రోమహర్షణఘోరరూపంబులైన, పాములచే మహాభయదమైయుండ
భర్మరత్నోజ్జ్వలప్రభలొప్పవిశ్వ, కర్మనిర్మించిన ఘనరథోత్తమము
వెసనెక్కి రాక్షసవీరసంఘంబు, లసురసంఘంబుఁ దన్నలమికొల్వంగఁ
జనుదెంచి రణకళాచతురుఁడై మెఱయు, తనయగ్రనందనుఁ దనరనీక్షించి
యీనిలింపులగెల్వ నీయింద్రుఁబట్ట, నేనె చాలుదుఁ బుత్ర యితఁడెంతవాఁడు
నిలువుము నీవన్న నిలువకతోన, నలువున నమ్మేఘనాదుండు నడువ
దిక్కులార్పులవ్రయ్యఁ దెగువతోనడచె, నక్కజంబుగ దర్పమడరఁగనపుడు
రెండుసేనలవారు రేఁగి యొండొరులఁ, జండాట్టహాసముల్ సరిఁజెల్లఁదాఁకఁ
గత్తులవిదళింప గదలనొప్పింపఁ, నత్తళంబులఁజింప నమ్ములముంపఁ
గరవాలములఁద్రుంపఁ గడిదిచక్రముల, సరిఁజెంపనొగిఁబట్టసములఖండింప
శక్తులనదలింప శాతశూలముల; రక్తముల్ దొఱఁగింప రణముగ్రమయ్యెఁ

గడిమి నప్పుడు కుంభకర్ణుండు రెండు, కడలవారికిఁ జూడఁ గడు నుగ్రుఁడగుచు
భూరిభూధరములఁ బోరి మహాశిలల, ఘోరంపుశక్తులఁ గ్రూరబాణములఁ
గనలుతోమరములఁ గఠినహస్తముల, ఘనపాదములనొగిఁ గరమల్కతోడఁ
బెక్కుభంగుల గిట్టి పెక్కండ్రుసురల, నక్కజంబుగనొంప నమ్మహోద్ధతికి
రుద్రులు సాధ్యులు రోషాగ్ని లెసఁగ, నద్రిఘోరాకారు నాకుంభకర్ణు
దలపడి శస్త్రాస్త్రతతుల నంగములు, కలయంగ నొప్పింపఁ గానప్పుడతఁడు
ఆయుధక్షతముల నందంద వెడలు, నాయతాసృగ్ధారలవనిపైఁ దొఱఁగఁ
గోపారుణాననఘోరానలంబు, దీపింపనలుగులు ద్రిప్పి యార్చుచును
సలిలధారలతోడఁ జండాంశుబింబ, కలితమై మెఱుఁగులు గలిగి గర్జిల్లు
కాలమేఘముభంగిఁ గదియ నాలోనఁ, జాలి మరుద్గణసహితులై సురలు
వివిధముఖంబుల వివిధాయుధములఁ, దివిరి రాక్షససేన దెరలించి పఱప
నఱిమి కొందఱు చచ్చి రాహవక్షోణిఁ, గొఱప్రాణములతోడఁ గొందఱు పడిరి
కొందఱుగ్రాయుధ ఘోరఘాతములఁ, గ్రందుగాఁ గనుగడికండలై పడిరి
పైశాచముఖముల బహువాహనముల, డాసిరథంబుల దండులహరుల
ఖరములను మొసళ్ల ఘనవాహనముల, నురువిహంగంబుల నుగ్రసర్పములఁ
గనుకనిభీతిమైఁ గాఁగిళ్ళ నఱిమి, కొనియుండి రాహవక్షోణీతలంబు
చిత్రరూపంబులఁ జెలువారి యపుడు, చిత్రమై కడునుల్లసిల్లెఁ జూడ్కులకు
వడినందు రక్తప్రవాహంబు నడుమఁ, బడి పాఱు బాహులు పన్నగంబులును
జాలనమ్ములనాటి చప్పళ్ళతోడఁ, గూలిన రాక్షసుల్ గూలుభూజములు
బలలంబులకు గాత్రపఙ్క్తులమీఁదఁ, గలయమూఁగిన కాకకంకగృధ్రములు
జలవిహంగంబులు శస్త్రఖండములు, జలచరంబులు నస్థిశకలంబులిసుము
విగతదంతంబులు వెల్లులై తోరఁగ, నెగయు ఫేనములుగా నెత్తురుటేఱు
ద్రెళ్ళిన శవములు దేలనుల్లోల, కల్లోలముగఁ బాఱె ఘనశస్త్రవృష్టి
యీభంగి దనరంగ నేచి గీర్వాణు, లాభీలగతిఁ జంపి యార్పులతోడ
విక్రమించుట చూచి వింశతిభుజుఁడు, సక్రోధుఁడై దేవసైన్యసాగరము
నింకింతు బాణాగ్ని నిపుడు నేననుచు, నింక నీభుజశక్తి నెంతయు నేచి
సురసేన వెసఁ జొచ్చి సురుల నొంచుచును, సురపతి కెదురుగా శూరుఁడై నడచె
కనివాసవుండును ఘనచాపమంది, కొనిదిక్కులద్రువంగ గుణము మ్రోయించి
కడు నేచి కాలాగ్ని కల్పంబులైన, వాడిదంపునమ్ములఁ బెను తెగల్ డిగిచి

లక్షించి కింకతో లంకేశువత్తు, నక్షీణజవమున నదురంటఁ ద్రేసి
నమ్మహాబాహుండు నతనిపై మెఱుఁగు, టమ్ములునిగిడించె నాలోనమఱియుఁ
బోరిపారిపుంఖాను పుంఖములుగాఁగ, సిరువురునడరించు నిషుపరంపరలు
గగనంబుదిక్కులుఁ గలయంగఁగప్ప, నొగినైనచీఁకటి నుభయసైనికులు
చక్రగదాకుంత శక్తి శూలాదు, లక్రమాటోపంబు లడరఁగైకొనుచుఁ
దలపడితమవారిఁ దమవారిఁగూడ, నలమిచంపుచు భీకరాంధకారమున
నింద్రుండు రజనీచరేంద్రుండుసూరుఁ, డింద్రజిత్తుఁడుదక్క నితరులెవ్వారు
నిదిరథంబిదిగజంబిది యశ్వమితఁడు, త్రిదశుఁడువీఁడు రాత్రించరుండనుచు
లక్షింపలేరైరి లంకేంద్రుఁడపుడు, నక్షీణవిక్రములైనరాక్షసులు
చప్పళ్లుతఱుచుగా సంగ్రామభూమిఁ, గుప్పలుగొనసురల్ గూల్చుటఁజూచి
భూరికోపంబున బొమలుగీలించి, దారుణగతి నాచికా తనసూతుఁజూచి
వరుసనీనందనవనభూమినుండి, యరుదుగానుదయాద్రి యదిమేరగాఁగ
సాగినయాదైవ సైన్యంబునడుమ, వేగంబెరథమున నెరవారఁబఱపు
సమరోర్విసమరుల శస్త్రాస్త్రవృష్టి, సమయించిపుచ్చెద జములోకమునకు
సురరాజునోడించి సురరాజునగుచు, వరుణలోకముఁగొందు వరుణునోడించి
యక్షేశునోడించి యక్షాధిపత్య, మక్షీణగతినొప్ప నలకఁగైకొందు
జముని నేనోడించి జముఁడ నేనగుదు, నమరులనోడించి యమరుండనగుదు
దేవతాపురములఁ దెగువతోనొడిచి, నావారినిల్పుదు నామాఱుగాఁక
నిజముగాదివిజుల నేఁడురూపణఁచి, విజయంబుఁగైకొందు వెఱవకుమనిన
వాఁడునుబగ్గముల్ వదలియశ్వముల, వేఁడిహుంకృతులతో వెన్నుప్పళించి
పన్నినయాసేన వాయఁగానడుమ, నున్నగజాశ్వాది యోధముల్ చదియ
నరదంబుఁదోలుచు నమ్మహారథుని, సురరాజుగనుఁగొని సురలతోననియెఁ
గడిమిమైమనతోడఁ గయ్యంబుసేయ, వడిదశగ్రీవుఁడు వచ్చుచున్నాఁడు

… … … … …

యారావణునిబట్టి యలవుమైతనదు, తేరికిఁగొనిపోయె దేవతల్ చెలఁగ
నదిజూచిదనుజులు నఖిలరాక్షసులుఁ, జెదరిహాహాధ్వనుల్ చేసిరాలోఁగ
నత్తఱిదూరస్థుఁడగుమేఘనాదుఁ, డత్తెఱంగునకుఁ దానతికోపుఁడగుచు
నరిదివేగంబున నరదంబునిగుడ, సరకుసేయకదేవ సైన్యంబుఁజొచ్చి
మారారిచేఁగొన్న మామఁగైకొనుచుఁ, దేరుపైఁదోఁపక తీవ్రబాణములఁ

గరలాఘవంబొప్పఁ గడు బిట్టువఱపి, సురసంఘములఁ దోలి సురరాజుఁ గదిసె
నప్పుడు సురనాథుఁ డమ్మహారథుఁడు, గప్పిన పెనుమాయఁ గానఁ జొప్పడక
తనరురణక్రాంతిఁ దనజోడు విచ్చి, ఘనపాశముల దశకంఠు బంధింప
నమ్మేఘనాదుండు నతని మర్మముల, నమ్ములఁ గీలించి యతని సూతుండు
మాతలి నొగలపై మఱపుతో నొరఁగ, నా తేరు విఱుగంగ నలుకతో నేసి
తేరటు విఱుగంగ దేవేంద్రుఁ డప్డు, నైరావతము నెక్కి యతని పై కుఱికె
మేఘవాహనుఁ డొంటి మెయి నుండఁ జూచి, మేఘనాదుఁడు మాయ మిగులఁ గావించి
యక్కుంజరము మీఁద నయ్యింద్రు మీఁదఁ, బెక్కు బాణము లేసి భీతిల్లఁ జేసి

ఇంద్రుని రావణుఁడు కట్టితీసికొని పోవుట.

విజయంబు గైకొని వెసనింద్రుఁ బట్టి, భుజబలాటోపంబు పొలివోవఁ గట్టి
తన సేనలోనికి దర్పంబుతోడఁ, గొని పోవ నదిగనుంగొని దివౌకసులు
తెరుగానఁ గవచ్చు తెరువైన నెన్న, శూరుఁ గానఁగ రాదు సురలకెవ్వరికి
నీ మహారథుఁ గాన నెబ్భంగి వచ్చు, నేమి సేయుదు మింక నిది దైవవశము
అనుచున్న మాయావి యగు నింద్రజిత్తు, జైనయశక్తులు గాక చింతించి చూచి
శక్రుచే విడివడి చాలలజ్జించి, విక్రమక్రీడకు విముఖుఁడై యున్న
దశకంఠు బలు విడి దాఁకి నొప్పించి, రశనిసంకాశములైన బాణముల
నప్పుడీరణకేళి నలసిన తండ్రిఁ, దప్పక చూచి యా దశకంఠసుతుఁడు
విజయంబు గైకొని విచ్చేయు దేవ, నిజమైన నా గెల్పు నీ గెల్పుగాదె
యనుడు దశగ్రీవుఁడా యగ్రతనయు, వినయధీరోక్తులు విని సమ్మదమున
మరలె లంకకుఁ దమ మందిరమునకు, నరిగిరి హీనులై యఖిలదేవతలు
లంకాభిముఖుఁడైన లంకాధిపతియు, సంకులధ్వనులతో సామజంబులును
వడి రథంబులు హయాల్ వరవీరభటులు, నడచుచున్నప్పుడు మేఘనాదు నీక్షించి
పౌలస్త్యకులవార్ధి పరిపూర్ణచంద్ర, నీ లావు బలిమిచే నిఖిలదేవతల
దేవేంద్రు గెలిచితిఁ దృణలీల నింద్ర, నీ వేగమున గెల్వ నేవీరుఁ డోపు
భూరివిక్రమ నీవు భువనంబులందు, సూరోత్తముఁడ వంచు సుతు గారవించి
యాతుధానులు గొల్వ నమరేంద్రుఁ గొనుచు, నీ తేరు ముందట నీవు పో నిమ్ము
బలముతో మంత్రులు బలసి యే తేర, నెలమి నే తెంచెద నేను నీ వెనుక
ననినియోగించిన నమ్మహాబలుఁడు, జనకు వాక్యములకు సంతోషమంది
నానాజయధ్వనుల్ నభమంది మొఱయ, సేనాముఖంబున జెలరేఁగి నడచె

నంతదశగ్రీవుఁడటులంకఁ జొచ్చి, సంతోషముననున్న సమయంబునందు
సురసమూహముతోడ సురవైరిపురికిఁ, బరమప్రియంబునఁ బరమేష్ఠివచ్చి

ఇంద్రునివిడిపింప బ్రహ్మ రావణునొద్దకువచ్చుట

తమ్ములుఁ దనయులుఁ దగువారుఁ దన్ను, నిమ్ములఁ గొల్వంగ నెమ్మినట్లున్న
యాదశాననుచేత నర్ఘ్యసత్కార, మాదటఁ గైకొని యతనితో ననియె
రావణనీపుత్రు రణకౌశలంబు, భావింపఁ జిత్రమీ పరుషవిక్రముఁడు
నీతోడసరియొండె నీకంటెనెక్కుఁ, డాతఁడు భుజశక్తి నాజిరంగమున
నింద్రునిగెల్చుట నితఁడిటుమీఁద, నింద్రజిత్తనుపేర నెల్లలోకముల
చేతనువినుతుఁడఁజేయుండు నగుచు, నీతఁడుజ్జ్వలకీర్తి నేపారఁగలఁడు
సురవైరినీవు నీ సుతునితోఁగూడి, సురరాజుగెలిచితి సురసేనఁదోలి
నరలోక సురలోక నాగలోకముల, సిరులెల్లనినుఁ జెందెఁ జెల్లెనీప్రతిన
నినువేఁడికొనవేఁడి నెమ్మినావెనుకఁ, జనుదెంచినారు నీసభకుదేవతలు
వీరికిఁ బ్రియముగా వీరిమన్నించి, ధీరవిక్రమ నీవు దేవేంద్రువిడచి
మేలుగైకొనుమన్న మేఘనాదుండు, పౌలస్త్యపతివినఁ బంకజాసనుని
నమరేంద్రువిడుచుట కమరత్వమడిగె, నమరత్వముర్వి నాయజుఁడు లేదనిన
నాజిఁబూర్ణాహుతి యగునంతదాఁక, నోజతో వేల్చిన హోమాగ్నివలన
నుత్తమాశ్వములతో నొకతేరువడసి, యత్తఱిఁబోవుచో నమరత్వమిమ్ము
హోమంబుతుదిముట్టకున్న నాశత్రు, సామగ్రిచెడి పరాజయముగానిమ్ము
దారుణంబగుచున్న తపముచేఁదక్కు, నేరూపమునుబొంద దెప్డునెవ్వరికి
నమరనీయమరత్వ మధికసత్యమున, సమరోర్విగల్గినఁ జాలునాకనిన
నతనికిఁబ్రియముగా నావరంబొసఁగి, శతమఖువిడిపించి జలజసంభవుఁడు
తనుగొల్చుకొనివచ్చు దశకంఠుననిచి, యనిమిషావలితోడ నటులంకవెడలి
వాడినమాల్యముల్ వదలినవలువ, వ్రీడానతంబైన విన్ననిమోము
గలిగితన్నొందిన కష్టదుర్దశకు, నలయునట్లున్న యయ్యమరేంద్రుఁజూచి
చింతింపనేలనీ చేసినపాప, మంతరంగమున సహస్రాక్షుతలఁపు
మేపాపమంటేని యేనెల్లఁబ్రజల, రూపింపనవయవ రూపాదులమర
నేజీవజంతువు లేమిటివలన, భాజనంబైయోని బడిమగ్నులగునో
యనియేనుజీవుల నర్థిఁబరీక్షించి, మనసులుచూడంగ మదివిచారించి
యందందనిర్మించి యందఱునొక్కఱ, చందమైతోఁచినఁ జాలఁజింతించి
కనుఁగొనసతికోర్కి గడవంగమిగులఁ, దనకీనకోర్కి లేదని తెల్సిచూచి

మదిహరియించెడి యత్నన్విగాఁగఁ, మదిఁగోరియేనొక్క మానినీరత్న
మన్ని యొప్పులుగొనియుండఁజేకంటె, సన్నుతసౌందర్యసామగ్రి మెఱయ
నభినవనైపుణం బమరంగనొక్క, సుభగాంగి నిర్మించి చూచెదననుచు
నతిరూపవతిని నహల్యనాఁబరఁగు, నతివ నిర్మించితి నధికయత్నమున
నేకాంతబుద్ధి నాయింతి నిర్మించి, యేకాంతునకు నిత్తు నింక నీకాంత
నింతికిఁ దగు వరుం డెవ్వఁడో యనుచు, నెంతయు మదిలోన నే విచారింపఁ
గనుఁగొని యఖిలదిక్పాలురు సురలుఁ, గొనకొని యుక్తతన్ గోర్కె నేతెంచి
నీభామ భార్యగా నిమ్ము నాకనుచు, నాభంగి సురలడ్గ నటు వారికిక

—వాలిసుగ్రీవుల జననప్రకారము—

నీవపేక్షించిన నీకును నీక, పావనచారిత్రభరితుఁడైనట్టి
గౌతముకడకు నాకళ్యాణశీలఁ, బ్రీతిమైఁ గొనిపోయి పెక్కేండ్లు నిలుపఁ
గామవికారమాఘనుని చిత్తమున, నేమియు లేకుంట నెఱిఁగి యాధృతికి
నాతపోమహిమకు నాత్మలో మెచ్చి, నాతన్వి నిచ్చిన ననురాగ మెసఁగఁ
బత్నిగా నతఁడు చేపట్టి యయ్యువతి, రత్నంబు నందనురక్తుఁడై యుండెఁ
గామవికారంబు గదియ నీవంత, నామునిపుంగవు నాశ్రమంబునకుఁ
జనిహుతాశనపటుజ్వాలచందమునఁ, గనుపట్టియున్న యాకమలాక్షిఁ గదిసి
తీవ యోలమునకుఁ దివిచి యావెంటఁ, గావించి చనుచోట గౌతముం డెఱిఁగి
కనలుచు నతిఘోర గతి నిన్నుఁ జూచి, యొనరినరోషాగ్ను లొండొండ నిగుడఁ
బరసతి యని యంత భావింప కెగ్గు, దొరకొని చేసితి దుష్టాత్మ నీదు
నొడలెల్ల నొకవెయ్యి యోనులై యుండి, యొశునంచు శపియింప నింద్ర నీవాత్మ
నెంతయు బెదరు చొప్పెఱిఁగి దేవతలు, నింతట గౌతము నెలమిఁ బ్రార్థించి
యప్పురందరునకు నభయ మిమ్మనిన, నప్పు డనుగ్రహించి యమ్మునీశ్వరుఁడు
తనకుఁ జూడక యెట్లు దప్పద యొరులు, కనుఁగొనన వివేయి కన్నులయ్యెడును
ననవుఁడు నాఁగాక యనుచు నాసురలు, జనిరని యట నబ్జసంభవుఁ డెలమి
నఱలేని దయతోడ నదియును గాక, మెఱసి యిట్లనియె నా మేఘవాహునకు
నాలి నీకంతట నటగర్భమగుచుఁ, బ్రీతితో నుండంగఁ బెంపేదిపాని
సతిని నీ వుఁగఁ జూచు సంజ్ఞ నే నెఱిఁగి, యతివేగమున వచ్చి యమ్మునిఁ గాంచి
యతివలు నజ్ఞాన లవిచారమతులు, నతిపాప లతిచంచలాత్మలు గాన
వదివిచారింప కీవనఘ యీపనిలో, నదయతఁ జూడంగ నట్లొప్పదనుచు

మనఘాత్మ కరుణించి యాతిథ్య మన్నింపు, మిముమాఱు లేకప్ప లేలేమ కనిన
నప్పుఁగాక మీపలుకు లాత్మఁ జింతించి, యువిద మన్నించితి నుచితోక్తు లెసఁగ
ననిగౌతముఁడు పల్క నతని వీడ్కొనుచుఁ, గొనకొని యేనేగఁ గోరి యొక్కెడను
నంత నహల్యయు నర్థిఁ బెంపొంది, సంతసంబున నతిసత్త్వసంపన్నుఁ
త్రిదశేంద్రసముఁడని త్రిదశులు పలుక, విదితవిక్రముఁ గాంచె వేడ్కతో సుతుని
నత్తఱి గౌతముం డాయింతివలన, నత్తలోదరియగు నంజనఁ గాంచి
యేపారియున్నచో నిలయెల్లఁ దిరిగి, యాపద్మబాంధవుం డాయుదయాద్రి
కేతెంచియున్నచో నింతియహల్య, యాతాపసోత్తము నాశ్రమంబునను
ఋతుమతియై సుచరిత్రయైయున్న, గతిఁ గనుంగొని దివాకరుఁ డంతలోన
నింపార సొంపుతో నిలకు నేతెంచి, తెంపుతోఁ దనయంశు దీపంబు లణఁచి
ఘనతిగ్మరోచుల కడకలు మాని, చనుదెంచి యమ్మునిసతితోడఁ గూడి
యున్నచో గౌతముం డొనర వీక్షించి, యన్నలినాప్తున కలిగి యిట్లనియె
నమృతంబువలన నీకా రాహువునకు, సమరంబు గల్గు నాసైంహికేయుండు
మిసుకంగ నినుఁ బట్టి మ్రింగెడు ననుచు, వడిశాపమిచ్చె నవ్వనజాప్తుఁ డంత
ఘనమైన భీతితోఁ గరములు మొగిచి, మునికులోత్తమ శాపమోక్షంబు నాకుఁ
గరుణించి యీతప్పు గావుమ యనినఁ, బరమేష్ఠిసముఁడైన బ్రహ్మర్షివరుఁడు
పరమకృపారసభరితుఁడై యప్పు, డరయంగ నిది కారణంబునఁ జేసి
యక్కజంబగు శక్తి నట్లొకమాఱు, వెక్కసంబుగ రాహు వేడ్క మ్రింగుచును
విడుచుచు నుండెడు విశ్వంబునందు, నుడుగక నిబ్భంగి నుండని పలుక
నంతసూర్యుఁడు వోయె నానాతియంత, సంతసంబున నొక్క సత్పుత్త్రుఁ గాంచి
యనయంబు హర్షించి యట్లున్న యంత, మునివరుఁ డప్పుడా మువ్వురఁ జూచి
వారికి నామముల్ వరుసతో నిడఁగఁ, గోరి విచారించి కోర్కులింపార
వాసవు వీర్యంబువలన వల్లొట, జేసి వాల్యాఖ్యచేఁ జెన్నొందునతఁడు
నుగ్రాంశునకుఁ బ్రేమ నుదయించెఁ గాన, సుగ్రీవుఁ డనుపేర శోభిల్లునితఁడు
నామనోరథమార నాకు జన్మించె, నీముగ్ధ కంజనా నామమ్మునయ్యె
ననియిట్లు మునిపల్కి నలరుచువారు, గొనకొనియున్నచోఁ గుటిలమార్గమున
మఱియును నొకనాఁడు మౌనియాశ్రమము, చరణాయుధమునట్లు చని నడురేయిఁ
గుయ్యిడ నటుమేలుకొని గౌతముండు, చయ్యన నదికనుష్ఠానార్థ మరుగ
నమ్మునివేషమై యలరియహల్య, నెమ్మనమలరంగ నీకోర్కె దీర్చుఁ

ఉత్తరకాండము.

కేగుచో నంజనయే నిన్నుఁజూచి, వేగుచునున్నంత వేగవేగుటయు
నత్తఱి నీకుఁగా నాయింతివలన, నుత్తముండగు సూనుఁడొకఁ డుద్భవించె
భీరయాశాగముల్ పెనఁగొనియాత్మ, లోఁదలఁజూపంగ లోలాక్షియుండ
నటమునియుఁదనకృత్యంబులుఁదీర్చి, పటుగతి నేతెంచి భవనంబునందు
నున్నచో నంజన యొయ్యనచేరి, విన్నవించిననీకు వృత్తాంతమెల్లఁ
దనమదినూహించి తాపసోత్తముఁడు, కనుఁగొనిరోషాగ్ని కణములు దొరఁగ
నడరమున్నిటిదోష మదిచాలకిట్లు, చెడుబుద్ధిపరకాంతఁ జెఱిచిననీదు
నండముల్ దెగియు మేషాండుఁడవగుచు, ఖండనంబునఁ బొట్టువసు శత్రుచేత
నిలనింకనరులును నీపాపమెఱుదవఁ, గలవంయునఖఱంబు గానిమ్ము నీకు
నింద్రత్వపదమును నింతకుఁదెగుట, యింద్రత్వహానియు నెల్లయింద్రులకు
నరుదుగాఁగల్గుగాకని పల్కి కినుకఁ, బరుషముల్ వలుకుచుఁ బత్ని నీక్షించి
యీతపోవనమున నింతి నాయొద్ద, నీతిమాలిననీవు నిలువంగఁదగదు
చతురయౌవనరూప సౌందర్యమదము, కతమున నీవిట్లు గానకనేఁడు
ధృతిచెడిపరుఁగూడి తిటుమహాపాప, మతిఁబూనినన్నవమానంబుఁజేసి
కడుఁదప్పుసేసితి గాన నొప్పెల్ల, నెడలలోకముఁ జేరకీవనాంతమున

అహల్యకు గౌతముఁడు శాపమిచ్చుట.

వేషోయిపాషాణ వేషంబునొంది, యాపదఁబడుచుండుఁ మనిశాపమిచ్చె
నంతనహల్యయు నావాక్యములకు, నెంతయుభీతి మునీంద్రుతో ననియెఁ
గపటియైనీరూపుఁ గైకొని యింద్రుఁ, డపరాధమొనరించు టదియు నేనెఱుఁగ
నజ్ఞానకృతమైన యన్యాయమగుట, విజ్ఞానమయ మనోవీథినీక్షించి
మన్నింపఁదగునన్న మదివిచారించి, యన్నాతిపలుకుల కనియె గౌతముఁడు
వసుమతినిక్ష్వాకు వంశంబునందుఁ, బొసఁగంగ రాముఁడై పుట్టివిష్ణుండు
సమ్మదంబున లోకసంరక్షకొఱకు, నిమ్ములఁజనుదెంచు నీవనంబునకు
సుభగియాతనియంఘ్రి సోఁకినయపుడు, శుభమూర్తివగుదీవు శుద్ధాత్మవగుచు
గ్రిమ్మఱనెలమినా కడకు నేతేర, నెమ్మిఁ గైకొనియెద నిన్నుంచుఁబలుక
నత్తన్వియుఱియు నిట్లనియె నాతాప, సోత్తముఁగనుఁగొని సురుచిరాకారుఁ
డైనయాబాలుని యామ్ముగ్ధరట్లుఁ, గనుఁగొనిదయతోడఁ గరమర్థిఁ బెంపు
మనవుఁడువిమలాత్ముఁ డట్లగుఁగాక, యనుచునెయ్యముతోడ ననియెఁబెంపారు
నీతఁడు శతమన్యు నింద్రియంబునకుఁ, బ్రీతితోజన్మించెఁ బెంపెసలార.

నటుకానని తేఁడు శతానందుఁడనఁగఁ, బటుకృపాయుక్తుఁడై పాటిల్లఁగాక
ఇయ్యింద్రసుతునకు నీయర్కజునకు, నయ్యెడ దేహాంత మందుసహస్ర
లోచనకిరణుల లోలీయ మెసఁగ, నాచతురాత్ములే యవనిలోనుగ్ర
వనచరరూపులై వాలిసుగ్రీవు, లనెడు నామములతో నతిపరాక్రమము
సేయుచు నొకయింతిఁ జెలువారఁ బొంది, యాయింతికై వాలి యనిలోనఁ బరుని
చేత నీల్గెడునని చెచ్చెరవాలి, కాతతంబుగశాప మట్లిచ్చెనంత
భ్రామకభరితసంప్రాప్తులై వారు, నామహామునినాథు నర్థిఁ బ్రార్థించి
క్షమియింపుమనవుడు సంయమీశ్వరుఁడు, కమలాప్తతనయ సంక్రందనసుతుల
వినయోక్తులకు మెచ్చి విబుధసన్నిభుఁడు, తనమదికరుణ యెంతయుఁ దోఁపఁ బలికె
నిద్ధతేజంబుల నిట్లొప్పిమీరు, శుద్ధాత్ములగుచును సురపతిసూర్య
వరులకత్తెఱఁగును వారకచెప్పి, కరమొప్పబలపరాక్రమములు మెఱయ
వారికినుదయించి వరకపిమూర్తుల, లారంగఁ దాల్పుఁడ యభినవంబొదవ
ననుచునమ్మునివారి నంతటఁ బాసి, చనినవారంజనఁ జాలఁ గోపించి
నీకతంబునమాకు నీఘోరశాప, మీకర్మఫలము దా నిటుసంభవించెఁ
గన్నియరో నీవు కపివీరుఁడైన, యన్నగచరవరు నర్థి వరించి
యతివ జగత్ప్రాణుఁడైన యాపురుషు, కతమున శివవర్యకలితుఁడైనట్టి
సుతుని వానరవర శూరునిగనుము, వితతంబుగానంచు వెసశాపమీయ
సుగ్రీవుఁ డెంతయు శోకించి యపుడు, అగ్రజువాలినహల్యనుజూచి
యక్కటయీకన్య కలుగంగనేల, పెక్కుకర్మంబులఁ బెంపేదిమనము
విధినియుక్తంబుగా వింపనట్లగుచుఁ, బదపడికర్మంబు ప్రాప్తించుచోటఁ
దొలఁగినఁబోవునె తుదినీశుఁడైనఁ, బలిమీర నేనైన లక్ష్మీశుఁడైన
దనకర్మమునకును దాఁగర్తగాక, కనుకనిపరులకుఁ గారణంబేమి
యనిదూరవగచి తానంజనఁ జూచి, వినయంబుదైవాఱ వేడ్కనిట్లనియె
నతిముగ్ధమతివైన యతివ నీకిట్టి, యతిదుష్కృతంబు దానవనివాటిల్లె
నతిసత్త్వఁ గాంచెద వఖిలసంగ్రామ, చతురవిక్రముఁడైన శాఖామృగేంద్రు
నతఁడు నాకిష్టుఁడు నగువట్లుగాఁగ, మతితోడ నిచ్చిన మన్నింపవలయు
ననవుఁడు నాఁగాక యని ప్రభాకరుని, తనయుని వీక్షించి తరుణి యిట్లనియె
నాతనూభవునకు నరయంగమీరు, మాతులుల్ గారె మమ్మరసి రక్షింప
నేతెఱంగునఁ గర్తలిం దెవ్వరింక, వీతలం పిటమీఁద నెఱయ నెట్లగునో

యనవుఁడు సుగ్రీవుఁ డౌఁగాక యనుచు, ననయంబు హర్షించి యవ్వాలిఁగూడి
చనిరి వారింద్రుని సన్నిధికంతఁ, జని తమకైనట్టి శాపప్రకార
మును దమకయ్యెడు మోక్షంబు దెలుఁగు, వినిపించివానరవీరులరూపు
ధరియించినారు ముందటిమేను విడిచి, పరమాత్ములై వారు వసియింతురెలమి
నంతనహల్యయు నటుఁ దనశాప, మంతయుఁగైకొని యాసమీపమున
శిలభావమైయుండెఁ జెచ్చెఱనంత, సలలితానుష్ఠానసంపన్నుఁడైన
గౌతమఋషి తనకైనపత్నిత్వ, వితథంబునకుఁ జాల విహ్వలుఁడగుచు
నంజన నాశతానందుఁ దోడ్కొనుచు, రంజిల్లు మిథిలేశు రాష్ట్రంబుచేరి
మెలఁగుచునున్న నామెయిజనకుండు, వలనొప్ప నేతెంచి వరమునీశ్వరుని
గనుఁగొనిపూజించి ఘనశతానందు, నినసముఁదోడ్కొంచు నేగె నేగఁటయంత
నంత నాగౌతముండంజనఁజూచి, సంతాపచిత్తుఁడై సౌభాగ్యలీలఁ
దనరెడు నీయింతిఁ దరుచరునకును, గొనకొని మూర్ఖతఁ గోరి యొల్లిస్తు
హా దైవమాయంచు నతిదుఃఖమంది, మేదినిపై విధిమీఱంగరావిఱఁ
దలపోసి తనబుద్ధిఁ దగ విచారించి, యలయక ఘనగిరులందుఁ గ్రుమ్మరుచుఁ
జనిచనియామేరుశైలంబుపొంత, ఘనుఁడు కేసరియను కపివరాగ్రణిని
విదితంబుగాఁ జూచి విమలవర్తనము, సదమలగుణయుక్తి సంతతాచార
చరితంబు వినయంబు సద్భక్తియుక్తి, భరితంబు గని మెచ్చి భార్యగా నిచ్చె
సలలితచిత్తుఁడై సంతోషమొదవ, నెలమితోఁ గనకాద్రి కేగె నమ్మౌని
నాఁడంత గావించినాఁడవుగాన, నేఁడు శాత్రవుచేత నీకింతవచ్చె
నదిగాన వైష్ణవయాగంబుచేసి, పదపడి సకలపాపంబులఁ బాయు
నీలోకమున నందు నీతనూజుండు, నాలంబులోఁ జిక్కెఁ డబ్ధియాతిచేతఁ
దాత పులోముండు దప్పించి తెచ్చి, యాతని దాఁచినాఁ డబ్ధి మధ్యమున
నని పురందరు చిత్త మలరంగఁబలికి, తనలోకమునకేగెఁ దదనంతరంబ
పాకశాసనుఁడును బ్రహ్మ వాక్యంబు, గైకొని నియతి నాక్రతువుఁ గావించి
యనఘాత్ముఁడై యుండె నమరలోకమున, ననియింద్రువృత్తాంత మంతయుఁ జెప్పి
యమరేంద్రు గెలిచిన నతని నన్యులకు, సమరంబులో గెల్వ శక్యమేయనిన
మేఘనాదునిలావు మిగులమేలనుచు, రాఘవుల్ పలుకంగ రవిసుతాదులును
వెఱఁగందిరాతని విక్రమంబునకు, మఱియునగస్త్యుఁ డమ్మనుజేంద్రుఁజూచి

—అగస్త్యుఁడు రామునకు రావణుచరితంబుఁ జెప్పుట—

రావణాంతకవిను రణశూరుఁడైన, రావణుసుతువింటి రావణువినుము
భయదసైన్యముతోడఁ బఙ్క్తికంధరుఁడు, జయకాముఁడై మంత్రి సేనలుగొల్వ
నసమానగతిఁబశ్చిమాంబుధికడకు, వెస నేగునతఁడు తద్వీపమధ్యమునఁ
దప్తకాంచనదీప్తిఁ దనరికల్పాంత, దీప్తాగ్నివిధమునఁ దేజరిల్లుచును
అమరులయందింద్రుఁ డంచితద్యుతుల, నమరుగ్రహంబులందబ్జబాంధవుఁడుఁ
గరమొప్పుగిరులందుఁ గాంచనాచలము, నరుదుగానిభములం దైరావతంబుఁ
బాదపంబులయందుఁ బారిజాతంబు, వేదంబులందు ఋగ్వేదంబుఁబోలి
యెల్లమూర్తులయందు నేమూర్తి వెలుఁగు, తెల్లంబుగానందు దీపించువాని
విపులనాసంబును విశదదంతములుఁ, జపలంబులైన పిశంగనేత్రములు
నాజానుబాహులు నరుణాంబుజంబు, యోజఁ జెన్నగుమోము నురుతరాంగములుఁ
గంబుసోదరమైన కంఠంబునఱుతఁ, బంబినరుచినొప్పు పద్మదామకముఁ
బద్మరాగారుణప్రభలుర్వీఁబర్వ, బద్మాంకములనొప్పు పాదపద్మములు
మణిపుంఖదేదీప్యమానాశుగములు, రణితఘంటాభీకరములైన దొనలు
వాచాలకింకిణీవలయంబులైన, వీచోపులునుగల్గి విలసిల్లువానిఁ
దలఁపంగసూరుల ధర్మంబుఁదపము, విలసిల్లుకటియందు విశ్వదేవతలుఁ
బూనిమేహనమునఁ బుష్పసాయకుఁడు, దానిరంధ్రంబునఁ దగుప్రవాహములుఁ
బెనుపాఱువీఁపునఁ బితృసమూహంబు, మొనయునస్థిస్థానమునమరుద్గణము
నసమానగతిఁగుక్షి నబ్ధులునదులు, వసువులుప్రక్కల వరుసదిక్కులును
గన్నులరవిశశుల్ ఘనతరాస్యమునఁ, జెన్నొందురుద్రులుఁ జెవులనశ్వినులు
భాతిగానతిచండ బాహుదండముల, ధాతవిధాతలు దైవతాగ్రణులు
మణిబంధయుగమున మహితవజ్రంబుఁ, బ్రణుతహస్తంబుల భగుఁడుఁబూషణుఁడు
భాసురనఖపఙ్క్తిఁ బరఁగుశేషుండు, వాసుకియునుమహీశ్వరుఁడశ్వతరుఁడు
ఘనుఁడిలావంతుండుఁ గర్కోటకుండు, ఘనులువిశాలాక్షకంబళాదులును
నక్షీణవిషదీప్తిఁదగు ధనంజయుఁడుఁ, దక్షుండును నుపతక్షకాహ్వయుఁడు
రోమజాలంబులరుచిరగోహోమ, భూమిదానాదికపుణ్యదానములు
మేమురద్యుతులొప్పు మేనఁగానమ్ము, వేదవేదాంగాది వివిధవిద్యలును
నేఱెఱుంగున నెందు నెప్పు డెవ్వరికి, ధాతవరఁబెట్లు తప్పింపవచ్చు
మున్నుఁ బుట్టినవాఁడు ముందటఁ బుట్ట, నున్నవాఁడును దేవయోనులయందు

నిరవద్యసిద్ధులు నిఖిలాధ్వరములు, వరమూర్తులొప్పార వర్తించువానిఁ
గనుఁగొని యతిచిత్ర గతినంజనాద్రి, కనకాద్రినిమ్ముల గదిసెనో యనఁగఁ
బట్టినయలుగుల పటుదీప్తులడర, నట్టహాసముతోడ నవ్వీరుఁగదిసి
కసువాఁడికత్తులఁ గనలుశూలముల, బెడిదంపుటీఁటెల బెనుపట్టసముల
నరుదారనొప్పింప నప్పుడవ్వీర, వరుఁడునుబులిచేత వడివ్రేటువడిన
కరివైరివిధమునఁ గరభంబుచేత, సరిదాకువడిన కుంజరముచందమున
ఘోరవారణముచేఁ గోరాడఁబడియు, గారవంబెడలని కనకాద్రిభంగి
నంబువేగంబున నాహతంబైన, యంబుధిచాడ్పున నతిక్రుద్ధుఁడగుచు
నోరిరావణ నీమహోద్ధతియెల్ల, వారించిపుచ్చెద వడినిల్వుమనుచుఁ
గల్పాంతనిర్ఘాత కల్పమై తాఁక, నల్పపీడితముష్టి నలవోకఁబొడిచెఁ
బిడికిటఁబొడిచినఁ బెల్లుమూర్ఛిల్లి, పడినయాదశకంఠు బలమువేతోలి
మలయుచుఁ బాతాళమార్గమైయున్న, బిలములోపలఁ జొచ్చెఁ బృథులవేగమున
నంతదశగ్రీవుఁడా మూర్ఛఁ దెలిసి, యంతలోనన లేచి యసురులఁ జూచి
పటుముష్టినన్నాజి పరవశుఁ జేసి, యెటపోయెనవ్వీరుఁ డెఱిఁగింపుఁడనిన
రావణమంత్రులా రావణుఁ జూచి, దేవపోరానియా తెరువులేమిటికి
దేవాసురాదులఁ దీవ్రదర్పమున, వావిరిగెలువంగ వలఁతియాఘనుఁడు
భావింపఁబోఁబోలుఁ బాతాళమునకు, నావీరుఁడిందుగా నరిగెనీబలము
ననవుఁడు మగఁటిమి నమ్మహాబలుఁడు, ఘనఖడ్గపాణియై గరుడవేగమునఁ
దక్కికయాబిల ద్వారంబుఁ జొచ్చి, యక్కడఁ జనిచని యందొక్కచోట
మేటిమేనులమించు మేచకద్యుతులు, కాటుకకొండల గతినుల్లసిల్ల
మహనీయకేయూర మణిముద్రికాది, బహుభూషణంబులఁ బ్రణుతవస్త్రముల
రక్తగంధంబుల రక్తమాల్యముల, రక్తిమైఁ గైసేసి రాజిల్లుఘనులు
వెండియునొకచోట వివిధమండనము, లొండొండ వెలిఁగెడు నుజ్జ్వలాకృతులఁ
బోఁడిగా ధరియించి పాలుపారుచున్న, మూఁడుకోటులసదా ముదితమూర్తులను
మఱియునొక్కెడభాస మానవర్ణముల, మెఱసియగ్నులభంగి మేనులు వెలుఁగ
లీలమైఁ దెలిపించు తేజవ్వనముల, నోలివినోదించుచున్నయంగనల
వేఱొక్కచోఁదన విపులప్రతాప, మాఱించివచ్చిన యవ్వీరుతోడ
సమవర్ణసమరూప సమబాహుబలులు, సమపరాక్రములు నాఁ జనుచతుర్భుజులఁ
బొడఁగాంచి భయజాత పులకాంగుఁడగుచుఁ, దడయక తద్బిల ద్వారంబు వెడలె

వెలుఁగడిపుచేయుచ వింశతిభుజుఁడు, బిలబహిస్థలినొక్క పృథులతల్పమున
దివ్యభూషణములు దివ్యాంబరములు, దివ్యగంధంబులు దివ్యమాల్యములు
ధరియించి చంద్రికా ధవళమై పొలుచు, మురిపెంపువెలిపట్టు ముసుఁగురాఁదిగిచి
నిమురవోవుచునున్న నిరుపమాకారు, నుదితతేజోనిధి నొక్కనిఁగాంచి
యావీరుచేసినవభినవరూప, లావణ్యములఁబుణ్య లక్షణంబులను
బరమపాతివ్రత్య భవ్యశీలముల, నిరవందనుతిగన్న యిందిరాదేవి
కుసుమగంధామల కోమరారియలుతఁ, బసిఁడితామరపేరు పసనారపైచి
మణికంకణోత్కర మధురఝుంకార, రణితహస్తంబున రమణీయలీల
ధవళచామరమొప్ప ధరియించి సకల, భువనైకభూషణస్ఫూర్తి నొప్పుటయు
నటఁజూడ్కి-సుడివడ నాజగజ్జననిఁ, గుటిలాత్ముఁడై పట్టుకొనవిచారించి
యందఱుమంత్రుల నవులఁబోఁబనిచి, కందర్పవశగుఁడై కడక నొక్కరుఁడ
రోమాలివిషజ్వాలలోలత-నిద్రించు, కాలసర్పముఁజేరు గతిఁజేరవరిగి
ముట్టిడాయక మున్న ముసుఁగెడలించి, యట్టహాసముఁజేసి నమ్మహాబలుఁడు
డానికిమూర్ఛిల్లి ధాత్రిపై వ్రాలి, యానిశాచరుఁడున్న యమ్మహాఘనుఁడు
నరనాథమొదలంట నఱకుచువడిన, తరువునట్లొరిఁగిన దశకంఠుఁజూచి
యమరకంటకనిన్ను నంటంగఁబోఁడవి, సహియింపనిప్పుడు సమయంబుగాదు
బ్రహ్మచే నీకన్న పాపంపువరము, బ్రహ్మకు మాఱుగా బ్రతికించె నిన్ను
బ్రహ్మమాన్యుఁడు గాన బ్రహ్మవాక్యంబు, బ్రహ్మకుఁ బ్రియముగాఁ బాటింపవలయు
బ్రహ్మపల్కు-ప్పుడు పాటించివిూఁద, బ్రహ్మాదిసురలష్టపడిన నిన్నణఁతు
నెట్టన నాచేత నీల్గుదీవనిన, నెట్టకేలకుఁదేఱి యెప్పటియట్లు
నిట్టూర్పువుచ్చుచు నెసఁగుదీమములు, నిట్టులగా భీతి నేత్రముల్ మూసి
వెఱవక పొమ్మన్న వినికన్ను దెఱచి, వెఱపుతోఁ జేతులు వెసమోడ్చిపలికె
బాహుదర్పంబున బలమున నసమ, సాహసంబున నీదు సరియెందుఁగానఁ
బ్రళయాగ్నిశంకరుఁ బట్టైనవాఁడ, వలఘుతేజోమూర్తి వనఘయెవ్వఁడవు
నీపేరు వినిపింపు నిజముగా ననిన, నాపల్కు-విని నవ్వి యావీరవరుఁడు
ఘననాదగతిఁ గణఁకకణఁశం బైన, ఘనతరధ్వని బఙ్క్తికంఠుతో ననియె
నిప్పుడు నాపే రదేలనాచేతఁ, దప్పదు మరణంబు దశకంఠ నీకు
నెప్పుడు నాచేత నిలఁ గూలెదీవు, నప్పుడెఱింగెద వమరారి నన్ను
ననుఁడు వెండియు నాదశాస్యుఁ డాఘనుని, గనుఁగొని మదిలోన గర్వించిపలికె

యుద్ధంబులో నిన్ను నోర్వంగఁజాలు, నిద్ధతేజుఁడు గల్గునే విచారింప
బ్రహ్మతేజంబునఁ బ్రాఁతలకల్గు, బ్రహ్మకు మనుమఁడౌ పఙ్క్తికంఠునకు
నర్హైన నీచేత నగునట్టి మరణ, మెట్లును గీర్తి నా కెల్లలోకముల
ననిపల్కె మఱియును నమ్మహామహుని, తనువునఁ బితృదేవతలు మరుత్తులును
వసువులు రుద్రులు వఱలు తేజమున, నెసఁగు నాదిత్యులు నెల్ల దేవతలు
వెలుఁగు మూఁడగ్నులు వివిధరూపములు, నెలకొన్న విద్యలు నిఖిలవేదములు
సర్వపర్వతములు సర్వవారిధులు, సర్వసరిత్తులు సర్వసంయములు
సర్వగంధర్వులు సకలచారణులు, సర్వసిద్ధులు సర్వసాధ్యసంఘములు
గ్రహములు నక్షత్రగణములు నభము, నహిపతుల్ గరుడుఁడు నశ్వినుల్ సురలు
నసురవర్గంబులు నఖిలరాక్షసులు, నసమానగతిఁ దోఁప నన్నిలోకములు
నరుదారఁ బొడఁగని యతిభీతుఁడయ్యె, సురవైరియని కుంభజుండు చెప్పుటయు
నామునీంద్రునితోడ నవనీశుఁ డనియె, నీమహామహిమ నాకెఱిఁగింపవలయు
దానవాదులఁబట్టి దర్పంబు లణఁచు, పూనికగల దివ్యపురుషుఁడెవ్వాఁడు
పరికింప బిలభూమిభామలుఁ దారు, వరుస వినోదించువా రెవ్వరనిన
మును దశాస్యుని నప్పుముష్టిఘాతమున, వెస మూర్ఛఁబొందించి బిలములోఁ జొచ్చి
యందునాతఁడు వచ్చి యందున్నవారి, చందంబుఁగని నిల్వాశంకించి వెడలి
వెలిద్రోచి క్రమ్మఱ వెసనట్టహాస, కులిశపాతంబునఁ గూల్చినయాతఁడు
ఘనుఁడైన కపిలుండు కపిలుఁడు నాఁగ, మనుజేంద్ర నీవు నీమహిమ యంతయును
జక్రగదాఖడ్గశార్ఙ్గముల్ గేల, విక్రమక్రీడల విలసిల్లువాఁడు
నభవుఁడు శాశ్వతుం డసమానుఁ డనఁగఁ, ద్రిభువనాధీశుఁడై దీపించువాఁడు
భూతకోటులనెల్లఁ బుట్టింపఁ బెంపఁ, బ్రాతియడంగింపఁ బ్రభుఁడైనవాఁడు
కారణభూతమై కర్మజాలముల, మేరలసకలంబు మెలఁగించువాఁడు
వేదముల్ గనువాఁడు విష్ణుండు కపిలుఁ, డాదినారాయణుం డైన యాఘనుఁడు
జిహ్వలు శిఖలుగాఁ జెలువారుచున్న, గహ్వరవాసులు కపిలనందనులు
నట్టి యాకపిలుచే నవలీలఁ దనరు, గట్టి మానము దూలి కడు విన్నఁబోయి
మరలంగ నేతెంచి మంత్రులుఁ దాను, బురికి నారాక్షసపుంగవుం డరిగె
ననవిని రఘురాముఁ డటఁగొల్చియున్న, వినుతవిక్రములైన వీరపుంగవులు
వెరగంది రమ్మహావృత్తాంతమునకు, మఱియు నగస్త్యుఁ డామనుజేంద్రుఁ జూచి
భూలోకనాథ యీభూరివిక్రముఁడు, నాలోక సురలోకుఁ డౌనింద్రజిత్తు

కైలాసచాలనక్షమబాహుఁడైన, త్రైలోక్యకంటకు దశకంఠువింటి
యాయిరువురకంటె నధికవీరుండు, వాయుతనూజుఁడీ వానరోత్తముఁడు
నాతతసత్వంబు నతులవిక్రమము, నీతియు బుద్ధియు నిఖిలవిద్యలును
మహితప్రభావంబు మారుతికరయ, సహజంబు లతనికి సరియెతక్కొఱులు
జానకి వెతకంగ సకలవానరులు, నేనేన యని పూని యేపుతో నడరి
రంగదుత్తుంగ తరంగమైపొంగి, నింగితో రాయు నావీరధిఁ జూచి
వెలవెల నగుటయు వెఱవకుండనుచు, నలఘువిక్రమశాలి యైన యాఘనుఁడు
జవమున లవణాబ్ధి శతయోజనంబు, లవలీల లంఘించి యటలంకఁ జొచ్చి
జనకజఁ బొడఁగాంచి సకలంబుఁ జెప్పి, వనపాలకులఁ జంపి వనమెల్లఁ బెఱికి
లంకేంద్రుతనయులఁ లలి మంత్రివరుల, గింకరకోట్లను గీటణంగించి
బంధనముక్తుఁడై పలుకులఁ బజ్తిఱ, కంధరుఁ గెరలించి కడు మేను వెంచి
వాలివ యాలంక వడి నీఱుచేసి, పౌలస్త్యుఁ నగరెల్లఁ బయలుగాఁ జమరి
సీతకంతయుఁ జెప్పి సేమంబుఁ గొనుచు, నేతెంచె నింతవాఁ డెవ్వఁడు గలఁడు

హనుమంతుని వృత్తాంతము

హనుమంతుచేసిన యంతకార్యంబు, ధనదుఁడు సేయఁ డంతకుఁడు సేయండు
విష్ణుండు సేయండు విబుధేంద్రుఁడైన, జిష్ణుండు సేయండు సేయ రెవ్వరును
ననవుడు రఘురాముఁ డావాక్యములకు, మునినాథుఁ గనుఁగొని ముదముతోఁ బలికె
నితనికారణమున హితసంగమంబు, వితతంబుగాఁ గంటి విజయంబుఁ గంటిఁ
బడియున్న లక్ష్మణు ప్రాణముల్ మగుడఁ, బడయంగఁ గంటి నాబంధులఁ గంటిఁ
జాలవిభీషణు సకలధర్మములు, పాలింప లంకకుఁ బతిఁ జేయఁ గంటి
వేనయోధ్యాపురమేలఁగఁ గంటి, జానకితోఁ గూడ సౌఖ్యంబుఁ గంటి
నాకెల్ల మేలు నీనగచరోత్తముఁడు, గైకొని కావించెఁ గడుఁ బ్రీతితోడఁ
దలపోయ నితఁడు తప్పించియొరుల, కలవియే వైదేహి నటపోయి వెదక
ననిపల్కె వెండియు నంజనాతనయు, వినువేడ్కఁ గుంభజు వీక్షించి పలికె
వాలినపగవారు వాలిసుగ్రీవు, లాలి నెప్పుడుఁ బోరుచుండఁగా నితఁడు
తృణలీల నేలనా దేవేంద్రుతనయు, రణభూమిఁ గూల్పఁడా రవిసూనుఁ డలరఁ
దనలావు నాఁడేల తా నెఱుంగండో, తనకు నిష్టుండైన తపననందనుఁడు
వాలిచేఁ గడుఁ దూలి వగఁ గూలు నతని, నేలయుపేక్షించె నెఱిఁగింపుమనుచు
హనుమంతు మోముపై హస్తంబుఁ జేర్ప, వినఁగ నగస్త్యుఁ డవ్విభునితో ననియె

గతియందుమతియందు ఘనశక్తియందు, నతులితుండైనయీ హనుమంతునందుఁ
బరికింపఁగానెంత పౌరుషంబైన, ధరణీశ గల్గుట తథ్యంబువినుము
మునిశాపమున వీరముఖ్యుఁడీఘనుఁడు, తనలావుదెలియక తానుండుఁగానఁ
జాలంగభుజసత్త్వ సంపన్నుఁడయ్యు, వాలినాలములోన వధియింపఁడయ్యెఁ
బరికింపనిమ్మహా బలుఁడుబాల్యమున, నరుదారఁజేసిన యాపరాక్రమము
వినుతికెక్కెఁజుమీవు వినఁగోరెదేని, వినిపింతుసకలంబు విశదంబుగాఁగ
నిరవందఁగనకాద్రి నీతనితండ్రి, గిరిచరోత్తముఁడైన కేసరియుండు
నతనికిఁబత్నియై యంజనాదేవి, సతతంబుఁబతిభక్తి సకలంబుసేయ
నతనికపత్యంబునట్లలేకున్న, మతివిచారించి యమ్మగువపుత్త్రార్థిఁ
పటుతరభక్తితోఁ బవనునిగూర్చి, యటభుంజకస్థలి నతిఘోరతపముఁ
గావింపనెఱిఁగియా గంధవహుండు, వేవేగనేతెంచి వెలఁదినీక్షించి
యెలనాఁగతపమున కెంతయుమెచ్చి, తలవడనీయిష్ట మదిగోరుమనిన
ననువందనంజనయాత్మఁబెంపొంద, ననఘాత్మనీదయ నఖిలలోకముల
జనులుదేవతలును సంస్తుతిసేయ, ఘనపరాక్రముఁడనఁగావిలసిల్లు
తనయునినతిబలోద్ధతుఁగృపసేయు, మనవుడుఁగరుణించి యట్లకాకనుచు
గౌరీశుఁడిచ్చిన గర్భవృత్తాంత, మారామకెఱిఁగింప నాత్మలోఁదలఁచి

హనుమంతునిపుట్టుక.

కమలాక్షివినుతొల్లి గరళకంధరుఁడు, విమలమై తనమది వేడ్కలింపొందఁ
దనవినోదారామధరణీస్థలమున, గొనరఁబార్వతితోడనురువేడ్కవచ్చి
తరులనీడల వినోదంబాడియాడి, యిరువురుఁ దమలోన నేపుదీపించి
కొలఁకులఁగ్రీడించి కొమరుదీపించి, యళులుమ్రోయఁగమించునపుడుల్లసించు
బహుపుష్పముల సౌరభముగ్రోలిగ్రోలి, మహనీయహర్షాబ్ధి మదిఁదేలితేలి
చందమైసంపూర్ణచంద్రుఁడుగాను, మందవాయువువీవ మదిసంతసిల్లి
గొనకొని మర్కటకూటంబుఁగాంచి, మనమునఁ బ్రియమంది మగువయీశునకు
వినిపించి వేడ్కనీవిధముప్పొంగెడిని, ననవుడు హరుఁడంతనౌఁగాకయనుచు
నెనసినవేడ్కతో నేర్పడఁబలికి, పూనినవేడ్క నిర్వురుఁదారునట్లు
వానరరూపులై వరుసఁగ్రీడించి, జానొప్పనెంతయు సౌఖ్యంబుఁగాంచి
తమతొంటిరూపముల్ దాల్చినిల్చుటయుఁ, గ్రమమొప్పగౌరికి గర్భమెంతయును
దొరకొనిబరువైనఁ దుదిఁదాల్పలేక, పరమేశుతోఁ బ్రేఁగు పడుచునిట్లనియె

నీవరగర్భంబు నేమోవఁజాల, దేవరదీని నెందేనియునిడుము
కాదేనిమీరైనఁ గైకొనిప్రేమ, తోడీని ధరియింపుఁడుఁడు గాకప్రీతి
ననుఁబార్వతిఁజూచి హరుఁడునవ్వుచును, నానరవాగర్భంబు నుర్విపైఁ బెట్టెఁ
గొంతకాలముమోచి కొనియుండిధాత్రి, కాంతశంకరునకుఁ గడుభక్తిమ్రొక్కి
యవధారుకులగిరు లంబుధులేడు, వివిధంబులగుమహావృక్షముల్ నదులు
స్థావరంబులుమఱి జంగమాదులును, మోవంగనోపుదు మోదంబుతోడఁ
దగుగర్భమిదిమేను దాల్పంగఁజాల, నగసుతాధవదయ ననుఁగావుమనుచుఁ
జిలునవ్వుమోమునఁ జిందిడైవాఱ, నఱిమిఱినాగర్భమందుకశివుఁడు
వేయేండ్లుధరియించి వెసదానిఁబుచ్చి, నాయతినాకిచ్చెనట నేనువేయు
వరుసముల్ ధరియించి వారకయున్న, తఱినీవుపుత్రసంతానేచ్ఛనన్ను
గుఱిచివేఁడితిగాన కోరికదైవాఱ, ధరియింపుమనుచును దనచేతనున్న
వరగర్భఫలమును వాయుదేవుండు, గురుదయాంచితబుద్ధిఁ గోమలికొసఁగి
చనినవిస్మితసంతసమ్మందియింతి, తనమందిరమునకుఁ దానేగుదెంచి
ద్వాదశమాసముల్ తగఁజన్నపిదప, నాదటసుతుఁగాంచె ననురాగలీల
ఘనతపోమహిమచేఁ గన్నయాత్మజుని, గనుచాటుగానుండఁ గనుజాటువెట్టి
యంతఁబంధులుదేర నంజనాదేవి, కాంతారమునకేఁగఁగా వేఁకనతఁడు
శరభంబుగర్జించు చందంబుదోఁప, వరుసఁబేరాఁకట వాపోవుచుండి
భూరిజపాపుష్ప పుంజంబుకరణి, నారంగనుదయాద్రి యందొప్పుచున్న
చండాంశుఁబోడఁగని చటులవేగమునఁ, బండనువేఁడుకఁ బట్టంగనెగసి
యరుగనకభీమఘుంఘుమైమింటనరుగఁ, దరికించిసురసిద్ధదనుజసంఘములు
వైనతేయునకును వాయుదేవునకు, మానసంబునకునీ మారుతాత్మజుఁడు
నింతవేగముగలఁడితఁడుబాల్యమున, నింతవాఁడిటమీఁద నెంతవాఁడగునొ
యిట్టిసత్వంబును నిట్టిధైర్యంబు, నిట్టిశౌర్యముగాన మెవ్వరియందు
వినముగాననుచువిస్మయంబంది, కనుఁగొనుచుండంగఁ గడకతోనప్పుడు
కొడుకునువక్ష్మిలిగూడి వెన్దగిలి, వడివచ్చుచున్నయా వాయుదేవుండు
వీఁకనుష్ణాంశుని వేఁడిమినడుమ, దాఁకిశరీరంబు దపియింపకుండ
గమనవేగంబునఁ గలయఁగఁబొడము, చెమటచిత్తడిపాడిసేయుచుఁబోలయ
లీలనవ్వీరుండు లెక్కింపఁబెక్కు, వేలయోజనములు వెసనాక్రమించి
యవిరళగతిరశ్ములడరఁగైకొనక, రవిచేరనరిగెనా రవియువీక్షించి

బాలుండుగావునఁ బఱతెంచెఁగాని, పోలనీతఁడుదుష్ట బుద్ధిరాఁడనుచు
సారవిచారించి యంశుజాలముల, మారుతసుతుమేను మాఁడింపఁడయ్యె
నాభీలగతినప్పు డంజనాతనయుఁ, డాభానుబింబంబు నరుదారఁబట్టె
గ్రహణపర్వమునాఁడె కావునరాహు, వహిమాంశుఁ గబళింప నటకేగుదెంచి
దినకరుం డున్నయా తెఱఁగెల్లఁ జూచి, హనుమంతుఁడదలింప నతిభీతుఁడగుచుఁ
జంద్రార్కభయదుఁడై చలియించురాహు, వింద్రలోకమునకు నేగికొల్వున్నఁ
బురుహూతుఁ గనుఁగొని బొమలుగీలించి, పరుషవాక్యంబులఁ బల్కె రోషమున
రాకాసుధాకరు రవినమావాస్య, నాకాఁకటికి నీవునాఁడిచ్చి నేఁడు
నానోటకడివుచ్చి నాకేంద్రయొరున, కీనీకుచితమె యిపుడొక్కరాహు
నాకంటెమునుపోయి నలినభాంధవుని, గైకొనియున్నాఁడు కడిమితో ననిన
నాపల్కులకుమండి యాఖండలుండు, కోపరక్తాక్షుఁడై కొలువుచాలించి
కీలాకరాళమై కేలవజ్రంబుఁ, గ్రాలంగసంచిత గాత్రుఁడైపొలిచి
పన్నితెచ్చిన తనభద్రసామజముఁ, బన్నగాఁ గరిరాజపట్టంబుదాని
కైలాసగిరిఁబోలు గాత్రంబుదాని, నాలుగుకొమ్ముల నలినొప్పుదాని
ఘనతరోన్నతిమింటఁ గడచినయట్టి, యనువైన యౌన్నత్య మమరెడుదాని
మదములొల్కెడుదాని మదగంధములకు, ముదముతోఁ దుమ్మెదల్ మొగిమ్రోయుదానిఁ
బొందినరవిచేతఁ బూర్వాద్రిభంగి, సిందూరతిలకంబుచే నొప్పుదానిఁ
గనకరత్నములఁ బొల్చు ఘంటలదాని, ఘనతరోన్నతి మిన్నుఁ గడచినదాని
నైరావతము నెక్కి యధికతేజమున, నారాహుమున్నుగా నాదిత్యుకడకుఁ
జనుదేర నప్పుడా సైంహికేయుండు, ననతిదూరంబున హనుమంతుఁ గాంచి
వడిమీఁద బఱతేర వనజాప్తు విడిచి, కడిమి నతఁడు వానిఁ గనిపెట్టనెగసి
నంతకంఠీరవ మలుకతో నెగయ, నెంతయు వడిఁ బాఱు నిభముచందమున
నింద్రయింద్రా యంచు నెసఁగినభీతిఁ, జంద్రారి పఱతేరఁ జంభారి చూచి
సైంహికేయా భీతి సంచలింపకుము, సంహరించెదవీని సమరోర్వి ననుచుఁ
గమకింప మిక్కిలి లగ్గలికతో నతఁడు, నమితవిక్రమశాలియై సంభ్రమించి
యీపండు కడు దోర యిది సారమనుచు, నేపున నయ్యింద్రు నిభమున కెగసి
ప్రళయకాలమునాఁటి పావకుభంగి, బలువిడిఁ గవయు నప్పవనునిభంగి
వజ్రమహోజ్జ్వలజ్వాలలు నిగుడ, వజ్రంబుఁ గొని పూన్చివైచె వైచుటయు
నది దాఁకి దాపలి హనువెల్ల విఱిగి, యుదయాద్రిపైఁ గూలె నురుమూర్ఛతోడఁ

బుత్రు దైన్యముఁ జూచి పొడము నయ్యలుక, వృత్రారిపై నల్గి వేస గంధవహుఁడు
ప్రజలవందఱ యాగపశువులభంగి, నిజగతి నూర్పులు నిగుడంగనీక
యుగ్రుఁడై తనుసంధు లొండొండ విఱుగ, నిగ్రహించినవార నిశ్చేష్టులైరి
జగములన్నియు నవస్థానముల్లేక, నిగమశాస్త్రంబులు నెరపంగలేక
నిత్యకర్మంబులు నెరిఁ జేయలేక, యత్యంతశూన్యంబులై యుండిరంత
ఘుములు వెసఁగొంచు బద్మాయతాక్షి, యలరెడు వేడుక నాశ్రమంబునకుఁ
జనుదెంచి పల్లవశయ్యపైఁ గూర్మిఁ, తనయుండు లేమికిఁ దద్దయు వగచి
యెక్కడఁ బోయెనో యీకుమారకుఁడు, అకటాయంచు వాయడవిలోనెల్లఁ
ద్రిమ్మరి కానక ధృతిమాలితూలి, క్రమ్మినశోకాగ్ని గడునేగుచుండ.
భద్రేభగామిని పతియైనయట్టి, యద్రిచరశ్రేష్ఠుఁ డైనకేసరియుఁ
తనమనోవీథి నెంతయుఁ గాంచి చూచి, యనిలవరాత్మజుం డాయుదయాద్రిఁ
గందుకచంద్రికాగతి నొప్పు భాను, నందంబుగని ఫలంబను కాంక్షఁజేసి
యాఁకటిపెల్లున నటనీవు లేమి, సోఁకోర్వలేక నాసూర్యబింబంబు
బండని తలఁచి దోర్బలశక్తి నెగసి, చండాంశుకడ కేగి జంభారిచేత
హతుఁడయ్యెనని మఱి యటమీఁద నడుచు, కతయంతయును బ్రియకాంతకుఁ జెప్పి
యూరార్చి నెమ్మది నుండె నున్నంత, మారుతిచేతను మానముల్ దూలిఁ
బంధురతేజముల్ పరిపోయి దివిజ, గంధర్వయక్షరాక్షసముఖ్యులెల్లఁ
గడు భీతితోఁ గూడి కమలసంభవుని, కడకేగి వినతులై కరములు మొగిచి
మొగి బహుస్వేదజంబులు నండజములు, నొగి జరాయుజములు నుద్భిజ్జములును
ననఁగ నాలుగుజాతులైన జంతువులు, మునుమమ్ము నిర్మించి ముదముతో మాకు
వాయువులొగి నిచ్చి యాయుష్యములకు, వాయుదేవుని నధీశ్వరుఁజేసి తెలిమి
నాతండు మీయాజ్ఞ నఖిలజంతువుల, భాతిగానదిమొదల్ పాటించుచుండి
యే వెంటనో మాకు నింతనిగ్రహము, గావించె నిప్పుడా గంధవాహుండు
దేహగేహద్వార దేహళీసీమ, నూహింపలోపడి యుండుటఁజేసి
యవరోధమున నున్న యంతఃపురంబు, నువిదలయొలుఁగులు నూర్పులనలవె.
దేవప్రజానాథ దేవలోకేశ, మావిన్నపము విని మమ్మురక్షింపు
వాయుపీడితులమై వచ్చినమాకు, నీయుగ్రనిగ్రహ మిప్పుడువలదు
అనివిన్నవించిన నావాక్యములకు, వనరుహగర్భుండు వారితో ననియె
వినుఁడు మీరిట్లైన విధమెల్లఁ దెలియ, ననిలునకంజన యనుదానివలనఁ

గలిగెఁదనూజుఁడా కపిబాలకుండు, ఫలకాంక్షనాదిత్యుఁ బట్టఁబోవుటయుఁ
గనిరాహుదేవేంద్రు కడకువేగంబ, చనినేఁడునూతన స్వర్భానుఁడొకఁడు
భానుఁబట్టినవాఁడు పర్జన్యవచ్చి, వానినివారింప వలయునీవన్నిన
గాసిల్లి యతఁడున్న కడకేగుదెంచి, వాసవుఁడురుఘోర వజ్రఘాతమునఁ
బరవశుఁగాఁజేయఁ బవనుఁడా తెఱఁగుఁ, బరికించితనయునిపైఁ గూర్మిగలిగి
బలసూదనుఁడు లోకపాలుఁడుగాన, బలభేదికెగ్గుగాఁ బ్రజలఁబీడించి
యశరీరిమైచొచ్చి నఖిలజంతువుల, వశగతిఁబవనుండు ప్రాణముల్ బలము
పవనుండు ధాతుసంబంధకారణము, పవనప్రభావంబుఁ బరికింపనరుదు
భువనత్రయాధారభూతమయుండు, పవనుండు లేకున్నఁ బడుఁ శరీరములు
కావునఁబవనుఁడు కలుషించినప్డు, జీవులకేవెంట నేమంబుగలుగు
మీరిప్పడూర్పుల మెలఁకువలేక, యూరకనిలువెఁడియున్న భూజముల
గతినున్నగతిసదాగతిగానఁబోసి, గతిఁబడుతొల్లింటి గతిసెల్లగతులు
మనమందుఁబోవుట మతివిచారింప, ననువైన తెఱఁగంచు నప్పుడుకదలి
సర్వగీర్వాణులు సర్వగుహ్యకులు, సర్వగంధర్వులు సర్వరాక్షసులు
సర్వయక్షులుమఱి సర్వసంయములు, సర్వప్రజలుఁగొల్వ జలజసంభవుఁడు
పవనుపాలికినేగఁ బవనుఁడునచటఁ, బవిఘాతమునఁజాలఁ బరవశుఁడైన
కొడుకునుదానెత్తుకొనివిషాదమునఁ, గడుఁగలంగుచుబ్రహ్మ గతిసంభ్రమమునఁ
జక్కంగనెదురుగాఁ జనుదెంచిమ్రొక్కె, మ్రొక్కిన నాచతుర్ముఖుఁడు మోదించి
యనిలతెమ్మనిపల్కి యతఁడెత్తుకొనిన, వనచరార్భకు పారవశ్యంబుఁజూచి
యినమయూఖములకు నిందురశ్ములకు, ఘనతరస్నేహంబు గలిగెనోయనఁగ
నవముద్రికారుచుల్ నఖరచంద్రికలు, నవిరళస్థితినొప్ప హస్తాంబుజమున
నంగసమ్మార్జనమల్లనచేయ, సంగతప్రాణుఁడై చయ్యననతఁడు
నలువయంటుటఁజేసి నలిఁదేఱిపొలిచె, జలముచేఁబొదలిన సస్యంబుకరణి
నంతనందనుఁజూచి యంతరంగమున, నంతయంతయుఁబాసి వాయుదేవుండు
ముదమారజగములు మునుపటియట్ల, వదలకప్రజలందు వర్తింపఁదొడఁగెఁ
బ్రజలునాదురవస్థఁ బాసిమోదించి, నజుఁడప్పుడనిలజు నలరింపఁదలఁచి
సురలనందఱఁబిల్చి సురరాజయముఁడ, వరుణుఁడయీశాన వైశ్వానరుండ
ధనదుఁడచెప్పెదఁ దగుహితంబొకటి, వినుఁడుమీరందఱు విమలచిత్తములఁ
గడకనీశిశువొక్క కార్యంబుమనకుఁ, గడుఁబ్రియంబున మీఁదఁగావింపఁగలఁడు

గారవంబున నీకపితృమారుతకు, మానుగా వరములు మనమిత్తమనియె
సర్వప్రపంచప్రియమంది యంజనాతనయుఁ, గనుఁగొనితన వజ్రఘాతంబువలన
హనువక్కువిఱుగుట నఖిలలోకములు, హనుమంతుఁడనుపేర నధికుఁడై పరఁగ
నావిధంబిచ్చి వజ్రఘాతమునఁ, జావులేకుండంగ శతమఖుఁడపుడు
దండహస్తుఁడు కాలదండంబుచేత, దండిమృత్యువుచేత దండింపఁబడక
యెన్నఁడు రోగంబు లెవ్వియు లేక, యున్నతశుభమూర్తి నుండంగనిచ్చె
దయతోడ వరుణుండు తనఘోరపాశ, చయముచే జలముచేఁ జావుండనిచ్చెఁ
ధనదేశుఁడన యాయుధంబులచేత, మొనసిచావకయుండ ముక్కంటియిచ్చెఁ
గరమొప్పనగ్నియుఁ గనకకుండలము, లరుదైనకచ్చడ మఖిలతోనొసఁగెఁ
దనగద తాఁకున ధరగూలకుండ, ననినసాధ్యుఁడుగాఁగ యక్షేశుఁడిచ్చె
మునుమిడినేర్పుతో మునువిశ్వకర్మ, తనయొనర్చిన యాయుధంబులచేత
మరణంబు లేకుండ మన్నించియిచ్చెఁ, గరువలిబిట్టలకుఁ గమ్మవేడ్కతోడ
నిరవువిద్యాభ్యాస మెన్నఁడుసేయ, మతిఁగోరునాఁడు సమస్తశాస్త్రములు
ననువనుగవచ్చునట్లుగానిచ్చెఁ, దనతోడి తేజంబుఁ దగభానుఁడిచ్చె
మఱియుఁ దక్కినసురల్ మారుతికపుడు, వరములీరీతిని వరుసనిచ్చుటయుఁ
బాయనిమునిశాపభయము లేకుండ, నాయువగ్గలముగా నజుఁడిచ్చెనిచ్చి
యనిలునిగనుఁగొని యనఘ నీసుతుఁడు, వనచరశ్రేష్ఠుండు వరకీర్తిఘనుఁడు
వసహాయశూరుండు నసమానబలుఁడు, పసగల్గువాఁడు విద్వాంసుండు మఱియు
నవివాక్యసత్త్వుండు ననినజేయుండు, ననుపమతేజుండునై వ్రాలఁగలఁడు
కామరూపము కామగమనంబు నెపుడు, కామించునప్పుడు కల్గునీతనికి
రామచంద్రుఁడు లోకరక్షకుఁ బూని, యామినీచరుల రూపడఁగించునాఁడు
జయము రామునకును సమరంబులోన, భయము రావణునకుఁ బాటించునితఁడు ;
కడునద్భుతములైన కడిదికార్యములుఁ, గడిమిమైఁ బెక్కులు గావింపఁగలఁడు
విజయంబులితనికి వినుమంచుఁ బలికి, నిజలోకమునకేగె నీరజాసనుఁడు
నమరులు తమతమ యావాసములకు, నమరంగఁజనిరంత నా సమీరణుఁడు
నందనుఁగొనియంజనాదేవికడకు, నందితహృదయుఁడై నలినేగుదెంచి
సుతునిచ్చి వరములు సురలు నీసుతున, కతిమోదమున నిచ్చిరని యెఱిఁగించె
నంత శైశవమున నంజనాతనయుఁ, డంతంతఁ జని తాపసాశ్రమంబులకు
మునుల కృష్ణాజినంబులు వల్కలములుఁ, గొని వృక్షశాఖలఁ గ్రుమ్మరుచుండి

గపిరాజు కడుఁ బెద్దకాలంబు నీతి, నిపుణుఁడై రాజ్యంబు నెమ్మితోఁ జేసి
యమలోకమునకు నరిగినపిదప, నమరంగ మంత్రజ్ఞులగు మంత్రివరులు
వానరరాజ్యంబు వలనొప్పఁజేయ, భాను తేజుని వాలిఁ బట్టంబుఁగట్టి
రాలేఁడు గావించు నధికారమునకు, భాతిగా సుగ్రీవుఁ బతిఁజేసిరంత
నగ్నికి గాలికి ననుకూలవృత్తి, నగ్గలంబుగ నెయ్యమైనచందమున
వనజాప్తసుతునకు వాయుపుత్త్రుండు, మనమున నరలేని మంత్రియైయుండ
నాకతమునఁ వైరంబు వృత్తి, శూరుఁడౌ వాలికి సుగ్రీవునకును
బ్రాలిన గడిమిమై వాలి సుగ్రీవు, నాలంబులోపల నదిమొదలొ గాఁగఁ
బరిభవింపఁగఁ జూచి భానుపుత్త్రునకుఁ, బరమాప్తుఁడయ్యు నీపవననందనుఁడు
నీతఁడు నిజశక్తి యెఱిఁగి మార్కొనిన, నితనితోఁ బోరఁగ నెవ్వరు గలరు
వనములఁ గలఁగించు వాయువుభంగి, కనలి లోకము లేర్చు కాలాగ్నికరణి
నొగి ప్రజాసంహార మొనరించు జముని, పగిదిఁ జేర్చినయట్టి పావనితోడ
వాలినానెవ్వఁడు వాయుపుత్త్రుండు, ఘోరాక్షునైనను బంధింపఁగలఁడు
బాహుబలోత్సాహ పటువిక్రమాదు, లూహింప నితనికి నొప్పు లోకముల
జలజబాంధవుచేత శబ్దశాస్త్రంబు, వెలయంగ నీతఁడు వినియెడునాఁడు
ఉదయాస్తనగముల నుగ్రాంశు తేరు, వదలక కనకాద్రి వలఁగొని తిరుగ
నా తేరుముందట నాభీలరశ్మి, లాతతగతిఁ దాఁక నభిముఖుండగుచు
నెరించి రవితోడఁ జరియించువాఁడు, ఘోరంబుగా నభోగోళమధ్యమున
హితబుద్ధిఁ దపముల నెల్లశాస్త్రముల, ప్రతివాఁడు విను బృహస్పతియు నాతనికి
హనుమంతు వరెఱాన యది చెప్ప నరుసు, మనుజేంద్ర రావణు మర్దించుకొరకు
యనిమిషు లూహించి యవనిలోఁ భాను, తనయుండు నింద్రుండు తారుండు నలుఁడు
గజుఁడు గవాక్షుండు గంధమాదనుఁడు, విజితవిరోధులు ద్వివిదమైందవులు
శూరాగ్రగణ్యుండు జ్యోతిర్ముఖుండు, వీరాదిగా కపివీరులైరనిన
భూలోకపతి మునిపుంగవుఁ జూచి, వాలిసుగ్రీవులేవనితనందనులు

వాలిసుగ్రీవులయు ఋక్షవిరజునియు వృత్తాంతము.

యా ఋక్షవిరజుండు నతఁడెట్టివాఁడు, గారవంబునన్న ఘటజన్ముఁడనియె
నావనంబున నొక్కనాఁడు నారదుఁడు, భూవర వచ్చిన పూజఁగావించి
వాలిసుగ్రీవుల న్వారిజన్మంబుఁ, బోలంగ వినఁ బ్రీతిపుట్టెడు ననుచుఁ
దప్పకేనడిగినఁ దాపసోత్తముఁడు, చెప్పినకథ నీకుఁ జెప్పెద వినుము.

అఖిలనిర్జరసేవ్యమగు మన్న మేరు, శిఖరేంద్రమధ్యమశిఖరంబునందు
జానుగా యోజనశతయాత్రభూమి, మానితంబుగ సభామండపంబమరు
నచట యోగాభ్యాసమరవిందగర్భుఁ, జడలితుఁడై సేయునప్పుడాతనికి
వెలువడుకన్నీరు వెసఁ గేలఁబుచ్చి, యిలమీఁద విడుచుడు నెసఁగు తేజమున
వినుతింపఁదగఋక్షవిరజుఁడనంగ, వనచరుఁడయ్యె నవ్వానరోత్తముని
వనజసంభవుఁడును వాత్సల్యమొప్పఁ, గనుఁగొని కారుణ్యకలితుఁడై పలికె
నిఖిలదేవతలకు నిలయమైయునికి, సుఖతరంబైన యీసురభూధరంబు
పాలుచునిందలివనంబుల కందమూల, ఫలభోజులై మమ్ముఁ బన్నుగాఁగొల్చి
కొనుక నీవుండుము కొంతకాలంబు, కడుమేలు సిద్ధింపఁగలదు నీకనిన
నెలమినీయానతి నెడపక చేయఁ, గలవాఁడ నేనును గడుభక్తి నొక్క
శివిజాద్రికలయంగఁ దిరిగి పక్వంబు, లవుఫలంబులు దిని యతితృప్తుఁడగుచుఁ
బరిపక్వఫలములుఁ బరువంపువిరులుఁ, బరువడిఁ గొనివచ్చి పంకజాసనుని
ననిశంబు సాయంతనార్చనవిధుల, మనమారఁ గొలుచుచు మఱియొక్కనాఁడు
అంగదుఁడుదకపానార్థ ముత్తరపు, శృంగంబునకుఁబోయి చెలువొందుచుండు
నీరజోత్పలముల నెనయుగంధముల, వారక దిక్కులు వాసించుదాని
కలహంససారసకారండవాది, జలపక్షిరవముల సరిఁ జెల్లుదానిఁ
బహుతలంపులకెంపు ప్రకటంబుగాఁగఁ, ద్రిదివాంగనలచేతఁ దేలిన దాని
మధుపానమదలోల మధుకరావళుల, మధురగానంబుల మానైనదాని
తంగత్తరంగల రాలుపుష్పాళ్లు, బ్రుంగుఁడై వెలయంగఁబోలు పాఱుదానిఁ
గనునొప్పుగలయొక్క కమలాకరంబుఁ, బొడఁగని చేరంగఁబోయి తీరమున
నాపోవఁ బ్రక్షాళితాంగుఁడై జలము, లాసివడుఁబుగ్రోలి యుదకమధ్యమునఁ
దననీడఁ బొడఁగని తన్నుఁ గైకొనిన, వనచరుఁడెవ్వఁడో వైరిగాఁబోలు
వీనిఁబట్టెదనంచు వెసఁ జొచ్చి యలుక, మానసంబునఁ బట్టి మడువులో నుఱికి
మునిఁగి లోపలనెల్ల మునిమిడి వెదకి, తననీడగానక యప్పైఁబొమ్మనుచు
జలజాకరస్త్రీకి జంగమత్వంబు, గలిగినదోయన నొక్కసంతసమొందెడ నా
మెఱుఁగునిల్చినభంగి మెఱయు నంగమును, నెఱులొగిగిరినను నీలకేశములు
పొడవైనముక్కును బోలుపాదమ్ములు. నిడువాలుగన్నులు నిద్దంపుమోవియు
మెఱుగారుచెక్కులు మొల్లనినగవు, చిఱునవ్వుచుల బాహుమూలములు
తియ్యకెమ్మోవియు దృష్టులింపొప్పు, నొప్పుల చన్నులుం నెపప్పుమేపయు

నెఱిఁగొన్న చన్నులు నిమ్నోదరమును, చిక్కటిఁబ్రాఁడివల్లిపిఱుఁదు సొన్నాటి
లలితగతింబొనులలితాంఘ్రియుగము, కిసలయంబుల నవ్వు కెంగేలుగవయు
ననఁటిబోఁదియలట్టు నమరుపెందొడలు, వనజసోదరమైన వదనంబుగల్గి
సకలాంగలావణ్య సౌభాగ్యములను, సకలలోకములందు సరిచెప్పరాక
కొలనితీరంబునఁ గొమరారుచున్న, యెలదీఁగెపగిది నయ్యేలనాఁగ యొప్పి
నంతపద్మజుఁ గొల్చి యందునాఁడింద్రుఁ, డెంతయుముదముతో నేగుదేరఁగను
జలజాప్తుఁడును శరచ్చంద్రికావిమల, జలపూర్ణమైన యాజలజాకరంబు
నుపరిభాగముచేర నొగిసురేంద్రుండు, తపనుఁడు నప్పుడాతన్వంగిఁ జూచి
దర్పకావేశంబు దనరుచిత్తముల, దర్పించికదియంగఁ దమకించునెడను
స్ఖలితరేతస్కులై కాంక్షలుదీఱి, నలుపనొల్లక నంగసంగసౌఖ్యములు
బలభేదివలన వెల్వడినవీర్యంబు, చెలువొందనయ్యింతి శిరముపైనుఱికి
వాలంబుపడి యుంగ వడినొఱలఁగాన, వాలినానుదయించె వ్రాలుతేజమున
నంచితమతి నింద్రుఁడాతనూజునకుఁ, గాంచనమాలికఁ గడుఁబ్రీతినిచ్చి
సురలోకమునకేగె సూర్యవీర్యంబు, పరికింపగ్రీవంబు పయినొఱలఁగాన
నుగ్రాంశువకు నత్తెలోదరివలన, సుగ్రీవుఁడనియెడు సుతుఁడు జన్మించె
నంతనాతనిజూచి హనుమంతుతోడ, సంతసంబున నిష్టసౌఖ్యంబుఁజేసి
వినుతతేజంబున విలసిల్లుచుండు, తనయుఁడవీవంచు దయతోడఁ బలికి
తపనుండు కంపర్పదర్పాపహాతికి, నపరాబ్ధిఁగ్రుంగకసరిగినట్లరిగె
భానుఁడస్తముఁబొందు ప్రథమాద్రికరుగ, మానుగాఁదనతొంటి మగరూపుగలుగ
విగ్రహోగ్రుఁడు ఋక్షవిరజుఁడా వాలి, సుగ్రీవులనియెడు సుతులఁదోకొనుచుఁ
గాయరూపంబులు గైకొననేర్చు, నామహావానరులగువారిఁ జూను
దేవబలమ్మృతంబు దృష్టవోఁద్రావు, కైవడిఁ దేనియల్ కడుఁబ్రీతిఁద్రావి
చనుదెంచి మ్రొక్కిన చతురాననుండు, తనయులతో నొప్పు తనపుత్త్రిఁ జూచి
వినులకింపయిన విమలవాక్యముల, మానసంబలరింప మదివిచారించి
యింకగకుణవత్తుఁడితఁడంచునొకని, కింకరునీక్షించి కృపతోడఁ బలికె
నిర్మాణనిపుణత నెఱయంగవిశ్వ, కర్మనిపంపునఁ గనువొప్పఁగాక
యకలంకమణికాంచనాదులఁబొల్చు, మరకతతోరణములు మహితసాధనములు
మేడలుమాడువుల్ మించుబుట్టించు, క్రీడావనంబులుఁ గృత్రిమాద్రులును
మహనీయకాంచన సోపానపంక్తు, లురుదైనవాకిళ్లు నమరువీథులును

ఘనమణిమయమగు కడిఁదిశిల్పములు, అనువందఁ గిష్కింధయను పట్టణంబు
వెరవున నిర్మించి వీరవానరులఁ, బోరనందఱ నేకులఁ బుట్టించినాఁడ
వప్పురంబున కతఁ డధిపతియైన, నొప్పారఁగ రక్షించు నోగిఁ దరుచరుల
నటుగాన నతనితో నటకు నీవరిగి, పటుపరాక్రములైన ప్లవగపుంగవులఁ
బ్రియమున నందఱఁ బిలువంగఁ బంచి, నయమున మన్నించి నాపలుకఁ జెప్పి
యద్రిచరశ్రేష్ఠు లనుమతింపంగ, భద్రకిరీటాతపత్రాదు లమర
విపులపీఠంబున విలసిల్ల నునిచి, కపిరాజ్యపట్టంబుఁ గట్టు మీతనికి
గిరిచరాధీశుఁడై కిష్కింధ కతఁడు, పరిపాలనప్రౌఢిఁ బరగుఁగాకనుచుఁ
బనిచె నాతండును బ్రహ్మవాక్యంబు, విని తనూజులతోడ విలసిల్లుచున్న
యాఋక్షవీరుని నతిభక్తిఁ గొలిచి, గారవంబున నేగి కపిపుంగవకు
నజువాక్య మెఱిఁగించి యాతఁ డాతఁడని, ప్రజలొప్పఁ గిష్కింధఁ బట్టంబుఁ గట్టెఁ
బట్టాభిషిక్తుఁడై బ్రహ్మనందనుఁడు, పట్టి సిరులతోడఁ బట్టణం బమర
సంతసంబునఁ దన్ను సకలవానరులు, నెంతయుఁ గొలువంగ నెల్లకార్యములు
నోజ మంత్రులతోడ నొగి విచారించి, రాజనీతిజ్ఞుఁడై రక్షానురక్తి
నెల్లదిక్కులయందు నెప్పుడు నాజ్ఞ, చెల్లంగ రాజ్యంబు సేయుచు నుండెఁ
గమలాప్తకులవర్య ఘనతేజులైన, యమరేంద్రసుతునకు నర్కపుత్రునకు
వినుతికెక్కిన ఋక్షవీరుఁడు మొదల, జననియై యటమీఁద జనకుఁడైనాఁడు
ఈపుణ్యకథఁ బ్రీతి నెవ్వఁడు సెప్పె, నాపుణ్యునకు విన్నయట్టిపుణ్యునకు
మానుగా సిద్ధించు మహితపుణ్యములు, గాన రాఘవ నీకుఁ గళ్యాణమనిన
సౌమిత్రి సహితుఁడై సంతోషమంది, యామునీశ్వరునితో నవనీశుఁ డనియె
వాలిసుగ్రీవులు వాసవార్కులకు, భూలోకవినుతులై పుట్టిన తెఱఁగు
పరికింప నురుబాహుబలపరాక్రమము, లిరువురందును గల్గు టేమి యచ్చెరువు
మునినాథ యీకథ ముదమార నీవు, వినుపింప నీచేత వింటినే ననిన
నింకొకకథ నీకు నెఱిఁగింతు వినుము, లంకేంద్రదమన యాలంకేశ్వరుండు
పరమపావన సీతఁ బట్టిన దాని, కరయంగ గారణం బదియొండు గలదు

రావణుఁడు సీతను బట్టుటకుఁ గారణము

అది నీకుఁ జెప్పెద నాతెఱంగెల్ల, విదితంబుగా నీవు విను మొకనాఁడు
కృతయుగంబున దశగ్రీవుండు జగము, నతిభీతిఁ జెంద నెల్లెడఁ గ్రుమ్మఱుచు
సాలంగ బ్రహ్మణుఁడైన సనత్కు-, మారుఁ గన్గొన నేగి మహానియమాంత

సకలాంకనతియున్న యతనికి మ్రొక్కి, ముకుళితహస్తుఁడై ముందట నిలిచి
వినయంబుతోఁ బల్కె విశ్వలోకముల, ననఘ నీవెఱుఁగని యర్థంబు లేద
యకుటిలబుద్ధి నేనడిగెదఁ గాన, సకలంబు నెఱిఁగింపు చతురాస్యతనయ
యమరులకంటె సత్త్వాధికుం డెవ్వఁ, డమరులెవ్వనిశక్తి నడఁతురు రిపుల
నిమ్ములను జనంబు లెవ్వనిఁ గూర్చి, నెమ్మిఁ గావింతురు నిఖిల భూసురులుఁ
బరమయోగీంద్రులుఁ బరిపూర్ణబుద్ధి, పరఁగంగ నెవ్వని భావింతు రెలమి
యాతఁడు నావశకంతు వందుఁ దలంపు, మనమున నెఱిఁగి యమ్మహాత్ముఁ డనియె
బ్రహ్మాదిమునులైన పరమయోగులకు, బ్రహ్మాదిసురలకుఁ బరికించి చూడ
నెవ్వనియుత్పత్తి యెఱుఁగరాకుండు, నెవ్వఁడు లోకంబు లెల్లఁ బాలించు
నఖిలంబు దేవాసురాదు లెవ్వనికి, వినతు లెవ్వనినాభి వేధ జన్మించె
సచరాచరములైన జగములు బ్రహ్మ, రచియించు నెవ్వాని రమణీయశక్తి
నమర నెవ్వనికైంకి రఖిలదేవతలు, నమృతంబుఁ ద్రావుచు నధ్వరంబులను
నతఁడు నారాయణుం డావిష్ణుమహిమ, మతినివర్ణింప సమర్థుఁ డెవ్వాఁడు
పరతత్త్వవేద్యమై పాంచరాత్రాది, పరమాగమంబుల బహుపురాణముల
సకలవేదంబుల సకలశాస్త్రముల, సకలయోగీంద్రులు చర్చింతురతని
నమరాభిజాతులౌ నఖిలరాక్షసుల, సమరంబులోపల సమయించుకొఱకుఁ
గేముల నసిగదాఖడ్గాదులమర, ధరియించియుండు నాదానవాంతకుఁడు
నన విని దశకంఠుఁ డావాక్యములకు, మనమున నరుదంది మఱియు నిట్లనియెఁ
జక్రిచే రణభూమిఁ జచ్చినవారి, విక్రమంబులవేల వినుతింప నేల
మఘవైరిచే నాజి మరణమై చన్న, యధిపుఁ డేగతిఁ బొందు నదియెఱిఁగింపు
నావుడు విని యాసనత్కుమారుండు, రావణు వీక్షించి రజనీచరేంద్ర
యితరుచే రణభూమి నీల్గినయట్టి, ధృతిమంతులకుఁ గల్గుఁ ద్రిదివసౌఖ్యములు
త్రిదివోపభోగముల్ దీరినపిదపఁ, దుదలేనిజన్మాదిదుఃఖముల్ గల్గు
విష్ణుచేఁ జచ్చిన వీరోత్తములకు, విష్ణులోకము నిత్యవిభవమై చెల్లుఁ
బుండరీకాక్షుండు భూరికోపంబు, నొండొకవరమును నూహింప సరియె
దనుజారికోపంబుఁ దపముశత్రులకు, వినుమంచుఁ జెప్పిన వింశతిభుజుఁడు
వారక యాదైత్యవైరితో వైర, మేరూపమునఁ గీర్తిహేతువు నాకు
నిటుమీఁద నాతెఱంగేయుపాయముల, ఘటియించునోయని కడువిచారింప
నామహాయోగియు నాతలం పెఱిఁగి, యామినీచరనాథ యనుమానముడుగు

కమలనాభుఁడు నిన్నుఁ గయ్యంబులోన, సమయింపఁగలఁడన్న సంతోషమునఁ
యెట్టివాఁడసురారి యెఱిఁగింపుమనిన, నిట్టివాఁడని చెప్ప నెవ్వరికేని
యైన నేనెఱిఁగినయంత చెప్పెదను, వీనులారఁగ నీవు విందుగాకనుచు
నాదినారాయణు నాద్యంతరహితు, వేదవేద్యుని సర్వవిభుఁ జెప్పఁదొణఁగె
దేవదేవుఁడు సర్వదేవతారాధ్యుఁ, డావిష్ణుఁ డప్రాప్యుఁ డప్రమేయుండు
నవ్యక్తుఁడ సమానుఁడ వికారుఁడ భవుఁ, డవ్యయుఁ డతిసూక్ష్ముఁ డధికాధికుండు
పుణ్యుఁడ గణ్యుండు పురుషోత్తమాది, పుణ్యనామంబులఁ బొలుపారువాఁడు
దేవియై యిందిరాదేవి గొల్వంగ, శ్రీవత్సలాంఛన శ్రీ చెన్ను మిగులఁ
బీతాంబరం బొప్పఁ బృథులనీరదము, భాతియై యమరంగ భాసిల్లువాఁడుఁ
బోరిభూతకోట్లను బుట్టింపఁ బెంప, విరియింపనొకరుఁడె వెరవైనవాఁడు
పుణ్యాశ్రమంబులఁ బుణ్యదేశములఁ, బుణ్యవనంబులఁ బుణ్యవృక్షములఁ
బుణ్యపురంబులఁ బుణ్యశైలములఁ, బుణ్యసరిత్తులఁ బుణ్యతీర్థములఁ
బుణ్యకాలమ్ములఁ బుణ్యదానములఁ, బుణ్యవ్రతంబులఁ బుణ్యకర్మములఁ
బుణ్యయాగంబులఁ బుణ్యభాగములఁ, బుణ్యయోగంబులఁ బుణ్యభావములఁ
బుణ్యతంత్రంబులఁ బుణ్యమంత్రములఁ, బుణ్యసత్ఫల నెప్పుడునుండువాఁడు
ఆపుండరీకాక్షుఁ డచ్యుతుఁడతఁడు, రూపింపఁ దేజస్స్వరూపమైయుండు
ఘోరాక్షుఁడై యుండు బ్రహ్మయై యుండుఁ, గాలాగ్నియై యుండు గగనమై యుండు
వాయువై యుండును వటభూజపత్ర, శాయియై తానుండు శరధిమధ్యమునఁ
బావనుఁడై యుండుఁ బ్రణవమై యుండు, సావిత్రియై యుండు సత్యమై యుండు
దపములై యుండుఁ దత్ఫలములై యుండు, జపములై యుండుఁ దొల్చదువులై యుండు
బుడమియై యుండుఁ బైపాడవులై యుండుఁ, బుడమికి నాధారభూతుఁడై యుండు
నొడలుగైకొనకుండు నొడలిలోనుండు, నొడయుఁడై బ్రహ్మములాగిఁ గొల్వను
గను బెక్కులగు బ్రహ్మకల్పములు గడవఁ, గడపట నొకటఁ గడలేకయుండు
నింద్రుఁడై యుండు దినేంద్రుఁడై యుండుఁ, జంద్రుడై యుండును శమనుఁడై యుండు
లోనుండు వెలినుండు లోకజాలముల, జానుగా వ్యాపించి సందులేకుండు
భక్తిభావమునకుఁ బద్మజాదులకు, యుక్తి నప్పరమేశు నూహింపరాదు
తర్కంబు గెలుపును తత్త్వంబు విడిచి, కర్కశమతులైన కాతరాత్ములకు
హరిపదంబతిదూరమైయుండు భక్తి. పరులైనవారికిఁ బ్రాపింపవచ్చుఁ
దరళభావమునకుఁ దనుప్రాణములు, భరితవిజ్ఞానాగ్ని భస్మంబు సేయు

భాగవతోత్తముల్ పరమవైష్ణవులు, యోగతత్త్వజ్ఞులగాంచుకొలిచినవిష్ణు
యామినీచరనాథ యాజగన్నాథు, తామసివై పొందఁదలఁచి తేవినుము
అనఘుఁడు త్రేతాయుగాదినిక్ష్వాకుఁ, డను రాజపుంగవు నన్వయంబునను
దశరథుఁడనుపేరిధరణీశ్వరుండు, విశదోరుకీర్తులు వెలయజన్మించు
నాసత్యసంధుఁడు కాజానుభుజుఁడు, భాసురాకారుఁడు పటుపరాక్రముఁడు
నూర్జితసత్త్వుఁ డత్యుగ్రతేజుండు, దుర్జయుండును వైరిదుర్నిరీక్షుండు
నతిగభీరుండును నధికశూరుండు, మతిమంతుఁడును సత్యమధురవాక్యుండుఁ
గోదండచతురుండు ఘోరదివ్యాస్త్ర, వేదియు జగదేక వీరుండునైన
రాముఁ డయ్యాదినారాయణమూర్తి, భూమండలంబునఁ బుట్టంగఁగలఁడు
సిరియును భూపుత్రి సీతనాఁ బుట్టి, గురుమతి జనకుని కూఁతురై పెరిఁగి
రూపలక్షణగుణరుచిర తేజముల, దీపించి యారాము దేవిగాఁగలదు
ఆలవిరాఁదఁ దనకూర్మి యనుజన్ముఁడైన, చటుల విక్రమశాలి సౌమిత్రి గొలువ
పరమపాతివ్రత్యభవ్యశీలముల, నిరుపమస్థితిఁ దోడునీడయుఁ బోలె
నామహీసుత తోడ నరుగుదేరంగ, రాముఁడు దండకారణ్యంబునం బోఁ
దనతండ్రియయియున్న దశరథు నాజ్ఞ, సముచిత మునివృత్తిఁ జరియింపఁ గలఁడు
అవనిని రఘునాథ యంతరంగమున, ననురాగమును బొంది యారావణుండు
మదగర్వమెసఁగంగ మసలి సీతోడఁ, గదన మెప్పుడు సేయఁగాఁ గలుగునో యనుచు
సర్వలోకములందుఁ జరియింపుచుండె, సర్వేశ్వరుఁడవీవు సహాయుఁడుంచితతని
వనిన నారదమౌనిఁ డావాక్యములకుఁ, దనలోన వెఱఁగంది తలయూఁచి పలికె
విజ్ఞానసంపన్న విశ్వలోకముల, నజ్ఞాతమగుధర్మమది నీకు లేదు
పరపడి పౌలస్త్యపతియేమి చేసె, నదియుఁ జెప్పుము గాక యన నిట్టులనియె
జననాథ నీచేత సమరంబులోనఁ, దునియలై పడి ముక్తి దొరకొందుననుచు
ఘనబాహుఁడగు పంక్తికంఠుఁడు సీతఁ, గొనిపోయెనని చెప్పి కుంభసంభవుఁడు
నరనాథు నీక్షించి నగరాజమైన, సురమహీధరముపై సురలు సిద్ధులును
మునులు గంధర్వులు మురమంది వినఁగ, ననిమిషముని ముఖ్యుఁడైన నారదుఁడు
నాకుఁ జెప్పినకథ నరలోకనాథ, నీకుఁ జెప్పెద నీవు నెమ్మితో వినుము

—••◆ నారదప్రేరితుఁడై రావణుఁడు శ్వేతద్వీపమునకుఁ జనుట. ◆••—

బాహుదర్పితుఁడైన పంక్తికంధరుఁడు, సాహసంబున నిశాచరులతోఁ గూడి
యెల్లెడఁ దిరుగుచు నెవ్వరుద్ధతులు, బల్లిదులెవ్వరు భండనంబునను

ధరణీశ రాక్షసదనుజగంధర్వ, సురవర్గములలోన శూరులెవ్వారు
వారున్నయెడలకు వడిసెత్తిపోయి, వారిఁబోరికిఁ బిల్చి పరగర్వియగుట
భయమెందుఁగానక భయదసంగ్రామ, జయకాముఁడై యట్లు చరియించుచుండ
బ్రహ్మసన్నిధినుండి బ్రహ్మనందనుఁడు, బ్రహ్మవర్చసమహోద్భాసినారదుఁడు
నొండొకరవిభంగి నురుదీప్తిమేఘ, మండలోపరిభాగమార్గంబునందుఁ
జదలెల్ల వెలుఁగంగఁ జనుదేరఁ జూచి, యెదురుగాఁ జని వానినింపారఁ బలికె
లోకపూజితసర్వలోకజ్ఞ బ్రహ్మ, లోకంబు మొదలైన లోకంబులెల్లఁ
జూచినాఁడవు నీవు శూరులబలిమి, నేచినపురుషులు నేయందుఁ గలరు
కడకతో మద్భుజాకండూతివోవఁ, దొడరికయ్యము వారితోఁ జేయవలయు
నావుడుఁ దలపోసి నారదుండనియె, రావణ నీమనోరథసిద్ధి వినుము
చెప్పంగఁదగు దుగ్ధసింధువుపాంత, నొప్పు శ్వేతద్వీపమొకటి గలదు
కనుఁగొనఁగా నందుఁ గలవీరులెల్లఁ, దనుకాంతిమై సుధాధాముఁ బోలుదురు
అతులప్రమాణంబులగు శరీరములు, నతిదీర్ఘబాహులు నతులసత్త్వములు
నురువిక్రమంబులు నుగ్రతేజములుఁ, బరుషనాదంబులు భయదరోషములు
నచలధైర్యంబులు నమరవర్తింతు, రచటికిఁ జనుమన్న ననియె వెండియును
చేయాగమే పుణ్యమే యుగ్రతపము, ధీయుక్తిఁ జేసి యాదివిని బుట్టుదురు
మునినాథ యెఱిఁగింపు ముదముతో నాకు, ననుడు నయ్యనఘాత్ముఁ డనియె నాతనికి
విజ్ఞానమయమనోవీథి నూహింప, నజ్ఞానులకుఁ జూడ నతిదుర్లభంబు
యుక్తిభేదములెల్ల నొండొంటఁ దెలిసి, భక్తి నారాయణ పరతంత్రులగుచు
నేకనిష్ఠావృత్తి హృదయంబులోనఁ, జేకొని హరియందుఁ జిత్తంబు నిలిపి
హరికథాశ్రవణంబు హరికీర్తనంబు, హరిపదధ్యానంబు హరినామజపము
హరిమహోత్సవమును హరినిరీక్షణము, హరిసేవనముఁ దక్కనన్యంబు లేని
హరిభక్తులైనవారందుఁ బుట్టుదురు, ...
అసురారిచే నాజిహతులైనవారు, నసమానసౌఖ్యంబులందుఁ బొందుదురు
వినుమంచుఁ జెప్పిన విస్మయంబంది, తనలోననూహించి దశకంధరుండు
మదవృత్తిఁ దద్ద్వీపమార్గంబు చనఁగ, నిదికను నాశ్చర్యమేఁ జూతుననుచు
నారదుంమునంత నలినేగెనప్పుఁ, గా రాక్షసుండును నద్దీవిఁ జేరి
విలయమేఘధ్వనిఘనమున [illegible], [illegible]లువిడ బ్రహ్మాండభాండంబులవియ
[illegible], [illegible]ముఖులై హృదయముల్ గలఁగి

రావణుం డనుగొని రజనీచరేంద్ర, నీవెన్క రాలేము నిలువంగలేము
మాదర్పములు దక్కె మామతుల్ మాలె, నీదివిసామర్థ్య మెట్టిదో గాని
యింతిమాకుమకుదైన యీపుష్పకంబు, చదలఁగాడ్పులఁదూలు జలదంబుభంగి
నొకపక నిలువక నిజశక్తిదూలి, మగిడిపోయెడిదీని మదివిచారింపు
మదగర్వమింకేల మాపలియేమి, కదనంబునకునంచుఁ గడిమిపో విడిచి
తొలఁగఁ జూచినవారితోన పుష్పకము, దొలఁగఁగఁ బుచ్చి యాదోషాచరేంద్రుఁ
డొక్కఁడై చనుదెంచె యుద్ధంబుసేయ, నిక్కడఁ గలవీరుఁ డెవ్వఁడో యనుచుఁ
బరికించి యందుల పడఁతులఁ గాంచి, యరుదందికదియంగ నందొకవనిత
యడరువేడుకపుట్టి యజుచేతిలోన, నిడుకొనినవ్వుచు నెలమితోఁ బలికె
నెవ్వఁడ వెందుండి యిందేలవచ్చి, తెవ్వనితనయుండ వెవ్వఁడవనిన
నావిశ్రవసునకు నిష్టపుత్త్రుండ, రావణుఁడనియెడు రాక్షసేశ్వరుఁడ
నసురాక్షిసై యింపుఁ జనుదెంచినాఁడ, నమితవిక్రమశాలి యగువానినొకని
నెక్కడఁ జూడఁగాన నేరంబఁ బలుక, నక్కొమ్మలందఱు నందందనగుచు
నానాతి చేనప్పుడట్లున్నవానిఁ, దానందుకొని యొక్క తరలాయతాక్షి
పదములు పదియును జేతులిర్వదియు, నిరులుఁ గొన్నేనునో నిదియొక్క పురుగు
కనుఁ డింత చెలులార కనుఁగొనుండనుచు, నను మంటఁ బట్టియా నాతులు చెలఁగి
చక్రపుచెర్మిచక్రభంగి జిరజిరఁ గొనఁగ, దిశలెల్లఁ ద్రిప్పిన తెలఁగుగాఁ ద్రిప్పి
వారివారికి నిచ్చి వనజాక్షులెల్లు, వారకనొగి నెల్ల వారు గావింపఁ
గడకనొక్క తె చేయి గఱచె నాసతియుఁ, జెడుపుర్వు గొనుమంచుఁ జెలివీఁదనైవ
నదియు నాదశకంఠు నవలీలఁ గొనుచు, నోదవిన వేడ్కతో నుడువీథి కెగసి
కడువఁడి చెలిచేయి గఱచినపుర్వు, వడిఁ బోయి పడుమంచు వానినై చుటయుఁ
గులిశాహతంబైన కొండ చందమున, బలువిడి నబ్ధిలోఁ బడియె మ్రోయుచును
నిబ్బంగి నందలి యింతులచేతఁ, బ్రాభవం బెడలిన పఙ్క్తికంధరుఁడు
పడినచందముఁ జూచి పరమహర్షమున, నడరి నారదుఁ డాడె నని చెప్పి మఱియు
మనుజేంద్ర నీచేత మరణంబునొంది, ఘనకీర్తి సుఖములు గై కొందుననుచు
లోకైకరక్షణ లోలుఁడవైన, నీకుఁ గోపము పుట్ట నిఖిలలోకముల
గాఢదర్పంబునఁ గలఁచె రావణుఁడు, మాధాత్మకుఁడుగాఁడు మోక్షార్థి గాని
విక్రమోజ్వలనీవు విష్ణుఁడవగుటఁ, జక్రగదాశంఖశార్ఙ్గహస్తుఁడవు
వామనరూపంబు వలనొప్పఁ దాల్చి, భూమిమూఁడడుగులు పొలముమున్న డిగి

యుతవీథినొకపాద మొకటిపెన్నేల, కడమకుబలిఁబట్టి కట్టితివీవు
సురలభక్తికిభక్తి సులభుండవగుటఁ, గరుణించిలోకైక కంటకుండైన
రావణువధియింప రామరూపమున, నావిర్భవించితి వాదిదేవుఁడవు
మానుషదేహాభిమానివిసగుచు, మానసంబుననిన్ను మఱపుగైకొనక
విష్ణుఁడ నేనని విజ్ఞానవీక్షి, నుష్ణాంశుకులనాథ యూహించిచూడు
సతతంబునిమరహస్యములలోనెల్ల, నతిరహస్యముగాఁగ హరుఁడెన్నుచుండు
నృపమాత్రమూర్తివై నీయందుఁగలుగు, విపులవిక్రమమునవింశతిభుజుని
ననిలోనసుతులతో ననుజులతోడ, మనుమలతోనిష్ట మంత్రులతోడ
నిఖిలబంధులతోడ నెట్టనఁజంపి, తఖిలలోకములకు నక్కఱముల్లణఁగ
ననురాగమునుబొంది రఖిలదేవతలు, మునులాశ్రమంబుల ముదితాత్ములైరి
ఆరావణుండును నట్లసనత్కు, మారుచేఁజగదేకమాతశ్రీదేవి
సీతగామునువింటఁ జేసియద్దేవి, నా తెంపుచేకొని యటలంకలోన
జనసియట్లునిచి నీచండకాండములఁ, గనియెనిత్యంబైన కైవల్యపదము
పౌలస్త్యకులముఖ్యుఁ బఙ్క్తికంధరుని, నాలంబులోపల నవలీలఁదునుమ
నాదైత్యదమనుండవగునీకుఁదక్క, నేదేవునకుఁజెల్లు నినకులాధీశ
చెలువొందనీకథ చెప్పినవిన్న, నలరుచుఁబుత్రపౌత్రాదులతోడ
శుభలీలనరలోక సురలోకసుఖము, లభిమతస్థితిఁగాంతు రాపుణ్యమతులు
క్రమమొప్పనీయుపాఖ్యానంబుశ్రాద్ధ, సమయంబునందెల్ల జపియించిరేని
పితృదేవతలుగయాపిండప్రదాన, గతిఁదృప్తులై పుణ్యగతులుగైకొందు
రనవుడురఘురాముఁడౌ రామచంద్రుఁ, డనుజులుమున్నవారు నర్కనందనుఁడు
నగచరోత్తములును నక్తంచరేంద్రుఁ, డగువిభీషణుఁడును నతనిమంత్రులును
నద్భుతకథవిని యాశ్చర్యమంది, సద్భక్తిబొంది సభలోననున్న
భూసురోత్తములును భూపాలసుతులు, భాసిల్లువైశ్యులుఁ బరఁగుశూద్రులును
మఱియుఁదక్కినవారు మతులనందంద, వెఱఁగందిరా రామ విభునిగన్గొనఁగ
నారంభసంభవుఁడనియె రాజేంద్ర, నీకీర్తి వింటిమి నిన్నుఁజూచితిమి
లోకైకవినుత శుశ్లోకుండవగుచు, నేకాగ్రబుద్ధినీ విలయేలుచుండు
త్రైలోక్యకంటకు దశకంఠుఁదునిమి, వ్రాలినీ పెంపువర్ధిల్లనిమ్ము

అగస్త్యాది మునీంద్రులు రామునివీడ్కొని చనినపిమ్మటకథ

పోయివచ్చెదమనుచుఁ బొలుపారఁ దనరఁ, జేయుసత్కృతులొప్పఁజేకొంచునెలమి

నందఱుఁ దమతమ యాశ్రమంబులకు, సందీప్త తేజులై చనిరి సంయములు
అంతరశ్ములు చల్లనై డిందుపడఁగ, నంతికంతకు బింబ మరుణంబుగాఁగ
నీడలు నిగుడంగ నీడముల్ జేరఁ, గూయుచు బహుపక్షికులమెలుఁగింప
మక్కువగనుమాటు మగిఁ సైఁపలేక, జక్కవల్ వెగడంగ జలజముల్ మొగుడఁ
దోయజగంధముల్ దోఁగి తుమ్మెదలు, మ్రోయుచుఁ దమడిక్కు మొగి రాకఁ జూచి
కైరవంబులు నవ్వఁ గమలబాంధవుఁడు, చేరె నస్తాచలశృంగంబుకడకు
నిబ్బంగి నినుఁడస్తమింపంగనప్పు, డబ్జభానుకులనాథుఁ డఖిలభూపతుల
నర్కతనూభవుఁ డాదిగాఁగలుగు, మర్కటోత్తములసమ్మతివిభీషణుని
నెంతయుసంతోష మెసఁగవీడ్కొల్పి, యంతఃపురంబున కరిగెనిట్లరిగి
సముచితక్రమమున సాయంతనాది, సమయోపచారముల్ సలిపినిండించె
నారాత్రివేగంగ నంచితస్తోత్ర, పాఠీణులగుపుణ్య పాఠకుల్ వచ్చి
వీరపుంగవరామ విజయాభిరామ, భూరివిక్రమనిత్య పుణ్య మేల్కనుము
కౌసల్య సత్పుత్త్రగా మోచికన్న, భాసురోదయ రామభద్ర మేల్కొనుము
కౌశికుఁడొనరించు కడిదిజన్నంబు, శైశవంబునఁగాచి సత్కీర్తిగన్న
పాటవబహుదివ్యబాణసంపన్న, తాటకాబలగర్వ దమన మేల్కొనుము
హాటకశైలంబు నాకృతిగన్న, మేటియైధాత్రిలో మెఱసినయట్టి
హరచాపగౌరవాహరణైకనిపుణ, నరనాథ జానకీ నాథ మేల్కొనుము
తవిలిభార్గవరాము ధైర్యంబు పెంపు, తివిచినకోదండ దీక్ష మేల్కొనుము
చతురనయోపాయ సత్యప్రతిజ్ఞ, పితృవాక్యపాలన ప్రియుఁడ మేల్కొనుము
దండివిరాధుని దారుణాస్త్రమున, ఖండించివైచిన ఘనుఁడ మేల్కొనుము
ఘటితకారణజన్మ ఖరదూషణాది, భట మేఘపటలోగ్ర పవన మేల్కొనుము
మారీచనీరంధ్ర మాయాంధకార, నీరజబాంధవ నెమ్మి మేల్కొనుము
ఉగ్రాస్త్రమున వాలినొడిచికిష్కింధ, సుగ్రీవుకొసఁగిన శూర మేల్కొనుము
సదయావలోకన సత్యప్రసన్న, వదనవిభీషణ వరద మేల్కొనుము
దుర్వారకల్లోల దుస్తరాంభోధి, గర్వశోషణచండ కాండ మేల్కొనుము
ఘనకుంభకర్ణుని గడిదిబాణములఁ, దునుమాడుదుష్కృతదూర మేల్కొనుము
దశకంఠకంఠ నిర్దళనప్రచండ, విశిఖప్రయోగ ప్రవీణ మేల్కొనుము
ఘనకీర్తిచంద్రికా క్రాంతదిక్చక్ర, జనలోకనుత రామచంద్ర మేల్కొనుము
శాంతశుభాకారభానుతాదార, భ్రాతృవత్సలరామ భద్ర మేల్కొనుము

సుఖరాత్రియైనీను సుప్రబోధమున, నఖిలలోకములకు నానందమొదవె
యోగనిద్రాలీల నుదధిమధ్యమున, భోగీంద్రతల్పుఁడై పాలుపారుచున్న
పురుషోత్తమునిభంగి భువనరక్షైక, పరతమేల్కొనుమంచుఁ బ్రస్తుతించుటయు
నెత్తమ్ములటమీఁద నిద్దురదెలియ, నత్తెఱంగిట్టిద యనిమాపుకరణి
నల్లననయనంబులలరఁదాల్చుటయు, మెల్లనిపాడవెట్టి మేల్కొనివచ్చి
మలయజవాసిత మణిహేమకుంభ, జలములనోగివార్చి జలకంబుదీర్చి
యత్యంతనియతితో నగ్నిహోత్రాది, నిత్యకర్మంబుల నెరయంగఁదీర్చి
భూసువర్ణాదిక పుణ్యదానములు, భూసురవితతికిఁ బొలుపారనిచ్చి
సురపితృపూజలుసారిదిఁగావించి, గురుభక్తియుక్తుఁడై గురులమన్నించి
భూసురాశీర్వాదపూతంబులైన, సేసఁబ్రాలొనరంగ శిరమునఁదాల్చి
కప్రంబుతోఁగూడఁ గలయవీడ్యముల, విప్రపుంగవులకువేడ్కతోనిచ్చి
యాననంబులరంగ హస్తముల్ మొగిచి, వీనులకింపార వినయంబుతోడ
విచ్చేయుఁడనిపల్కి వివిధభూషాదు, లచ్చుగాధరియించి యధికతేజమున
బహుచిత్రమణిగణ ప్రభలుశోభిల్ల, మహనీయతరసభా మండపంబునకుఁ
జనుదెంచిజనముఖజలజంబులలరఁ, గనుఁగొనిదోషాంధకారంబువిరియ
భద్రపీఠంబను ప్రథమాద్రి రామ, భద్రుండువిలసిల్లెఁ బద్మాప్తకరణి
నంతవసిష్ఠాదులగు పురోహితులు, సంతుష్టమతులైన సకలభూపతులు
రుచిరభూషణజాల రోచిష్ణులగుచు, నుచితాసనంబుల నోలిశోభిల్ల
వరభూషణాదుల వరుసఁగైసేసి, పరమప్రియంబున భరతుండునెలమి
శత్రుభీకరభుజోజ్జ్వలుఁడులక్ష్మణుఁడు, శత్రుఘ్నుఁడునువచ్చి సమయజ్ఞులగుచు
జననాథముఖచంద్ర చంద్రికారుచులఁ, గనుఁగొనితమహస్త కమలముల్ మొగిచి
బహురత్నకోటీర భాగముల్ గదియ, మహితాత్మలింపార మాటిమాటికిని
బనియేమిదేవ యన్పలుకుమున్గాఁగఁ, బనులెల్లఁగైకొంచు భక్తిమైఁగొలువ
ననుపమజయసత్త్వులగుబుత్కువరులు, ఘనబాహులగుమహాకపులతోఁగూడి
మర్కటాధిపుఁడును మంత్రులతోడ, నర్కసన్నిభతేజుఁడగు విభీషణుఁడు
వరకవుల్ గాయకుల్ వరుసతోసరస, పరిహాసచతురులు బహుకళావిదులు
పౌరాణికులు శాస్త్రపరిణతుల్ వేద, పారగుల్ నృపనీతిపరిచితమతులు
నుచితభంగులనుండ నురుహేమరత్న, రచితభూషాదులు రమణమైఁబూని
లలితముక్తాదామలసితంబులైన, నలినంబులననొప్పు నగుమొగంబులును

గ్రాలుచూపులు నల్లకలువలోయనఁగ, నాలోలచతురంబులైన నేత్రములు
నమృతాంశునవరేఖలడఁచు ఫాలములు, నమృతంబుమఱపించు నధరబింబములు
కాముకావళిమతుల్ గరఁగింపఁజాలు, కామకార్ముకశృంగగతిఁబోలు బొమలు
నెత్తమ్మితావులు నిగుడునాసికలు, మెత్తనిచిగురుల మించుహస్తములు
నిండారునునుఁగాంతి నెలకొన్న చంద్ర, ఖండంబులననొప్పు గండపాలికలు
వదనేందురుచులను వంచించివెనుక, నొదవు చీఁకట్లననొప్పు క్రొమ్ముళ్లు
విలసితభుజలతావిక్షేపణములఁ, గలయనిగ్గులు చూపు క్రమకక్షములు
ప్రక్కగానఁగ సరుల్ పైపయిఁబొరలఁ, బిక్కటిల్లుచున్న బిగిచన్నుఁగవలు
వృత్తోరుయుగములు వేసక్కఁగాముకుల, చిత్తముల్ గరఁగించు సింహమధ్యములు
నడదీఁగెలోయన నవకంబుఁగాంతి, కడునొప్పు మేనులు ఘననితంబములు
చిఱుతనవ్వులుతీయ చెయ్వులుఁగల్గు, తెఱవలువలరాజు దీపంబులనఁగ
మణిమయ మేఖలామంజీరవలయ, ఝణఝణత్కారంబు సరిఁగ్రందుకొనఁగ
గురునితంబోల్లసత్కోమలగతుల, మురిపెంబులమరంగ మొగినేగుదెంచి
వరుస నానాగీతవాద్యనృత్యముల, సరసులై కొలువంగ సమయంబులెఱిఁగి
పలుపురాణార్థపురుషార్థకథలు, చెలఁగి పౌరాణికుల్ చెప్పంగవినుచు
రాజితమణిహేమరత్నపీఠమున, రాజమధ్యంబున రాజేంద్రవిభుఁడు
రవికులోత్తముఁడైన రామచంద్రుండు, దివిజసేవితుఁడైన దేవేంద్రుభంగి
గ్రహగతుండగు చంద్రుగతి నొప్పుచుండె, మహిమనిట్లొప్పుచు మఱియొక్కనాఁడు
సకలక్ష్మామిథిలేశు జనకునీక్షించి, ముకుళితహస్తుఁడై ముదమొప్పఁబలికె

రాముఁడు జనకుని మిథిలకుఁ జనుమనివేఁడుట.

నలరి విదేహాన్వయంబు నిక్ష్వాకు, కులమును వెలయుటకుశలమైయొప్పె
ధరణీశమీరును దశరథేశ్వరుఁడుఁ, బరికింపమాకొక్క భంగియొకాదె
పెక్కునాళ్ళకుమమ్ముఁ బ్రీతిఁగన్గొనుచు, రాజశేఖరుఁడవై రాజిల్లుమీరె
పూజితంబగుచున్న పురుషరత్నములు, ఇక్కడనుండితిరిష్టభావమునఁ
బోయివత్తురుగాక భూపాలయనుచు, నాయతద్యుతి నొప్పునవ్యరత్నములు
కట్టనిచ్చినవానిఁ గరపంకజమున, ముట్టి లేనవ్వుతో ముదితాత్ముఁడగుచు
భావింపనృపవీర పరమబంధుఁడవు, నీవు కావున మేము నిన్నెకోరెదము
కాకుత్స్థకులయిట్టికడిఁది కార్యంబుఁ, జేకొనియెవ్వఁడు సేయంగనోపు
నీయొప్పురత్నంబులివి నీకెయొప్పు, మాయీవిగావీని మరలఁగైకొమ్ము

అనవుఁడు రఘురాముఁడొగిఁ గాకయనుచు, జనకభూవరు సంతసమున వీడ్కొలిపి

రాముఁడు కేకయరాజాదులను వారివారిపురంబులకుం బంపుట.

తగఁ గేకయాధీశుఁ దన మేనమామ, యగు యుధాజిత్తుని నలరారఁ జూచి
కడుఁ బెక్కుదినములుగడచె మీతండ్రి, యునుఁగక చింతించుచుండు మీవలన
నీరాజసంపదలెల్ల మీ యవియె, గౌరవోజ్జ్వలమూతుఁ గలవారుమీరె
యీభూతినిలయంబు లీమహామణులు, నీభూషణంబులు నెల్లఁ గైకొనుము
సౌమిత్రి నిన్నంపఁ జనుదెంచువాఁడు, భూమీశపుంగవ పోయిరమ్మనిన
మనుజేంద్ర మీచేయుమన్ననలెల్లఁ, గనకభూషాదులు కట్నముల్ మాకు
నని ప్రదక్షిణముగా నతిభక్తి వచ్చి, వినతుఁడై రఘురాము వీడ్కొనిచనియెఁ.
నంత కాశీపతియగు ప్రవర్ధుని, సంతోషమున రామచంద్రుండుసూచి
జననాథ నీతోడ సఖ్యంబుచేసి, ఘనమైన తేజంబుఁ గంటి మెంతయును
బంధురగతి నీవు భరతుతోఁ గూడి, బంధుకృత్యము తగఁ బాటించి తనఘ
పెద్దవాఁడవు మాకుఁ బ్రియమారననుచు, గద్దియదిగి చక్కఁ గౌఁగిటఁ జేర్చి
మహిమతో వీడ్కొల్పి మఱియు ననూర్వ్వ, రహితభయంకరులైన భూపతుల
విశదమ్మిశేఁకుల వెదచల్లునట్టి, కరణిఁ దానందఱఁ గలయంగఁ జూచి
రాజపుంగవులార రాజధర్మముల, రాజితగుణముల రణజయోన్నతుల
భాసురకర్మలఁ బ్రఖ్యాతులగుచు, వాసికెక్కిన వీరవరులు మీరెల్ల
మీలావుతేజంబు మిగులంగనాఁడి, పౌలస్త్యసుతుఁడైన పఙ్క్తికంధరుఁడు
సకలలోకములకు సమరదుర్జయుఁడు, నకలంక ధీరుఁడు నమితదోర్బలుఁడు
నట్టి గర్వాంధుని నాలంబులోన, గిట్టి జయించితి గీర్వాణులలర
మది నేరుగారణ మాత్రంబుగాఁగ, నదిమీరు చేసిన యట్లుగాఁగొనుఁడు
బవరంబునకుఁ దోడు భరతుండు నిలువ, వివిధసేనలతోడ వెసమీరువచ్చి
చిరకాలమభిమత స్థితినుంటిరింకఁ, బరమానురక్తి మీ పట్టణంబులకుఁ
బోయి వత్తురుగాక భూపాలురనిన, నాయుచితోక్తుల కందఱునలరి
దారుణరణకేళి దశకంఠుఁ దునిమి, వీరపుంగవ నీవు విజయంబుగనుట
వైదేహిఁ దెచ్చుట వచ్చిపట్టంబు, మేదినీపతులెల్ల మెచ్చఁగైకొనుట
సంతోషమున బంధుసహితుఁడవగుట, యంతకంతకుఁ గీర్తి నధికుండవగుట
పరికింపనరుఁడిట్టి భాగధేయంబు, నిరుపమస్థితిఁ బొంద నీకుఁ జొప్పడియె
నెమ్మి సంస్మితమైన నీ ముఖాంబుజముఁ, గ్రమ్మఱ నిటుసూడఁ గాంచితి మేము

ఇదియె మాసంతోష మిదియె మాకోరిక, మదిలోనమము మీరు మఱవకుండనుచు
దండప్రణామముల్ దగనాచరించి, నిండినప్రేమంబు నొలకొనన్నృపులు
సదయుఁడౌ శ్రీరామచంద్రునిమూర్తి, చెదరకుండఁగ మదిఁజేర్చుచుఁగదలి
పెక్కులక్షౌహిణుల్ బెదరసైన్యంబు, లక్కజంబుగ నేల యల్లాడుచుండ

తమయిండ్లకుఁబోవు రాజులు మార్గములో రాముని మెచ్చుకొనుట

నడుచుచో నప్పుడా నాథులొండొరులుఁ, గడువేడ్కరథములు గదియరానిచ్చి
భరతుఁడు పిలిపింపఁ బ్రతినతో మనము, నరుగుదెంచినకార్య మది సేయఁగలిగె
సాహాయ్యకము పేరఁ జనిమనరాము, నాహవనైపుణం బదిమాడ లేదు
రామరావణులకు రణమైనచోట, నేమనియుండిరో యింద్రాదిసురులు
క్రందెంతగలిగెనో గగనభాగమున, ...
దేవాసురాదులఁ దృణముగాఁగొనుచు, దేవేంద్రుఁడాదిగా దిక్పతులడల
నాలంబులోపల నవలీలనిలిచెఁ, గైలాసమెత్తెను గౌరీశుతోడ
నట్టియాదశకంఠు నస్త్రవేగమున, నెట్టువారించెనో యినకులోత్తముఁడు
ఎట్టిదివ్యాస్త్రంబు లేసెనోవానిఁ, గట్టలుకనిలోనఁ గడతేర్చిపుచ్చె
నింద్రాదిదివిజుల హృదయశల్యంబు, నింద్రజిత్తునువాని నెక్కటిదాఁకి
సౌమిత్రియేగతిఁ జంపెనో మనకు, నామహాభుజులావులవిచూడ లేదు
శూరపుంగవులైన సుగ్రీవముఖ్యు, లారఁజేసినలావు లతివిచిత్రములు
హనుమంతుచేసినయట్టికార్యములు, వినవిస్మయంబులౌ విధములన్నియును
గనుఁగొనలేమన్నఁ గాకుత్స్థుచేత, వినఁగల్గెఁగనుఁగొన్న విధమెకామనకు
ననుచు సంతోషంబు లంతరంగముల, నినుమడింపంగఁబోయిరిపురంబులకు
నిమ్ముల భరతుండు నెమ్మిలక్ష్మణుఁడు, నెమ్మిశత్రుఘ్నుఁడు నృపతివాక్యమున
రాజులనయ్యాయి రాజధానులకు, వాజిసామజరథావళులతో ననిచి
తేజంబుఁ బెంపును దీపింపఁదన్నుఁ, బూజించి క్రమ్మఱఁ బుత్తెంచునపుడు
రాజన్యవిభుఁడైన రఘువీరుపేర, రాజమానానేక రత్నసంఘములు
చారుకాంచనముల సంతతద్యుతులఁ, దారకావళిమించు తారహారములు
భాసిల్లుతొడవులు పరికింపనొప్పు, దాసీసమూహముల్ తగురథంబులును
నుత్తమాశ్వంబులు నున్నతాకృతుల, మత్తమాతంగముల్ మలయజాదులును

రాముఁడు కపివీరులకు బహుమానములిచ్చుట.

బొరిపొరిఁగొనివచ్చి భూలోకనాథు, చరణంబులకు మ్రొక్కి సరికేలుమొగిచి

దేవరమీకుఁ బుత్తెంచినారనుచు, ...
విన్నవించినవాని వేడ్కఁ గైకొనుచుఁ, గొన్నిభూషణములు కొన్నిరత్నములు
నుగ్రాంశుకులనాథుఁ డుగ్రతేజునకు, సుగ్రీవునకునిచ్చి సుస్మితుండగుచుఁ
దగుభూషణమ్ములు ధర్మైకనిరతుఁ, డగువిభీషణునకు నందందనిచ్చి
సరినాఁగ యామినీచరులకు నెల్ల, నురుతరాభరణంబు లొగి నొప్పనిచ్చి
భవ్యదయాదృష్టిపరమమంత్రులకు, నవ్యంబులగు భూషణము లిచ్చి నిచ్చి
సుగ్రీవుఁ జూచినీసుతుఁ డంగదుండు, విగ్రహోదగ్రుఁడై వెలయు నీలుండు
హనుమంతుఁడును మాకు నత్యంతహితులు, ఘనవిక్రములు వాలికంటె నీకంటె
వీరుగావించిన విక్రమక్రమము, లారసిచూడంగ నతివిచిత్రములు
అదిగానఁ దగు పూజ కర్హులువీరు, వదలక మన్నింప వలయుమాకనుచుఁ
గడువేడ్కతోఁ గేలఁ గరమొప్పఁ దిగిచి, తొడలపై నిడుకొని తొడరారు కరుణఁ
దన దొడ్డతొడవులు దగవిభాగించి, జనులెల్లఁ బొగడంగ సరిరాఁగఁ దొడిగె
నంతనంగదుఁడును నచలనందనుఁడు, సంతోషమున మ్రొక్కి సభనుల్లసిల్ల
గజగవాదులునట్ల కడకతో మ్రొక్కి, నిజమైన భక్తితో నిలుచున్నఁ జూచి
యర్కవంశాధీశుఁ డనియెఁ దానిట్లు, కర్కశవిక్రమఘనులైన మీరు
మర్కటోత్తములార మాకు సోదరులు, తర్కింప బంధువుల్ తనువు ప్రాణములు
వెలయంగ మీయట్టి వీరపుంగవులు, కలుగ సుగ్రీవుండు కడుధన్యుఁ డనుచు
నిరుపమాకృతినొప్పు నీలుని నలుని, గిరిచరాగ్రణియైన కేసరిఁ గుముదు
ఘనుని సుషేణుని గంధమాదనుని, వినతుని మైందుని ద్వివిదునిం బనసు
వరకీర్తియుతు జాంబవంతు గవాక్షు, దురవలోకుండగు ధూమ్రు సన్నాహు
మొగిఁ బ్రజంఘుని దధిముఖుని దుర్ముఖునిఁ, దగు మహాబలు మహోద్ధతు నింద్రజాను
నాళీకముఖుఁడగు నగచరోత్తముని, నాళీకముల నవ్వు నయనంబులలరఁ
గనుఁగొని బహురత్నఖచితంబులైన, వినుతభూషణములు వివిధాంబరములు
మానితస్థితి నిచ్చి మఱియు నీవలయు, వానరోత్తములకు వరుసతోనిచ్చి
నిచ్చలు నిబ్బంగి నృపుఁడు మన్నింప, మెచ్చైనఫలములు మేటితేనియలు
నమృతోపమానంబులైన యన్నములు, నమరభుజించుచు నంచితాకృతులు
ప్లవగగోలాంగూలభల్లూకపతులు, నవిరళస్థితిఁ గూడి యామినీచరులుఁ
జరియించుచుండిరా జననాథుఁ డంత, సురుచిరస్థితి నొప్ప సుగ్రీవుఁజూచి
గిరిచరాధిపనీవు కిష్కింధ వెడలి, చిరకాలమయ్యెను శిశిరంబువచ్చె

నీసేవతో నేగి నీవు నీపురిని, భాసురస్థితి మైత్రిఁ బాటించియుండు
ముపచారవాక్యంబు లొండింక నేల, కపినాథ నీవెల్లకపులఁ బాలింపు
వాలినూనుఁడు వాలి వరులలో నెల్ల, ప్రాలినవీరుఁడీవాయునందనుఁడు
విజయుఁడీ శతబలద్వివిదమైందులును, గజుఁడును గవయుండు గంధమాదనుఁడు
శరభుండు కుముదుండు జాంబవంతుండు, హరియుఁ గేసరియు గవాక్షుండు నలుఁడు
నీసుషేణుండును నీసుబాహుండు, నీసుందరుండును నీపాటలుండు
హేమాచలోన్నతి నేపారుచున్న, యీమేటిశరభుండు నీనిశంభుండుఁ
జాడుఁడు మొదలైన శూరులనెల్ల, వేడుకమన్నింపు వేఱు సేయకుము
వీరపుంగవ నీతి విడువకుమనుచు, నారవినందనుం డలరంగఁ బలికి
యుపగూహనంబుల నుల్లంబు లలరఁ, గపినాయకులనెల్లఁ గడుగారవించి
సమ్మదంబున విభీషణుఁ జూచి మాకు, నెమ్మిగావించితి నీవెల్ల హితవు
ధర్మాత్ముఁడవు సత్యదాక్షిణ్యమతివి, నిర్మలవ్రతుఁడవు నీతిమంతుఁడవు
గాన నీవకలంకగతి లంక నేలు, మానుగా సురలకు మఱి రాక్షసులకు
ననఘుఁడు మీయన్న యగు కుబేరునకుఁ, దనరనీవే యొగ్గఁ దలఁపకయుండు
ధర్మవర్తన మెందుఁ దప్పనివిహిత, కర్మలు ధరఁ బెద్దకాలమేలుదురు
పాయకధర్మంబుఁ బాటింపుమనఘ, మాయెడ నెయ్యంబు మఱవకు మనిన
శైలచరాదులు సకలరాక్షసులు, మేలు మేలని రాము మృదుతరోక్తులకు
నలరుమ నీబుద్ధియమరు నీబాహు, బలవిక్రమంబులు ప్రణుతింపనొప్పు
జగదీశ నీకీర్తిచంద్రికల్ జగము, లాగినిండి యొప్పుచు నున్నవి యనుచుఁ
బలుమాఱుఁ గొనియాడఁ బవననందనుఁడు, నలువార దండప్రణామంబుఁ జేసి
నరలోకనాయక నాకు మీమీఁదఁ, దిరముగాఁ గల భక్తి దీపింపనిమ్ము
వీఱుండ నీకథ వినఁబడుచుండు, నారంగ నెందాఁక నంతకాలంబు
జననాథ నీకథాజలధి నోలాడ, ననిశంబు నాచిత్తమది గోరుచుండు
నిచ్చలు నచ్చరల్ నీకథామృతము, వచ్చి నాకడఁ బాడ వరమిమ్ము నాకు
నెందాఁకనీకథ యొసఁగు లోకముల, నందాఁక ధరియింతు నాయువే ననినఁ

హనుమదాదులు రాముని వీడ్కొనిచనుట

గరుణావిలాసంబు కన్నులఁ దోఁపఁ, గరమువేడుకతోడ గద్దియడిగ్గి
యాలింగనముచేసి యనిలనందనుని, నీలోకజాలంబు నెందాఁకఁ గలుగు
రామాయణముగల్గు రమణ నెందాఁక, నీమేనునందాఁక నిత్యమైయుండు

రాకాసుధాకర రశ్ములనగుచు, నీకీర్తి వర్తించు నిఖిలలోకములఁ
గపికులోత్తమ మాకుఁ గావించినట్టి, యుపకారమునకు మాఱొనరింపలేము
ఆపదల్ ప్రాపించు నప్పుడు సుజను, లోపి ప్రత్యుపకార మొనరించుటెల్ల
నీకు నాపద లేదు నిఖిలలోకముల, నేకతంబున నంచు నింపారఁ బలికి
నాయకరత్నమై నముమవైడూర్య, మాయతద్యుతిఁ బొల్చు హారమిచ్చుటయు
ధరియించి మారుతి దనరె నత్యుక్ర, పరివృతాంగంబైన ఘర్మాద్రిపగిది
నృపలోకనాథుండు నెమ్మితో మఱియు, నుపగూహనంబుల నుచితవాక్యముల
నిమ్ములమన్నించి యెలమి వీడ్కొలుప, సమ్మదంబున నద్రిచరనిశాచరులు
సాఁగిలి మ్రొక్కుచుఁ జనిరి చిత్తముల, రాఁగిల్లి తమతమ రాజధానులకు
నమ్మహీశుండును నతిభక్తితోడఁ, దమ్ములు పనిసేయ ధరణి యేలుచును

కుబేరుని యొద్దినుండి పుష్పకము మరలవచ్చుట

అపరాహ్ణసమయము నందొకనాఁడు, విపులవాక్యంబుల వినువీథి వినియె
ననఘ నేఁ బుష్పకంబను దానమీరు, పనిచిన పౌలస్త్య పాలికి నరిగి
కిన్నరాధిప రఘుక్షితిపతి నిన్ను, మన్నించినను నీకు మరలంగ నిచ్చెఁ
బుత్తెర వచ్చితిఁ బొలుపార ననిన, విత్తాధిపతి కడు వేడ్కతోఁ బలికె
నమరవిద్రావణుండైన రావణుని, సమద పుత్రామాత్య సహితంబుగాఁగ
దుస్సహరణభూమిఁ దున్మాడి వైచి, నిస్సీమవిజయుఁడై నినుదెచ్చెఁగాన
వసుధేశునొద్దనె వదలక నీవు, వసియింపఁదగునన్న వచ్చితి నేను
దలఁచినప్పుడు వచ్చి ధరియింతు రూపు, గలిగియుఁ బొడలేక గమనింపనేర్తు
నాకేమి యానతి నరనాథ యనినఁ, గాకుత్స్థపతి విని కరుణతోఁ బలికె
నగుఁ గాక గైకొంటి నతని వాక్యములు, తగవున నేనిన్నుఁ దలఁచినయపుడ
రమ్ము నీకిష్టమైన రమ్యదేశమున, సమ్మదంబున నీవు చరియింతుగాక
యనిగంధపుష్పలాజాదులం బూజ, లొనరించి వీడ్కొల్ప నుడురాజవీథి
రాజమానానేకరత్నదీధితులఁ, దేజరిల్లుచుఁ దూర్పు దిక్కునకరిగె
నాలోన భరతుండు హస్తముల్ మొగిచి, భూలోకపతితోడఁ బొలుపారఁ బలికె
పూజితధర్మైకబుద్ధి పెంపెసఁగి, రాజన్యవర నీవు రాజ్యంబు సేయ
నేరోగములునులే వెల్లభూజనులు, నారనాయుష్మంతులగుచున్నవారు
కాలంబు దప్పక కడిమిమై వాన, లోలిమైఁ గురియించుచుండు నింద్రుండు
హాయకసుఖతరస్పర్శంబులగుచు, వాయువు లెలమితో వర్తించుచుండు

కౌసల్యకీర్తులు నిండఁ ద్రిదశులు మెచ్చ, వసుధఁ బాలించుచు వర్తించునట్టి
రాజులలోనిట్టి రాజెందుఁగలఁడు, రాజాధిరాజైన రామచంద్రుండ
యనిసంతసిల్లుచు నఖిలలోకులును, వినుతిసేయుచురంచు విన్నవించుటయుఁ
గుండలమణికాంతిఁ గొమరారుచున్న, గండభాగంబులఁ గడునవ్వు మెఱయ
భరతువాక్యములకుఁ బ్రమదంబునొంది, ధరణిఁ బాలించుచుఁ దగనొక్కనాఁడు
విద్యాధరాదులు విహరించునింద్రు, నుద్యానవనమున నుల్లసిల్లుచును
ధరణికిఁ దొడవైన తనవనంబునకు, ధరణిజతోఁడ రాధరణీశుఁ డరిగి
పారినశోకంబులుఁ బోకబోదియలు, సురగలుఁ బొన్నలుఁ జాతపోతములుఁ
బనసలు నరఁటులుఁ బగలుచీఁకట్లు, గొనుతమాలంబులుఁ గోవిదారములు
దాడిమంబులు నారదములుఁ బెంపొందు, నీడలు నిమ్మలు నింబభూజములు
మాతులుంగంబులు మంచినేరేళ్ళు, నాతతమోదములయిన కేతకులు
మాటికిఁ దనుతావిమారుతంబునకుఁ, బాటిల్లఁబూచిన పాటలీతరులు
నాగకేసరములు నవకంబులైన, సాగు కింజల్క కేసరవృక్షములును
కడలేనికడుములు కర్ణికారములు, కడునొప్పుబొగడలు ఖర్జూరములును
గొరవులు నెరవులు గురువిందపొదలు, నరుదుగాఁబొదలిన యంబాళములును
లలినొప్పు నుద్యానలక్ష్మికినవియ, తిలకంబులననొప్పు తిలకభూజములుఁ
గమ్మతావులుదిశల్ గలయవాసించు, సమ్మదంబొనరించు చంపకంబులును
హింతాళతాళము లెడనెడమఱియు, వింతలైకనుపట్టు వివిధవృక్షములుఁ
దరగనినెత్తావిదనరు క్రొవ్విరులు, గిరిగొన్నవలతాగేహవాటికలుఁ
గమలముల్ పగళులు కలవలు రేలు, నమరంగ మకరంద మందందదొరఁగ
వెలితిగానఁగరాని విమలపూరములఁ, బొలుచువీచులరాలు పుష్పాళ్ళజడియుఁ
గలహంససారసకారండవాది, కలకలారావముల్ గలకొలంకులును
వాదటఁదనరుచు నవ్యరత్నముల, వేదికాతలములు వేడ్కలువెనుప
మనసులుగలఁగ మన్మథుఁడు దర్పింప, వనజలక్రీడల వాంఛతోఁజలిపి
యావనమధ్యంబునందొక్కచోటఁ, బావనసమతలస్ఫటికవేదికను
బఱచినరత్నకంబళముపై విరులు, పఱచినఁగూర్చుండి పరమానురక్తి
మాకందమకరందమధువులు గ్రోలి, జోకలై తుమ్మెదల్ శ్రుతిఁగూడి మెఱయ
సరసగీతంబులఁ జారులాస్యముల, నరుదారహృద్యంబులైన వాద్యముల
గణికాజనులుదన్నుఁ గదిసిమెప్పింప, మణిభూషణాదులు మదికింపునొసఁగఁ.

పురజనులలరంగ భూపుత్రితోడఁ, బురమునకేతెంచి భూలోకవిభుఁడు
నిర్మలతరనీతినిష్ఠాత్ముఁడగుచు, ధర్మక్రమంబున ధర నేలుచుండె
నిచ్చలు సీతయు నియతవ్రతంబు, లచ్చుగాఁ గైకొని యందఱత్తలకుఁ
బరమపావనమైన భవ్యశీలమునఁ, బరిచర్య సేయుచు భక్తి మ్రొక్కుచును

ఒకరక్కసి సీతకుఁ దంత్రముపెట్టుట

ప్రకటితభోగసౌభాగ్యసంపదల, నొకకొఱఁతయు లేక యున్న దేవారిఁ
గనుఁగొని చూపోపకట యొక్కనాఁడు, తనమదిలోనున్న తలఁపెల్లఁ దెలియ
ధరణిజతో వినోదంబుగాఁ గడఁగి, కరమర్థిఁ బలికె నక్కజము దీపింప
నో రామ కుంభజుం డొగిశంబరారి, యారామకంటెఁ జెల్వైన కామినుల
నేమానవులకును నెఱుఁగరాకుండఁ, గామరూపంబులు కరము శోభిల్లఁ
దనరారు వారినిద్దఱి నిచ్చుటయును, మనమున నరలేక మైత్రితో వారు
బాణాకృతుని రామభద్రునియొద్ద, నేణాక్షులుండుట యెఱుఁగుదో లేదో
యనవుడు సీత దానాత్మలో నిట్టి, పనియెట్లు రామభూపతి కొట్టు లోర్వ
కాడిననాడె నేమనవచ్చు నల్ల, నాఁడంత చేసిన నాతియాఁగాదో
యని చింతయును మోద మటు పురికొనఁగ, వనజాక్షి యత్తల వరుస వీడ్కొనుచుఁ
గడుమోదమునఁ దొంటికంటె శోభిల్లఁ, దొడిపూసికట్టి కౌతూహలంబొప్పఁ
గాకుత్స్థుఁడున్న యేకాంతపుటింటి, కాకందువులకేగి యతివినోదములఁ
బ్రియునకుఁ బ్రియముగాఁ బ్రియగోష్ఠిసలిపి, ప్రియుచిత్తమెఱిఁగి సంప్రీతినిట్లనియె
దేవరయేకపత్నీవ్రతుండనుచు, క్ష్మావరజనులు నక్కజముగా నాడి
పలుకుబొంకని కానఁబడుఁ జిత్రగతుల, వలఁతులై మనుజు లెవ్వరు నెగ్గకుండ
లలితవిలాసినులైన కామినులు, గలరఁట నీయొద్దఁ గమలాప్తవంశ
యనవుడు రఘురాముఁ డవనీతనూజఁ, గనుఁగొని నీకు బొంకఁగ నేల వినుము
గొనకొని యొకనాఁడు కుంభసంభవుని, గన వేడ్కఁ జని నమస్కారంబు సేయ
సంతుష్టహృదయుఁడై సన్మునీశ్వరుఁడు, నంతటనొకవిల్లు నమ్ములు రెండు
వలనొప్పగాఁ దెచ్చి వరుసతో నాకు, నలవడ నొసఁగుచో నాతఁ డిట్లనియె
నీబాణరాజంబు లెలమితో మీకుఁ, బ్రాబల్యముగ నెల్ల పనులాడఁగూర్చి
నీకును నాధరణీతనూభవకుఁ, జేకొని పుత్త్రులై చెలఁగి జన్మించి
భువనంబు లోననఁ బొగడతకెక్కి, యవనికి రాజులై యతిశయిల్లఁగను
గలరంచు నిచ్చినఁ గైకొనియేను, తలపోసి వానివిధంబెల్లఁ దెలియ

కొఱకునై యవిదాచికొన్నాఁడఁగాని, తరళాక్షి యొండువిధంబు లేదనుడు
నవియెవ్వియనిన రామావనీశ్వరుఁడు, కవదొనలోన నొక్కటి వెల్గుచున్న
పసిడిపింజెలచేతఁ బ్రభగలయట్టి, విశిఖంబు లవియని వేలఁ జూపుటయు
నోనరనాథ యీయురుసాయకములు, మానినులై యుండు మార్గమెట్టిదియొ
కావింపవలయు వేడ్క యెయ్యెడుఁ జూడ, నావిధంబంతయు ననిన రాఘవుఁడు
తనమదినూహింపఁ దచ్ఛరద్వయము, వనితాకృతుల్ దాల్చి వచ్చికేల్మోగిచి
తమయున్న దొనకు నత్తఱి నేగితొంటి, క్రమమునన్నున్న యగ్గలికయుఁ జూచి
యాలోనవెఱఁగంది యమ్మహాదేవి, పోలంగమునువిన్న పొందుగా నెఱిఁగి
మనమునఁ దలపోసి మఱియొక్కనాఁడు, మొనయు రోషమున రాముని గానకుండ
నాయంపపొనఁజేరి యందున్నకపట, సాయకంబులఁ జూచి చయ్యన దిగిచి
థళథళయనుమించు తళుకులనొప్పు, నలుగుల నూడ్చి కోలలనందె దాచి
వడిఁ గొంచుఁబోయి యెవ్వరు లేనిచోట, బొడిపొడిసేసి యాపొడి నీళ్లఁగలపి
త్రావెఁ ద్రావుటయు నాతాపసాధీశుఁ, డావసుధేశుతో నాడినయట్లు
చపలాక్షియగు సీత జఠరంబులోన, నపుడు బాణములు పిండాకృతిఁ దాల్చె
శుకవాణికిని గర్భశుభసూచకములు, నకలంకగతిఁ జూడ నమరె నందంద
నసమసునూనంబునకుఁ బాసెనంతఁ, గసుఁదోరమగుచు నాకాశంబు మీఁది
సుడివిస్తరిల్లె భూసుతకుఁ జిట్టుముబు, వెడిదంబుఁగాఁగ ముప్పిరిఁ జేసినట్టు
లారు నీలచ్ఛాయ నమరె దేహంబు, భారంబుగాఁగ షట్పదములు హేమ
కలశాగ్రముల నున్న గతి గల్గె పద్మ, దళనేత్రకును గుచద్వయమొప్పుచుండె
నివ్విధంబునను మహీపుత్రివేడ్క, మువ్వురత్తలకును మ్రొక్కి యొక్కప్డు
మణిభూషణంబుల మహితమాల్యములఁ, బ్రణుతాంబరంబుల భవ్యగంధములఁ
బొలుపారఁగైసేసి భూనాథుకడకు, నెలమి నేతేర నయ్యినకులోత్తముఁడు
కేళిగృహంబులఁ గృతకశైలములఁ, నోలిఁ గొలంకుల నుద్యానములను
వలరారు నిష్టంబులగు వినోదములు, సలుపుచుఁ బదివేలసంవత్సరములు
వసుధఁ బాలించుచు వదనాబ్జమలర, వసుధేశుఁడొకనాఁడు వైదేహిఁజూచి
కమలాక్షి నీయందు గర్భచిహ్నములు, కొమరారుచున్నవి కుశలంబు లగుచు
నెయ్యదికోరిక నాకెఱిఁగింపుమనిన, నొయ్యన నగవుతో నుడురాజవదన
యెలసిగ్గుచూపులనిలఁగనుంగొనుచుఁ, దలవాంచియొక్కింత తడవూరకుండి
దేవభాగీరథీతీరదేశమున, బావిరిఁదాపసవనభూములందు

ఫలములు సేవించి భక్తి నమ్మునులఁ, గొలువంగ నొకనాఁడు కోర్కి నాకనియె
ననవుడు నౌఁగాక యనిపల్కి మఱియు, మనుజేశుఁ డాస్థాన మండపంబునకు
నరిగి కొల్వైయున్న యవసరంబగుట, పరికించి విజయుండు భద్రుండుఁ గురుఁడు

—•••◆◆ రాముఁడు ప్రజలను దనమంచిచెడ్డ లడుగుట ◆◆•••—

మతిమంతుఁడును సిద్ధమతివిరాజితుఁడు, మతివిశాలుండగు మాధవాఖ్యుండుఁ
గశ్యపుండనువాఁడు గాధిపింగళుఁడు, వశ్యవాక్యుండును వక్రదంతుండుఁ
బరిహాసదశకళా పారీణులగుచు, నరనాథుఁ డలరంగ నవ్వులఁగథల
నొగిఁ బ్రొద్దుపుచ్చుచు నుండి రాలోనఁ, దగ భద్రుఁ గనుఁగొని ధరణీశుఁ డనియెఁ
గ్రొత్త రాజ్యంబైనఁ గూడి భూజనులు, క్రొత్తలు ఘటియించి కొన్ని యాడుదురు
నారాజ్యమెట్టిదో నన్ను నా పురము, వారు దేశంబులవారు నేమంద్రు
మామాతలగువారి మా సహోదరుల, నేమంద్రు వైదేహి నేమంద్రు చెపుడ
యనవుడు భద్రుండు హస్తముల్ మొగిచి, జననాథ చెప్పెద సత్యవాక్యముల
నినసుతుఁ డాదిగా నెల్ల వానరుల, ఘనులైన ఋక్షులఁ గడిదిరాక్షసుల
దనవారిఁ జేయుట దారుణంబైన, వనరాశిఁ గట్టుట వడినెత్తి చనుట
యఖిలలోకద్రోహి యైన రావణుని, సఖులతో సుతులతో సచివులతోడ
వారణంబులతోడ వాజులతోడఁ, దేరులతోఁ గూడఁ దీవ్రబాణముల
ఖండించివైచుట కడిదిరాక్షసుల, దండించి లోకముల్ దయఁ గాచుటొప్పఁ
బట్టిన చెఱవోయి పగవానియింట, నట్టున్న జానకి ననురక్తుఁ డగుచుఁ
గోపమంతయుఁ దక్కి కొనివచ్చి కుసుమ, చాపుని చేఁ జిక్కి చాపలంబెసఁగఁ
బ్రియము దలిర్ప నాపృథ్వీతనూజఁ, గయికొనియున్నాఁడు కాకుత్స్థుఁ డెలమి
మనమునఁ గాంతల మార్తురు గొన్న, మనకు నిట్టిదిగాదె మనరాజు గుఱిచి
యనునివి లోనుగా నల్పవాక్యములు, మును కొని పురజనుల్ మూకలుగట్టి
రచ్చలవీథుల రాజేంద్ర నిన్ను, నచ్చటనచ్చట నాడుచుందురు
దేవ మీయానతిఁ దెగి చెప్పవలసె, నీవిధంబున ననిష్టోక్తు లనినఁ
గడు నప్రియంబులై కర్ణరంధ్రములఁ, బడిన యామాటలు పదిలుఁడై సైఁచి
యిదియేమి తెలిఁగన్న హితులు బాంధవులు, నిదినిక్కమనిపల్కి రిరుగేలు మొగిచి
జనలోకవిభుఁ డంత సడికిఁ జిత్తమున, వనటఁ బొందుచు నెల్లవారి వీడ్కొలిపి
దౌవారికునిఁ జూచి తగఁ జేరఁ బిలిచి, నీవు నాతమ్ముల నిర్మలమతులఁ
గడువేగఁ దెమ్మని కాకుత్స్థుఁ డనుప, ...

విన్నఁబోయినమోము విధమెల్లఁ జూచి, యన్నకు మ్రొక్కుచు నంతంతనిలిచి
యిదియేమొకో నేఁడు హృదయంబులోన, నొదవిన చింతతో నున్నాఁడు విభుఁడు

రాముఁడు తమ్మునితో లోకనిందం దెల్పుట

ఏమికారణమున నిట్లున్నవాఁడో, భూమీశుఁడని వారు బుద్ధి నూహింపఁ
గనుఁగొని తాల్మిగన్నులనాని, యనుజులఁ గూర్చుండఁ బనినియోగించి
ప్రాణముల్ వైదేహి పరికింప నాకుఁ, బ్రాణాభిమానముల్ పరికింపమీరు
గానశోకమునకుఁ గారణంబైన, యీనిందఁ జెప్పెద నిదివీరువినుఁడు
సౌమిత్రి నీవును సకలసంయములు, నామహాదేవుఁడు నజుఁడు దిక్పతులు
నాదిత్యచంద్రులు యక్షగంధర్వ, లాదిగాఁగలదివ్యు లందఱుఁ జూడ
వనజాకరముఁ జొచ్చువడువున వచ్చి, యనలంబుసొచ్చిన యగ్నిదేవుండు
తనమూర్తి గైకొని తన్వంగిఁ గొనుచుఁ, జనుదెంచి యతిశుద్ధచరితయీసాధ్విఁ
జేకొనుమని పల్కెఁ జెలఁగి దేవతలు, నాకసంబుననుండి యదిసత్యమనిరి
మఱికదా సీతనే మన్నించుటెల్ల, నెఱుఁగని లోకుల నేమనవచ్చు
దండకాటవిఁ జొచ్చి దశకంధరుండు, మెండునం గొనిపోయె మేదినీసుతను
జెఱనున్న సతిఁ దెచ్చి చేపట్టె రాముఁ, డెఱుఁగనేర్చునె కామి యెగ్గనతెఱఁగు
ననిలోకులాడుదు రపకీర్తిఁ బొందు, మనుజుఁ డేటికిఁ గోరు మదివిచారింప
నెందాఁక నపకీర్తి యిలలోనఁ గలుగు, నందాఁక బొందుదు రధమలోకముల
నడికోర్చి మనుకంటెఁ జచ్చుట మేలు, విడుతుఁ బ్రాణములైన విడుతుమిన్నైన
జానకి విడువంగఁ జాలుటయెంత, కానగంగాతీర కాననంబునకుఁ
దనకోర్కెఁ జెల్లంగ ధరణీతనూజ, ననుగాక కొనిపోయి సౌమిత్రి నీవు
నక్కడ వాల్మీకి యాశ్రమభూమి, చక్కనొక్కెడ డించి చయ్యన రమ్ము
ఈతెఱంగునకు నీవేమియుత్తరము, నాతోడఁ జెప్పిన నాయాన నీకు
నని నియోగించుచు ననుజులతోడఁ, దనగృహంబునకు నాధరణీశుఁ డరిగె
నారాత్రిఁ గడచిన నంతసౌమిత్రి, తేరు సుమంత్రుచేఁ దేరంగఁ బనిచి
వైదేహినగరికి వంత నేతెంచి, యాదేవి యడుగుల కతిభక్తి మ్రొక్కి
జనకనందన నీకు జగతీవిభుండు, మునివనంబును జూపు ముదముతోఁ బనుప
వచ్చితి నదె తేరు వచ్చె నీవింక, విచ్చేయుమనవుడు వేడ్కతో నలరి
వినుతభూషణములు విమలాంబరములు, మునిపత్నులకుఁ గొంచు ముదముతో వచ్చి
మిథిలేంద్రతనయ సౌమిత్రియుఁ దాను, రథమెక్కె నంబొక్కె రత్నపీఠమున

జనకజఁ గూర్చుండి సౌమిత్రి నాఁడు, మనసు గలంగెడు మాటిమాటికిని
ఒడలు వడంకెడు నొప్పని చోటు, లదరంగఁ బలుమాఱు నదరంగఁ దొడఁగెఁ
బుడమి శూన్యాకృతిఁ బొడసూపినట్లు, కనుఁగెడు శకునముల్ గనుచున్నదాన
నీదునిమిత్తంబు లిచ్చు దోషములు, మేదినీవిభునకు మీకు నత్తలకు
మేదినీజనులకు మిత్రవర్గముల, కేదియుఁ గాకుండ నిష్టంబు సురల
వినయంబుతో సీత వినుతించె నంత, వనములు నగములు వడిదాఁటి పోయి
గోమతీతటమునఁ గొరినాఁ డుండి, యామఱునాఁడు మధ్యాహ్నకాలమున
భాగీరథీతీరభాగంబుఁ జేరి, యాగంగఁ గనిసీత యలరుటఁ జూచి
యెలుఁగెత్తి సౌమిత్రి యేడ్చినఁ గలఁగి, వెలవెలనై కనువెఱఁగందిపలికె
ముదముఁ బొందక నీవు మూఢునిభంగి, నిదియేల శోకించె దిది పుణ్యభూమి
మీయన్నఁ బాసియో మిగులఁ గోపించి, మీయన్న గినిసెనో మిన్నక నన్ను
నా ప్రాణనాథుని నరనాథుఁ బాసి, యీ ప్రాణములతోడ నేనుండఁ గలనె
యిమ్ముల నీవింక నీదుఃఖ ముడుగు, క్రమ్మఱఁ బోదము కాకుత్స్థుఁ జూడ
ననుగంగ దాఁటించు నావ నమ్మునులఁ, గనుఁగొను వేడుక గలదు నావుడును
వరదుఁ డక్కడ డిగ్గి యా తెప్పతోడ, దరిసుమంతుని నుంచి తాను సీతయును
నావపై నదిదాఁటి నవకుశోల్లసిత, పావనతటభూమిఁ బద్మాక్షిఁ జూచి
కన్నీరు దొరఁగఁ గద్గదకంఠుఁ డగుచు, విన్ననై పదనారవిందంబు వాంచి
యీ క్రూరకృత్యం బేమని నేను, వాక్రుచ్చి పలుకుదు వైదేహి యెదుర
రాజాస్యకెఱిఁగింపరాదు పోనాకు, రాజన్యవిభుఁడైన రఘురాము నాజ్ఞ
తప్పంగ వచ్చునె తలఁపని త్తెఱఁగు, చెప్పకపోరాదు చెప్పరాదనుచు
విన్ననై కన్నీరు వడలశోకించు, చున్న లక్ష్మణుఁ జూచి యుల్లంబు గలఁగి
యిదియేల శోకించె దేమాట వింటి, పదిలుఁడై యున్నాఁడె పార్థివేశ్వరుఁడు
నామది గలఁగెడు నరనాథపుత్త్ర, యేమది చెప్పవే హృదయేశు మాట
యనవుఁడుఁ దెగువతో హస్తముల్ మొగిచి, జనకజ సేమంబు జననాయకునకు
మఱియొక్క కొఱగాని మాట నీకేను, వెఱవెద నెఱిఁగింప వినుదాని తెఱఁగు
పగవానిచేఁ బట్టువడియున్న మగువ, మగుడంగఁ గొనివచ్చి మన్నించినాఁడు
అని లోకులాడెడి యపవాదమునను, మనమునఁ గడునొచ్చి మానవేశ్వరుఁడు
నీశుభాచారంబు నిర్మలంబైన, నీశీలమును మున్న నిక్కంబు గనియు
నీకాననమున విడిచి యేగుమన్నాఁడు, [illegible]

దల్లడంబొదవంగఁ దాలిమిమాలి, ...
నిడివిమైత్రోఁచిన నిట్టూర్పువుచ్చి, ...
నిరవైన పతిమీఁది నెయ్యంబుదలఁచుఁ, బెఱఁగందిచింతించు వెఱపాటునొందుఁ
దన్నెప్పుడును మున్న ధరణీశ్వరుండు, మన్నించె మున్ననన్ మదివిచారించు
నట్టియాగారవంబంతయుఁ దూలి, యిట్టయ్యె నాభాగ్యమేమందునింక
భూమివారాడిన భూలోకనాథుఁ, డామాటలకుఁ జేయునది యొండులేక
యీతెంపుఁ జేసెఁ బోయిది తెఱంగనుచు, నాతోడ నెఱిఁగించి ననుఁ బాయఁదగదె
భానువంశాధీశుఁ బాయంగలేక, మానసంబున నేను మఱిగెదఁగాక
పోమాటయును సిగ్గు మొగిఁ జిక్కుపఱప, నీమాట లెబ్భంగి నెఱిఁగింతునాథు
నేమని వ్రాక్రుచ్చు నేనుశోకింప, దీమసంబున నెట్లు దెగినన్ను విడుచు
నిటుగానఁ దొలిమేన నేను సజ్జనులఁ, బటుపాపబుద్ధి మైపఱచినదానఁ
బ్రజలంట నాకర్మఫలముగాకెప్పుడు, ప్రజలేమి సేతురు పతియేమి సేయు
నేమునోఁచిన నోము లిట్లయ్యెనుండఁ, గా నెవ్వరికి దీనిఁ గడవంగవచ్చుఁ
గారుణ్యనిధియైన కాకుత్స్థుఁడేమి, నేరఁడు నడినొంద నేరఁడు గాక
యనియని శోకింప నచ్చోటమెలఁగు, మునికుమారులు సూచి మునినాథుకడకుఁ
జనుదెంచి వినతులై సంయమిప్రవర, వినుఁడొక్కయరుదేము విన్నవించెదము

—●●◆ మునికుమారులు వాల్మీకికి సీత నెఱింగించుట ◆●●—

నాకలోకాంగన నరలోకమునకు, నేకారణంబున నేతెంచినదియొ
యేరాజుదేవియొ యిందిరాదేవి, గారవంబున నొప్పు గలదొక్కవనిత
యొక్కతెయును నాశ్రమోపాంతభూమిఁ, బెక్కుభంగుల విలపించుచున్నదియు
శోకాతురులదయఁ జూచి రక్షింప, మీకు ధర్మముగాన మీరేగవలయు
ననిన నావాల్మీకి యంతయుఁ బ్రేమ, విని నిర్మలజ్ఞాన విధిని వీక్షించి
జననుతుండగు రామచంద్రునిదేవి, యనఘవర్తన సీతయని నిశ్చయించి
నిమిషంబు నిలువక నిజనియోగమున, నమరఁ గాంచనపాత్రనర్ఘ్యంబుఁ గొనుచు
వేగంబ శిష్యులు వెనుక నేతేర, భాగీరథీసమీపమునకేతెంచి
యక్కడఁ బలుమాఱు నరదంబుచన్న, దిక్కుఁ గన్గొనుచును దిగనిశోకమున
రాసినయొలుఁగును రథమార్గధూళి, దూసరంబగు మేనఁ దూలి పైకొంగు
తుంగస్తనంబులఁ దోఁగనందంటఁ, దొంగలిఱెప్పలందొరఁగుకన్నీరుఁ
కెంగేలు సెక్కున నిరిగొన్న వగలఁ, బ్రుంగినమనసునై పొగులుభూసుతను

నంగనామణిని బద్మాయత నేత్ర, ...
రవికులోత్తముఁడైన రాముని దేవి, భువనైకపావని బోడఁగనికదిసి
నప్పుడశ్రులు రాలనద్దేవి చెప్ప, లప్పళించుచుఁ జూచి యమ్మునీశ్వరుని
నడుగులయందట నవనిపై వ్రాలి, యడలంగఁ గరుణ నయ్యనఘాత్ముఁడనియె
నిదియేల భూపుత్రి యింతశోకింప, హృదయంబుఁ బదిలింపు హితబుద్ధివినుము
నీశుభాచారంబు నిర్మలంబైన, నీశీలమును నొప్పు నీగౌరవంబు
ఘనుఁడైనరాముఁడు గనియునొండాడ, మునుకునజ్ఞులనోళ్ళ మాయఁజొప్పడక
హృదయంబుగొని కాల్పనీ తెంపుసేసె, నదిగాన దుఃఖించుటను చితంబింక
నీతపోవనము నీకిల్లు నీకేను, మీతండ్రిప్రతినిధి మిథిలేంద్రతనయ
నరనాథుతోఁ గూడ నాడించువచ్చి, తరలాక్షిగనుఁగొన్న దానవీవనము
మాయాశ్రమంబున మహనీయశీల, లైయున్న మునిపత్నులందఱు నీకు
నుచితవర్తనముల నుచితవాక్యముల, నుచితసత్కారంబు లొనరింపఁగలరు
మనుజేంద్రతనయ వేమావనంబునకుఁ, జను దెంచియుండుంతు సంతాపముడుగు
పౌరుషంబునకంటెఁ బ్రబలంబుదైవ, మీరూపమునఁ దప్పదిది దైవకృతము
గానవిజ్ఞానంబు ఘనబుద్ధిఁబూని, జానకివినుము నాసత్యవాక్యములు
జనకుండు మీతండ్రి సకలలోకైక, వినుతుండు దశరథవిభుఁడు మీమామ
రాజేంద్రతిలకుండు రామచంద్రుండు, తేజోభిరాముండు దేవినీవిభుఁడు
ఉభయవంశములు నీకుత్తమోత్తమము, లభిమానవతివి నీవతిశుద్ధమతివి
పంకజాననముఖప్రక్షాళనాదు, లింక నీకుచితంబు లెన్నిభంగులను
బతివాక్యకరణంబు పరమధర్మంబు, సతులలో నుత్తమసతివి నీవనుచు
ననునయోక్తుల శోకమార్చి యర్ఘ్యంబు, గొనుమంచు నిప్పించి గురుదయాబుద్ధి
జనకజఁదోకొందు సంయమీశ్వరుఁడు, మునికుమారులు దన్ను ముదముతోఁ గొలువ
వనమునకేతెంచి వచ్చి సద్భక్తిఁ, దనుగోరి మ్రొక్కిన తాపసాంగనలఁ
గనుఁగొని యీబాలకళ్యాణిసీత, జనకభూపతిపుత్రి సత్యశీలములఁ
దద్దయు నుతిగన్న దశరథేశ్వరుని, పెద్దకోడలు కీర్తి పెంపారుచున్న
రామునిదేవి యీరమణికి మీరు, సేమమారఁగ రక్షసేయంగవలయుఁ
జెఱనున్న సతిఁదెచ్చి చేపట్టెననుచు, నెఱుఁగనిజనులెల్ల నెగ్గాడు టెఱిఁగి
లోకాపవాదమాలోకించి మనుజ, లోకేశుఁడుత్తమశ్లోకుండుగాన
సడికోడిపనిచిన సౌమిత్రి దెచ్చి, యడవిని సతిడించి యాజ్ఞమైఁజనియె

మిథ్యాపవాదంబు మిన్నకయున్నఁ, దథ్యమైనట్లుండు ధరలోననున్న
నినకులాధీశ్వరుం డీతెంపుసేయఁ, బనిచి నాఁడటుగాన బరమానురక్తి
మునిపత్నులార యీసాధ్విని మీరు, కొనిపోయి మన్నించుకొని యుండఁదగును
వగవకుండఁగ నెమ్మి వర్తింపుఁడనిన, నగుఁగాకయని మ్రొక్కి యాతపస్వినులు
ధరణిజఁదోడ్కొంచుఁ దమనివాసముల, కరిగి యాదేవికి నధికమోదమున
నుచితోపచారంబు లొనరించుచుండ, నచట వాల్మీకియు నక్షీణతపోనిష్ఠ

విచారించు లక్ష్మణునకు సూతుఁడు దేవరహస్యముం జెప్పుట.

నంతనయోధ్యను నరదంబుచనఁగఁ, జింతాపరంపరం జెందిలక్ష్మణుఁడు
హనుమంతునితోడ నవనిజభూజనులు, హాసంబులాడిన గుసిగుసి ద్రిక్కోడి
జనకజపావనచరితంబు మొదలఁ, గనియును నీతెంపుఁగావించె విభుఁడు
క్రూరమృగవ్యాళఘోరకాంతార, దారుణావస్థసుం దగునె యాసాధ్వి
యెంయనరిగిపాప మీపాపఫలము, బ్రందినజనులకో పాపిష్ఠవేంద్రునకో
యనఘాత్ముఁడా రాముఁ డపవాదభీతుఁ, డనవుడు నాసూతుఁ డనియెఁ గేల్మొగిచి
యేమిటికే వంత నింతశోకింప, సౌమిత్రిమదిలోన సంతాపముడుగు
మీతండ్రి దశరథమేదినీనాథుఁ, డాతతబుద్ధిమై నడిగినఁ బ్రొల్లి
యదిరహస్యంబైన నాదేవమంత్రి, సుతుఁడు దూర్వాసుండు సూచించినాఁడు
అదినీకు నెఱిఁగింప నవసరంబగుట, విదితంబుగాఁ జేతు వినుగోప్యముగను
గురునమస్కారంబు కోఱకొక్కనాఁడు, ధరణీశనందన దశరథేశ్వరుఁడు
రమణీయగతి నేగె రథమెనుగడప, నమరవసిష్ఠుని యాశ్రమంబునకు
ననఘుండు దూర్వాసుఁ డంతకుమున్న, చనుదెంచియందొక్క సంవత్సరంబు
నెమ్మి వసిష్ఠుండు నిలుపంగనిలిచి, సమ్మదంబున నున్న సమయంబునందు
వసుధేశుఁ డాశ్రమవనసమీపమున, నసమానరుచిఁ బొల్చు నరదంబుడిగ్గి
చనియా వసిష్ఠుని చరణాబ్జములకు, ననఘాత్ముఁడై మ్రొక్కి యగ్గితేజమున
బ్రాలుమునిముఖ్యువామభాగమున, నాలోలకేళాగ్రముగు నగ్నిభంగ
నమరుదుర్వాసుని కవనతుండగుచుఁ, గోమరారవాయును గుశలంబులడిగి
యధికప్రియంబున నర్ఘ్యపాద్యములు, మధురఫలాదులు మానుగానొసఁగి
యుచితాసనమ్మున నుండఁగఁబనిచి, యుచితప్రసంగంబు లొండొండ నడిగి
ధర్మకథాగోష్ఠి దగిలియుండఁగను, ధర్మదీధితివోలె గహనమధ్యమున
నయ్యెడ ముకుళితహస్తాబ్జుఁడగుచు, నయ్యత్రిపుత్రుతో నవనీశుఁడనియె

ఎందాఁక వర్తించు నీరవికులము, ఎందాఁక రాఘవుఁ డీనేల నేలు
నాతనూజుఁడు రామునకు మహీసుతకుఁ, బూతాత్మ లెందఱు పుత్రులయ్యెదరు
తనరిన యాసుతుల్ ధర్మవర్తనల, ననఘాత్మ యెబ్భంగి నవని నేలెదరు
మఱి వీరి యాయుఃప్రమాణంబు లెంత, యెఱుఁగ నిష్టము నాకు నెఱిఁగింపు మనిన
రఘుకులస్థితియు నారాముని వర్తనము, నఘదూరయగు సీతకయ్యెడు దశయు
మొదలుగా సకలంబు మునిపుంగవుండు, విదితంబుగాఁ జెప్ప విని రాజు నలరి
తనపురి కేతెంచెఁ దక్కిన కథల, పనియేమి విననీకుఁ బార్థివతనయ
నిండార రాముఁడు నెమ్మితోఁ బదునొ, కొండువేలేఁడులు కువలయం బేలుఁ
బెక్కండ్రు రాజులఁ బృథివిపై గెలుచుఁ, బెక్కశ్వమేధముల్ పెంపారఁ జేయుఁ
బుడమికి రాజుగా భూపుత్రిపుత్రుఁ, గుశు వేడ్కఁ బట్టంబుఁ గట్టు నయోధ్య
పటుకీర్తి నటమీఁద బ్రహ్మలోకమున, కటమీఁద వైకుంఠ మనుపేరు గలిగి
నిరవద్యమగుచున్న నిజలోకమునకు, హరిమూర్తియగు రాముఁ డరుగంగఁ గలఁడు.
తొల్లి యీవిధమెల్ల దూర్వాసుచేతఁ, దెల్లమైనది గాన ధృతిఁ బూనవలయు
నాదిత్యకులవిభుఁ డగు రామువలన, వైదేహి దక్కిన వగపు నీవుడుగు
పౌరుషంబునకంటెఁ బ్రబలంబు దైవ, మూఁదయఁగా నున్న యదియుఁ గానయ్యె
ననవుఁడు మునిముఖ్యు నాదేశమునకుఁ, దనలోన వెఱఁగంది దశరథాత్మజుఁడు
తాలిమి సడలించి తగుమాటలాడు, నాలోన దిననాథుఁ డస్తాద్రి కరిగె
నారాత్రి గడచిన నంత వేగుటయు, దేవసుమంతుండు దెచ్చిన నెక్కి
మఱునాఁ డయోధ్యకు మధ్యాహ్నవేళ, నెఱయంగ నేతెంచి నిర్విణ్ణుఁ డగుచు
నేమను దుందునో హృదయంబులోన, నామానినిధి విన్ననై యున్నవదన
మేమని దనుఁగొందు నేమందునోయి, ...
యకలంకచరితగా నటుగనుఁగొనియు, నకట మిథ్యానింద కతిసాహసమున
జనకజఁ బాసినా జననాథుఁ డనుచుఁ, జనుదెంచి యరిగి మోసలతేరుడిగ్గి

సీత నడవిలో విడిచి లక్ష్మణుఁడు రాముని యొద్దకు వచ్చుట.

వాకిళ్లుగడచి యవాస్థ్యుఁ బంపుచుఁ, గాకుత్స్థకులు రాముఁ గదియ నేతెంచి
జానకిలేమి నాసకలసంపదలు, తెన్నిదపడి సొంపులేనియట్లున్న
మందిరంబున శోకమగ్నుఁడై యున్నఁ, లంకడఁ జేరఁగంగ నధిక దైన్యమున
సీతగుణంబులు సీతగౌరవము, సీతపుట్టినయట్టి శిష్టగౌరవము
సీతయున్ దనతోడఁ జెప్పిన తెఱఁగు, సీతకుఁ బాటిలు చెనఁటియాపదయు

సీతనుపేక్షించి చేసినతెంపు, చేతోగతంబులై చేడ్పాటుఁ బెనుప
నలఁతఁబొందుచునున్న యారామునంప్రేక్షి, జలజంబు మ్రొక్కి జననాథసుతుఁడు
ధరణీశునంఘ్రులు దనమస్తకంబు, వరుసనొండొరు నశ్రువారిచేఁ దడియ
వడిసెసుకేల నావసుధేశుఁ డప్పు, డడలువారించుచు ననుజన్ము నెత్తి
నొక్కింతతడవున కొనరు గద్గదిక, చిక్కుకంఠాంతరసీమలో నణఁగ
దేవభాగీరథీదేవి దాఁటించి, దేవరయాజ్ఞఁ దత్తీరదేశమునఁ
గల్మషేతర సీతఁ గళ్యాణచరిత, వాల్మీకియాశ్రమవనసమీపమున
మీవాక్యమెఱిఁగించి, మిథ్యాపవాద, మేవిధంబునఁ బాయదీవేంటఁడక్క
నటుగాననీవింక నడలకుమనుచు, నటడించివచ్చితి ననిపల్కఁబలికి
సుఖముదుఃఖమ్మును శుభమునుగీడు, నఖిలలోకులకుఁ గర్మానురూపమున
నధిపవర్తించు నయ్యేకాలగతుల, నిధులును జెడిపోవు నిత్యముల్ గావు
అనఘయెంచఁగ సర్గమందులచాల, మనుటవిచారింప మరణంబుకొఱకు
నినునీవు గెలుచుట నిఖిలంబు గెలుపు, మనుజేంద్రశోకంబుమదిలోననుడుగు
పురుషపుంగవులైన పుణ్యాత్ములెందుఁ, బరికింపమూఢులై పడరుబంధముల
నీవేమిసామాన్యనృపతివే దేవ, నావుసుధృతిఁబూని నరనాథుఁడనియె
జననాథతనయ నీసత్యవాక్యములు, వినిసంతసిల్లితి విలసిల్లెమనము
తెలుఁగేదినాలుగు దివసంబులేని, మఱచినారముమహీమండలస్థితులు
ప్రజలవిన్నపములు పరిపాటివినుచుఁ, బ్రజలఁబాలించుట పరమధర్మంబు
ఎలమిమంత్రులఁ బురోహితులవిన్నపము, గలవారిఁబిలిపింతు గాకకొల్వునకు
దుష్టనిగ్రహమును దోషంబునణఁచి, శిష్టరక్షణమును జేయకయెవఁడు

రాముఁడు లక్ష్మణునకు నృగచరిత్రముం జెప్పుట.

భూభారభోగంబు భోగించునాతఁ, డాభీలగతిఁబొందు నధమలోకముల
నీయర్థమునఁదొల్లి యితిహాసమొకటి, పోయినయదివిను భూపాలతనయ
సత్యసంధుఁడు నగ్రజన్మప్రియుండు, నిత్యకీర్తియునైన నృగుఁడనురాజు
పుష్కరక్షేత్రంబుఁ బొందిసత్కర్మ, పుష్కరంబనునొక్క పుణ్యకాలమున
నెలమిఁ గ్రేపులతోడ హేమశృంగాదు, లలవడరచియించి యగ్రజన్ములకు
నొకకోటిగోవుల నుల్లంబులలర, నకలంకగతిదాన మమరంగనిచ్చె
ననఘతపోమూర్తియగు నగ్నివైశ్యుఁ, డను విప్రపుంగవు నావుముందప్పి
ఘనమైనయారాజు కదుపులోఁగలసి, యునికిఁ దానతఁడిచ్చె నొక్కవిప్రునకు

నందంద పెక్కేఁడులరసి యాగోవు, నెందుఁగానక యమ్మహీసురోత్తముఁడు
కనఖలంబనుపేరు గలదేశమునకుఁ, జనియట నొకవిప్రు సదనంబునందుఁ
దనగోవుఁగని సమ్మదంబున "శబళ!", చను దెమ్మనుచు నిజస్వరముఁజూపుటయు
నెలుఁగున నొడయుఁగాఁ నెఱిఁగి మోమెత్తి, పిలిచిన యావిప్రుసీఱుఁదనట్లురాఁ
దన్ను నాన్నృపుచేతఁ దగఁబరిగ్రహము, గొన్న బ్రాహ్మణుఁడునుగూడ నేతెంచి
దానమున్నృగుచేతఁ జేసుగొన్నాఁడఁ, గాన నాగోవిది గాదు నీసొమ్ము
నావుడు నొకనవ్వునవ్వి యావిప్రుఁ, డేవిధంబున నీకు నిదియేలదక్కెఁ
నీకునిచ్చినయట్టి నృగుఁడు దానుండ, నీకునాకును నేల నెరిగానివాదు
నృగుకెఱింగింత మానృగు మాటమనకు, నగునంచు నొడఁబడి యావిప్రులిరిగి
నగరివాకిటఁ బెక్కునాళ్ళునునిలిచి, జగడమాడుచు నవసరము లేకున్న
వేసరికనలి యావిప్రులారాజు, నూసరవెల్లివై యొకబొక్కఁజొచ్చి
యొగిపదునెనిమిది యుగములదనక, తెగకుండునందాఁక దృష్టింపఁబడక
యాగొందినుండుగాక నిశాపమిచ్చి, యాగోవు విడిచి వారటు వోవుచుండి
వసుదేవుకడుపున వసుధ నావిష్ణుఁ, డసమానగతిఁగృష్ణుఁ డనఁగ జన్మించు
నటమీఁద నీశాపమవ్వాసుదేవు, పటుదయాదృష్టిచేఁ బాయుఁగాకనుచు
మరలి వారాత్మీయమందిరంబులకు, నరిగిరి నావిని యారాజసుతుఁడు
జననాథ విప్రులు శపియించిచనిన, వెనుకవర్తించిన విధమెట్టిదనిన
వినుసుమిత్రాపుత్ర విప్రశాపంబు, వినిభీతి నారాజు విహ్వలుండగుచుఁ
దనకునయ్యెడుకష్టదశ విచారించి, తనమంత్రులాదిగా తగువారి నెల్లఁ
దడయక రావించి తనపుత్రువసువుఁ, గడువేగఁబట్టంబు గట్టించుధరకు
చలికి నెండకువాన జడికి నెచ్చోటు, వలనుగాదచ్చోటు వలనొప్పఁజేసి
యక్కడనక్కడ నధికయత్నముల, బొక్కలుసేయుఁడా బొక్కలలోనఁ
జరియింతు విప్రులు శపియించినట్లు, పొరినాకుఁగుడువక పోవదాఘలను
సాగి బొక్కలఁగప్పి చరియింపనాకుఁ, దీఁగెలువృక్షముల్ తిరిగిరానిడుఁడు
చల్లఁగాఁదావులు జల్లుక్రొవ్విరులు, చల్లుఁడు బొక్కలు సవరగాఁజేసి
యారసి రెండుమూఁడామడమేర, మీఁదట నెవ్వరి మెలఁగనీకుండ
కడువేగ నిప్పని గావింపవలయుఁ, దడయరాదని పలికి తనపుత్రుఁజూచి
జనుల విన్నపములు సతతంబు వినుము, తనయ నీతిస్థితి ధరణిపాలింపు
తనకర్మఫలమెందుఁ దప్పదుగాన, మనమున నాకుఁగా మరుగంగవలదు

బుద్ధిమంతుండవై పుత్ర నీవుండు, మిద్ధకులాచార మేమరకెపుడు
వాత్సల్యమున సాధు వర్గంబు నరయు, వత్స నీవని పల్కి వసువు బోధించి
వాసవతేజుఁడా వసుమతీనాథుఁ, డూసరవెల్లియై యొకబొక్కఁ జొచ్చి
పరికింప నేఁడు నా పాపశేషమున,
నృగుపాటుఁ జెప్పితి నీకు నింకొక్క, తగుకథ చెప్పెదఁ దమ్ముఁడ వినుము

రాముఁడు లక్ష్మణునకు నిమిచరిత్రముం జెప్పుట.

వసుమతి నిక్ష్వాకువంశంబులోన, నసమానకృతి నిమి యనరాజు గలఁడు
ఆ రాజు గౌతము నాశ్రమభూమి, చేరువఁ గమనీయ శిల్పంబు లమర
ననిమిషపురిఁ బోలు నగవై జయంత, మనుపేరుగల పురంబమరించి యందుఁ
జెన్నొంద రాజ్యంబుఁ జేయుచు నొక్క, జన్నంబు గావింప జనకాజ్ఞ వడసి
ముదమున నందఱ మునుల రప్పించి, పదపడి తగ నర్ఘ్యపాద్యంబు లిచ్చి
భృగువంగిరసు నత్రిపృథుల తేజమున, నెగడు వసిష్ఠుని నెమ్మిఁ బూజించి
మనమార ననునీవు మఖము సేయింపు, మనుడు వరించిన నా వసిష్ఠుండు
నరనాథపుంగవ నన్ను నీవిట్లు, వరియించితింకొక్క వాక్యంబు వినుము
అమరంగఁ దను జేయు నధ్వరంబునకు, నమరాధిపతి నన్ను నధ్వర్యుగాఁగ
నీ మఖమైన చేయించెద ననుచు, నా మునీంద్రుఁడు పోయె నమరేంద్రపురికి
నాతపస్వులతోడ నంత నా నిమియు, గౌతము వరియించి కడు సంతసమునఁ
జలికొండ కద్దికిఁ జక్కమధ్యమునఁ, బొలుపొంద నొక పుణ్యభూతలంబునకుఁ
జనుదెంచి యచ్చోట సకలలోకములు, వినుతింప గౌతము విధివంత మమర
నైదువేలేఁడుల యందాఁక నిఖిల, భూదేవతలు నిలింపులు తుష్టిఁ బొంద
విలసితరత్నాది వివిధదానములఁ, జెలువార జన్నంబు సేయించుచుండ
నమరేంద్రుచే జన్న మట వసిష్ఠుండు, సమకొని యేనూఱు సంవత్సరంబు
లందాకఁ జేయించి యదిదీర్చి మరలి, సందీప్తతేజుఁడై చనుదెంచి యచట
నక్షపాదునిచేత నర్ఘ్యసత్కార, మక్షీణవిధియుక్తి నంగీకరించి
యినవంశగురుఁడనై యేనుండ నొండు, మునిచేతఁ జేయించి మూర్ఖుఁడై మఖము
నిమిగర్వమంతయు నేఁడు వారించి, నిమిషంబులోనంచు నిమిఁ గానవచ్చి
దౌవారికునిఁ జూచి తనరాక నీవు, భూవరుకెఱిఁగింపఁ బొమ్మన్న నతఁడు
పవ్వళించినవాఁడు పతి నాఁగ దొలఁగి, దవ్వుగా నొక్కింత తడవు గూర్చుండి
యేను వాకిట వచ్చి యుట్లుండఁబోన, మేనెఱుంగఁడో గాక మేలుగాకనుచు

నొడలఁబుట్టినకోపముడుపంగలేక, యొడలు లేకయె నిమియుండ శపించె
నంత నానిమియును నానిదఁ దెలిసి, యంతయుఁ బరికించి యాశాపమెత్తెఁ
యపరాధిఁ గానన్ను నరయ కిబ్భంగి, శపియించెఁ గాన యీసంయమీశ్వరుఁడు
తలఁపఁ దానును మేనుఁ దక్కి వర్తింప, గలఁడంచు శపియించెఁ గరము
సరినప్పు డన్యోన్య శాపవాక్యముల, నరుదార నిరువురు నశరీరులైరి
అంతనమ్మునియును నజుకున్న కడకు, నెంతయు వెసనేగి యావసిష్ఠుండు
నిమిశాపమునఁ జేసి నిర్దేహవృత్తి, కమలసంభవ యేను గైకొన్నవాఁడ
పూర్వశరీరంబుఁ బొందించి యొడలు, గీర్వాణనుత నాకుఁ గృప సేయుమనిన
తనయాత్మజుని పలుకుఁ దగ విని యపుడు, యనఘుఁడు బ్రహ్మ దానట్ల
నతులతేజోధను లఖిలలోకైక, నుతులు మిత్రావరుణులు మహోన్నతులు
వారితేజంబున వసియించి నీవు, గౌరవంబున మేను గలిగి వర్తింపు
నీవయోనిజుఁడవై నెగడుమ్మనుచు, నావారిజాసనుం డటు కృప సేయ
నావసిష్ఠుఁడు బ్రహ్మకటప్రదక్షిణము, గావించి వరుణలోకమున కేతెంచె
మిత్రావరుణులు విస్మితులౌచు తమ్ము, సుత్రామముఖులైన సురలు
గైకొంచు ఘుర్ఘాబ్ధి కడకు నేతెంచి, రాకాలమున వచ్చె నచటి కూర్వశియు
సఖులతో నాడుచు సరసభావమున, నఖిలలోకైశ్వర నిలయమై వెలుఁగ
ంతనయ్యూర్వశి నయ్యింతిఁ జూచి, కంతుని చేఁ జిక్కి కడు మేను గలఁగ
నచ్చరతన దృష్టులా మిత్రుఁడూద, మచ్చికనాటించి మనసు పొందెత్తిగి
కనుక నినునీవు కామించు టేను, గనుగొంటి నిన్నంటగంటి నాకోర్కె
యనవుడు నృపహితుఁడైన యామిత్రు, ఘనతేజ మచ్చోటి ఘటమందుఁ బడిన
తాలిమి దూలంగ దమకించి వరుణు, నాలోకనస్థితి ననురాగమెత్తిగి
వరుణుఁడయ్యును మిత్రుఁ వరియించె నిన్ను, నొరు నిబొందుట నాకు నుచితమే యని
నంగన నీతోడ ననురాగలీల, నంగసంగతి నాకు ననుచితంబైన
చిత్తసంగతినైన చిత్తంబులోన, చిత్తజుఁ డలరంగ జెలువొందుగాక
మామకీయంబైన మహితతేజంబు, కామిని యీయొప్పు కలశంబునందు
నలరెదగాకన్న నంగీకరించి, ...
మదనవికారంబు మానసక్రీడ, చతురుడవై తీర్చి సంతుష్టి బొందు
నావుడు వరుణుండు నాతిభావంబు, భావింప బావక ప్రభ బోల్పు మిగిలి
ఘనవీర్యమట్లొలుకఁగాంచి యయూర్వసియు, నను వారదూను మైత్రమైన తేజమున

గరమొప్పుచున్న యాకలశంబునందు, తిరముగానిదికామ దీపంబుపోలె
మిత్రసన్నిధికేగ మిత్రుడాకమల, పత్రాక్షియైనయాభామనీక్షించి
కామవికారంబు గనియునన్ను, గామినిగామించి గైకొంటినంటి
నామేరయైయుండి నన్నువంచించి, యేమనిన యాతగవేమ చేకొందు
దిట్టవైయొరుకోరెకె దీర్చితిగాన, పుట్టుమీతప్పున భూమండలమున
మనుజయోనినిబుట్టి మహనీయదుఃఖ, మనుభవింపుచు నుండుమట గొంతగాల
మటమీద రాజర్షియగు పురూరవుఁడు, చటులవిక్రమశాలి సౌమ్యనందనుడు
ఘనసారఘనకీర్తి కాశీశ్వరుండు, వనజలోచననీకు వరుడుగాగలఁడు
యాపురూరవుభార్యవై సుఖంబొంది, యేపారనిజదేహమిట పొందుమనియె
నావినిసౌమిత్రి నరనాథుజూచి, నావసిష్ఠుండును నారాజుమీఁద
నెదసవిర్తించి రెటీగింపుమనిన, నాదిత్యకులనాథుఁ డనుఁజుతోననియె
పాత్రిశోభితమునై పరిపూర్తినొందు, మాత్రావరుణమైన మహితతేజముల
మొగిపుట్టిరిరువురు మునులందుమున్ను, తగనగస్త్యుఁడుఁబుట్టె ధర్మశీలుండు
పుట్టినప్పుడెతపో భూమికివరుణు, పట్టియునేనని బలుకుచుఁబోయె
బింబశేషములెల్ల బెరసివెలుంగ, నంచువసిష్ఠుండు నమరజన్మించె
నమ్మునిపుంగవునంతనిక్ష్వాకు, డిమ్ములదనపురోహితుగావరించె
నిదివసిష్ఠునిజన్మ మిటమీదవినుము, విదితంబుగానిమి విభునివర్తనము
మునిశాపమునదేహ ముక్తుఁడైయున్న, మనుజాధినాథుని మహనీయతనువు
పావనస్థితిగల్గు పరమతేజమున, జీవనమున్నట్లసెడకుండఁజేసి
బంధురమణిమయాభరణముల్ వెలుఁగ, గంధపుష్పములఁ గైసేసినిలిపి
ఱుంకిలిలేకుండ యఖిలలోకముల, సంకల్పితంబైన జన్నంబుదీర్చి
మతిముదంబున గౌతమాదిసన్మునులు, గ్రతుభాగములఁదృప్తిఁగన్న దేవతలు
నీవెందుబుట్టెద నృపవరమన్న, నేవరంబడిగెద విచ్చెదమెలమి
ననిపలకె నిమి నాకునఖిలజంతువుల, కనుఱెప్పలందుండ గరుణింపుడనిన
నగుగాక జీవుల యాలోకనముల, జగదేశవసియించి సతతంబునీవు
వాయురూపంబునవర్తించుమనుచు, బోయిరితమతమపుణ్యభూములకు
నంతతపోధన్యులగు మునులేనిమికి, సంతతిగలిగింపఁజర్చించిచూచి
మంత్రవంతములైనమహనీయహోమ, తంత్రముల్ జేసియాధరణీశు మేను
నరణిసంధించి వారర్థితోదరువ, చరితార్థుడైయున్న జనకుండుబుట్టె

వీతదేహునకుద్భవించుటఁ జేసి, యాతతంబుగ విదేహాభిధానంబు
మథనసంభవమున మహనీయమగుట, మిథిలనామముగల్గి మెఱసె నప్పురము
యనవినిలక్ష్మణుండవనీశుఁ జూచి, జననాథ తన్నునా సంయమీశ్వరుఁడు
మన్ననల్గళపియింప మారల్గెగాన, పగిలుడైయుండఁడా పార్థివేశ్వరుఁడు
యాగదీక్షితునకు నలుగంగఁదగునె, వేగిరపాటేల విజ్ఞానికనిన
ననుజుఁడ తనలోన ననిశంబుమండి, కనలెనుశత్రుండు గాదెకోపంబు
భూరికోపముదన్నుఁ బొదివినయపుడు, సైరింపవచ్చునె జనులకెవ్వరికి
నకలంకగతికోపమడపనుయయాతి, యొకఁడె నేరుమగాక యొరులునేరుతురా
నావుడు నారాజు నరనాథకోప, మేవిధంబున సైచె నెఱిఁగింపుఁడనిన
నరనాథ నందన నహుషనందనుఁడు, నిరుపమబలుఁడైన నృపుఁడు యయాతి
యర్మిలవృషపర్వ యాత్మజయైన, శర్మిష్ఠదనకగ్రసతిగావరించి
మరిదేవయానను మహితతేజస్వి, నెరయ శుక్రునికూతు నెమ్మిగైకొనియె
నంతనాయిరువురయందు నావిభుఁడు, సంతానకాముఁడై చరియింపుచుండ
శత్రుమర్దనశాలి శర్మిష్ఠకోరి, పుత్రుని జనియించె పూరుఁడన్ పేర
యదుఁడనఁగా దేవయానకు దనయుఁ, డుదయించె నానాటికొదవి రాసతుల
సౌభాగ్యవతియైనశర్మిష్ఠకంత, నాభూవిభుఁడు చాల ననురక్తుఁడగుచు
నద్దేవిసుతు బూరుఁడను పెద్దకొడుకు పెద్దయుమన్నించి ప్రియముతో నుండ
నొకనాఁడు తమతల్లియొద్ద నాయదుఁడు, మొకమొకభంగియై ముందటనిల్చి
శర్మిష్ఠపై కూర్మిజననాయకునకు, మర్మంబుగా నయ్యా మహిషినంపనుచి
పాటించి నిను నన్నుఁ బాటింపకునికి, పాటింపదమ్మ నిపట్టి నివగుట
నట్టితండ్రికిఁ బుట్టి యభిమానముడిగి, యెట్టకో నేర్చితి యీకష్టదశకు
నెగ్గింపఁబడినయీ జీవనంబేల, నగ్నిలోఁబడిచత్తు యవమానమునకు
నీవోర్వఁజాలిన నిలువుమంచతఁడు, నావికి నెలుగెత్తి వాపోవుచుండ.
తనయుని దైన్యంబు తాలిమిగలప, తనతండ్రియైన యా దైతేయగురుని
తలపనాశుక్రుండు తనపుత్రిసన్న, తలచినమరవస్థ తలుపులు నిఱిగి
యచ్చోటకే తేర నాదేవయాన, వచ్చి పాదములపై వ్రాలి పాద్యంబు
కన్నీటగానించుక యి శోకించు, చున్న కౌఁగిటఁ జేర్చి యొగి బుజ్జగించి
పలితంపు తాలిమి బాలనీకేల, హృదయంబు నొగలంగ నిబ్భంగి బాగుల
నిదియేల శోకించె దీశోకమునకు, నదియేమి కారణ మట చెప్పుమనిన

ధర్మజ్ఞుఁడని మెచ్చి ధరణినాథునకు, నిర్మలమదినన్ను నీవిచ్చి చెలిమి
నారయ నితనిచే నవమానమునకు, నోరువ బరలోకమున్నట్టులుండె
నురువిషంబనలమాయుధము మొదలగు, మరణకారణములు మహిఁ బెక్కుగలవు
మతినాకునిట్లవమానంబుసేయు, పతియేల కట్టడిప్రాణంబు లేల
నిన్ను విచారింపక నీపుత్రినైన, నను గురుఁ జేసెనా నరనాథుఁ డనిన
యౌవనాహంకృతి నవమానమిట్లు, గావించెనటుగాన కష్టంపుముదిమి
నతఁ డొందుగాకంచు నలుకతోఁ బలికి, సుతగుస్తరించి యాశుక్రుండుజనియె
నంతజరావిష్టుఁడైన యయాతి, సంతప్తహృదయుఁడై చాలచింతించి
యటశుక్రుఁడా దేవయానకై వచ్చి, చటులకోపంబున శపియించు టెఱిఁగి
యదునొద్దకేతెంచి యదుడనాముదిమి, పదిలుండవై నీవు భరియింపవలయు
నెందాక విషయభోగేచ్ఛనాకొదవు, నందాక మదిలోననను రాగమెసఁగ
జనులఁ బాలింపుచు సకలభోగముల, దనిసియాజర యేను దాల్చెదననిన
భూపాల నీకూర్మిపుత్రుఁడై యున్న, యాపూరుఁ డుండఁగా యన్యులేమిటికి
ముదిమియాతనికిచ్చి ముదమార నీవు, పదపడి యిన్నేల బాలింపు మనిన
నోదురాత్ముండ యోటలేకిట్లు, క్రూరోక్తులాడితి కుటిలభావమున
యాతల్లికొడుకైన యతినీతిమతికి, నీ తెంపుగలుగుట యిదియెంత పెద్ద
యతిపాపయతివి నీవరయంగ నాకు, సుతుఁడవె యొకకర్కసుండవుగాక
నిందితచరితుఁడ నీకాంచుకొడుకు, లందరు రాక్షసులై పుట్టగలరు
గురుఁడైననామాట గొనవని నీవెంట, నిరవుగా నిలుచునె యిందువంశంబు
నీవును నీకు జన్మించినవారు, భూవిభుత్వమునకు పూజ్యులై పోను
యనిశపింపుచు వచ్చి యగ్రనందనుని, గనుగొని యారాజు కరమర్థి బలికె
భోగేచ్ఛమానదు పుత్రుండ నాకు, నీగతిముదిమియు నిటు బ్రాప్తమయ్యె
నీజరాభారంబు నీవు గైకొన్న, రాజలోకము మెచ్చ రాజ్యంబు చేసి
పదపడి నాకునై భరియించియున్న, ముదిమి గైకొనియెద ముదముతో ననిన
ననుగాక ధన్యుండనైతి నేననుచు, మోగపుళొప్పంగ ముదముతోఁ బలుక
తన్నుఁ బొందినజర తనపుత్రుపూరు, గన్నారజూచి యాఘనునందు నిలిపి
ప్రాయంబు గైకొని పరగ జన్నములు, సేయుచు రాజ్యంబు చెలువందజేసి
పెద్దకాలము బోవ ప్రియమార బూరు, నొద్దకుఁ జనుదెంచి యుర్వీశుఁడనియె
ప్రియపుత్ర నీయందు బెట్టినముదిమి, రయమార నాకిచ్చి రాగిల్లు నీవు

చేకొని నామాట జేసితివిగాన, నీకెంద రాజ్యంబు నిత్యమైయుండు
ననుచు వాపూరుని నభిషిక్తుజేసి, వనమునకేగి యావసుమతివిభుఁడు
ధర బెద్దగాలంబు దపమాచరించి, సుగచిరద్యుతి నేగె సురలోకమునకు
యాపూరుడును సకలావనీసురుల, నేపున బాలించి యెలమిసొంపార
నోజ ప్రతిష్ఠాపురోత్తమంబునకు, రాజైవసుంధర రక్షింపుచుండె
నంతనాయమునకు నిశాటసంతాన, వంతుడై యుటకాంచ వటముననుండె
నిమివసిష్ఠుని చేత నిగ్రహితుడగుచు, శపియింపనమ్మని శపియించెమగుడ
శుక్రశాపంబున సుక్కియయాతి, వక్రుడైమార్గల వాక్రువ్వడయ్యె
గానసైరణయందు గలరెయయాతి, మాననైరాజులు మనుజేంద్రతనయ
యనుచు తెల్లమిగాగ నక్కథరాము, డనుజునితో జెప్ప నారాత్రివేగ
వేగినమరునాడు విహితంబులైన, పావనకర్మముల్ పరిపాటిదీర్చి
బహురత్నవిరచితాభరణాదులమర, మహనీయగతిసభామంటపంబునకు
చెలువొందనేతెంచి సింహాసనమున, గొలువిచ్చిలలితాజ్ఞ గోమలద్యుతులు
నెరయనూరెల్లఱ నేత్రంబులాలయ, సురుచిరద్యుతి వసిష్ఠుడు కశ్యపుండు
ధర్మశాస్త్రజ్ఞులు తగువిప్రవరులు, నిర్మలమతులయిన నీతికోవిదులు
సచివులు దమ్ములు సకలభూపతులు, నుచితభంగులగొల్వ నుల్లసిల్లుచును
సౌమిత్రిఁగనుగొని జనులవిన్నపము, నేమటవినివారి నిటకుదెమ్మనిన
మొక్కుచుఁజని పెద్దమొగసాలవెడలి, యక్కడనిల్చి క్రిందైయున్నజనుల
గనుఁగొని మీకేమికార్యము లేపతికి, వినిపింపగలవన్న వినివారలలరి
రామచంద్రుఁడుభూని రాజ్యంబుసేయ, నేమంబెగాకొండు జెప్పంగగలదె
జారచోరాదుల జనులబాధించు, దారుణాత్మలబట్టి దండించుగాన
జాతిమార్గముదప్పి చరియింపవెరతు, రాత్రిదోషము లేదు నూరాజుమహిమ
వసుధనానాసస్యవతియై ఫలించు, విసురూపమగువాడు వెదకిన లేడు
తెవులునొప్పులు లేవు తిరిపెంబు లేదు, నవతబొందుట లేదు నరకంబు లేదు
చావరుసంపూర్ణ జరలేక బాల, యౌవనమధ్యవయస్కులెవ్వరును
జగడంబు లేదనాచారంబు లేదు, పగలేదువగలేదు బన్నంబు లేదు
వరపరాజ్ముఖులైన వామలోచనల, వరపుజూపులయందె పక్షపాతములు
వాలారుజూపు లవారిజాననల, యాలోకనంబులయందె చాపలము
భామలబొమలందె వక్రతాక్రియలు, కామతంత్రములందె గాఢబంధములు

యంగజక్రీడల నలయుయంగనల, యంగసంగతులందె యధరపానములు
కేళిశయ్యలపమకెంచు కామినుల, యాలింగనములందె యంగపీడనము
లన్నువచన్నులయందె కాఠిన్య, మన్నులచిత్తంబు లందె బేరములు
పడతులపృథు నితంబములందె మేగ, గడచుటయతివల గతియందె జడను
లేమలవడకెను లేగానులందె, లేములుదోషముల్ లేవుదక్కడల
నావుఁడు సౌమిత్రి నలినేగుదెంచి, నావిధంబెఱిగింప నవనీశుడలరి
కరిమ్మగజనిపనుల్ గలవారిఁజూచి, సమ్మదంబునదెమ్మ జననాథతనయ
పరిబలుడయిగాజాజ్ఞ పాటింపకున్న, పరిబలుండు దుర్బలుబాధింపుచుండు
నానాముఖంబుల నాసాయకములు, మానుగారక్షించు మహినెల్లజనుల
నైననుపరికించు టధికధర్మంబు, నానతడేతెంచి నగరివాకిటను

... ...

రాజుధర్మముతోడ రాజ్యంబుసేయ, భూజనులను ధర్మబుద్ధినుండుదురు
ధర్మంబుదప్పక ధరణిపాలించు, నిర్మలాత్ములుగందురి నిత్యసౌఖ్యములు
పాలిపాలిధర్మంబు భూలోకసుఖము, పరలోకసౌఖ్యంబు బ్రాపింపజేయు
సచరాచరంబైన సకలలోకముల, నచలితధర్మంబ యమరరక్షించు
ధర్మంబరాజుల ధరణియేలించు, ధర్మంబ శరణాగతత్రాణకీర్తి
గలిగించిరక్షించు గానధర్మమున, గలుగనియర్థంబు గలదెలోకముల
ధర్మంబునానొండు తలపోయలేదు, ధర్మస్వరూపంబు ధరణీశవినుము
దానంబుసేయుట దయగల్గియుంట, మానుగాపెద్దల మన్నించిమనుట
వంచనసేయక వలయుబేహార, మంచితగతినాదు టదియెధర్మంబు
ధర్మంబునీవయై దశరథేశ్వరున, కర్మిలిపుత్రుండ వైజనించితివి
నీవుకేవలధర్మ నిధివిలోకైక, పావనమూర్తివి బహుగుణాఢ్యుడవు
విజ్ఞానమయుడవు విశ్వలోకముల, నజ్ఞాతమగుధర్మ మదినీకులేదు
నీవురాజ్యముసేయ నిఖిలభూజనులు, నేవెంటనేభయ మెఱుగరుగాన
నిన్నిఁజెప్పితిమీకు నిల్లేనువెఱవ, నన్నింకమన్నించి నామాటవినుము
జనలోకనాయక సర్వార్థసిద్ధు, డనునొక్కభిక్షుకుం డలుకతోనన్నుఁ
దప్పులేమారక తలవ్రియ్యనడిచెఁ, దప్పువిచారించి దండింపుమనియె
ననవుడునవ్విప్రు నపుడరప్పింప, జనుదెంచియతఁడును జననాథుఁజూచి
ననునేలరప్పించినారు మీరిచటి, కనవుడునారాముడనియె నాతనికి

విప్రుండవైయిట్లు విపులకోపమున, నీపాణినొప్పింప నేలనాకనక
తక్కక నీకుక్క తలవ్రియ్యవార, మొక్కలంబుగ నీకు మోదంగదగునె
యీరోషమకక్కటా యేవెంటఁబుట్టె, నూరక దండింప నుచితమే నీకు
సారమేయప్రాణులయందు గీడైన, సైరింపఁదగుఁగాక జనునెకోపంబు
పటుఖడ్గమునకంటె భయదాహికంటె, కుటిలశత్రునికంటె కోపంబుకీడు
వివిధమనోరథ వీథిసంతతము, జవనాశ్వములబోలె జరియింపుచున్న
యేనింద్రియంబుల నెంచుబోనీక, మానుగాధృతిచేత మరలంగదిగిచి
యూహించిమనములో నొప్పంగనణచి, దేహాకర్మంబుల ధీప్రసాదముల
కుశలుఁడై కోపంబు గుదియించిపదుల, యశుభంబులడఁచుట యధికధర్మంబు
కావునగోపంబు గలవాఁడు సేయు, దేవపూజయుఁ బితృదేవతర్పణము
లును హోమదానంబులును దపంబులును, వినుతాధ్యయనములు వివిధంబులరయ
ననుడు నాభిక్షుకుఁ డవనీశుఁ జూచి, వినుపింపదొణఁగె నావిధమెల్లఁదెలియ
బెడిదంపుటాకఁట భిక్షుకిల్లిల్లు, విసువక పాత్రిలో వెలితిగాఁ దిరిగి
పాడవుకోపముతోడఁ బురవీథి నేను, నడతేర నీకుక్క నడువీథినుండి
తొలఁగజంకించిన తొలఁగకుండుటయు, నలిగినాచేకోల నడిచిననెత్తి
దానిముగ్గ్రింధిదాకి శోణితము, మానకతొరుగంగ మస్తకంబవిసె
తప్పుజేసితి నేను దండ్యుడనగుదు, తప్పువాయగనీవు ధరణీశ నన్ను
దండింపునీచేత దండింపబడిన, దండహస్తునిచేతి దండనతప్పు
ననివిన్నపము సేయ నధిపుఁడంగిరసు, ఘనవసిష్ఠనిభృగు కశ్యపుగుల్భ
సకలమంత్రుల ధర్మశాస్త్రకోవిదుల, నకలంకచాతుర్యులైనభూసురులఁ
గలయంగనీక్షించి ఘనులార? మీరు, తలపోసిశాస్త్రీయ దండమీతనికి
విధియింపుఁడనఘుఁడు విప్రుండుగాన, నధికశిక్షకునీతఁడర్హుండుగాడు
తెగితప్పుసేయుట తెల్లంబుగాన, తగినదండనమీరు దండింపవలయు
జననాథమీకంటె శాస్త్రతత్వంబు, గలవారలెవ్వరు గలరులోకముల
సాధులరక్షింప జగతిసజ్జనుల, బాధించుదుష్టులఁ బట్టిశిక్షింప
విభవిష్ణుఁడగుచున్న విష్ణువంశమున, బ్రభవించి రాజులై పాలింతురవని
నృపవరపరికింప నీవువిష్ణుఁడవు, నృపమాత్రమే దేవ నీతేజమనగ
గారుణ్యనిధియైన కాకుత్స్థుఁ జూచి, సారమేయము బల్కె సంతోషమెసఁగ
నిడిహీనజాతినా కీకుక్కతోడ, నెమ్మసంభాషింప నేటికియనక

నాకడకే తెంచి నావిన్నపంబు, చేకొనివింటి నా చేసినతపము
నింక నా తెఱఁగెల్ల నేర్పడ నీకు, పంకజహితవంశ పరగవిన్పింతు
కాలాంజనంబన గలదొక్కనగము, కాలకుడ్యంబనఁ గలదందు పురము
ఆప్పురంబున బ్రాహ్మణాధికారంబు, నొప్పంగ నేజేసి యుంటి నాపదవి
ఘనభూతినందుండుఁ గాక యీవిప్రు, డనఘ నాకిదివరం బనగ భూవిభుఁడు
భాసురగతినంత బట్టంబుగట్టి, సైసేసి తెచ్చిన గజము నెక్కించి
యప్పురికనుపంగ నావిప్రుఁ డరుగ, నప్పుడు నోగి మంత్రు లధిపతికనిరి
ధరణీశ నీచేత తలపనీవిప్రు, వరునకు దండమీ వలను గాదనిన
విని మంత్రులార యీవిధ మెల్ల నెఱుగు, శునకంబనావుడు శునకంబు బలికె
ననఘ దేవబ్రాహ్మణాధికారంబు, పనిబూని యేఁ గొండ బహుకాలముండి
తగబంధుకోటికి దాసవర్గమున, కొగిబంచి బెట్టుచు నున్న శేషంబు
యాహారమై యుండ నాభారపరత, దేహాభిమానంబు ద్రెంచి ప్రాణులకు
హితము చేయుచునుంటి యేనట్టి నాకు, నతికష్టగతి గుక్కనై పుట్టవలసె
క్రూరుఁడవిప్రుండు క్రోధాంధుఁ డెల్ల, వారలయెడ గీడువాఁడైనవాఁడు
విద్యాదహంకార వృత్తిమైనునికి, సద్వినుతులఁ జూచి సైపడిట్లగుట
నడరంగనిరుదిక్కు లందు నేడేడు, గడలవారల నధోగతిఁ గూలఁద్రోచు
నరయ దేవబ్రాహ్మణాధికారంబు, పరమాపదలకెల్ల పట్టుశోకముల
బలువిడినవ్వారి పశుమిత్రపుత్ర, కలితంబుగా నధోగతిఁ గూలఁద్రోయ
నతనిదేవబ్రాహ్మణాధికారముకుఁ, బతిజేయునది మహాపతి రమారమణ
దేవభూసుర నృప స్త్రీబాలధనము, నేవెంటఁ గొనఁదగ దన్నింటిలోన
దానదేవద్విజ ద్రవ్యముల్ గీడు, గాన చిత్తమునందు గాదుకాంక్షింప
నని చెప్పి వీడ్కొని యాసారమేయ, మనఘమై చెలువొందు నాకాశికరిగి
తనమేను కాశిలోఁ దావైచి దొఱగి, ఘనమైన తనపూర్వ గతియు గైకొనియె
నంత రాముడు నిశ్చలాత్ముడై రాజ్య, మెంతయు వేడ్కతో నింపారజేయ
శంబు యమునాతటాశ్రమపుణ్య, వనములజరియించు వరమునీశ్వరులు
వనుడాదిగనుండు సకలసంయములు, నవనీశు గానంగ నటవచ్చుటయును
ద్వారపాలుండు కడు వేడ్కతోడ, జని రామునకు మ్రొక్కి సవినయోక్తులను
వనజాప్తవంశపావన నేఁడువచ్చి, మునివరులున్నారు మొగసాలననుచు
విన్నవించినమోము వికసింపనిడుమ, కన్నులఁ జెన్నారఁ గడు వేడ్కఁ జూచి

విచ్చేయుమని చెప్పవేగ బొమ్మనిన, నెచ్చుగా నతఁడేగి యెదురేగింప మునులు
వచ్చి సత్కృతులొలి వరియించి తారు, వెచ్చిన బహుపుణ్య తీర్థోదకములు
ఫలమూలములు నిచ్చి పరిపాటి నిడిన, లలితాసనంబుల లలినొప్పి రపుడు
ముకుళితహస్తుఁడై మునులనీక్షించి, సకలజ్ఞుఁడగు రామచంద్రుఁ డిట్లనియె
నేమి కార్యము మీరలిటకు విచ్చేయ, నేమైనఁ జేసెద నెఱిగింపుఁ డేను
నా సర్వరాజ్యంబు నా జీవనంబు, భూసురోత్తములకై భూతిఁ బెంపొందు
ననవుఁడు నీమాట లాడంగ నీకు, జనుఁగాక యొరులకుఁ జను నె లోకముల
మీ కులవ్రతమిది మేదినీనాథ, మీకు శరణ్యులు మఱి వీరె కారె
యీమహిరాజుల నెల్లఁ గన్గొంటి, మీ మాట వింటి మే మే రాజులందు
ననిపల్కె వెండియు నడుగ నాచ్యవనుఁ, డనియె నా రాముతో ననురాగ మెసఁగ

— మధువను రక్కసుని చరిత్ర. —

ప్రథమయుగంబున బ్రాహ్మణ్యమగుచు, పృథుశక్తి మధువను ఘోరరక్కసుఁడు
మతిమంతుఁడై దాను మహితుఁడై దేవ, హితుఁడై చరింపుచు నిందుశేఖరుని
చండతపోనిష్ఠ సంతుష్టుఁ జేయ, నిండారు కరుణ నా నిఖిలైకవిభుఁడు
సునిశితంబగు తనశూలంబువలన, ఘనశూలమొకటి కడఁగి నిర్మించి
యిది యొకవరముగా నిచ్చెద దీని, పదిలంబుగా నీవు పట్టి ధరింపు
తిరముగా దేవ భూదేవతాభక్తి, గర మొప్పనందాక గలుగునందాక
బని సేయు నిది సుర బ్రాహ్మణద్వేష, మొనరింపు నసురుల నొగి నీశూలంబు
పైఁ జొచ్చి బగవారి పైపైని వతని, వావిరి దునుమాఁడి వచ్చు నీకడకు
ననవుఁడు నా వరం బద్దేవువలన, మనమారఁ గైకొని మధువు గేల్మోడ్చి
యెలమి మా కులమున కెల్ల నీవరము, గలుగంగవలె మేశ గరుణింపు మనిన
నీవెనక శూలంబు నీతనూజునకు, నావెనక బని సేయ దన్యులెవ్వరికి
శూలంబు దాల్చిన శూరుఁ డెందాక, వాఁడు నందాకన వధ్యుఁడై వెలుఁగు
ననిచెప్పి గౌరీశుఁ డణఁగంగ నచట, నొనరఁగ మధు పురంబొకటి నిర్మించి
యనఘాత్ముఁడగుచున్న యా విశ్రవసువు, తనయ కుంభీనస దశకంఠు ననుజ
నిమ్ముల సాహస మెచ్చంగఁ దెచ్చి, గ్రమ్మర యాటపత్నిగాఁ గవరించి
కొంతకాలమున కాకొమ్మయం దెలమి, సంతానకాముఁడై చరియింపుచుండ
లవణుండు నా నొక్క లఘుచరితుండు, భువనకంటకుఁడైన పుత్రుఁడు బుట్టె

ఆరాక్షసుండంత నాపుత్త్రుఁ జూచి, ఘోరపాపుఁడు వీఁడు కొడుకయ్యెననుచు
చిత్తంబులోఁ జాల చింతించి యతఁడు, చిత్తజాంతకుచేత చెన్నారఁగన్న
ఘనశూలమిచ్చి యాకథయు నీదండ, మని చెప్పి వయిరాలయంబునకేఁగె
నదిమొదలుగా నాఁటి శూలమహిమ, నాదపుదర్పము తోడనుగ్రుఁడై మంత
మూఁడులోకంబులు మొగినేలుచున్న, వాఁడుగ్రకర్త్రుఁడై వారింపఁబడక
మానక గారించు మము విశేషించి, వానిబాధలు పెద్ద వసుధలోనధిప
యఱయ నంగనాశూల యతులపరిభావ, మఱియులోకములోన నతనివిక్రమము
పరగ మాచేవాని బాధలు వినియు, ధరణీశు లెవ్వరుఁ దలలెత్తరైరి
మాతుళరణ్యులు మరిమీరె కాన, నైకొనిముని రక్షగావింపవలయు
పౌలస్త్యకులముఖ్యుఁ బరుషప్రతాపు, త్రైలోక్యకంటకు దశకంఠునలఁగి
యనిలోనపుత్త్రమిత్త్రులతోడ, దునుమాడి జగముల దుఃఖంబు లుడిపి
విచ్చేయుటంతయు వినివినిబాధ, లద్పగా నెఱిఁగింప నని యేము రాక
యనుడు నావాక్యంబు లతిభక్తితోడ, విని పల్కె నారఘువిభుఁడు కేల్మోగిచి

—లవణాసురునిచరిత్ర.—

యరయ నాతనికెద్ది యాహారమెద్ది, చరితమెందులనుండు సకలంబు నాకు
వినిపింపవలయు నావిని దేవ వాఁడు, గొనయడీయశనంబు కొలదిమున్ వినుడు
పదలకపదివేలు వనలులాయములు, పదివేలు మృగములు పరిపూర్ణతనులు
సరులునన్నూర్వురు నన్నూరుగజను, లరుదు మేనుల వరాహములునన్నూరు
నొక పూటభుక్తిగా నొగిగొనుచుండు, ప్రకటపాపస్థితిఁ బ్రతివాసరంబు
దక్కినజీవులఁ దగఁ బెక్కువేల, నక్కజంబుగఁగొను నవనీతలేశ
యధికరోషాంధుఁడై యధికులనడచు, మధువనంబున మదోన్మత్తుఁడైయుండు
ననుచునప్పాపాత్ము నని ద్రుంచివైతు, మునులార వెఱవక ముదమొందుఁడనుచు
భరతశత్రుఘ్నులపై దృష్టిఁబరపి, కరుణార్ద్రహృదయుఁడై కాకుత్స్థుఁడనియె
శేపారమీలోన నెవ్వరాలవణు, నోపి చంపెదువారు యుద్ధరంగమున
నాపుఁడు భరతుండు నరనాథలవణు, నేవధించెద బంపు డింక నన్న నిన
జననాథుఁ గనుగొని శత్రుఘ్నుఁ డనియె, వినతుఁడై హస్తారవిందముల్ మొగిచి
భూపాలసత్యంబు పూరింపమీరు, తాపసవేషంబు ధరియించిచన్న
విచ్చేయుడని మిమ్ము వేడరాకున్న, వచ్చినందిగ్రామ వాసియై యుంట

మాయాజ్ఞ గైకొని మేదినీరక్ష, పాయక చేయుచు బ్రజలెల్లనలర
పరుసంపు వల్కలాంబరములు జడలు, పాఱఁబూని ఫలమూల భోజనుఁడైయు
నీవిధంబున బెక్కు లిడుములఁగుడిచె, దేవమీ రిచటికిఁ జేరునంతకు
నెమ్మది మిము గొల్వనిల్చుఁగాకేను, గ్రమ్మఱ నీమాశక్తి గడతేర్చునతని
బంటనేనుండఁగా భరతుఁడే మిటికి, వంటయు రఘునాథుఁడలసుచుఁ బలికె
తమ్ములకెందును తమయన్న పనులు, సమ్మదంబునఁ జేయఁ జనునటుగాన
యధికుఁడ వస్త్రంబు లందు శూరుఁడవు, మధుఁడేలు పురముల మహి నాగరంబు
పట్టంబుగట్టెద పరగ నిన్నతని, పట్టణంబున నేను పాదుకావరనయ
నెట్టన నిజశక్తి నిర్జించి యతని, పట్టణంబేలుచుఁ బ్రజలరక్షించు
పగవాని నాజిలో భంజించి యతని, నగరంబు గైకొని నలి నేలువాఁడు
పరగంగ ధారుణి పతులకు నెల్ల, నరయంగ శూరుఁడ యదియును గాక
ప్రజలరక్షించిన పరలోకసుఖము, నిజమటుగావున నిఖిలలోకముల
ధర్మంబు విడువని ధారుణీపతికి, ధర్మంబు విజయమై తనరు లోకముల
ననుజ వసిష్ఠాదులగు మహామునులు, ఘనపవిత్రములైన కలశోదకముల
నభిషేకమొనరింప నలరి పట్టంబు, శుభతల గైకొని శోభిల్లుమనిన
మనుజేంద్ర యేనుమీ మహితవాక్యములు, విని మీరు మాటాడ వెఱచెదనా
యారయ నాకంటె నధికులై పెద్ద, వారుండ బట్టంబు వరుస మేనాడు
ననవుఁడు నామాట కల్లననవ్వి, జనపతి భరతలక్ష్మణుల వీక్షించి

—శ్రీరాముఁడు శత్రుఘ్నునకుఁ బట్టంబుఁ గట్టుట.—

యభిషేకవస్తువు లన్నియుఁ గూర్పు, డభయుఁడై శత్రుఘ్ను నభిషేకమునకు
వసువసిష్ఠాదుల వేదపారగుల, నసమానమహిముల నలరు ఋత్విజుల
సచివులు మొదలుగా జనువారినెల్ల, నుచితక్రమంబున నొగి బిల్వుఁడనిన
నలయు వారలనెల్ల వరుస రప్పించి, విలసితమతి జేరి విన్నవించుటయు
వారాము నాతని నావసిష్ఠాదు, లారంగ శత్రుఘ్ను నభిషిక్తుఁ జేసి
యలరఁ బట్టముగట్టి రంతనాయనుజు, నలఘుతేజము జూచి యతని రాదిరిచి
యారుపీఠంబున నునిచి యావిభుఁడు, గారవంబలరంగ గరుణతోఁ బలికె
నఖిలలోకంబులకే కారణంబైన, నిఖిల దైత్యాదుల నిర్జించు కొఱకు
పరమగునీదివ్యబాణరాజంబు, నరుదుగా నిర్మించె యంబుజోదరుఁడు

విధిలోకసృష్టిగావింపక మొదట, మధుకైటభులు దీనమర్దింపఁబడిరి
పరఁగఁడిన్నాకుని పటుసాయకంబు, విదితంబుగాఁగల్గి విలసిల్లుచుండు
భూతసంహారంబుఁ బోరిఁ జేయుచునుండ, నిత్యంబుగనదైన నీబాణమునుచు
నిదిప్రయోగింపక యేఁగరావణుని, యెదిరినిర్జించితి నితరబాణముల
నటుగాని యాదివ్యమైనబాణంబు, చటులోగ్రశక్తికసాధ్యంబు లేదు
వానినీశరమున వధియింపుమనుచు, మానితంబైనయామార్గంబు నిచ్చి
శూలిచేఁబడసిన శూలంబువాని, కేలనుండిన నీకు గెలువంగ రాదు
నిచ్చలు బూజించి నియతి నాశూలము, మచ్చగా గేహంబునందుఁ బెట్టుచును
నన్నిదిక్కులయందు నాహారవాంఛ, నన్నగాఁ బ్రాణులఁ బట్టి మ్రింగుచును
జరియించునశుభ్రింపు చనుదెంచెనే, కరముగ్రతేజుఁడై గడతేర్చి పుచ్చ
వీతశోకుఁడైన వేళ నీవెలిఁగి, ప్రీతికయ్యమునకు బిలిచి నిర్జింపు
ముకుళాలహస్తుఁడై యున్న పైజనకు, వెరవేయుకయున్న విజయంబు కలుగు
లలితరేఖలు గల్గు లలితాంగతుల, బోలు మనుత్తమ హయంబులు నాల్గువేలు
ప్రచురప్రభాభాసి బహురత్నహేమ, రుచిరంబులైన తేరులు రెండువేలు
దానధారామత్త తరుణాళిమధుర, గానంబులకు మెచ్చు కరులొక్కవెయ్య
వరవీరభటజన ప్రజలొకలక్క, వెరసు స్వర్ణంబులు కరుఁగోట్లనిచ్చి
యంగళ్లు బెట్టు బేహారులు నటులు, మంగళపాఠకుల్ మంచిగాయకులు
ముక్తినుగనుదగువారు మహిమతోఁ గొలువ, నురుసువర్ణములలోని యొకకోటి గొనుచు
శత్రుప్రముఖులఁ దాఁగి సమస్కారంబు సేయు, తత్ప్రత్యులందఱుఁ దన్నుగాతింప
రామచంద్రుఁడు ప్రీతినంజిల్లునట్లు, సోమ్ముగుచిత్తంబు తోఁడనిట్లనియె
పరిపాటి సేనాధిపతుల మన్నించు, పరుషభాషలవారి బల్కనొప్పుచు
యరిసిభృత్యులచేత నయ్యోధనులు ... ...
వనితలచేఁ బంధువర్గంబుచేత, ధనములచే గావు తగువారిబోలు
కడకనిర్వీర్యస్త్ర కాలంబునందు, కడ వేగ జాహ్నవి గడని యొక్కడను
నీసేనవిడియించి నీవొక్కరుఁడవు, భాసురశర ధనుఃపాణివై కదియు
మోసపేరాక యెతిగించిరేని, క్రొవ్వాపసబట్టి కోసి మ్రింగునతఁడు
కానకంచనవిమానఁగి కార్యమున్ను తత్తు, హైనరు రాత్మల యందఁ జుబనుప
నలరిశాలాధ్వత్తులైయున్నవారి, గలుగఁగనఁగొని కడుప్రీతిఁ బలికె
శేషవాసరముల కెల్లసైన్యముల, గూడి ప్రయాణంబు క్రొలదికి తెందు

మీఁదని పలికి నామితిచన్నవాఁడు, గారవంబునఁ బుణ్యకర్మముల్ దీర్చు
ముగురమ్మలకు మొగిఁ గ్రొక్కుముద మూరవాఁడు, తగినదీవనలిచ్చి తనుపీడుకొంచు
చనుదెంచియా రాము చరణాబ్జములకు, వినతుఁడై కొనియె విభుఁడు మన్ననచే
నాఖండలోజ్జ్వలుండైన యా రాజ, శేఖరునకుఁ బ్రదక్షిణముగావించి
భరతలక్ష్మణులకుఁ బ్రణమిల్లి వారి, పరిపాటి వీడ్కొని పైనమై కదలి
చనఁ జోటమూఁడు వాసరములు నడుమ, జనఁగ నాలవనాఁడు జాహ్నవి దాఁటి
యారయ వాల్మీకి యాశ్రమపదము, చేరువ నొకచోట సేనలు నిల్పి
చని యమ్మునీంద్రు చరణాబ్జములకు, వినతుఁడై తనరాక విశదమెఱిఁగించి
మునినాథ యీరాత్రి మీపదారవిందు, చని నెల్లి పడమఱఁ జన్న సాకేత
మునజనియెదనన్న మునిపుంగవుండు, మనమున సంతోషమగ్నుఁడై పలికె
దశరథాత్మజ మీరు ధర్మాత్ములగుట, కుశలంబు మీకని కుశలంబులడిగి
మా యాశ్రమంబిదె మీకు మీయింటి, కీయెడ జనుదెంచు టదియనాపూజ
యచ్చోట నీవుండ నిరవయ్యెనటట, నచ్చోటనే సేన లవిడియింపు
మీయర్ఘ్యపాద్యంబు లిందు మీకనుచు, నెయ్యంబుతోడ నా నృపతినందనున
కిచ్చె వాల్మీకి యుచితపూజ, లమ్మగాఁ గైకొని యాధకందమున
ఫలమూలభక్షణ పరితుష్టుఁడగుచు, నలరి శత్రుఘ్నుఁ డిట్లనియె నమ్మునికి
యనఘ యుపాసలీ యాశ్రమోపాంత, మునఁ బెక్కులున్నవి మున్నెవ్వరిటఁ
జన్నముల్ జేసిరి జననాథులెవ్వ, రన్నపాపచేత నుండని చెప్పవే

మాన్గమాధ్యంబున వాల్మీకి శత్రుఘ్నునకు పూర్వరాజుల
—మిత్రసహుని చరిత్ర చెప్పుట. —

వసుధీశ తనయ మీవంశంబునందు, వసుధాసుధాంశుఁడన్ వాఁడు వర్తింప
మహిత తేజుండు మతిమంతుండు మిత్ర, సహుఁడనఁ దనరెనిల జనియించెనొకఁడు
మృగయా వినోదంబు మెఱయనుండియతఁడు, మృగములనందంద మిగుల రక్కసుల
ఘోరకోపానల ఘోరవర్తనుల, దారుణాకృతుల కాంతారమధ్యమున
నిరువురఁ బొడగాంచి యచ్చోటమృగము, లరుదారఁ వీరిచే నడఁగెనంచలిగి
క్రొవ్వాడి బాణంబుగొనుచు నందొకని, దవ్వులఁ బడనేయ దక్కినవాఁడు
యామిత్రసహుఁ జూచి యనపరాధంబు, నామిత్రుఁ జంపితి నరనాథ నీవు
మఱువకు నా చేయు మాఱెగ్గునిట్టి, తెఱఁగు సుమ్మనుచు నదృశ్యుఁడై చనియె

నంత నారాజు నీ యాశ్రమవనము, చెంత నధ్వరభూమి చెలువొందఁ దీర్చి
సకలదానక్రియా సామగ్రితోడ, నకలంకమగుచున్న యశ్వమేధంబు
బహుకాలవర్తియు బహుమంత్రయుతము, బహుదానదక్షిణా స్పదమునై వెలుఁగ
నమరులు గావించు నధ్వరమునకు, సమమగుచున్న యాజన్నంబు నిండ
గావించుచున్నెడఁ గపటవసిష్ఠుఁ, డైవచ్చి యలనాఁటి యారక్కసుండు
తనపూర్వవైరంబు దలఁచి చిత్తమున, కనలెడుచందంబు గానరాకుండ
జానరేంద్రుని జూచి యవనీశ నాకు, మానసంబలరంగ మాంసభోజనము
బెట్టింపుమనవుఁడు ప్రియమైనఁ జాలు, నట్లు సేయించెదనని వేటతోడ
నటబోటు బిలుపింప నటపోయివాఁడు, యటవాలుఁడై వచ్చి యదటనిలుచుటయు
నీ చేతి నేర్పొగ నేఁడు మాంసంబు, పాదకోత్తమ నీవు పక్వంబు చేసి
వేసి వుడమ్మన్న విని వాఁడు నలరి, మానసిజంపియా మాంసంబు వలయు
బరికరంబులతోడ పసనుగావండి, నరనాథ రేఁచ్చితి నానతేఁడ●రి
తనదేవియును దాను తగ వసిష్ఠునకు, ననురాగమున దెచ్చి యామాంసమిడిన
నమ్మునిపుంగవుం డా తెఱంగెల్ల, గ్రిమ్మరబరికించి కడునల్గి పలికె
భూనాథ సాహసంబున నాకభోజ్య, మైనమాంసంబు బెట్టితౌనుగాదనకఁ
హింసజేయుచు భూతహితబుద్ధి లేక, మాంసభక్షకుఁడవై మహి నీవునుండు
మని శాపమిచ్చిన నావాక్యమునకు, వనితాసమేతుఁడై వణకుచుఁ బలికె
ననఘాత్మ మును మాంసమడిగితివీవ, చను నెయివ్విధమున శపియింపననిన
నారసి మదిలోన నతిపాపుఁడైన, యారక్కసునిచేత లనివిచారించి
ధరణీశ నాపలుకు తప్పదీశాప, మరయ బండ్రెండేండ్ల యందాక ననిన
జననాథుఁడును మఱు శపియింపఁదలఁచి, కనలి చేశాపోదకము లందుకొనిన
నారాజు దేవియ నవనీశు జూచి, యోరాజ యిది నీకు యుచితంబు గాదు
జననాథ యొుజయుఁడీ సంయమీశ్వరుఁడు, మనకెన్ని విధముల మాననీయుండు
దేవతాసన్నిభుఁడీ తేజోధనుండు, భావింపమనచేతఁ బడువాఁడుగాడు
)డువుమీకోపంబు పరవ్రగాదనుచు, నుడివినచేతి విల్లొయ్యనవదల
నానీటి చిమ్మిన యడుగులు మాడి, యైనకల్మషమున నామిత్రసహుఁడు
ఖ్యాతిగా కల్మాషపాదుఁడన్ పేర, నాతతగతినొప్పె నది మొదల్ గాఁగ
నటమీఁద నారాజు యాగంబు నడగె, నటుగాని యిదినాటి యజ్ఞ[illegible]టంబు
యనుచు నావృత్తాంత మంతయుఁ జెప్ప, విని మనంబున జాల విస్మితుండగుచు

మునినాథునకు మ్రొక్కి ముదమొప్పవచ్చి, దనపర్ణశాలకు దశరథాత్మజుండు
సాలోకసీతయు నకలంకయశుల, బోలంగనిరువుర పుత్రులుగన్న
పరికించియామేలు పలుకి వాల్మీకి, కెఱిగించి మునినాథ యీకుమారకులు

—కుశలవుల పుట్టుకయు శత్రుఘ్నుండెఱుంగుట.—

రవికులదీపకుల్ రఘురామసుతులు, భువనరక్షకులీరు పోలంగఁగలరు
బలసిపిశాచాది భయములేకుండ, వలయురక్షలుగట్ట వలయునిటనిన
బలివచ్చికుశయును లవముమంత్రించి, వెలికినకట్టునున్న వృద్ధకామినుల
బిలిపించియీకుశ పెద్దపాపనికి, జెలఁగునీలవమును చిన్నపాపనికి
పరిమార్జనంబులు పరిపాటిసేయుఁ, డిరవందగాఁ బెంపు డీకుమారకుల
కుశమార్జనంబున కుశలుడైయునికి, కుశుఁడనఁగా బెద్ద కొమరు వర్తించు
లవమార్జనంబున లవుడనాకుశుని, యవరజుండననొప్ప ననియోజించించి
యభిమంత్రితములైన యాకుశలవము, లభిమతస్థితినిచ్చె నామునీశ్వరుఁడు
మగుడవారలునంగ మార్జనస్థితులు, మొగిజేసినంత నా మునివరేణ్యుండు
ధరణిజపేరనా దశరథాధీశు, వరపుత్రుఁడైనయా వసుధీశుపేర
నిరువుర దెసలందునె గడుగోత్రముల, సారిదజన్మించిన సుతులనామములు
సంకల్పవిధిజేయ శత్రుఘ్నుఁడెఱిగి ... ...
యతిముదంబునబొంది యారామభాగ్య, గతియంచు గృతకృత్యకర్ముడై వచ్చి
మునినాథునకు భక్తి మ్రొక్కికేల్మోగిచి, వినయోక్తులలరంగ వీడ్కొనినతము

—శత్రుఘ్నుఁడు, యమునాతటంబున విడియుట.—

రమణీయగతి నేడు రాత్రులుబుచ్చి, యమునాతటంబుఁ గదిగియచ్చోట
నవప్రుఁడు భార్గవుండాది గాఁగలుగు, మునులయాశ్రమభూమి ముదమారవిడిసి
వారిచే ధర్మార్థ వర్తనులైన, వారివృత్తాంతముల్ వరుసతో వినుచు
నవిరళప్రీతిమైనా రాత్రిపుచ్చి, చ్యవనునీక్షించి యాశత్రుఘ్నుఁడనియె
ననఘాత్మలవణుని యావిక్రమంబు, కనలునాతనిచేతి కడిఁది శూలంబు
చందంబులెట్టివి సమరోర్వినాతఁ, డెందఱసమయించె నెఱిగింపుమనిన
వసుధీశనందన వానిలావెందు, నసమానమాశూలమని వార్యమరయ
నతనిశూలముచేత నాజిరంగమున, మృతులైనవారికి మితిమేరగలదె
యైన నేర్పడవినుమవనీశపుత్ర, యేను జెప్పెద నీకు నితిహాసమొకటి

చ్యవనుండు శత్రుఘ్నునకు లవణవిజితులగు రాజులచరిత్ర చెప్పుట.

యువనాశ్వపుత్త్రుం డయోధ్యకురాజు, భువనైకనుత కీర్తిభూరివిక్రముఁడు
మాంధాతయనురాజు మహినెల్లనృపుల, బంధులదోర్బల ప్రౌఢిమైగెలిచి
యమరేంద్రునిరసించి యతనిసింహాస, నమునం దెగూర్చుండి నాక మేలుటకు
నింద్రలోకంబుపై నెత్తిపోఁ బెరిగి, యింద్రాదిసురలెల్ల నెదురుగావచ్చి
వసుధీశవలదంచు వారింపవినక, వశముగానన్నేడ వాసవుండనియె
నిలలోననూర్పుల నెల్లనున్నీవు, గెలిచినమతికదా కినుకనామీద
ధరణిరాజులనెల్ల తగనున్నగెలిచి, సురలోకరాజ్యంబు సుఖలీలఁ జేయు
మనికుపితాత్ముఁడై యమరేంద్రుఁడనిన, జననాథుఁడనియె నాశక్రునీక్షించిఁ
యనినన్ను నెదిరించువనఁడెవ్వఁ డుర్వి, వినుపింపుమనిన నవ్విబుధేంద్రుఁడలరి
రాజేంద్ర మధువను రాక్షసేంద్రునకు, భూజనద్రోహిమై పుట్టెనుకొడుకు
లవణుండను పాప లాలసుండగుచు, నవని నెవ్వరి నెంచునధికదర్పమున
నతనికి మధువనం బదియునేఁపట్టు, జితశత్రుఁడగుచున్న జీకికిగొండు
వానినితలవంచి నరనాయకుండవు, దేవేంద్రువీటోని తీవ్రకోపమున
మరలిసేనలతోడ మధువనంబునకు, నురువడిఁ జనుదెంచి యొకచోటనిలిచి
లవణునొద్దకు దూతలనుబంపవారు, జవమునఁజనివేగ సంగరంబునకు
వడిజనిమాంధాత వచ్చినాఁడనిన, నొడిచిగ్రక్కునమిన్నంగ నుగ్రకోపమున
నిదియేలతడసికో యీదూతలనుచు మదివిచారించియా మాంధాతవచ్చి
యోహోరినాతోటి యుద్ధంబుసేయు, వేరమ్మునావుఁడు వెడనవ్వునవ్వి
కడునలుకంబరఁ దెంచి కడదిశూలంబు, వడినెత్తియుంకించి వైచెవైచుటయు
మిఱుగుర్లమంటలు మింటనందంద, నడరంగభటనాహనాదులతోడ
బలువిడిమాంధాత భస్మంబుచేసి, వెలుగుచుమరలె వెసపురంబునకు
ననిచెప్పియాశూల మటులేకవాఁడు, మనుజేంద్రయంనవ మడియునీచేత
శూలంబుచేమున్న శూలికినైన, నాలంబులోగెల్వ నలవిగాదతని
ననిచెప్పెఁ జెప్పిన నౌఁగాకయనుచు, నినకుపూర్వాదిక్కి నేగుదెంచుటయు

—శత్రుఘ్నుఁడు లవణాసురునిం జంపుట.—

లవణుఁడాహారేచ్ఛ లలిఁబిసువెడలె, యవనీశసుతుఁడంత యమునవేదాటి
బాణబాణాసన పాణియైవెంట, తూణీరయుగమొప్పు దుర్జయుండగుచు

పొలుపారమధువేలు పురముగోపురము, పొలమునకేతెంచి పొలుపారనుండ
నాయెడ మాధ్యాహ్నమగుచున్న వేళ, వేయుప్రాణులజంపి వెసగొంచువచ్చి
యాయతకోదండ హస్తుఁడై దీప్త, నాయకుఁడై యున్న శత్రుఘ్నుఁ గనుచు
కనిదిగంతంబులు గగనంబు వగుల, పెనునవ్వు నవ్వుచు బిట్టేచి పలికె
నీచేతివిల్లును నీయంపదొనలు, నీచందమును జూడ నీవు నాతోడ
ననిసేయుతలపుతో యటుగాక యున్న, యొనఁబెట్టుకొని యేలుచున్నావదర
నీదర్పమణచెద నీయట్టివారి, మేదినిపై నేను మ్రింగినవారు
కొలదిఁబెట్టగరారు కోటులుగలరు, తొలఁగక నిలువునీ తుళ్లడంచెదను
నీవెంటగొనినన్ను నేమిసేయంగ, నీవు చాలుదె నాకు నినుజంపు పెంపు
వడిబడి కార్చిచ్చు వాతనీరైన, మిడుతచందముగాగ మ్రింగెదనిన్ను
కడుక్రొవ్వివచ్చి నాకంఠమార్గమునఁ, బడిత్రుంగితివిపోర పారిపోఁగలవె
రణభూమిలో నాకు రాజన్యగణము, గణుతింప తృణమునకంటె నికృష్ట
మనుజుగోపావేశ మడరంగ జెమట, జనియింప దృష్టుల నిప్పులురుల
నోరోరి రాక్షస యోరి నీచాత్మ, యోరి యొకటనన్ను నోర్చిన పిదప
మరికదా నీరజ్జు మాటలు నన్ను, నెఱుగవె దశరథాధీశునందనుఁడ
దశకంఠు రణవీధిఁ దలలు ఖండించి, పశువుగావించిన పరమకీర్తుఁడగు
మనుజనాయకశిఖామణియైనరాము, ననుజుఁడ శత్రుఘ్నుఁడను వాఁడ నేను
కడిదిమైనిన్నాజిఁ గడతేర్చుకొఱకు, వడినెత్తి నీమీఁద వచ్చినవాఁడ
బటుపాపవృత్తివి ప్రాణిఘాతకుఁడ, పటుగాన వధకు నీ వర్హుఁడవనిన
మగటిమనుతిగన్న మా మేనమామ, యగు దశగ్రీవుని యాజిరంగమున
సకలబాంధవమంత్రిజన పుత్రమిత్ర, నికరంబుతోఁ గూడ నిర్జించినాఁడు
మీయన్న యా! మారు మీకులంబెల్ల, ప్రాయకరోషాగ్ని భస్మీకరింతు
నాయత్తపడియుండు మనిన నీవిపుడు, పోయెదవో నిన్నుఁ బోనీను గాని
పుడమి శత్రుఘ్నుండుఁ బుట్టనినాఁడు, కడిదివీఁగుఁడవైతి గాక నేఁడగు
నారాముచేపడ్డనా రాక్షసాధీశు, నారావణునిఁ జూచి యలరు దేవతల
పగిది నాచే నీవు పడియున్న నిన్ను, మొగిజూచి మునులెల్ల ముదమునొందెదరు
మసలి నీతోఁ బెక్కు మాటలేమిటికి, వసుధగూల్చెదనన్న వాఁడు గోపించి
యవనిపై తనచేతు లందంద జమరి, యవడలు దీటుచు నధికదర్పమున
నవనిబీటలువార నటఱొకట్రొక్కు, నవలీలఁ జెరికి చేనమరించుకొనుచు

నిలునిలు మనుజాశ నీపంతమనుచు, బలువిడిఁబరతెంచి బాహులంకించి
వృత్తు తాడనమున విపులవక్షంబు, లక్షించి వైచియా లవణుండుఁ ద్రోలఁగ
నదిచూచి శత్రుఘ్నుఁ డామహీరుహము, పదితునకలుగాగ భల్లంబుపఱపి
వాఁడు వెండియు మీఁద వైచినతరులు, మూడేసిమూడేసి మురియలుగాఁగ
నిశితాస్త్రముల దున్మించి నిండుచీకట్లు, దిశలఁగప్పగఁగప్పె దీవ్రబాణముల
మధువుసూనుఁడు నొక్క మ్రాకెత్తి పిడుగు, విధమున నడునెత్తి వ్రేసె వ్రేయుటయు
వెసఁగోల్లుచేతులు విరవిరబోవ, వశముగాకిలమీద వ్రాలంగనప్పుడు
క్రిందైన గంధర్వగణములు మునులు, నందంద దివిజులు నచ్చెరల్ జూచి
తెరలంగజాలిన ధృతిచెడిదిశలు, మొరసియాహాకారములు సేయు వినుచు
పృథుమూర్ఛనొందిన పృథివీశతనయు, ప్రినోర్వ మృతుఁడైన భంగిగాఁదలఁచి
పతత్రులైనాచేత వడిబడ్డవారి, విక్రమంబరయంగ వీఁడెంతవాఁడు
మరియెచ్చియాకలి మలుగంగనితని, యొగమ్రింగెదనంచును నింటికే తెంచి
కనకకుంభమ్ముల కాఁగిననీళ్ళ, ననువొందగాఁ జలకి మర్ధిత్రోనాడి
కడువేగమృగమద గంధాదులలఁది, యుడరుమాల్యాభరణావళుల్ దాల్చి
తనమనంబునఁగొంత తామసంబడర, దనరినయాకట దర్పించిపలికె
నతిదీనవృత్తితో నవనిపైనట్లు, హతుడైనరిపుమాంస మదిమ్రింగెదనని
యతిఘోరమగుశూల మచటికేమిటికి, ప్రతిభయంకర వీరభటులున్నగాక
యనికొంతదడవున కచటికేతేర, మనుజేంద్రతనయుఁడా మరుపటు కొలశి
మునివరుల్ దీపింప మొగిదివ్వులలర, తనరఁగవిలుగుణ ధ్వనిచేసినిలచి
రాజేంద్రవిభుఁడైన రాముచేగొన్న, రాజితమణిహేమ రత్నపుంఖంబు
యాజినిగెలిపించు నమ్ములందెల్ల, తేజంబుఁగలుగు నాదివ్యబాణంబు
చటులకాలానల సంకాశమగుచు, చిటిలి పెన్నుదురుపై జెదరంగదూచి
దిగిచిచేజంకించి దిప్పినభుగులు, భుగులనమంటలు బోరిమింటనంట
భూతముల్ బెదరంగ భువనముల్ దిరుగ, నాతతభీతిమై నప్సరల్ మునులు
గంధర్వసురసిద్ధ గణములుగూడి, బంధురద్యుతిఁబొల్చు పరమేష్ఠికడకు
చనుదెంచివినతులై చతురాస్యమున్న, వినముగానమయిట్టి విధమైనయరుదు
శ్రీవాసురాదుల కొగటార్పమున్న, గావింపఁబడినయా ఘనసాయకంబు
ప్రళయకాలానల ప్రభదున్నజూచి, కలఁగివచ్చితిమన్న కమలజుండనియె
ముల్లోకములకును ముక్తైనయట్టి, బల్లిదు మధుపుత్రు బవరంబులోన

సేయుశత్రుఘ్నుండు నిర్జింపుమవాని, వాఁడిశరంబున వధ్యుండు పిమ్మట
యాదినారాయణుం డైనయాదేవు, డీదివ్యశరశక్తి నేర్చెదానవుల
వరయశత్రుఘ్నుండు నాదేవువంశ, మరుగుము వెరవకుండని పల్కి వాని
వను దెంచికనుఁగొన శత్రుఘ్ను డార్చి, తునిమెదనింక నీదుష్టాత్ముఁ డనుచు
బాణాధిరాజమై పరగునాదివ్య, బాణంబుసంధించి బలువేగిదివియ
నట్టహాసమున వాఁడాకాశమద్రువ, నెట్టనపదహతి నేలగంపింప
పరుషరోషంబున బరవీరవక్షు, నిరవారలక్షించి యేసె నేయుటయు
నురమును నేలయు నొగిచుబ్బపారి, నురగలోకమునకు నులుకఁబుట్టించి
యుసుకరాళజ్వాల లొండొండనిగుడ, నురువడిమరలియా యుగ్రసాయకము
పరతెంచె తూణికి బాణిఘాతమున, నొరలును లవణుండు నుర్విపై నొక్క
పిడుగువేటునబడ్డ పృధివీధరంబు, వడుగునఁబడియున్న వానిఁగాంచి
మునిసిద్ధగంధర్వ ముఖులువందంద, వినుతించిరమ్మహా వీరశత్రుఘ్ను
నంతనకల్పడనున్న యట్టివారెల్ల, నెంతయునరుదని యీక్షింపుచుండ
శూలియిచ్చినమహా శూలంబువరిగి, శూలిశూలమునంద జొచ్చెఁ జొమ్మ[illegible]

— శక్రాదులు శత్రుఘ్నునుతింపుట, —

శక్రాగ్నులాదిగా సకలదేవతలు, విక్రమోదగ్రులై విలసిల్లుచున్న
శత్రుఘ్నునొద్దకు జనుదెంచిలోక, శత్రువు మధుపుత్రు జంపితివీవ
మాకెల్లభయములు మనుజేంద్రతనయ, నీకారణంబున నేటితో బాసె
వరమిచ్చెదము నీకు వాంఛితంబెద్ది, నిరవారమదిమాకు నెఱిఁగింపుమనిన
చేదోయిమోగిడించి శిరమునజేర్చి, యాదేవతలతోడ ననియె నాఘనుఁడు
మధువేలునగరంబు మతిదొంటికంటె, నధికంబు జేసెద ననియున్నవాఁడ
నదిమీరుసిద్ధించు నట్లుగాఁ దలఁపు, డిదియె నాకోర్కి నా యెల్లదేవతలు
మధురనవ్వీడు మహినంతకంత, కధికమౌ నీచేత ననిపల్కిచనిరి
నిజనివాసములకు నిర్జరుల్ జనగ, విజయసూచకభేరి వేయింపఁబనిచి
తనసేనతోఁగూడ దనునెల్లవారు, వినుతింప నగరప్రవేశంబుచేసె

— శత్రుఘ్నుఁడు మధురాపురము ప్రవేశించుట. —

నంతనానగరంబు యధికసంపదల, నెంతయునానాటి కెసఁగిసొంపార
పత్త్రగంధములకు భ్రమరముల్ దిరుగ, పద్మాకరంబులు బహుతటాకములు

రచ్చలునంగళ్ళురాజమార్గములు, నచ్చుగాఁజెన్నారు నారామములును
మకరతోరణములు మణిదీప్తకళిక, లకలంక గతినొప్పు నాపణంబులును
వరుసతో నరుణాంశు వంశరాజన్య, బిరుదుచిహ్నములైన పృథుకేతనములు
ప్రాకారములుమహా పరిఘలుకోట, వాకిళ్ళునొప్పారు వజ్రచక్రములు
నాకీర్ణమణిపుత్రికాళి జెన్నారు, నాకాంగనా విమానములతోఁగలయ
నయ్యంబరముదాఁక నట్టాలకములు, నయ్యాతెఱంగుల నమరఁజేయించి
యర్ధచంద్రాకృతి యమునతీరమున, వర్ధించునప్పుర వరమునం దెలమి
వ్రజలకే యెగ్గులు వాటిల్లకుండ, నిజధర్మరతినీతి నిష్టాత్ముఁ డగుచు
తప్పకనడపుచు దనధాన్యవృద్ధి, నొప్పుబెహారుల నోలినిల్పుచును
నదితోదితస్థితి నుండిచిత్తమున, నొడవువేడుకతోఁడ నొకనాఁడు దలఁచి
జననాథుఁడగు రామచంద్రునివలన, పనివినియేవచ్చిబహుకాలమయ్యె
నెన్నబండ్రెండవ యేఁడువర్తింపు, చున్నదిసనియెద నుర్వీతలాధి
పతికిఁ నమ్మలకును భరతలక్ష్మణుల, కతిభక్తిప్రణమిల్లు టదియెనాకోర్కె
యనిమంత్రివర్యుల నఖిలభృత్యులను, ఘనసైన్యముల బరికాపుగానునిచి
జవనాశ్వములు రథశతకంబు గొలువ, నవిరలద్యుతితోడ నప్పుడవెడలి
వడుమనుగొన్నాళ్ళు నడచిసంతోష, మడరంగ వాల్మీకి యాశ్రమమునకు
చనుదెంచిమొక్కినా సంయమీశ్వరుఁడు యనురక్తినిచ్చిన యర్ఘ్యపాద్యములు
నెమ్మితోఁగైకొని నృపసూనుఁడొప్పె, నమ్మునీంద్రుఁడు నంత నతనివీక్షించి
యొక్కఁడుమదమున నెల్లలోకులకు, ముక్కుముల్లైయున్న మూర్ఖునాలవణు
తృణలీలజంపితి దివ్యాస్త్రమహిమ, గణుతింపనినుఁబోలఁగలఁడె వీరుండు
వాడనేకులశూర వరులైనవారి, వాఁడి మగంటిమివడిజంపినాఁడు
కడుదుర్జయుఁడు పాపకర్ముఁడువాఁడు, పడియెనీచేలోక భయమెల్లబాసె
బహుయత్నములుచేసి పంక్తికంధరుని, మహిఁగూల్చెరాముఁడా మహనీయభుజుఁడు
నారావణునికంటె నధిక వీరుండు, క్రూరుండు నగుమహాకుటిలవర్తనుఁడు
పాపకర్ములజంప భానువంశమున, నేపారబుట్టితి రీజగంబునను
లవణుండు నీవును లావులుమెరసి, బవరంబుసేయుట బవరంబులోన
లవణుండునీచేత లఘులీలఁబడుట, దివిజేంద్రసఖవింటి తెల్లంబుగాఁగ
యొక్కఁడునుతిగాంచి తీవంచుదిగిచి, చిక్కఁగౌఁగిటజేర్చి శిరముమూర్కొనుచు
తగుసంవిధాన మాదశరథాత్మజున, కొగినాద్విజాగ్రకి నొనరించిపిదప

సూచితకథాగోష్ఠి నుండలోకైక, సుచరిత్రుఁడగురాము శుభవర్తనంబు
చనిన తెఱంగును జనుచున్న తెఱఁగు, జననున్న తెఱఁగును సకలంబుగలిగి
సముచితార్థములైన శబ్దసంపదల, నమరంగ సరసంబులైనవాక్యముల

—శత్రుఘ్నుఁడు తమయయోధ్యకుఁ జనుదెంచుచు మార్గమధ్య
మున వాల్మీకిచే రామాయణంబు వినుట.—

మంగళధ్వనులొప్ప మార్గరావముల, సంగతశ్రుతిగూడి సరివీణెలొప్ప
వీనులకింపుగా వినఁబింపనపుడు, భూనాథసూనుండు బోడముకన్నీరు
తలయూఁపుమూర్ఛయు దాల్మిచేనణఁచి, కలిగియువినుచుండ గానొయ్యదెలసి
పరిజనులాశ్చర్య భయవిషాదముల, బొరలుచునారాజ పుత్రుతోనఁరి
యిదియేమిచిత్రమో యిక్కథామూల, మదియ మునీంద్రు నడుగుమీవనిన
నీమహామునియందనేకంబు లరదు, లేమేమియోవాని నెఱుఁగనేమిటికి
ననివీఁడుబట్టున కరిగియచ్చోట, వినుతవీణానాద విలసితంబైన
గానంబువినుచుండ గారాత్రివేగ, భానుఁడుప్రథమాద్రిపైనొప్పెనంత
నిత్యకృత్యంబులు నియతితోఁదీర్చి, యత్యంతశుద్ధాత్ముఁడగుచునేతెంచి
ముకుళితహస్తుఁడై మునినాథయేను, సకలేశుఁడగు రామచంద్రుఁజూడ
పనివినియెదనన్న పరిరంభణాదు, లొనరంగ వీడ్కొల్పె నుర్వీశతనయు
నతఁడును మధ్యాహ్నమగుచున్నవేళ, నతిముదంబున నయోధ్యాపురంబునకు
నేతెంచెనక్కడ నినకులోత్తముఁడు, బ్రీతిగా కొలువిచ్చి పనుపంగవచ్చి
సామజఘోటక స్యందనసుభట, సామగ్రిసామంత జనులెదుర్కొనఁగ
భూసుర శీర్వాద పుణ్యనాదములు, భాసిల్లనందంద పటహాదులువియ
నెమ్మిఁబౌరులుసేయు నీరాజనాదు, లిమ్ములగైకొంచు నిందుమండలము
ప్రహసించు ధవళాతపత్రంబుమెఱయ, బహుగద్యపద్యాది పఠనముల్ వినుచు
ఘనమైనసందడి గలరాజవీథి, జనుదెంచినగరి మోసాలనుతేరుగ్గి
వినయంబుతోడిగ్గి వేడ్కఁజేదోయి, యనయంబుఘటియించి యారామచంద్రు

—శత్రుఘ్నుఁడన్నలతో లవణాసుర వధవృత్తాంతము చెప్పుట—

పాదపద్మములకు ప్రణతుఁడైనిలచి, మేదురద్యుతులతో మించురత్నములు
కానుకగానిచ్చి కరములుమొగిచి, యేనుమీయానతి నేగియాలవణు
ననిలోన సమయించి యతఁడేలుపురము, పనిబడి యక్కించి పరిపూర్ణమైన

దేవదేవుఁ బాసి దీర్ఘకాలంబు, గావునమిముచూడఁ గావేడి రాక
యీయేటితోఁ గూడ నేఁడులు మనుజ, నాయక బండ్రెండు నగుమీరు వనిచి
యావు బాసి యట్టి యాక్రిపుపగిది, భూవరమిముఁ బాసి బోయినాయునికి
నావున జినవ్వునవ్వియోవత్స, నీవు బాలుఁడవు నిన్నెడ బాయఁగలమె
మక్కువనీమీఁద మాకునమ్మలకు, నిక్కమటు గాన నిడివిగా నేల
తలపైఁ యపుడెల్ల తగనీవయోధ్య, కేఁమితోవచ్చి మమ్మెల్లఁ గన్గొనుము
ప్రజలఁ బాలింపుట పరఁగ రాజుల, నిజధర్మమనికావె నినుఁ బంపవలసె
పరిపాలనక్లేశ భాజనుల్ గాఁగ, పరికింప నేసఖుల్ పార్థివోత్తములు
యమ్మలనఁగ షేద సైసనాళ్ళుండి, యిమ్మలనీపురి కేగునీవనిన
ధరణీశువానతి తగఁ బూనివినుచు, భరతలక్ష్మణులకు పరిపాటి మ్రొక్కి
పయినంపుదినమున పార్థివేశ్వరుఁడు, ప్రియమూరవీటొక్కల్ప పెంపొంద వెడలి
బరువడితల్లుల భరతలక్ష్మణుల, పరిపాటివీటొక్కని భరతలక్ష్మణులు
తగుసేనతోఁ గూడ దన్నంపరాఁగ, మగుడించియతఁడేగె మధుపురంబునకు
నంతనిక్కడ రాముఁ డవనీతలంబు, సంతసంబున నేలు సమయంబునందు

విప్రసంపతుఁడు మృతకుమార కళేబరంబుతో రామునిపాలికిఁ వచ్చుట.

నొకవృద్ధబ్రాహ్మణుఁ డువిదయుఁ దాను, సుకుమారతనుఁడైన సుతుఁ డసుఁ జచ్చుటయు
పెగడిశోకించి యాపీనుఁగ దెచ్చి, నగరిముందర బెట్టి నరులెల్లఁ జూడ
ఓలిని బాలకుఁ డుజ్వలాకారు, డేలమాతోఁ బల్కఁ డిటు మానుఁడనుచు
పరిహానినాపంబు లందందఁ జెలఁగ, మోహశోకంబుల మునిఁగి తేలుచును
వలవంత బహువుచు పాపజాతులకు, కులధర్మమండిట్టి కొడుకేల దక్క
పెక్కువేల్పుల భక్తి పెద్దకాలంబు, తక్కక యేను మీతల్లియుఁ గొల్చి
తనయుఁడ నినుఁ గాంచి ధన్యులమైతి, మనియుండ నిట్లయ్యె నక్కటా యనుచు
పుత్రపుత్రియంచు బొగిలి గన్గొనుచు, పుత్రుపైఁ బడి మూర్ఛ బొందిదేఱుచును
నెక్కడ జొత్తుమే మేమి సేయుదుము, దిక్కుమాలితిమింక తెరువేది మాకు
చిరునవ్వుతో నేఁడు చెరలాడవింక, మరిచితే మాపైని మక్కువ తనయ
ప్రాణంబులై యుండి పాసితివీవు, ప్రాణంబులేటికి బాయవు మమ్ము
నున్న యీనెలతోఁడ నయ్యెనైదేళ్లు, గన్న నేవుదయించి కులదీపకుండ
మీతల్లి మూర్ఛిల్లె మేదినిమీఁద, నీతెఱంగునను యెడను పేక్షింప
పాడియె నీముద్దుఁ బల్కులతోడ, నోడకు మణితీర్చి యారాధ్యవేళ

పారీణబుద్ధిపై పారలౌకికము, లారసిచూడంగ నఖిలశాస్త్రముల
తండ్రికిసుతుచేత ధర్మంబుగాక, తండ్రిచేసుతునకు ధర్మమెతండ్రి
ధరణివర్ణాశ్రమ ధర్మముల్ చెడక, వరుసతో రాజాజ్ఞ వర్తించుగాన
ప్రజలుచేసినయట్టి పాపంబులెల్ల, ప్రజలబాలింపని పతులబ్రాపించు
కలుగురాష్ట్రమున కకాలమృత్యువులు, ...
పుడమిలో రాముఁడు పుణ్యాత్ముఁడగుట, కడుబొంకులిట్టివి గాకుండెనేని
బాలుఁడునాకూర్మి పట్టియీశిశువు, కాలగోచరుఁడుగా గారణంబేమి
వరుసతోనిక్ష్వాకు వంశంబురాజు, లిరవొందనేలిరనేకులీవసుధ
జనముగానమయిట్టి విపరీతధర్మ, మనఘులైయారాజు లరయుదేశముల
ననిరాముతమ్ముల నవ్వసిష్ఠాది, మునులనిందింపుచు మొగినేడ్చుచున్న
నాతెరంగంతయు నారాముఁడెఱిఁగి, భీతిపైతగువారి బిలువంగఁబంప
పరిపాటిమంత్రులు భరతలక్ష్మణులు, వరుసతో నేతేర వాయుదేవుఁడు
ప్రీతిగానోలి జాబాలిమౌద్గల్య, గౌతమనారద కశ్యపుల్ మఱియు
ఘనులుమార్కండేయ కాత్యాయనాది, మునులువసిష్ఠుండు మొదలుగావచ్చి
యొండొండదీవించి యర్హాసనముల, నందఱుగూర్చుండి రంతనావిభుఁడు
కరుణతో నావిప్రకథయెఱింగింప, నరనాథుగనుఁగొని నారదుండనియె
మనుజేంద్ర యీబాలుమరణకారణము, వినుమెఱుఁగుదునెల్ల వినుము నేర్పడఁగ
విప్రసంపూర్ణమై విశ్రుతాచార, సుప్రసన్నప్రభా శోభితంబగుచు
నాటియాకృతయుగ మదియొప్పుచుండు, లేదనాచారంబు లేశమాత్రంబు
నపమృత్యుశంక లేకాయువుల్ నెరయు, తపముసేయనివాడు ధరలోనలేడు
త్రేతక్షత్రియులతి స్థిరతపోమహిమ, నాతతశౌర్యంబు లందునొప్పుదురు
వారలీధర్మవ్యవస్థలుచేసి, ...
కోరిపాలించిరి కొలదిభూజనుల, నరయంగనొకపాద మందధర్మంబు
సుమయించె దానిచే సకలభూప్రజల, ...
పలుకులననృతంబు పాటిల్లుచుండ, నలఘులైవర్తింతురఖిల కార్యముల
నతయనందును పెద్దలగువారుబొంకు, బొరయరుజ్వల తపోభూతినుండుదురు
ద్వాపరముననిష్ఠ దగిలిభూసురులు, భూపాలకులు తపంబులుసేయుచుండ
శుశ్రూషలొగి వైశ్య శూద్రులువారి, కశ్రాంతముననుజేయు టదియుధర్మంబు
సాముబ్రవేశించి జరగంగపిదప, గోమట్లునపము వైకొనరటుగాన

నొనరంగయీమూఁడు యుగములశూద్రుఁ, డనఘాత్మ తపమునకధికారి గాఁడు
కలియుగంబునధర్మ కాంక్షమైతపము, నెలకొనిశూద్రుండు నిష్ఠతోఁ జేయు
మూఁడుపాదంబుల మొగినిధర్మంబు, వాడిమితోనిట్లు వర్తింపుచుండు
నిదిమేరయైయుండ నిపుడొకశూద్రుఁ, డాదవిననిష్ఠతో నుగ్రతపంబు
తిరముగానీవేలు దేశంబులోన, చరియింపుచున్నాఁడు సాహసక్రియను
యాపాపమునఁజేసి యధిప యీవిప్రు, పాపఁడుమృత్యుఁడయ్యె బాల్యంబునందె
చాపునకర్హుండు సమయింపువాని, నీవిప్రసుతుప్రాణ మెత్తేదువేని
యితరధర్మాచార మెవ్వఁడునడచె, తఱిగొనిపతిహాని దండింపకున్న
పాపచతుర్థాంశ భాగియైనరక, కూపంబులోఁగూలు ఘోరవేదనను
తిరిగినీవేలెడు దేశంబుగలుగు, బరికించియక్కడ బాపంబుగంటి
వదిచక్కఁజేయగా నలరుధర్మంబు, పదపడియీబాలు ప్రాణముల్ వచ్చు
ననినారదుఁడుచెప్ప నగుఁగాక యనుచు, జననాయకాగ్రణి సౌమిత్రిఁ జూచి

— శ్రీరాముఁడా శూద్రఋషిం జంపుటకేఁగుట. —

నీవువేచనిశోక నిర్మగ్నమైన, యావిప్రమిథునంబు నడలువారించి
యిమ్ముతైలద్రోణి నేమేనివికృతి, బొడమకయుండ దత్పుత్రదేహంబు
ననిపల్కి పుష్పక ధ్యానంబుసేయ, చనుదెంచెనదియును జననాథుడంత
మునులకుమ్రొక్కి యమ్మునులుదీవింప, ధనువునుదొనలును ధరియించియెలమి
పరిచరులైయున్న భరతలక్ష్మణుల, పురికాపునిలుపుచు పుష్పకంబెక్కి
పడమటిదెసను తద్భాగంబునందు, పొడముదిక్కులనెల్ల భూములువెదకి
పొడలేకదక్షిణ భూమికేతెంచి, పొడవడంకంగ పుడమిగ్రుమ్మరుచు
నొకమహాశైలంబు నుపకంఠభూమి, వికసితాంబుజముల విలసిల్లుచున్న
కొలనిమధ్యంబున ఘోరంబుగాగ, తలక్రిందుగానుండి తపముసేయుచును
నుండంగపొడగని యొద్దికేతెంచి, చండాంశుతేజుఁడా జననాథుఁడనియె
నోమహాత్మకతపం బొనరించెదిట్లు, యేమికార్యమునాకు నెఱిఁగింపవలయు
తాపసోత్తమయేను దశరథాత్మజుఁడ, నాపేరు రాముండు ననువింటెనీవు
నిండుతేజంబున నెరయువిప్రుఁడవొ, యొండెభూపతివొ వైశ్యుఁడవొశూద్రుఁడవొ
యేజాతినీజన్మ మెలమితో నాకు, నీజాతినెఱిఁగింపు నిజముగాననిన
తపమేడఁబొంకెడ తలపోసిచూడ, నృపవీర శూద్రుండ నిక్కమీపలుకు

నీమేనితోడనే నింద్రపురికి, నేమంబుతో నేను చింతనీతపము
చరియించుచున్నాఁడ శంభూకుడనఁగ, బరగుదు నేనన్న బటుతరధ్వనుల
వసుమతీపతికేల వాలొప్పఁబూని, వెసవానితలద్రెవ్వ వ్రేసె వ్రేయుటయు
శాపితో గూడిన పంకజత్వంబు, బాపించె తమకంచు పద్మముల్ రోసి
రాగంబుదక్కిన రమణనక్కొలను, జేగురువేరయ్యె నీరము రక్తమున
పారిపారిసురలెల్ల పుష్పవర్షములు, గురియించిరా రఘుక్షోణీశుఁజూచి
నృపవరశూద్రుండు నీచేతఁజచ్చి, యపగతపాపుండై యమరేంద్రపురికి
బోందితోనదె చూడు బోవుచున్నాఁడు, సందీప్తతేజుఁడై జనులెల్లఁగూడ
నటుగాన పుణ్యంబు నభిమతం బద్ది, యటు వేఁడుకచ్చెద మునిసత్త్వ ఘనుఁడు
సురలారయావిప్రసుతువిప్రాణములు, మరలనిండవి నన్ను మన్నించి యిపుడు
యిదియును నాకోర్కె యేనర్కెమారు, బ్రతుకింతునని ప్రాణిపలికెనాఁడు
నంతియె కాని నాయరయమిజేసి, యింతయు బాటిల్లె నీ తెఱంగనిన
ననుగాక నీవాక్య మదియేలతప్పు, జగతిలో నీవెంత సత్యసంఘుఁడవు
సుఖమునవా విప్రసూనుండు బ్రతికె, సఖులబంధులతోడ జరియింపఁగలఁడు
అనిపల్కినక్కడి నావిప్రసుతుఁడు, కనుకనినిద్రమేల్కని చందమున
చెలువారఁగావచ్చె జీవంబువచ్చి, తలిదండ్రులలర నాతతతేజుఁడగుచు
నాదేవతలు బ్రీతి నందఁగఁగూడి, మోదంబుతోడ రామునిజూచియంత

— శ్రీరాముఁడగస్త్యునియధ్వరంబు జూడఁబోవుట. —

జన్నమగస్త్యుండు సకలధర్మములు, నున్నతంబుగఁజేయుచున్నాఁడు నియతి
నిదియాపండ్రెండవయేఁడు దానగుట, ముదకాధవాసుఁడై యున్నాఁడు ఘనుఁడు
నేఁడు పూర్ణాహుతి నీవు మాతోడ, పోఁడిగా జనుదెమ్ము పోదము చూడ
ననవుఁడునగుఁగాక యనిపల్కి రాముఁ, డనురాగమున బుష్పకారూఢుఁడగుచు
జనిచని బహునదీశైలదుర్గముల, ఘనఝిల్లికారవకర్ణకఠోరము
భూరిభూరుహానీకపుంజభీకరము, ఘోరమృగవ్యాళకులసంకులంబు
నగుమహారణ్యము నందొకచోట, నొగినొక గృధ్రంబు నొకయులూకంబు
తమతమయిల్లంచు తమలోనఁ గడఁగి, పెనుపువవర్తించి పెద్దకాలంబు

— గృధ్రోలూకగృహ వివాదంబు శ్రీరాములు తీర్చుట. —

తడయకయింటికై తర్కింపుచుండ, పొడగాంచియంత భూపాలుఁడుగదిసి
గ్రద్దయుగూబయు కడభక్తిమ్రొక్కి, గ్రద్దయిల్లనపలికె కాకుత్స్థుఁజూచి

నీవురక్షకుఁడవు నిర్జరాగ్రణులకు, భావింపమతిదివస్పతిమంత్రికంటె
ఘనకాంతిచంద్రుని కంటెతేజమున, దిననాయకునికంటె ధృతినుర్వికంటె
తోరంపుపెంపున తుహినాద్రికంటె, ...
పృథులవేగంబున పెనుగాలికంటె, ప్రథితుండవభియాతి భయదకోపుడవు
భూతోదయంబును భూతవర్ణమును, భూతసంహారంబు పొరినెఱుంగుదువు
నవజేయుండవు నృపనీకజేయు, లేవెంటబరికింప నెందును లేరు
ఒఁగిలోకపాలుర కుపమానమగుదు, నెగడుదుశస్త్రాస్త్ర నిపుణుండవగుదు
నిట్టిమహారాజు కేవిన్నపంబు, ముట్టఁజేసెదఁగృపామూర్తివై వినుము
యేనుగట్టినవాఁడ నీయులూకంబు, తానువచ్చినయది తనగృహంబనుచు
నారసిరక్షింపు డఖిలంబునందు, తిరముగారాజు లేదిక్కునాథులకు
ననవుఁడునాగూబ యవనీశుఁజూచి, వినుతవాక్యంబులు వినుపింపదొణఁగె
వాసవునంశంబు వలనబాలించు, భాసురమహిమతోఁ బ్రతివాసరంబు
యక్షలోకాధీశు నంశంబువలన, ధక్షుడైకావించు ధనసంగ్రహంబు
యమునంశమునదప్పు లరసిదండించు, నమితతేజంబున నర్కవంశమున
నమరంగనమృతాంశు నంశంబునందు, నమృతదయాదృష్టు లందందఁబరపి
ద్విజులుబ్రీతులై దీవింపుచుండ, కువలయోల్లాసంబు కోరికావించు
భూవరుండటుగాన పుడమిలోసర్వ, దేవతామయుడవు దేవనీవనఘ
విష్ణుమూర్తివిసర్వవిదుడవులోక, జిష్ణుండవారులక జేయుండవరయ
రక్షకుండవుధర్మ రతుడవుదాన, దక్షుండవక్షీణతరదయానిధివి
దురితదూరుండవు దుష్టాత్ములందు, పరికించిచూచిన పరుషకర్ముఁడవు
సచరాచరములైన సకలభూతముల, సుచరితసమదృష్టి చూతువీవెపుడు
లచ్చినీకడకంట లలిగేలుదమ్మి, నచ్చుగావసియించి యనిశంబునలరు
నధికప్రభాభూతి నగ్నిదేవునకు, నధికుండవమృతర సార్ద్రదేవుఁడవు
గతియన్నదిక్కన్న గనువెలుగన్న; మతియన్నధృతియన్న మాకెందునీవు
పరిచితవ్యవహార పరుడవైయుండు, యరయనీవెరుగని యర్థంబులేదు
విన్నవించెదదేవ వినివిచారించి, మన్నించితగవైన మార్గంబునడవు
నరనాథయీగద్ద నాయిల్లుజొచ్చి, పెరుకులాడుచునన్ను పెద్దగాలంబు
గారింపుచున్నది కరుణించిమీరు, గారవంబునమేర గావింపవలయు
ననివిన్నవించిన నప్పుడానృపుఁడు, ఘనగృధ్రమును నులూకముజూచియంత

యధికశాస్త్రజ్ఞుల నధికమంత్రులను, నధికనీతిజ్ఞులు నగుపురోహితుల
ఘనుఁడైనవిజయుఁడు కమనీయకీర్తి, దనరుజయంతుండు ధర్మపాలుండు
మతిమంతుఁడైన సుమంత్రుండుమంత్రి, రతుఁడైనధృష్టియు రాష్ట్రసాధకుఁడు
సిద్ధార్థుఁడు ననతి స్థిరుఁడశోకుండు, నిద్ధవిచారులనెనమండ్రిఁబిలిచి
వెసపుష్పకముడిగ్గి వినుఁడుమీరనుచు, వసుధపైఁగూర్చుండి వసుధేశుఁడనియె
నెవ్వరేయిలుగట్టి రెన్నినాళ్లయ్యె, జివ్వనేఁటికియథాస్థితిఁ జెప్పుఁడనిన
నృపలోకనాయక నీవువిన్నపము, కృపతోడవినుమంచు గృధ్రుండుపలికె
వసుధనెన్నఁడుప్రజాపతియుద్భవించె, వసుధేశకట్టినవాఁడనేయిల్లు
గానినాయిల్లన గనునులూకంబు, మానవాధిపుఁజూచి మఱుగాఁ బలికె
నెలమితోఁ దరుసృష్టి యెన్నఁడుగలిగె, నిలనాఁడు మొదలుగాఁ [illegible]
నావుఁడుదలపోసి నరలోకనాథుఁ, డావాక్యములు రెండు [illegible]
యేసభయెందేని యెలమితోఁ బెద్ద, లాసీనులైబల్క రదిసభగాదు
పరికించి ధర్మంబు పలుకనివారు, కరిగోరపెద్దలు గారులోకముల
జగమెల్లఁ గొనియాడు సత్యంబులేని, తగవెందుఁ బరికింప ధర్మంబుగాదు
యొక్కొక్కఁ బలుకున యుక్తులెక్కించి, చక్కఁబల్కుఁడనఁ సత్యంబుగాదు
యెరిగియుసభలోన నెవ్వరైనేమి, యురుగతిదగవాడ కూరకుండుదురు
వారెల్లఁ బొంకిన వారివాక్యంబు, లారసి కామరోషాదులవలన
తగవుఁబల్కనివాఁడు ధర్మఘాతకుఁడు, వగవనాతఁడు వేయు వరుణపాశముల
బరికింపఁ దనకుదా బద్ధుఁడైనాలు, నిరవారనవిభాయు నేఁటేటనొకటి
యాదిగానతగవు మీరందఱునెరిగి, యిదితెరంగనినాకు నెఱిఁగింపుఁడనిన
నేకాగ్రమతిమంత్రులెల్లనూహించి, కాకుస్థవరయులూకము మాటనిజమె
నీవాక్యపద్ధతి నీగృధ్రమాటె, నీవప్రమాణంబు నిక్కమంచురయ
పెనుపార నృపదండభీతిలోకంబు, దనరంగవర్తించు ధర్మమార్గమున
దగవుదప్పినవారి దండించురాజు, జగదీశశిక్షపై జముశిక్షలేదు
తలపోయననుఁడు నాధరణీశుఁడలరి, కలయ మంత్రులఁజూచి కరమర్థిఁబలికె
నరయఁబౌరాణికమైనయర్థంబు, బరిపాటిజెప్పెదఁ బరిమితోక్తులను
కడలేనిపాడవైన గనకాద్రిదక్క, నడరియేకార్ణవమైనకాలమున
యుదకమధ్యమున నచ్యుతుఁడు పెక్కేళ్ళు, యొదవ నిదురఁబోవుచుండఁగ నబ్జుఁడు
జనుదెంచియావిష్ణు జఠరంబుఁజొచ్చి, ననువొందనొకగొంది యందుండెగాన

సుఖవృత్తి వెలువడఁ జొప్పడఁడయ్యె, నిఖిలేశు నింద్రియ నిగ్రహంబునకు
పదఁపడి హరినాభి పద్మంబువొడమె, బొడమినరుచి హేమ భూషితంబగుచు
దానినాళంబున ధాతయే తెంచి, మానుగాఁబుట్టించె మలనొప్పమీఱ
మొగిజరాయుజముల మున్నుబుట్టించి, ...
పెద్దకాలంబు నీపెనుకువబెట్టి, గృధ్రయులూకంబు గారించెగాన
వడిదీని దండింపవలయు మాకనుచు, నడిదంబుబూన్చిన నశరీరిఁబలికె
వసుధీశకోపంబు వలదిఁక గృధ్రి, యసమానతేజుండు నధికశూరుండు
సూనృతవ్రతుఁడు విశుద్ధమానసుఁడు, నైనభూనాయకుం డరయ దౌర్త్మన
బ్రహ్మదత్తుండనాఁ బరగు నామమున, బ్రహ్మదత్తుండైన పార్థివేంద్రుండు
నట్టిప్రఖ్యాత్ముఁ డైనయీగృధ్రి, మెల్లయ్యెనంటివా యేగ్రపడవినుము
గౌతముండీరాజు కడకునేతెంచి, బ్రీతినన్నము నీవుఁ బెట్టునాకనిన
నవుగాక ధన్యుండ నైతి నేననుచు, బ్రవిమలమగునర్ఘ్య పాద్యంబులిచ్చి
ధరణీశుఁడధిక యత్నంబుతో నూట, యిరువదేనబ్దంబు లిష్టాన్నమిడఁగ
నొగిదుష్టిబొందుచో నొకనాఁడల్ప, మగుమాంసఖండ మయ్యన్నమందుండ
గనుఁగొనిశపియించి గౌతముండతని, గినిసిపేరడవిలో గృధ్రివైయుండు
మనినవాపలుకున కతిభీతినొంది, కనుగొనియారాజు కరములుమొగిచి
యజ్ఞానకృతమిది యనఘాత్మదీని, విజ్ఞానమయదృష్టి వీక్షించినన్ను
కరుణింపఁదగునన్న గౌతముండెఱిఁగి, యురుదయామతిఁబలికె నొకనావాక్యంబు
వసుమతినిక్ష్వాకు వంశంబునందు, నసమానవిక్రముం డగురాముఁడనగ
దికానలక్ష్మీచంద్రిక నిండివెలుగ, నొకనమహాబాహుఁ డుదయింపఁగలఁడు
జననాథయీరామ చంద్రుఁడునిన్ను, ననుకంపతో దనహస్తాంబుజమున
నంటినప్పుడె గృధ్రిమగుకల్లఁబోయి, తొంటిదేహమునకు దొరకునన్నాఁడు
ధరణీశయిటుగాన దండింపవలదు, కరుణతో నంటుదు గాకనీవనిన
వసుధీశుఁడంతట వలకేలనంట, విసురూపమగు గృధ్రివేషంబుబోయి
వినుతభాషాదుల విలసిల్లనొప్ప, మనుజరూపముదాల్చి మహిమతోనిలచి
జననాథనీకృప శాపంబువీడె, ననిసంతసిలి పుష్పకారూఢుఁడగుచు
సురలతోనొగి యగస్త్యుని యాశ్రమమున, కరుదారజను దెంచె నంతనాసురలు
మునిచేతపూజలు ముదముతోగాంచి, మునివీడుకొని నాకమున కోలినరుగ
కాకుస్థపతి పుష్పకముడిగ్గివచ్చి, యాకుంభజన్మున కతిభక్తిమ్రొక్కి

యాతిథ్యమొనరింప నంగీకరించి, యాతపోధనునాజ్ఞ నాసీనుఁడగుచు
సేమంబులడిగిన జెప్పియారాత్రి, ప్రేమంబుతో నిల్వ ప్రియమునఁ జె
నవనీశుఁగనుగొని యంతకుంభజుఁడు, ప్రవిమలస్నేహార్ద్ర భావుఁడైపలికె
ననఘాత్మ నీరాక యతిసంతసంబు, గొనకొనిమదిలోన గోరుచుండుదును
పన్నగానెయ్యంబు బాటించినీవు, మన్నించివచ్చుట మాతపఃఫలము
పరికింప నిజధర్మపాతకుండైన పరుషకర్ముని శూద్రుఁ బట్టిదండించి
పుడమిలోబ్రాహ్మణ పుత్రుప్రాణములు, వడయజేసితి ధర్మపక్షపాతమున
నింద్రాదిదివిజుల యొదముల్లురామ, చంద్రుండ బెరికితి జగమెల్లనెఱుగ
సంతోషముననీకు సన్మానమేను, చింతించి యారత్న చిత్రభూషణము
నిచ్చెదఁ గైకొను నిజవిశ్వకర్మ, నిచ్చలంబుగఁ జేసి నేర్పెల్లమెఱసి
వడసినయర్థంబు పాత్రంబులెరిగి, యిడినయాఫలమెక్కు డెంచునాప్రభువు
తనలోనక్షత్రియ ధర్మమూహించి, జననాథుఁడాకుంభ జన్మతో ననియె
దానమందుట విప్రధర్మంబుగాని, తానందుటది రాజధర్మంబుగాదు
తలఁపమీరెఱుగని ధర్మతత్త్వంబు, గలదెనావుఁడు నయ్యగస్త్యుండుపలికె
పృథివిపైవిప్రులు పెల్లనఁజూచి, ప్రథమయుగంబున పృథువుచింతించి
సురలనిద్దురబోవ జూచిభూజనుల, నరయంగజాలినయట్టి క్షత్రియుఁడు
ధరణికిరాజుగా దగునంచువచ్చి, పరమేష్ఠిగనుగొని భర్తతో నెఱిఁగి
మమునేలఁదగురాజు మదివిచారించి, కమల సంభవనీవు కల్పింపవలయు
ననయంబునా రాజు నాజ్ఞకు వెరచి, ఘనపాపములబాయ గలవారమేము
నీకృపచేనన్న నిర్జరేంద్రాది, లోకపాలురజూచి లోకేశుఁడనియె
తిరముగామీరు మీతేజంబులందు, పరగనయ్యా చతుర్భాగంబులందు
సకలాంశముల సముజ్జ్వలుఁడైనరాజు, నొకనినిర్మించెద నుర్విఁ బాలింప
ననివారిచేఁగొన్న యంశముల్ గూర్చి, వినుతరూపాదుల వెలయనిర్మించె
క్షుపుఁడను శూరుఁడుక్షోణీవిభుండు, నృపనీతికళలందు నిష్ణాత్ముఁడగుచు
శక్రునంశమున భూచక్రంబువిప్రుల, విక్రమంబుననేలు విభజిష్ణుఁడగుచు
వరుణునంశంబున వసుధలోనెల్ల, పరితుష్టిగావించు పరగప్రాణులకు
ధనపునంశంబున ధనసంగ్రహంబు, తనరంగగావించి తగుచోటనిచ్చు
చండకోపమున జముని యంశమున, దండించునటుగాన ధరణీశనీవు
పెనుపొరుచున్న కుబేరునంశమున, గొనినదోషము లేదు కొనుమంచుఁ బలికె

దినకరాయతమైన దివ్యభూషణము, మునినాథుఁడిచ్చిన ముదముతోఁ దాల్చి
యీభూషణములు నీ కెవ్వరిచ్చినది, నేభంగి జేరె నా కెఱిఁగింపుఁడనిన
కృతయుగంబున రఘుక్షితినాథ యేను, సతతంబు తపమర్థి జరియింపఁదలఁచి
తరుచైన పొదలను ధరణీజములను, సెరసి నూరామడ నేవెంటఁగలిగి
నిర్మృగవిహగంబు నిర్మనుష్యంబు, నిర్మార్గమును నగు నిష్ఠురాటవికి
నరసి యందొక్కెడ నబ్జశోభితము, సురుపూరనిమ్నంబు యోజనాయతము
కారండవక్రౌంచ కాదంబయూథ, సారసబక చక్ర చక్రవాకంబు
మకరందమధుపాన మత్తరోలంబ, నికరాకరంబైన నీరజాకరము
వలతియై యాసరోవర సమీపమున, నొలసిన యొప్పుతో నొకతపోవనము
తాపసశూన్యమై తనరంగ నచట, నేపారు వేసవి నే నొక్కరాత్రి
జరిపి యాకొలనికి జనునప్పుడొక్క, భరితావయవమైన ప్రాణియంపు శవము
పుడమిపైనుండఁగఁ బొడగాంచితోన, నుడుమార్గమున గంటి నొకవిమానంబు
నతులవేగంబును హంసాన్వితంబు, నతిచిత్రచిత్రిత మగుచున్న దాని
సోయగంబున నందు సురవిలాసినులు, వేయు నన్నూర్వురు వేడ్కతో గొలువ
కొందఱు వాయింప కొందఱు పాడ, కొందఱుంపఁగ మఱి కొందఱంగనలు
మణికంకణంబుల మధురంబులైన, ఝణఝణత్కారముల్ సరిగ్రిందుకొనఁగ
కరపల్లవోల్ల సత్కనకదండముల, వరుస జెన్నగు నాల పట్టముల్ బట్ట
వీనులకింపార వీణారవంబు, లూనవేడుక కొందఱోలి విన్పింప
నావిమానము మీఁద నధిక తేజమున, దేవభోగములందు దివ్యుని గంటి
నాదివ్యపురుషుఁడు నాదివ్యయాన, మాదట నటు డిగ్గి యవనికేతెంచి
కడగి యాపీనుఁగు కండలు గోసి, కడుపార నమలి యా కమలదీర్ఘికకు
చని తృష్ణపోవఁగ జలములు గ్రోలి, వని తాసమోహుఁడై వరలు తేజమున
నావిమానము నెక్కె నంత నాదివ్యు, నేవగింపుచు జూచి నేనిట్టులంటి
దివ్యతేజంబున దిలకింపుచున్న, భవ్యమూర్తివి నీవు బరికించిచూడ
నిది దుష్టమెందును హేయము మాంస, మిది యేల తింటివి యిటు రోత లేక
ఘనుఁడ వెవ్వఁడవు నీ కథ యెఱిగింపు, మనవుఁడు నను జూచి హస్తముల్ మొగిచి
యనఘ విదర్భేశు డగు నాసుదేవు, డను రాజు మా తండ్రి యానరేంద్రునకు
నిరువురు కాంత లయ్యింతులవలన, నిరువురు పుత్రుల మేము పుట్టితిమి
శ్వేతుండ నా పేరు చెన్నొందు సురథు, డాతతభుజుఁడైన యతని నామంబు

భూదేవవరధర్మ బుద్ధిమా తండ్రి, మేదినిబాలించి మృతుఁడైనమీఁద
నఖిలమతిమంత్రు లందఱునన్ను, నవనికిరాజుగా నభిషిక్తుఁజేయ
విహితభంగుల చెక్కువేలేండ్లు నేను, మహినెల్ల బాలించి మఱియొక్కనాఁడు
ధరణిఁబాలింప నాతమ్మునిసురథు, బరమహర్షమ్మున బట్టంబుగట్టి
యీవనంబుననొప్పు యీసరోజికిని, నేవచ్చి మూఁడువేలేండ్లు తపము
గావించియిచట నాగాత్రంబువిడిచి, దేవలోకమునకు దివ్యదేహము [illegible]
గైకొని చనియందు కడిది యాఁకలియు, పైకొనివెల్లట్టు బాధింప [illegible]
పద్మసంభవుఁగాంచి ప్రణమిల్లి పాణి, పద్మముల్ ముకుళించి భక్తితో [illegible]
సురలోకమున నిత్యసుఖులెల్లవారుఁ, బరికింపగా క్షుత్పిపాసలు లేక
యేనుజేసినపాపమెట్టిదొ, మానక యిటు నన్ను మాడించు [illegible]
నేనినాకాహార మెరిగింపుమనిన, నావటనన్నుఁ జూచి యజ్ఞ [illegible]
విత్తనంబులు దెచ్చి వెదపెట్టకున్న, నెత్తెఱంగునఁ గల్గు నెంతైన ఫలము
యతిలోనుగాభిక్షు మవనిలో నిడవు, మృతిఁబొందు నెపనీకు [illegible]
తపమెంతచేసిన దానంబు నేయ, కుపభోగసౌఖ్యంబు లొందునే [illegible]
నిచ్చలు జననీవు నీతొంటిదేహ, మచ్చుగా నమలుచు నా [illegible]
మనవుఁడు దేవరా కదియెంతగాల, మనకు నా [illegible]
కరుణింపవే దయాకరనాకు ననిన, వెరవార నాతోడ వే [illegible]
నంతకంతకుఁ దృప్తి యగుచుండు నీకు, కాంతితోఁ బెనుగ కుండలుడౌదవు
నాతపోవనమున కటయగస్త్యుండు, బ్రీతిగా వచ్చి సంభాషించునప్డు
కష్టకారణమైన కల్మషంబెల్ల, నష్టమై సుస్థితి నలువారగాంతు
రోలమిఁ బుండరీకుల యెడరువారింప, గలయగస్త్యునికెంత గగనమీ తేజ [illegible]
నావుకునది మొదల్ నామేని మాంస, మే వగించక తించు నేను [illegible]
పెక్కువేలేండ్లు లీ పీనుగ గాంచి, కుక్కకొఱకై తించు కొగమాగపలసె
నీతేజమరయంగ నీవుకుంభజుఁడ, వాతురుననుగాచుటధికధర్మంబు
రమణీయమైన యీరత్నభూషణము. నమరంగ గొను సువర్ణాదిదానమున
నాచేతగైకొని నన్నుద్ధరింపు, మే చినకృపనంచు నిచ్చె నాకతఁడు
దానిమేనందగ ధరణిపైనున్న, మానుషశరీరంబు మాయమైపోయె
నాదివ్యపురుషుఁడు నమరలోకమున, కాదటవసనేగె నచ్చెరల్ గొలువ
నాఁడు నేనందిన నవ్యభూషణము, నేఁడు నీకొసఁగితి నిఖిలైకవీర

యనవుఁడువినిరాముఁ డాశ్చర్యమంది, మునినాథుఁగనుగొని ముదితాత్ముఁడగుచు
ననఘ నిర్జనమేటి కయ్యె నీవనము, వినుపింపవలయు నా విధము నాకనిన
మనువనుపేరిట మహనీయకీర్తి, ఘనుఁడాదియుగమున గలఁడొకరాజు
యతనికినిక్ష్వాకుఁడను తనూజుండు, వితతవిక్రమశాలి వెలయఁజనించె
నతనితండ్రియుభూమి కభిషిక్తుఁజేసి, ప్రతిదినంబునరీతి ప్రజలఁబాలించు
ధర్మవర్తనుఁడైన ధరణీరాజులకు, నిర్మలస్థితిగల్గు నిత్యసౌఖ్యములు
తప్పుసేయనివారి దండింపఁగగదు, తప్పుజేసినవారి దండింపవలయు
మొగిబ్రాహ్మణులు మునితపస్వులరసి, తగశాస్త్రదండంబు దండించునపుడ
నాకంబుగలుగు భూనాథులకిట్లు, గానున్న నరకంబు గలుగువారలకు
పరమధర్మస్థితి బాటింపవలయు, పురుషులకని పెక్కు బుద్ధులుచెప్పి
పరమయోగంబున బ్రహ్మలోకమున, కరిగెదేహముబాసి యానరేశ్వరుఁడు
యంతనిక్ష్వాకుండు నక్షీణబుద్ధి, కొంతకాలము భూమికుశలుఁడై యేలి
యిమ్ముగఁబుత్రకామేష్టిగావించి, సమ్మదమ్మునదేవ సదృశులై వెలయు
కొడుకుల నూర్వరఁ గోమరొప్పఁగాంచె, కడగొట్టుకొడుకందు కడునయోగ్యుండు
నవివేకియును పెద్దలగువారివలన, నవనీతచరితుండు నై దండుఁడనగ
నవనిపైవర్తించు నాదుష్టచరితు, నవగుణంబులుజూచి యానృపాలకుఁడు
తనయుఁడవధ్యంబు తగనేలుచుండు, మనితన్నుఁబంచిన నగుఁగాకయనుచు
నతఁడేగి మధుమంత మనఁగవింధ్యమున, వితతంబుగా నొక్కవీడునిర్మించి
యేలమిశుక్రుఁడు పురోహితుఁడు గాకడిమి, వెలయురాజ్యము పెక్కువేలేఁడులందు
సలుపుచునొకయేటి చైత్రమాసమున, నలరుచుభార్గవు నాశ్రమంబునకు
చనుదెంచియచ్చోట సౌభాగ్యలక్ష్మి, తనువెత్తినట్లున్న దవళాక్షిజూచి
మదనుబాణంబుల మదిగాడితాల్మి, గదలనక్కన్నియ గదియనేతెంచి
యెవ్వరికూతుర వెవ్వనివామ, మెవ్వాటజరియించె దిందుసుశ్రోణి
నినుజూచిచిక్కితి నెయ్యంబుతోడ, ననునీవుకరుణించి నాకోర్కెదీర్పు
మైకొంటినినునమ్మి కలకంఠవాణి, వాకెత్తిపలుకంగ వలవదేయనిన
నానవియతనితో ననియె నాపంక, జాననయెంతయు సమ్మదంబలర
నవనీశ శుక్రుని యగ్రతనూజ, నవమతిదలపకు మరజనాపేరు
మానుగాచెప్పను మాతండ్రియాజ్ఞ, నేనిటనియతితో నిట్లువర్తింతు
ధరణీశనీవుమా తండ్రిశిష్యుఁడవు, గురుపుత్రినిటుచూడ గూడునే నీకు

వారసిమాతండ్రి యన్యాయమునకు, సైరింపనేయల్గి శపియించె నేని
కరముగ్రింగ్రిహ గతిబుట్టుగాన, పరికింపనీకు నాపనిగల్గు నేని
మాతండ్రినడిగి ధర్మప్రకారమున, బ్రీతితో వరియింపు పృథివీశ నన్ను
నడిగిననీకిత్తు నను నామాట, కొడఁబడ కాతఁడు నుద్దండవృత్తి
బోలఁతియిప్పుడు నిన్ను భోగింపనాకు, గలిగిననదిచాలు గాకున్న కీడు
మరియైన గానిమ్ము మగువ నీవింక, దొరగుట ప్రాణంబు దొరగుటయకదా
బలిమిమై కెంగేలుఁ బట్టిరా దిగిచి, వలదన రతికేళి వాంఛఁబోజలిపి
తనపురంబునకు నాధరణిపాలకుఁడు, మనములోనలరుచు మహిసుతోఁజేర
నంతనాయింతియు నాశ్రమవనము, చెంతనెంతయు భీతిఁ జేట్పాటుఁ బొంది
యెప్పుడేతెంచునో యిటకు మాతండ్రి, చెప్పంగవలయు నీచేష్టలన్నియును
నాకష్టపరిభవమందంద దలఁచి, శోకింపుచున్నెడ శుక్రుఁడేతెంచి
ధూళిధూసరింగిన మేను దొరగుకన్నీరు, కేలిచెక్కున గళత్కేశబంధమును
నలిగిన చందంబు నానగోల్పోయి, వెలవెలబారు నావిధము వీక్షించి
యిదియేల యేడ్చెద విటు నీవుపుత్రి, యిదియేమి నీ తెఱంగెఱిఁగింపుమనిన
దండుఁడు నన్నుఁ బట్టి తగదొల్లననిన, గండగొని పూర్వన నిట్లుగాసిగాఁజేసె
ననుచు నేడ్చిన శుక్రుఁ డఖిలలోకములు గొనికాల్చువిధమున గుపితుండై మండి
వింటిరే శిష్యులు వీనిసాహసము, మంటకైవడిమహా మహిమ వెలుంగు
నా పుత్రిఁ దెగఁబట్టె నాడోటు లేక, పాపకర్ముఁడుగాన భస్మీకరింతు
పుడమిలో వీడేలు పురికి నేవెంట, నడరంగ నూరేసి యామడమేర
నెంతయు నెడతెవ్వకేడు వాసరము, లంతకంతకుదట్టమైన రజోవృష్టి
భృత్యవాహన బలోపేతంబుగాఁగ, నత్యుగ్రగతి వీని నడగింపగలదు
యనుచు నాదండుని యల్గి శపించి, తనపుత్రిగనుగొని దయతోడఁ బలికె
నరజ యిక్కడ బాసి యరిగి నీవల్ల, సరసీతటంబున జరియింపుచుండు
మాపద్మవనమున కామడమేర, నీపాంశుభయము లేదెల్లప్రాణులకు
నీప్రాంతమునవచ్చినన్నాశ్రయించు, నాప్రాణులకు నేమ మతనిదేశమున
నున్నవారందఱు నొగివానితోన, చన్నవారనిపల్కి జనకువాక్యమున
నుండఁ గడకఁ బాపయోజాక్షి చనగ, నొండాశ్రమంబున కొగిశుక్రుఁ డరిగె
నంతరజోవర్ష మటయేడుదినము, లంతకంతకు ఘోరమై పెల్లుగురియ
సచివవాహనభృత్యసహితుఁడై దండుఁ, డచటిజంతువులతో నడఁగిపోవరెవ

నంతదండునిదేశ మడవియైయుండె, నంతనుండియు దండకారణ్యమయ్యె
నృపవరజనులందు నెంతయుఘోర, తపముసేయుట జనస్థానంబునందు
వడిశుక్రశాపంబు వలనఁబ్రాణులకు, సుడియ రాకట ప్రాణిశూన్యమైయుండె
ననిచెప్ప దిననాథుఁ డస్తాద్రికరిగె, జననాథముఖులెల్ల జనుచున్నవారు
సాయంతనములైన శౌచకర్మములు, సేయంగనియమంబు చెల్లించినీవు
వత్తుగాకనుఁడు నవ్వసుధీశుఁడరిగి, యత్తెరంగంతయు నటతీర్చివచ్చి
మ్రొక్కినదీవించి మునినాథుఁడలరి, పెక్కుతెఱఁగులఁ బ్రియపూర్వకముగ
సమ్మతోచితములైన యన్నపానాదు, లమరంగనిడుటయు నవియారగించి
యారాత్రివేగియు నరుణకాలమున, గౌరవంబుననిత్య కర్మముల్దీర్చి

శ్రీరాముఁడగస్త్యునిచే సమ్మానితుండై యయోధ్యకేతెంచుట.

చనుదెంచి భక్తినా సంయమీంద్రునకు, వినతుఁడై హస్తారవిందముల్మొగిచి
తాపసోత్తమయేను ధన్యుండనైతి, మీపుణ్యదృష్టి నామీఁదఁ రాఁగంటి
పురమునకేనింకఁ బోయెదనన్న, గురుదయాబుద్ధి నా కుంభజుండనియె
దేవ విమలులునిన్ను నిష్ఠభావమున, భావింతురాఘనుల్ పరమపావనులు
పుణ్యలోకములందుఁ బూజ్యులనగ్ర, గణ్యులునని దేవగణముగీర్తించు
నెవ్వారుమదిలోన నీసుననిన్నుఁ, గ్రొవ్వి చూచిరివారు ఘోరరూపమున
నలుకతోఁగదిసిన యమదండనిహతి, ...
నవసికూలుదురోలి నరకకూపమున, నెవ్వారునీనామ మెలమిఁగీర్తింతు
రెవ్వారునీమూర్తి హృదయంబులోన, ...
నేకక్షణంబైన నీక్షింతురెవ్వ, రేకార్యమునిన్ను నెందునేమంబు
నెరయధన్యులువారు నిచ్చలువారి, యరచేతిలోనివి యఖిలపుణ్యములు
చెన్నొందనీపేరు జిహ్వాగ్రవీధి, నున్నప్రాణులకెల్ల నూర్ధ్వలోకంబు
గలదన్నపరమ భాగవతోక్తులకుఁ, గలుగుటయదియెంత కాకుత్స్థతిలక
ధర్మకర్మంబున ధరణిఁబాలింపు, నిర్మలకీర్తిచే నిత్యుండవగుము
యనఘాత్మపోయి రమ్మనివీడుకొలుప, మునిపుంగవులకెల్ల మ్రొక్కివారనుప
వారలమగుడించి వచ్చిపుష్పకము, నారోహణముచేసి యధికవేగమున
మనుజాధినాథుండు మధ్యాహ్నమునకు, తనరువేడుకన యోధ్యకునేగుదెంచి
నగరిలోనుచితాంగణమునఁబుష్పకము, డిగిదానిఁబొమ్మన డిండిమధ్వనులు

విని రామచంద్రుండు వేంచేసెననుచు, ననుజులుజనుదెంచి యడుగులంబడగ
యాలింగనము జేసి యావిప్రుఁ డలర, బాలుని ప్రాణముల్ బడయసిద్ధించె
భరతలక్ష్మణులార పరికింప నాకు, ధరలోన మీయట్టి తమ్ములుగలుగ
నెల్లధర్మంబులు నెలమితోఁ జేయ, జెల్లు నాకటు గాన చిత్తంబులోన
నురుచిరంబగు రాజసూయంబు పరమ, పురుషార్థమని తలపోయుచున్నాఁడ
సోముఁడాదిరాజ సూయంబు చేసి, ధీమంతులెల్ల సత్కీర్తులు గనిరి
కావున వినుతంబు గాగ నీమఖము, గావింతునో యొండు క్రతువు సేయుదునో
యనవుండు భరతుండు హస్తముల్ మొగిచి, మనుజేంద్రుఁ గనుఁగొని మధుర వాక్యముల
రాజేంద్ర నిగ్రహీత రాజలోకంబు, రాజసూయము మీరు రా[illegible]కులు
భూరిపరాక్రమ నీకుఁ బూనంగరాని, మేరలెవ్వియు లేవు మీతేజమునయు
ధరణిభూతములకాధార మైయుండు, ధరణికాధారంబు తలపంగ మీరు
సురలకు నరవింద సూతియెట్లట్ల, నరులకారయ మీరు నరలోకనాథ
పరమధర్మస్వరూపంబు మీయొడలు, పరికింపనిది బహుప్రాణిఘాతుకము
యను దారసోముఁడు యాగంబు వోడఁగి, చరియింపనకు తక్రి సంగ్రామమున [illegible]
సమకొనియా హరిశ్చంద్రుండు సేయు, సమరంబులోనరి సమితిరూపణఁ [illegible]
వరుణుండు గావింప వారిజంతువులు, పొరిఁబోరతమలోనఁ బోరాడి [illegible]
దివిజేంద్రుఁ డొనరింప దేవదానవుల, కవిరళంబగు మహాహవము [illegible]
నటుగాన రాజసూయాధ్వరక్రమము, విదితంబుగా మీకు విన్నవించితిమి
కానస్వహరయేమి కార్యతంత్రంబు, మీకంటె నెఱుఁగుదుమే విచారింప
నెలమి మీరానతి యిచ్చిన తెఱఁగు, వలఁతులై కావించువార మే మనిన
నల్లజీవ్రుపు హితమైన తెఱంగు, తెల్లంబుగాఁ జెప్ప తిరముగా వింటి
నీమాట లైకొంటి నృపపుత్ర యనిన, సౌమిత్రి పలికెను జననాథుతోడ

— సౌమిత్రి శ్రీరామునితో వృత్రాసురుని కథయు, అశ్వమేధ యాగ మహిమయుఁ జెప్పుట. —

మఖము జేసెదరేని సుఖరాజమదియు, నఖిలాధ్వరములందు నశ్వమేధంబు
యాయజ్ఞమొనరింపు డఖిలయత్నముల, నీయర్థమున కొప్ప నితిహాసమొకటి
విన్నవించెద తొల్లి వృత్రుండనాగ, నున్నతాకృతిగల యొకదానవుండు
మొనమద్దుముగ శతయోజనంబగుచు, పొడవు తద్ద్విగుణమై పొలుచు నాతనికి

వసుధ యొంతకు పండ వైరంబు లేక, వసుధ పాలింపుచు వాఁడొకనాఁడు
ధరణి పాలింపంగ తనయు శంబరుని, పరిణతబుద్ధిమై బట్టంబుగట్టి
వైరాగ్యము సతపో వనమున కేగి, దారుణంబగుచున్న తపము గావింప
ననిమిషుల్ భీతిల్లి యసురారిగాంచి, వినతులై హస్తారవిందముల్ మొగిచి
యవధరింపుము దేవ యఖిలలోకముల, యవలీలఁగొనియెద నని విచారించి
దేవతల్ బెదరంగ దివిరి వృత్రుండు, గావింపుచున్నాఁడు కడునుగ్రతపము
తొడఁగినతపమిట్లు తుదముట్టెనేని, యొడయఁడై లోకంబు లొగి నేలు నతఁడు
కడముట్టు లోకముల్ గలుగునందాక, పరిచారకృత్యంబు పాటిల్లు మాకు
మాకు శరణ్యులు మరి మీరె గాన, మీకటాక్షము గోరి మిముఁగంటి మేము
మిత్రేందులోచన మీరల్గినపుడ, వృత్రుండు భస్మమై పోవంగఁగలఁడు
నావుఁడు నంబుజనాభుఁడా సకల, దేవతాగణము నుద్దేశించి పలికె
వరమునఁ దైనాఁడ వానికి మొదల, సురలార యటు గాన చొప్పుగా దలుగ
నే చందమున మీకు హితవు గావింప, జూచితే నొకకోట సుగమమార్గంబు
అరముగా మీకు మీ తేజంబులందు, పొరి మూడు భాగముల్ పొలసి కొనుఁడు
నరుదార పరిభవ నూరంగ మమరేంద్రునందు, వరుస రెండవపాలు వజ్రంబునందు
నొందను మూడవభాగ మ్మూర్వీతలంబు, నందు వశింపుడు యటమీదు వాఁడు
శతమ్రిచేజచ్చు సమరోర్వి ననుచు, చక్రాయుధుఁడు బల్కె సంతోషమంది
విష్ణుపాదములకు వినతులై యమర, జిష్ణులాదిగ యుద్ధ జిష్ణులై సురలు
చనుదెంచి వసుధపై సకలభూతములు, గనుగొని భయమంద కడునుగ్రతఁబొంది
గావించుచతి భయంకర మూర్తియైన, యా వృత్రుఁబొడగని యంత నింద్రుండు
నిసువజ్రమున నెత్తి వ్రేసె వ్రేయుటయు, వసుమరి వాఁడుర్వి వడిబోలి జచ్చె
నంత నింద్రుఁడు బ్రహ్మహత్య వాటిల్ల, యెంతయు భయమంది యంత యేగుటయు
జగములు భయమంది సకలభూతములు, మొగి దప్పిఁ జనుటెల్ల మూర్ఛాతురులైరి
యిలఁ గలసస్యంబు లెండె పెన్నదులు, సలిలప్రవాహముల్ సరి నింకిపోయె
మసుఁగులుగ దువట్టె మరి గెలోకములు, నిడుములుఁదరుచయ్యె నెల్లవారలకు
నది జూచి పావకుఁ డాదిగ సురల, దివిజులు నేతెంచి దివిజారిఁగాంచి
దేవ మీ యానతి చేనే నుగ్రఁ దరిగి, దేవారి నా వృత్రుఁ దెగటార్చినంత
నా నెపంబున బ్రహ్మహత్య వాటిల్లె, హీనుఁడై పొడచూడఁ డింద్రుఁ డున్నాఁడు
భీషింపసంద్రుఁ డా పాపంబువలన, నే వెంట నెడ వాయ నె తెగింపు ననిన

ననిగూర్చి సురరాజు నదినశ్వమేధ, మొనరింపఁ బాయున యుగ్రపాపంబు
సనుఁడు మ్రొక్కుచు నంతసకలదేవతలు, సనుదెంచి మునిగణ సహితంబుగాఁగ
శతమఖు దర్శించి సంతోషమెసఁగ, దివిజారితోడఁ దా తెరఁగు జెప్పుటయు
నమరేంద్రుఁడే తెంచి యశ్వమేధంబు, సమకొనఁ గావించి సకలసామగ్రి
యాగంబు నిండంగ నట బ్రహ్మహత్య, వేగ నింద్రునిఁ జూచి వెగడియు నిలిచి
సురలార యింక నెచ్చోట నాయునికి, తిరముగా ననుఁడు నద్దివిజు లూహించి
పాపంపంబు నీవెల్ల పరగనీవెక్కు, డోపు నే నిరుదాల్ప నిఖిలలోకములు
నాల్గునంశంబులైనాలుగుచోట్ల, నోలిగైకొనినీవు నుందువుగాక
యనవుఁడు వాంఛమైన వెనమున, నొనరవర్తించెద నొక్కభాగంబు
నవనీజములబంక యందొక్కభాగ, మువిదలరజము నందొకటనుండెదను
వారిజాక్షులు పుష్పవతులైనమీద, నారయ నాల్గునాళ్ళతిపాపవతులు
పోడిగా నెవ్వరు పొందినట్లయిన, వాఁడుగో బ్రాహ్మణ వధచేసినాఁడు
కానచతుర్భాగంబుల యెలమి, వానిపాలించెద వారింపఁబడక
ననుఁడు నాసురలెల్ల ననుగాకయనుచు, ఘనవీధిజనిరట్ల కాకంచు దివికి
ననవుఁడు సౌమిత్రి యావృత్రకథయు, ననఘతరంబగు నశ్వమేధంబు
మహిమయు నీచేత మానుగా వింటి, మహనీయమైన యామఖము పెంపెల్ల

—శ్రీరాముఁడు సౌమిత్రికి నిలుని వృత్తాంతంబు జెప్పుట.—

వినుతంబుగాయున్న విన్నాఁడ నేను, ఘనబుద్ధి నీయుపాఖ్యానంబు నెలమి
నలఘుఁడు కర్దముఁ డనుప్రజాపతికి, నిలుఁడనగా పుత్రుఁ డెలమి జన్మించె
దక్షుఁడై యనిమిష దనుజగంధర్వ, యక్షరాక్షస పన్నగాదులు దన్ను
వెరపుతో గొలువంగ విశ్వభూశముల, నయవృత్తి నేలుచు నొక్కనాఁడతఁడు
జనరక్షకోలుకుఁడై చైత్రమాసమున, తనసేనతో గూడి తా వేటవెడలి
పెక్కుపాలంబుల భీకరాటవుల, మిక్కిలి దరుచైన మృగసమూహముల
జనిజొచ్చి చంపుచు శరవణంబునకు, చనుదెంచె నటమున్న చంద్రశేఖరుఁడు
గిరిజాసమేతుఁడై క్రీడానురక్తి, చరియింపఁ దలఁచియా చపలాక్షికొఱకు
పరిచరులును దాను భామినీమూర్తు, లరుదారధరియించి యతిలోభుఁడగుచు
చెలువందదనకోరిక చెల్లునందాక, తెలియకిందెవ్వరే తెంచినవారు
వనితలైవసుధపై వర్తింతురనుట, వినియాయవస్థల వృక్షసంఘములు

వనితలై యుండుట వరుసవీక్షించి, తనుమధ్యలై యున్న తనసేనఁ జూచి
ఘనకుచాద్యులుగల్గి కాంతయై యున్న, తనరూపమెంతయు తప్పక జూచి
పరితాపమందె భవానీసతీపతి, తిరముగా జేసిన తెరవుగా నెరిగి
వెరపుతో వచ్చి యావిధుకళామౌళి, నిరుజన్నులొరగి మ్రొక్కి నిలజాలమొక్కి
యవధరింపుము దేవ యాజ్ఞమున్నెఱుఁగ, కవివేఁ మునువచ్చి యాడురూపములు
బ్రాపించినారము పార్వతీనాథ, మాపాటు కృపజూచి మన్నింపవలయు
నప్పుడు శంభుండు నగసుతాసహితుఁ, డైవారిజూచి తానట్లనగుచు
పురుషత్వమదికదఁ బుద్ధిలోవలయు, వరమువేద్యము నీకు వరదుఁడనైతి
ననవుడు విన్ననై యగరాజపుత్రి, గనిలోకజనయిత్రి కరుణింపవలయు
ననుచుఁ గీర్తించిన నద్దేవిశివుని, మనసు రాగామింప మఱివిచారించి
నగమీశ్వరుండును నగ మేననుట, నగమీవిదగుగాన జగములో నీవు
యువిదవైయెన్నాళ్లు యుండెదవన్నాళ్ళు, నవనిపై పురుషుండ వైయుండగలవు
మగడవైయుందువు మగవాఁడవగుట, మగువవైయుందువు మగువయగుట
తెలియక యిటుసుఖస్థితి నుండుమనిన, నిలుఁడు భవానికి నిరుగేలుమొగిచె
తరుణినై నెలయును తదనంతరంబ, పురుషరూపంబున బొలుపార నెలయు
వరుసనీవిధమున వర్తింపనాకు, గరుణింపుమనివల్కఁ గరుణించ గిరిజ
వనితయై యిలుఁడును వరరూపుదాల్చి, సునిసితమతిచంద్రసుతుఁడైనబుధుని
వనితయై వర్చించె వరరూపుదాల్చె, యని చెప్పసోదరు లాశ్చర్యమంది
భూమీశనాతియు పురుషుండునగుచు, నేమాడ్కిఁ జరియించె నిలుఁడు లోకములు
నాసోమసుతజన్మ మర్థితో వినఁగ, భాసురంబగు వింతపరిభవించెమాకు

— శ్రీరాముఁడు సౌమిత్రికి బుధునికథ చెప్పుట. —

నదిమాకు నెఱిగింపు మనిన నారాముఁ, డావలి నక్కృపతోఁడ నది చెప్పఁదొడగె
గొనకొని చంద్రుండు కోరెఁ నొకనాఁడు, యాఘాత్ముఁడగు దేవతాసురపత్ని
వాచకయనెడు యువతిజూచి యప్పుడు, నేచినమదనాగ్ని నెల్లనుబొలిసి
తనయాత్మనూహించి తనుబుజ్జగించి, యనయంబు చింతించి యందొకనాఁడు
తనమందిరంబున తగుమహోత్సవము, గొనకొని సేయించి గోరెఁ దీవింప
గురుపత్ని రావించి కోరియాలేక, కరమర్థిగనుగొని కదియంగఁ బోయి
బలువిడిపైఁబడి పట్టిరాదిగిచి, వలమునారతికేళి వాంఛపోజలుప

పొందినగర్భంబు పోడిగా దాల్చి, యందంద వణకుచు నా నాతి మగుడి
పోయి తనగృహంబున పొలుపఱియున్న, యాయితిఁ గనుఁగొని యాబృహస్పతియు
నాయబ్జరిపు నేత నాత్మలో నెఱిఁగి, పాయక నినుఁ బల్మిఁ బట్టిన దండ్రి
డేయుగంబుల ప్రభ యంతయుం దరఁగి; ... ...
నష్టమైపోయెను నానబో విడిచి, కష్టచిత్తుని మేన కల్మషం బొంద
భ్రష్టుండవైగత ప్రాణభావమున, సృష్టింపఁబడకుండు నింద్యుండవనుచు
ననియిట్లు శపియింప నాచంద్రుఁ డెరిఁగి, మనమున ననుతాపమంది యంతయును
సాష్టాంగమెఱఁగి వాచస్పతి నాకు, శిష్టనిత్యాచార శీలత్వమాలె
సర్వపాపుఁడ నగుదు శపియింప నన్ను, నిర్వహింపుట కృప నియమంబు నీకు
నీయుగంబులలోన నెవ్వరు నిందు, సేయనిపాపంబు సేసితి నేను
పాపహీనుని గావఁ బనిలేదుగాని, పాపాత్ముఁ గాచుట పరమధర్మంబు
నష్టమే నేనున్న నళినసంభవుని, సృష్టిలో రాత్రులు శూన్యమైయుండు
లోకోపకార మాలోకించి యేను, శమదయామృత కృపాకరుఁడవై యున్న
విమలాత్ములగు మిమ్ము వీక్షించి యేను, శరణాగతత్రాణ సద్ధర్మమెల్ల
బరికించి నను మీరు పాలింపవలయు, నటుగాన కరుణింపు డన్న నా గురుఁడు
పటుదయతో నర్ధభాగియై పలికె, పక్షద్వయములోన పర్వలఁ బూర్వ
పక్షంబులో నీవు ప్రభగల్గియుండ, గలవు పొమ్మనవుడు [illegible]
నెలతుకగర్భంబు నెలలన్ని నిండ, విదితతేజుండును విమలమానసుఁడు
నుదయించె వాచుక నుజ్జ్వలాకారు, గనుఁగొని సకలదిక్పాలకులోలి
తనుజేరి గొలువ పితామహుం డెలమి, దేవేంద్రుఁడాదిగా దివిజసంఘములు
భావించి గురుసుతు బరమోత్సవంబు, సేయంగ ననివచ్చి చెలువంబు నెసఁగి
యాయంగిరసుపుత్రుని నామందిరంబు, విన్ననైయుండంగ వెఱఁగందిసురలు
చెన్నొంద నాగురువు చేరి యిట్లనిరి, యిది యేమి సుతునకు నిట్లొప్పని మాఱ
విదితజాతక కర్మవిధులొనరింప, కెంతయు వేమక యొసఁగఁగ మీరు
సంతసంబున నన్న సంయమీశ్వరుఁడు, నమరవిజ్ఞాన గతాస్యుఁడై యున్న
కమలగర్భుండాత్మఁ గనినవ్వి పలికె, నతనికి జాత కర్మాద్యుత్సవంబు
విదితంబుగాఁ జేయ విధియిప్పు డతని, కాయబ్ధిసుతు సోము నతని రప్పింపు
మీయత్నమతఁడు దానెంతయుఁ జేయు, ననియానతిచ్చిన యజుని వాక్యమున
గొనకొని చంద్రుని కోరి రప్పింప, తనతేజమంతయు తనగురుచేత

కానరంగ నటియింప నొగిలిపోముండు, ననయంబుగంపించు నాననంబలర
జనుదెంచి సురలకు సద్భక్తి మ్రొక్కి, పని యేమి నావుఁడు బలికి రాసురలు
యనఘాత్మ యీపుణ్యుఁడైన బాలునకు, మనమారజాతకర్మము సేయుమీవు
ననవుఁడు గమలారి యనియె కేల్మొగిచి, యీవిధంబున తేజ మింతయు బాసి
గాపున నెబ్భంగి గైకొందుననిన' ... ...
విబుధులు గరుణించి విధునకుదమదు, సొబగైన ప్రభలు యించుక కృపనిచ్చి
తలపోసి యిట్లని తగఁబలికి రర్థి, నలవడ నింద్రాదు లైనదిక్పతులు
తమతమకళలోలి దయనొసఁగుటయు, కమలారి మున్నిటి గతి నొప్పెఁ జూడ
తనరపుత్రునకు జాతకకర్మవిధులు, యనురాగమున జేయ నంతనాసురలు
కరమర్థి బుధుఁడనగా నామమపుడ, తిరముగానిడి గృహదేవతలందఱు
నరుదారవర్తింపు మనిబల్కి సురలు, వసుసతోడుతను దీవనలొగినిచ్చి
తమనివాసములకుఁ దారేగిరంత, కుముదబాంధవుఁడేగ కొమరుదీపింప
నంత నాసౌమ్యుండు నంతంతకొదవ, నెంతయు గుణుఁడాత్మ నెనయ కొక్కఁడను
నవమానితాలోక నాసీమఁజేయ, దివిజసద్గురుబాసి ధృతితీరడంచి
యీసౌమ్యుఁడనఘాత్ముఁ డగుటయు జేసి, వాసవాగ్రణియైన వారిజాసనుని
లోకంబుకిష్టార్థ లోలుఁడైపోయి, లోకేశు బ్రహ్మ నాలోకించి మ్రొక్కి
దివిజవందిత నీవు దిక్కుజీవులకు, ప్రవిమలంబుగ వేగఁ బాలింపుచున్న
సర్వజ్ఞుఁడవు సృష్టి జనకుండవనఘ, సర్వభూతవ్రజ జననక్రమములు
నెఱిగున్న నీకునే నెఱిగింప నేల, గురుఁడు నన్నవమాన గుణదృష్టిఁ జూచె
పరిపూర్ణమగు దయఁ బాలింపుచున్న, తిరమైనకృపఁ జూచు దేవాగ్రగణ్య
యేమినాకానతి యొక్కఁడనునికి, యేమిటివాఁడనై యొలమివర్తింతు
ననివిన్నవించిన నబ్జసంభవుఁడు, గనుగొని కారుణ్య కలితుఁడై పలికె
నీవు పుణ్యుండవు నిఖిలలోకముల, కావు దివి నొప్పు గ్రహమండలమున
ననిశంబు నర్కచంద్రాదులలోన, ఘనతతో నాల్గవ గ్రహమునై యుండు
మనియానతిచ్చిన నాబుధుండలరి, ఘనకాంతి నాల్గవ గ్రహమయుండగుచు
దివ్యవిమానంబు దివ్యసంగతియు, దివ్యత్వమును బొంది తేజరిల్లుచును
విశ్వలోకమునకు విభుఁడైనపార్వ, తీశ్వరునీశు సర్వేశు మహేశు
నభయంబు వేడెదనని మనంబలర, త్రిభువనారాధ్యు భూతేశుని గూర్చి
శోభితాలంకార సుమనసాధీశు, వైభవంబగు నొక్క వరశైలతటము

సరసిజాకరమున సాహసంబలర, కరముగ్రితపమర్థి గైకొనిసేయ
గౌరి చేవరమట్లుఁ గరమర్థిఁబడసి, యపుదారనాతిమై యాయిలుండంత
యే మానవతులందు నెంచుచుతేఁ, కామనీయకములు గలకాంతయగుచు
మునుదనతో వచ్చి మురిపెంబులలర, వనజాక్షులైయున్న వారితోఁగూడి
యొగివాహనంబులు నొక్కచో నిలిపి, తగినవేషాలతో డతరుణకుంజముల
నవలతావీథుల నానావిధంబు, లవ్వుమన్న పాదరిళ్ళ నంపంచఁదిరిగి
కలకంఠములు దమ కలకలధ్వనుల, నెలుఁగులు చూపు గొంతెడఁగఁబోవనుచు
నధరబింబచ్యుతు లారకీరములు, ...
కేళి మైకేకుల కాకారవంబు, లాలోలగతివంచి నలిగేలిగొనుచు
నటయొక్కగిరిగాంచి యదిడాయనగిరి, నటకృంగబహు గుహాంతరములఁదిరిగి
యకొక్కండ చేరువ నతిరమ్యమగుచు, జక్కవల్ మొదలుగా జలవిహంగముల
కృంద్దైవరావముల్ కమలగంధముల, బొందినభృంగాళి బొలుపారియున్న
దదెపంకజాకర మందు రాయంచ, గదియవచ్చినలీల గదియనే తెంచి
భరితయౌవనకాంతి పరిపూర్ణచంద్రు, బురడింపఁదగుచంద్రు పుట్టించుచుండు
నీరపూరము జొచ్చి నిశ్చలుఁడగుచు, దారుణస్థితినుగ్రతపమునుసలుప
నరుపండికనుగొంద నానితంబినులు, సరెఁబ్రవేశింపవా జలజాకరంబు
పద్మినీజాతు లీపద్మలోచనలు, పద్మినినేను నాబాంధవుల్ వీరు
మానుగా నేఁను సంబంధంబుగంటి, నేనంచు బొంగిపైకైసగొక్కలరు
కన్నులపూలు చన్గవలు జక్కవలు, నున్ననీనవ్వులు నూత్నఫేనములు
మొగములు నరవిందములు ముంగురులు, మొగిలమిత్రతావ్రుల మధుపముస్త్రీపలు
తరుణభుజాలతల్ తరుణవీచికలు, పరినొప్పువేణులు శైవాలములును
నవరించుకెంగేలు లరుణాంబుజములు, కదుమించునాశ్పులు కమలగంధములు
తమలోనఁదడఁబడు తమకంబుతోడ, నమరజలక్రీడ నంపంచసలుప
తరుణులచపుటల తత్తరాఘాత, తరళవీచులుదాకి తామరల్ విరియ
మధుసారెయెంగిలి మధుపులుగలియ, నధికపయఃపూర్వమై కలంగుచును
కొలనప్పుడొప్పె నకొల్లలనునందెల్ల, నిలనొప్పఁజూచియా యుండునందనుఁడు
మదనబాణంబులు మదిదూరచాల, కదలిమానము దూలి కడుదూలిపోయి
యసమాననిూ బాల యంగసౌభాగ్య, మసురకాంతలయందు నచ్చరలయందు
ననిమిషులందును నాయక్షులందు, మనుభామినులయందు మరియొందునరుదు

పురుషుఁ డెవ్వఁడో పుష్పబోణి కీవరయ, వరుఁడు లేకున్న నీ వామాక్షి నాకు
నాలుగాఁ దగునంచు నచ్చోటఁ దపము, చాలించితిని పర్ణశాలకు వచ్చి
నలువారనిలయొద్ద నలినలోచనులు, పిలిపించి మ్రొక్కిన బ్రియమారఁ బలికె
మృగవిలోచనలార మీ రెల్లఁ గొలువ, జగదేకనుతమైన సౌభాగ్యమలర
బిగిచన్నుఁగవయును బ్రిథునితంబమును, గగనసామ్యమగు నా కడునొప్పు నడుము
నగబల్కఁ జేర్చిన నవపద్మమనఁగ, జిగియగు నెమ్మోము చిగురు మోవియును
యలినీలవేణియు నమరమీ తోఁడ, జలజనాళంబును జరచినవ్వచును
చెంగల్వ వెలుపలి చెవి జేకవికొన్న, యంగన యెవ్వతె యానితంబినికి
వరుఁ డెవ్వఁ డేటికి వచ్చె నిచ్చోటి, కెరవంద మీరు మా కెరుగింపుఁ డనిన
ననఘ మా యొడయ రాలగృహీతహస్త, వనితలతోఁ నాఁడ వచ్చినా నలరి
యావార్త వినియు విద్యావిశేషమున, నావిథంబంతయు నాత్మలో నెఱిఁగి
పాలుపార నాయాజ్ఞఁ బూని కింపురుష, లలరుచునున్నవా రధిక తేజమున
వారికి పత్నులై వర్తింపుఁ డనుచు, నారయు మతి బల్క నచ్చెల్వలలరి
కింపురుషులతోఁడ గ్రీడింపుచుండిఁ రింపార బుధుఁడును నిలఁ జేరఁ బోయి
సుభగి యే చంద్రుని సుతుఁడైన బుధుఁడ, నభిలాష నీమీఁద నధికంబు నాకు
కాముబాణంబుల కడు దూలి నన్ను, కామించితింకపై గైకొనుమనిన
ననఘాత్మ నీ కోరినట్ల సేయుదును, ననవుఁడు నిలతోడ నా సోమసుతుఁడు
క్రీడమై నిచ్చట గిరిగుహాంతరముల, కూడియు పొదరిండ్ల కోర్కులు సలుప
మక్కువ నొక్కనిమిష మైయేగె నిలకు ... ...
పరగ నిట్లానిల పరిపూర్ణమైన, పురుషుఁడై మేలుకని పాలుపార వచ్చి
యాసరోవరమున నంతరిక్షమున, భాసురగతి నూర్ధ్వబాహుఁడై తపము
సేయంగ బుధుఁ గాంచి సేనతోఁ గూడ, నీయరణ్యానకు నే వచ్చినాఁడ
నదియందు బోయెనో నా సేనగాన, విదితంబుగాఁ జెప్పవే నాకు ననిన
సైరింపుచులుఁడరా సంతాపమునగు, భూరిశిలావృష్టి బొలిసెనీ సేన
గాలిచే వానచే కడు డస్సి నీవు, మేలుగా నిద్దర మైయుండి యిపుడు
యనఘాత్మ యిల్లోట కాత్మ జింతింప, పని యేమి నీ వునీ పట్టణంబునకు
ననురాగమున నేగి యర్థితో రాజ్య, మనుపమంబున జేయ నర్థింపుమనిన
సేన గోల్పడిపోయి సేయు నారాజ్య, మేనొల్ల నిఁకజాలు నెన్ని భంగులను
గైకొని యిందుశేఖరుఁ గూర్చి తపము, నీకతంబున నేను నెరపెద నిట

శశిబిందుఁడనువాఁడు జనులఁ బాలింప, శశలుఁడు నా పెద్ద కొడుకున్నవాఁడు
చెలువొంద రాజ్యంబు సేయనిమ్మనుచు, బలికినకృపతోడఁ బలికె నాబుధుఁడు
యిటుఁడనీవిచ్చోట సేయుగాలంబు, నిలిచిన మేలగు నిలుమన్న నిలిచె
నంతరెండవమాస మరిగిన మగుడ, నింతియైబుధునితో నెలమినవ్వుచును
నానెలవెడలంగ నవలిమాసమున, తానంతఁ బురుషుఁడై తపము సేయుచును
నానెలవెడలంగ నవలిమాసమున, నూనినవేడ్కతో సమ్మతియగుచు
వగుసతో నెబ్బంగి వర్తింపనిలువ, కరుదారగర్భమై యతివృద్ధిబొంది
తొమ్మిదియగునెల తుదిఁబురూరవుని, సమ్మదంబునఁ గాంచె సౌమ్యునివలన
నాసుతుతమతండ్రి యగుసోముచేత, కాసోముసుతుఁడిచ్చె నంతటిమీఁద
నాపురూరవుఁడును నభివృద్ధిఁబొంది, యేపారచక్రవర్తి యనఁబరగె
నాతేమయిలుఁడునై యాత్మలోవగచి, మేలుగాఁదపమద్ధి మెయికొనియుండె
ననిపురూరవుజన్మ మారాముచేత, వినినృపోత్తమ యేను వెడలినమీఁద
నెబ్భంగిఁజరియించె నిటుఁడంచునడుగ, నబ్జానుకులముఖ్యుఁ డనుజులతోడ
పురుషుఁడైయుండనా భూపాలుబుధుఁడు, కరుణతోఁజరితార్థుఁ గావింపదలఁచి
పగసంవర్తను భార్గవుచ్యవను, తగుణితేజుల ప్రమోదకుని మోదకుని
గౌతముఁడను మహాఘనుని నగస్త్యు, భీతివసిష్ఠు గంభీరునినత్రి
నపగతకల్మషు నపరాజితాఖ్యు, విపులతపోనిష్ఠ వెలుగుమద్ధ్రు
నీమంబువిడువక నెరపునరిష్ఠ, నేమియానమునినాధు నెమ్మిరప్పించి
యాదరంబునవారి నందఱిమిగుల, మోదంబుబొందించి మొగినంతబుధుఁడు
మానుగావారితో మనకునీరాజు, మాననీయుఁడు కర్దమప్రజాపతికి
తనయుఁడుగాన యీధరణీశ్వరునకు, త్రిణయనువాక్యంబు తెఱఁగుచింతింప
కలయు మేలెఱిగింప వలయుమీరనిన, పొలుపారునటుకఁ బులహుండుగ్రతువు
శౌగిసవశాక్రరుండు నోంకారుఁడనఁగఁ, దగుమహాతేజులు తనతోడఁ బోఁగ
కర్దముఁడేతెంచి కందర్పదర్ప, మర్దనుకృపదీర్ప మగరొయింపువెంట
గడవశక్యముగాదు గౌరీశుపలుకు, మృడునకుఁ బ్రియమశ్వమేధయాగంబు
శివునకుఁ బ్రియముగాఁ జేయుదమన్న, నవుగాకయనిమును లంగీకరించి
రతపోమూర్తి సంవర్తునిశిష్యు, పరమధర్మజ్ఞుఁడై బరగుమరుత్తు
నగోనిజన్మమీ కర్దముచేత, ననఘాత్మ చేయింపు మనినియోగింప
నత్తఱిభూమియం దశ్వమేధంబు, గోపతివాహనుఁ గూర్చి చేయించె

వంశానుగంబు సంపూర్ణకరుఁడు, సంతుష్టుఁడైముని సంఘంబుఁజూచి
మునులార భక్తితో ముదమొప్ప నాకు, ననఘులై చేసిన యశ్వమేధమున
శ్రీరాముఁడనైతనేఁ బ్రియమారనిలుప, కే తెఱఁగొనగుదు నెఱిగింపుమనిన
నవ్వాల్మీకిమునిపతి భవ్యుండు నంత, సకలంబు దీర్చి నిజాశ్రమంబులకు
మునులు కర్థముఁగొను ముదమార నేగి, ననురాగముబొంది యంతనాయిలుఁడు
బుధుఁడు వీటొల్కొని తన పురికేఁగి రాజ్య, మధిక సమ్మోదమున నరసి పాలించి
యమరలోకమునకు నరిగె నావెనుక, నమరఁ బురూరవుం డను రాజయ్యె
నటుగాన నశ్వమేధాధ్వరమహిమ, యిటువంటిదని చెప్ప నెవ్వరితరము

— శ్రీరాముఁ డశ్వమేధ యాగంబు సేయుట. —

రాముగావించిన నెలమిసిద్ధింప, నీమఖంబటుగాన నేనుగావింతు
సౌమిత్రి విననిట్లు వసిష్ఠుఁడును, వామదేవుండును వరతపోమహిమ
మొనయు జాబాలియుఁ గశ్యపుండును, మొదలుగాఁగలిగిన మునివరేణ్యులకు
విమలవస్త్రాఢ్యైన విప్రవర్యులకు, మనయత్న మెఱిగించి మానుగాఁ దెస్ర
యానృపుఁడు కుస్తూణాం దక్షిణ చోళ్లకును, జనిమునులను సకలభూసురుల
గోసిరాకవిరకు క్షోణీవిభుండు, మనమార నాస్థాన మంటపంబునకు
నేతెంచివారికి నియతతో మ్రొక్కి, గారితృప్యమునరించి యర్థితోఁ బలికె
వివాహమునకుఁ నశ్వమేధ యాగంబు, సేయుదునను మది జింతించినాఁడ
నాకతియుంచెన్న నఖిలసంయములు, మానుగా నీవునీమఖము చింతించి
శాశ్వతానత్రైక సారలైయున్న, నశ్వమేధము సేయ నగునేని యొకటి
వినుము చెప్పెదము యుర్వీనాథపత్ని, యును లేక నది సేయ యుక్తంబుగాదు
సకలజంతువులకు సమ్మోదంబుగ, సకలధర్మములకు సాధ్వచేయాత
కావునని మాసర కార్యాధికార, మేమంటనోవఁగూడ జింతయు లేక
నటుగాన కాలొంచి తాధ్వరకిరియకు, కుటిలకుంతలనర్థి గోరివివాహ
మగుటయు మదగునన్న నారాముఁడాత్మ, వగబొందియవనత వదనుఁడైయున్న
తరివసిష్ఠుఁ డవప్పు ధరణీశుఁ డున్న, తెఱఁగంతయును జూచి తెలియఁగననియె
నీవుపవిత్రకటుండవు వెన్నుఁడనాత్మ, భావింప మానుష భంగియే దేవ
యూరయావతారమై కంటకులను, వారకశిక్షింపువాఁడవై పుడమి
కాపుష్టుండవిప కరుఁడవైయుణ్ణు, ...

మనుజరూపంబున మహనీయశీలుఁ, డనొప్పపఙ్క్తిరథాధీశ్వరునకు
దెసలకీర్తులనిండఁ దేజంబుతోడ, నెసఁగజన్మించినయుద్ధతేజుఁడవు
యాశ్రితులఁ జింతింప నేలయ్య దైవ, తాకృతిబంగారు యాగనవాకృ-
ప్రతిమజేయించి శోభనకరలీల, సతిమూర్తి సమక్షమునను నిలుప
ననయంబు కడునొప్పనని యారడింని, కనకంబు దెప్పించి కడుఁ బ్రీతితోడ
గొనకొని జానకి గూర్చి ప్రతిమ, ననువారఁ జేయించి యభిషేకమార్చి
కొనవచ్చినిలిపిన కువలయాక్షి యు, కనుమాటికి కాసీత, క్రియములోచుటయు
నప్పుడారఘురాముఁ డానందమునను, నొప్పిలక్ష్మణుఁ జూచి యొసగఁగల్లనియెం
సమ్మదంబునవిను సౌమిత్రి యుంక, నిమ్ముగ నీ యాగ వీక్షింపవలయు
రవిజునంగదుసమీరణపుత్రుఁ గజుని, గవయుఁ గవాక్షుని గంధమాదనుని
పనసుని నీలుని పాటలుగుముద, వినతుసుషేణుని ద్వివిదుని ఋషభు
శతబలి శరభు కేసరి జాంబవంతు, నుర్కీర్తి యగుసుషేణుని దధిముఖుని
సాహసదుర్జయుం డగుధూమ్రు సుగ్రీవుఁ, బాహుసుబాహుల పటుపరాక్రములఁ
హరియూథపాఖ్యుని నఖిలయూథపుల, వరవపష్లవగాది బలములతోడ
నారసిమనవారలగువానుకపీను, వారనకొఁగనెల్ల రావింపిపు
సకలబంధులతోడ సచివులతోడ, సకలజ్ఞుఁడగు విభీషణుఁ దెప్పింపు
భ్రాత్రిజిల్లునుమను బంధులై యున్న, రాజులవేర్వేర రథములతోడ
వీరకోటులతోడ వేగరప్పింపు, ...
యెల్లదేశములకు నెలమితోఁ బుచ్చి, యెల్లభూసురుల నింపెసఁగఁ రప్పింపు
సప్తాశ్చసములైన సంయమివరుల, సప్తఋషులను దపస్సమగ్రిదనదు
దేవనదీపుణ్యతీరంబు మునుల, దేవభూములనున్న దేవర్షివరుల
బ్రహ్మవర్చసులైన బ్రహ్మలోకమున, బ్రహ్మసన్నిధియున్న బ్రహ్మర్షివరుల
ప్రార్థించి రప్పింపు బహువేదసభ, తర్కనిశ్చయవిధులైన భూసురుల
నలవడవిద్యార్థులైన శిష్యులను, జెలువొప్ప వేదంబు చెప్పు నిపుణులను
వైదికతంత్రంబు వలనొప్పనడపు, వేదపారగులైన వేదాంతికులను
వెలయుశాబ్దికులను వేదవాక్యముల, మిళితార్థమిదియను మీమాంసకులను
నాగినంతకంతకు యుక్తులెక్కించి, నిగమింప నేర్చిన నైయాయికులను
మఱియు నయ్యా క్రియంబుల బుధుల, తరువాత సిద్ధ విద్యాధరాదులను
మాననీయులనెల్ల మన్నించిపిలిచి, మానుగా రప్పింపుమవయాగమునకు

తేజమారగ గోమతీ తీరభూమి, రాజిల్లు నైమిశా రణ్యంబునందు
యాగమంటపము నావలపడగాను, వేగంబు సేయింపు వివిధశిల్పముల
దివ్యంబు సయితంబు పెసలు నువ్వులను, నెయ్యాతెఱఁగున ననేక భాండములు
పొరిఁబొరి కొండల పాడవైనరాసు, లగయగోలులుగాఁగ నచటఁబోయింపు
కలుపు నేతులంచాల కదలీఫలాది, ఫలములు గుడములు బహు తైలములును
మధుశర్కరాదులు మానుగాఁగూర్పు, మధికంబుగా జన్న మగునంత దాఁక
నలవడ నన్నపానాదులెల్ల, వలయు వస్తువులు నధ్వర సాధనములు
మహనీయగోగణ బహుసహస్రములు, బహుకోటి బారువుల్ బహుసహస్రములు
బోలుపారనచ్చట బుచ్చుమచ్చోట, ...
సరయగోమట్ల నంగళ్లు బెట్టింపు, భరతుఁడప్పురిగల బహుకళావిదుల
వరుసమంగళగీత వాద్యనృత్యములు, ...
నంతకంతకు మెచ్చులడరించువారి, నంతఃపురస్త్రీల నంబికాజనుల
పాపలనా హేమ పత్నితోఁ గొనుచు, నేపారమునఁ బోవ నిమ్మంచు బనిచి
పెంపార లక్ష్మణోపేతమై నేను, సంపూర్ణరుచికృష్ణ సారమై మెఱయు
తురగంబు విడిచి యాతురగంబు వెనుక, నరుగుబుత్త్విజులతో హయరక్షకాఱకు
జనుము నీవని నెమ్మి సౌమిత్రిఁ బనిచె, ననఘాత్ముఁడగు రాముఁడాప్రొద్దె కదలి,
తానుసమంతుండు తగువారుగొలువ, నానినవేడ్క మహోత్సవంబలర
నైమిశారణ్యంబు నకువచ్చి రాముఁ, డా మహామఖయత్న మంతయుఁ జూచి
వారివారికిబను ల్వలతులు సేయ, గారుణ్యదృష్టుల గలయఁ జూచుచును
వచ్చిన రాజుల వానరోత్తముల, నచ్చుగారవి నంద నాదియూథపుల
నకలంకమానసుండగు విభీషణుని, సకలసేనలయందు జనువారినెల్ల
వేడుక మన్నించి వీరువారనక, వీడుపట్టులవీరి విడియింపుడనుచు
భరతశత్రుఘ్నుల బనుపంగ వారు, యిరువారవిడియించి రిమ్మైనయెడల
నంతనందఱు సరసాన్నపానముల, సంతుష్టహృదయులై సభను నేతేర
నెసఁగి సుగ్రీవుండు నెల్లయువిదలును, వెసయజ్ఞవాటంబు వేష్టించి కాలుక
నక్తంచరారితో నా విభీషణుఁడు, భక్తితో ఋషులకుఁ బనులు సేయంగ
సకలవస్తుక్రియ సామగ్రితోడ, నకలంకగతిఁ జెల్లు నయ్యధ్వరమున
నన్యమాలింపక నధ్వరపాద, విన్యాసశబ్దముల్ వినుచు నీక్షించి
నెవ్వరే వస్తువులెంతేసి యడిగి, రవ్వారిగా బెట్టుడని నియోగింప

క్రూరులు రాక్షసులును గలసియుండదండ, కృపణుండు దీనుండు కృశుఁడు లేకుండ
వాదట నొసంగితి యర్థులయందింక, పేదయొక్కఁడు లేఁడు పృథివిపైననఁగ
నక్రుఁడమునివరు యాగముమహిమ, కకుబంజంబందుచు నాత్మలోనలరి
వాసవయమసోమ వరుణాదిసురులు, చేసినమఖము వీక్షింపమీమొదల
మానుగా కలధౌత మణిసువర్ణాది, దానశోభితమయిన దశరథాత్మజుని
క్రతువుతో సరిపోల్ప గాదుగాకనుచు, నతినిర్మలోక్తుల నగ్గింపుచుండ
నందందవనచరుల్ యామినీచరుల, నందన్నపానాదు లమరసేయించి
వదలకనడప సంవత్సరంబునకు, ముదమందివాల్మీకి మునిపుంగవుండు

—అశ్వమేధయాగము సేయుచున్న శ్రీరామునిచెంతకు వాల్మీకిమహర్షి శిష్యులతో వచ్చుట.—

బహుశిష్యగణములు బలిసితన్ గొలువ, మహనీయమయిన యమ్మఖవాటమునకు
చనుదెంచినంత నాసంయమీంద్రునకు, మునిగణసహితుఁడై ముదమందినృపుఁడు
మధుపూజలొనరించి మునిగేహవాటి, వినుతింపఁదగుచోట విడియించెనంత
విశదాత్ముఁడఖిలార్థ విదుఁడువాల్మీకి, కుశలుఁడైకూర్చుండ కుశలవుల్ వచ్చి
వినతులైనను వారివేడ్కదీవించి, కనుగొనిమీరెప్డు గవనాయకిందు
వనములఫలముల వ్రతనిష్ఠగొనుచు ... ...
నగరివాకిట జననాయకుసభను, నొగిజతుష్పథముల నుద్యానములను
రాజిలగతినొప్ప రచ్చలదేవ, రాజాలయంబుల రాజమార్గముల
యాగశాలల తాపసస్థానములను, రాగంబుతోడనీ రామాయణంబు
సరినొప్పనిరువది సర్గలలెక్క, సరసంబుగాఁగూడి చదువుఁడెల్లెడల
మీరెవ్వరన్న వాల్మీకి సంయమికి, నారయశిష్యుల మనిజెప్పుడెలమి
నారదుచేవీణె నాదంబుఁగలుగు, చారువీణాతంత్రి చక్కగాదిగిచి
శ్రుతిరక్తిగావించు జననాయకుండు, జనకుండుగానయీ జనలోకపతికి
తప్పకవినిపింప దగవువిన్పింప, దొప్పుగానెల్లిట నుండిమీచనువు

—కుశలవులు రామునిచెంత రామాయణము పాడుట.—

దనిపల్కివారలు నారాత్రివేగ, ఘననిష్ఠదమ నిత్యకర్మముల్ దీర్చి
మరునాఁడు మఖవాట మధ్యరంగమున, నెరయంగమునులతో నెమ్మిగొల్వున్న
ఘనునకెందుఱిండట మధురనాదముల, నొనగూడుకొని వీణెయొప్పగామ్రోయ

జనవరాగ్రణిగాఁ జనలోకనాథుఁ, డదితనచరితమై యనవద్యమగుచు
పద్యాభిధేయమగ్గి పాదనార్థముల, హృద్యంబుగావున నింపారవినుచు
మదిలోన వెఱఁగంది మధురప్రసన్న, వదనుఁడై చేసన్న వారివారించి
సముచితానుష్ఠాన సమయజ్ఞుఁడగుచు, నమరంగ నేనుంబు లన్నియుదీర్చి
యొలమిమైఁ గొలువిచ్చి యెల్లసంయముల, బౌలుమభూపతులను బుధులనేకులను
పౌరాణికులఁ గట్ట పాఠకులైన, వారలనెల్లను వరుసతోడుతను
రప్పించి యాకుమారకులఁ బిల్పించె, తప్పక సభవారు తగవారిఁ జూచి
నారచీరలు జడల్ నవభంగిగాని, వీరు రాముని యట్ల విలసితాకృతులు
నమృపుగాంతియుఁ జూపు నవ్వును నెలుగు, నొడలిచందము జూడ నొక్కరూపనఁగ
చతురులై యా రామచంద్రుని యెదుర, ప్రతిబింబయుగళంబు భంగిగూర్చుండి
సన్నుతవిజ్ఞాన సరణి నారదుఁడు, మున్నుఁ జెప్పినసర్గ మొదలుగా దొణఁగి
సరినొప్ప నిరువది సర్గములెలమి, సరసంబుగాఁ గూడి చదువుచునుండ
పరగ సువర్ణముల్ పదివేలు మఱియు, కరమొప్పఁ జేరొక్కరన్న కామితార్థములు
భరతు నియ్యఁగఁ బల్కెఁ బనుపంగవారు, దరహాసితాస్యులై ధరణీశుఁ జూచి
యనఘాత్మ కందమూలాహారవృత్తి, వనములనియతిమై వర్తించు మాకు
హేమప్రతిగ్రహ మిది యేటికనిన, నామహీనాయకుం డావాక్యములకు
నల్లనవ్వుతో నాసభాసదుల, నెల్లఁ గనుఁగొని యెలమితోఁ బలికె
నెవ్వరిచరితమై యీకావ్యమమరు, నెవ్వరు జేసినారిది యెంతఁ గలదు
చేరెమి కెనకిఁ బ్రియమొరనాకు, నాసి యొఱిగింపు డనివారినడుగ
యిది నీదుచరితమిది యుర్విమున్నర్వ, విదుఁడైనవాల్మీకి విరచించె దీని
నేనూఱుసర్గ లిదియెల్ల నాఁడుఁ మానుగాఁ బరగు రామాయణంబనఁగ
వినుమీవుఁ బ్రియమైన వింటిగా నిన, విని యెద మునివాక్కి వీనుకొల్పుచును
మనుజాధిపతి యజ్ఞమంటపంబునకు, మునిజనంబులతోడ ముదమారఁ దిరిగె
ప్రతిదినంబును నట్టుఁ బరిపాటితోడ, కథపెక్కుదినములు కడుఁ బ్రీతివినుచు
మీరు సీతాసుతుల్ వీరి నామంబు, లారయఁ గుశలవు లనియు నప్పుడెఱిఁగి
తనలోన నొక్కింత తడవు చింతించి, జనలోకనాథుఁ డా శత్రుఘ్నుఁ జూచి
యాసమీరణి యాసుషేణుండు, యావిభీషణుఁడును నెలమి నల్లురును
వాల్మీకి కడకేఁగి వైదేహి విగత, కల్మష యగునేని గనుఁగొంటి నేను
నీలోకజనులకు నెల్లఁ దెల్లముగ, శోలవిశ్వాసంబు బుట్టంగవలయు

జనకరాజాత్మజ శాలినమాట, వినివచ్చి చెప్పుడా విధము నాకనిన
నగుఁగాక యనివాఁడు నటపోయి మొఱకిట్ల, జగతీశు మాటలా సంయమీంద్రునకు
వినుపింపనప్పుడు వినిసంతసిల్లి, మనుజేంద్ర మాటలు మాననీయములు
భావింపసతులకు పతియు దైవంబు, కావింపతనపల్కు గావింపవలయు
ననుఁడన్న వారునా జననాథుకడకు, చనుదెంచి చెప్పిరా సత్యవాక్యములు
వారిమాటలువిని వసుమతీవిభుఁడు, మీరెల్లనెల్లి వాల్మీకియెదుర
శుద్ధిగా వైదేహి శోధిలపుడనుడు, నిద్ధవాక్యంబుల నేర్పడఁబలికి
సంతోషమునసభా సదులవీడ్కొలిపె, నంతభానుఁడుగ్రుంక నారాత్రిచనిన
పురనాఁడు కొలువుండి మహితతేజమున, వరలువసిష్ఠుని వామదేవునిని
నోలిఁబర్వతు బులహుని శతానందు, గాలవుకశ్యపు గార్గ్యదూర్వాసు
చ్యవనమౌద్గల్యు విశ్వామిత్రుఁగలశ, భవుశతుపాదుని భార్గవుగణ్వ
సుమతిమార్కండేయు సుచరితుశక్తి, నమరర్షి పుంగవుఁడైననారదుని
సకలమునీంద్రుల సకలభూపతుల, సకలవానరులను సకలరాక్షసుల
వరుసజన్నమునకు వచ్చిమున్నున్న, పరదేశములవారిఁ బౌరులఁబ్రజల
మీరువారనకెల్ల విధములవారి, నారంగరప్పించి నాస్థానమునకు
నప్పుడుతలవాంచి హస్తముల్ మోడ్చి, కప్పుశోకమున గద్గదకంఠుఁడగుచు
జనకజవెనకరా సభకువాల్మీకి, జనుదెంచెనటశిష్య సహితుఁడై యంత
సభవారు వైదేహి చనుదేరఁజూచి, యభిమానవతికి నిట్లయ్యెనేయనుచు
శోకింపఁగొందఱు జూచియాసీత, లోకైకపావని లోకంబులోన
గంభీరులాడెడు కలుషవాక్యములు, సంభావితములె? యీసాధ్వికినఁగ
నిందకోడనివాఁడు నిర్జీవియనుచు, గొందఱారాముని గోనియాడుచుండ
జగతీశు ధైర్యంబు జానకితెంపు, తగచూచికొందఱు తలలూచిమెచ్చి
మేలుగావలయు భూమిజకు నాగొకట్ల, కోలాహలంబయ్యె కొలువులోనప్రుడు

వాల్మీకి రామునికి సీతావృత్తాంతంబు జెప్పి కుశలవుల నప్పగించుట.

పరువడినాకందు పాత్రిచేతసుండు, సంజ్ఞవిచారించి సదయుఁడై పలికె
ధరణీశ యీసీత ధర్మనిష్ణాత, పరమపతివ్రత పావనమూర్తి
జనలోకనిందకు శంకించినీవు, తనువిసర్జించిన తగవుచింతించి
వచ్చిమాయాశ్రమ వనభూమిలోన, నిచ్చలునత్యంత నియతితోనుండి

కుశలవులనుగాంచె గొనకులపగల, దశరథాత్మజవారు తనయులు నీకు
నీసభనిత్యంబు నీచరిత్రంబు, భాసురస్థితినొప్ప పఠియించుచున్న
వీరునీకొమరులు వినుముసత్యంబు, యారయనాపలుకు లంతియకాదు
యానఘాత్మమహితాత్ముఁ డగుపరిచేతసుని, తనయుండగలవాఁడ దప్పాడియెఱుంగ
నెడపక పెక్కువే లేఁడులుఁదపము, కడునిష్ఠతోనేను గావించినాఁడ
చిత్తంబుపలుకును జేతయుసీత, కెత్తెఱఁగుఁ జూడ నేనరూపంబు
యేదోషమునులేదు యీసాధ్వియందు, మేదినీసుత పెద్ద మేరువుపెద్ద
పూనియీసభలోనఁ బొంకితినేని, నేనుచేసినతపం బెల్లనిష్ఫలము
తగణికిపురుషుఁడు దైవంబుగాన, పరికించిశపథంబు పరికింపుమనిన
సభయెల్లఁగలగనాసంయమీశ్వరుఁడు, రభసంబుతోఁబలుక రఘురాముఁడప్పుడు
ముకుళితహస్తుఁడై మునినాసీత, యకలంకచరితమీ యఖిలవాక్యములు
సన్నుతచరితవై సకలదేవతలు, సన్నిధిఁబలికెదయీ సాధ్వితొల్లియును
పూనివిశ్వాసంబుఁ బుట్టించెగాన, నేనుగైకొంటి నేమొగ్గులేదు
సతికోడిపావన చరితంబుగానియు విడువంగవలసె నీవిగతకల్మషను
నిన్నిమాటలు నేఁడిదియె నాకొఱకు, మిన్నంపుఁజనివలికి మనుజేశుఁడనియె
కుశలవుల్ వీరనా కొడుకులు సీత, విశదాత్మయిదియెల్ల విశదంబయ్యాను
జానకీసభలోన సడిబాపికొన్న, మానుగాఁగైకొందు మరియొండు లేదు
నావుడునమ్మహీనాథుఁ దెల్పు, భావించుచుప్పుడు బ్రహ్మాదిసురులు
జనకరాజాత్మజ శపథంబుమాఁడ, చనుదెంచియుండిరి చదలెల్లనిండ
పరిమళమిళితమై పలచనిగాలి, పరిచారిసభలోనఁ బొలుపారనప్పుడు

— సీత నిజపాతివ్రత్య ప్రభావంబున భూమిఁగ్రుంగుట. —

సీతయాసభలోన చేతులుమొగిచి, మాతభూదేవిపై మరిచూడ్కి నిలిపి
పతియుఁగురుఁడు నాపాలిదైవంబు హితుఁడు రాముఁడు నాకు నేనన్యుఁ డెఱుఁగ
నెలమిరాముఁదప్ప నేనన్యపురుషుఁ, దలఁపఁజేరోకనాఁడు ధర్మంబుదప్ప
నిక్కంబువచనంబ యేయోయంబ, వినతంబుగా నాకు వివరమిమ్మనిన
నహిమహోరగములచేత నంచితమణుల, బహురత్నద్యుతినొప్పు భద్రపీఠంబు
పుట్టించికొనినేల బయలిచ్చిపోయ, నట్టనభూదేవి నెమ్మనేతెంచి
యామణిపీఠంబు నందుఁజలిల్లి, సేమమేయనిపలికి సీతఁదోడ్కొనుచు

వరలకఁ దనిపుష్ప వర్షముఁ గురియ, ముదముతోఁ బాతాళ మునకేగ నపుడు
సీతపాతివ్రత్య శీలంబు దివిజు, లాలితంబుగ మింట నందందఁ బొగడ
సభవారలందఱు సభయులై యుండ, నభినవంబని కొంద ఱప్పుడు మెచ్చ
నంబంధమని కొందఱు లోక, నిందకు నిట్లోసునే రాముఁ డనఁగ
కొందఱు వైదేహి గొనిభూమి దన్న, చందంబు బేర్కొని చాల శోకింప
కొందఱు మూర్ఛిల్లి కుంభిని వ్రాల, కొందఱు లోకంబు కొఱగామిఁ గరము
కొందఱాడాడకు గుంపులు గూడ, బదిలులై కొందఱు పరమార్థ వేదు
లిది కాలగతి దీని కేమందు మనఁగ, ...
తమ్ములు బాంధవుల్ తలలూఁచి వాంచి, యమ్మహాదుర్దశ కతిభీతిఁ బొంద
విన్ననై పరివార వృందంబు వాంచి, కన్నీరు ధైర్యంబు కట్టడెంచుటయు
పరికింప నాదృష్టి పథమున నిలిచి, తెగమాయమై పోయితే సీత యనుచు
కడు నల్గి శోకించి కార్యంబు బుద్ధి, దడవుగా నూహించి ధరణీశుఁ డలిగి
తమ్ముల సభవారి ధారుణిఁ జూచి, యుమ్మలింపు మనవ్వ డొక మాటఁ బలికె
వైదేహి లోకాప వాదంబు బాప, భూదేవి సభవచ్చి పాడ మాపుగాక
ననునల్పుఁ గాఁ జేసి నాపత్ని యైన, జనకజ గొనిపోవ జను నె యిబ్భంగి
లవణాబ్ధి బంధించి లంక సాధించి, తివిరి జానకి మున్ను దెచ్చిన నాకు
వసుధఁ బోడొఱ్ఱనిదన్న వైదేహి మగుడ, వెస దెచ్చుటది యెంత విక్రమించనుచు
భూదేవిఁ జూచి నీ పుత్రితో నెమ్మి, కాదేని తెరువిమ్ము గాకున్న నిపుడు
జలమయంబుగ నిన్ను జక్కఁగా వింతు, విలు దెమ్ము నావుఁడు వినిబ్రహ్మ వెగఁడి
మునులతో దిక్పాల ముఖ్యులతోడ, జను దెంచి రఘురామ చంద్రు వీక్షించి
మనుజేంద్ర నీకేల మదిఁ నంత చింత, మనునీవు వెలుగు నీ మూర్తి భావింపు
పరమార్థవిదుఁడైన ప్రాచేతసుండు, కరమొప్పఁగా దివ్య కావ్యరూపమున
నరుదారరచియించి నట్టి నీపూర్వ, చరితంబు నుత్తర చరితంబు నేను
మును వింటి నీవును మునులతోఁ గూడి, వినుమందు నీతత్త్వ విధమెల్ల నీకు
విదితమయ్యెడునందు విమల వాక్యముల, ముదమందఁగాఁ బల్కె మునులతోఁ గూడి
విసరుహాసనుఁ డేగ పృథుల వేగమున, వసునదిగనౌకఁ వాక్యంబు బలికె
వైదేహి లేదిందు వసుధేశ వగవ, కద్దాని వృత్తాంత మదియెల్ల వినుము
మానుగా నీదేవి మర్త్యలోకమున, శ్రీనామమున నుల్ల సిల్లుచు నుండు
దానుతస్వధా హ్వాయ విఖ్యాతగలిగి, పెనుపొందు నీదేవి పితృలోకమున

దీని ఁబిరియా దేవి దీప్తి యనుపేర, నేపారవర్తించు నింద్రలోకమున
భూపాలకులచేత లక్ష్మినాఁబరగి, విలసిల్లునీదేవి విష్ణులోకమున
కీర్తినాఁ దేవి యూచింతవిడువు, ...
జనకరాజాత్మజ జననాథ నీవు, గనుగొనగా బుద్ధి గలిగినట్లైన
నాప్రపతుశలవు లందుబాటింపు, నీకథ వారిచే నెరయవిన్మనిన
తనలోనవనంతలో తనపెంపుదలఁచి, వనజాక్షుఁడంత వాల్మీకిఁజూచి

—శ్రీరాముఁడు పుత్రసహితుండై నిజనగరంబుఁజొచ్చుట.—

ఆనఘనీ వాక్యంబు లఖిలసంయములు, వినగోరియున్నారు విమలచిత్తులు
నిమ్ముగ కథయెల్ల నెల్లుండినుండి, సమ్మదంబున మీరు చదివింపవలయు
నని పల్కి సభవార లందఱుఁగొలువ, తనయులఁగొనుచు సద్వరశాలకరిగె
సంతసంబున మిత్రుఁ డస్తాద్రిఁ గరిగె, జింతాపరంపరఁ జిత్తంబు దూలి
యారాత్రి వేఁగించి యవనివల్లభుఁడు, గారవంబున నిత్యకర్మముల్ దీర్చి
యంతఁ బిలుపించి యాసభాసదుల, నందఱఁ గూర్చుండఁ జనినియోగించి
సుతులఁ జూచినవారు స్తుతియించుకొనుచు, చతురలీలలసభా సదులెల్ల మెచ్చ
కథ ముట్టనుత్తర కాండంబు చదివి, రఘురంగనప్పు డయ్యాగంబునయ్యె
వంతవిప్రులకెల్ల నధిక దక్షిణలు, సంతోషమున నిచ్చి సకలదీనులకు
భూరిదానము పెట్టి భూపాలకులకు, గారవంబున నెల్ల కపినాయకులకు
సకలరాక్షసులకు సరి కట్టనిచ్చి, ముకుళితహస్తుఁడై మునుల వీడ్కొలిపి
శుభమూర్తి యగుసీత శుద్ధాత్మయగుచు, సభనున్న చందంబుఁ జనినచందంబు
తనలోన పలుమారుఁ దలపోసికొనుచు, దనలోనవిరహాగ్ని దనరంగ భోగిలి
జానకీశూన్యమై జగమున్నగతిక, నూనినవగల నయోధ్యకేతెంచి
పదినశ్వమేధముల్ బొరిఁబదివేలు, వరుసతో నన్నియు వాజపేయములు
చేయుచు విధమున మఖసహస్రములు, నెరయంగ గావించి నీతిమార్గమున
పతిసంతసమువో జనులఁ బాలింప, గొంతగాలమునకు గురుపుణ్యయైన
కౌసల్యభర్తృలోకంబున కరిగె, నా సాధ్విదివమున కరిగిన పిదప
దినములు పదునేను తెరవకైకేయి, తననాథుకడకేగె తదనంతరంబ
పదునడిదినములు పదునేనుచన్న, నరిగె సుమిత్రయు నాత్మేశుకడకు
భర్తల్లులకెల్ల ఘోర లౌకికము, లురునిష్ఠఁ బరిపాటి నొనరించె నంత

—యుధాజిత్తు పంపున గార్గ్యుఁడు శ్రీరామునికడ కేతెంచుట.—

అటకేకయాధీశుఁడగు యుధాజిత్తు, పలుబుద్ధి నూహించి పనియొత్తింగించి
నూత్నభూషణములు నూత్నరత్నములు, రత్నకంబళములు రమ్యవస్తువులు
పదివేలహయములు పార్థివేంద్రునకు, ముదముతో నిమ్మంచు మునిముఖ్యుఁడైన
తనపురోహితు గార్గ్యు తగఁబనుచుటయు, చనుదెంచుటయు రామచంద్రుండు నెఱిఁగి
యెదురేగి యాగార్గ్యు నెలమిఁబూజించి, పదిలమే కేకయపతి కంచు నడిగి
కానుకల్ గైకొని గార్గ్యుండు మున్ను, తానుపెఱుండునై దశరథాత్మజుఁడు
మానమారగా సభామంటపంబునకుఁ, జనుదెంచి యుత్తమాసనముఁ బెట్టించి
యేమికార్యము రాక యెఱిగింపుఁడనిన, భూమీశ మీమామ బుత్తెంచె నన్ను
కన్నులకధికమై గంధర్వలోక, మున్నది సింధువు నుభయపార్శ్వముల
నరుఁదైన గంధర్వులందు ముక్కోటి, పొరిఁజేరి శైలూషపుత్రులున్నార
సమరార్థులగువారి సమయించిభూమి, గొమరారనేలు నీకొడుకులలోన
నిరువురఁబుత్తెంచు టిదె కార్యమనిన, కరములు మొగిచి యాగార్గ్యుతో ననియె
తనకొడుకులైన దక్షుఁ బుష్కరుని, గొని భరతుఁడు మిమ్ము గొలిచి రాఁగలఁడు
శైలూషపుత్రుల సమయించి యందుఁ, బోలుపగా పట్టణంబులు రెండుఁగట్టి
యిరువురనందుంచి యేతెంచు భరతుఁ, డరుదారననిరాముఁ డానతియిచ్చి
నలువొందశుభవేళ నక్కుమారకుల, జెలువారపట్టాభిషేకంబు లెలమి
జేయించి భరతుని సేనాసమేత, మైయిరువురసుతులతో ననిపెఁ దొలిపి
కరమర్థిఁ బూజించి గార్గ్యుఁ బీడ్కొలుప, భరతుఁడు సేనతోఁ బయనమై వెడలి

—భరతుఁడు సేనలతో యుధాజిత్తు పురికి నరుగుట.—

పలలభక్షులు రక్తపానులునగుచు, బలము ముందట వెన్క పార్శ్వభాగముల
యాతుధానులు చుట్టు నలవిభూతములు, ప్రేతజాతంబులు పృథుపిశాచములు
పటు చెంచుపుటముల పక్షిజాలముల, చటుల సింహవ్యాఘ్ర జంబుకంబులును
నాసురగతితోడ నరుగుదేరంగ, మాసంబు పైనర్ధమాసంబు చనఁగ

భరతుఁడు గంధర్వసేనల జయించి పుష్కరదక్షులకు పట్టముగట్టుట.

భరతుండు కేకయపతిదేశమునకు, నరిగెనయ్యెడ నంత నయ్యుధాజిత్తు
భరతు నెదుర్కొని బంధుకృత్యములు, పరిపాటి నొనరించి బలసమేతముగ
తిరమైన గంధర్వదేశంబు మీఁద, భరతునితోఁ గూడ బనికి నేతేర

భరతుఁ డాజికిఁ దఱి యైనమ్మునను, గరము సన్నద్ధులై గంధర్వులెల్ల
కడువడిఁ దలపడఁగా నేఁడు దినము, లుఱుగఁ గారణమయ్యె నుభయసేనలకు
నిభరంగాలుపోల మొందుసాగింప ... ...
కాలదగ్రీకృతి గకుభూతమగుచు, వాలిదీపించు సంవర్తాస్త్రమేసె
భరతుఁ డా బాణంబుఁ బరపఁ గంధర్వ, వరులువ్విఁబడి రాక వారలైరంత
మేటిసాలములు పురములు సౌధములు, వాడలువీధులు వరుసనంగల్పు
ప్రాకారములు మహాపరిఖలుకోట, వాకిళ్ళు నట్టళ్ళు వప్రదక్రిములు
పరగం దనరుచున్న విప్రుంక్రిఘ్నికలు, జెలువులువనములు జెలువంబుగాఁగ
బుష్కలావతి యనఁ బుష్కలు చేర, పుష్కలశ్రీనొప్పు పురలలామంబు
తగదక్షశిలనాఁగ దక్షుని చేర, నెగడిపట్టణములు నెమ్మిఁ గట్టించి
యా పుష్కలావతి యందుఁ బుష్కలుని, శ్రీ పెంపుగల దక్షశిల దక్షు నిలిచి
చెలువొందఁ రాజ్యంబు సేయుమనుండ, నెలమినైదేండ్లకు నెల్లసంపదలు
దనరంగ్రాకసము ధర్మశాలగలిగి, పనుపడదేశంబు పరిపూర్ణమైన
తన యుల్లమునఁ గూరి ధరణీశుఁడడుగ, చనుదెంచి భరతుఁడు సద్భక్తి మ్రొక్కి
యుల్లంబు వృత్తాంతంబు నెఱిఁగింప నంత, సిల్లున నా రఘుకులనాథుఁ డనియె

శ్రీరాముఁడు భరతశత్రుఘ్నులతో అంగద చంద్రకేతులకు పట్టంబుఁగట్ట నియమించుట.

కూరిమి సౌమిత్రి సుతులఁ గనుఁగొని, చాపవిక్రముఁడైన చంద్రకేతుండు
కరమొప్పఁ బట్టంబు గట్టిన వీరి, కీరికి దేశంబు లెరిగింపుమనిన
నగదేశము నొప్ప నయ్యంగదునకు, నంగదీయంబన నమరు పట్టణము
చంద్రకేతునకు జనలోకనాథ, చంద్రవక్త్రంబన జనపురోత్తమము
నిర్మాణములకు వినవంశవర్య, పరికింపనన్న నా భరతు మాటలకు
నలరుచు రఘురాముఁ డనుజుమాటలకు, చెలువొందఁ బట్టాభిషేకోత్సవములు
సన్నుతింబుగఁ జేసి సౌమిత్రిఁ జూచి, మన్ననఁ బలికె సమ్మానజేశుఁడపుడు
పాలుపొందపశ్చిమ భూమి నంగదుని, నిలుపు సులక్ష్మణా నీవేఁగ భరత
తెలుపొప్పముత్తర దేశంబునందు, నెరిజంద్రకేతుని నిలుపుఁ బొండనిన
భూపాలునానతిఁ బోయి నందనుల, నాపురంబుల నిల్పి యందేడు నిలిచి
సర్వకార్యంబులు సమకొల్పివచ్చి, యుర్వీశులవ్వార లొగినొల్పి యుండ

ముదమార రాజ్యప్రబంధములు దాశరథికి, పదునొకండవవేయు పరిపూర్ణమైన

— శ్రీరామునికడకు యముఁడు మునివేషముతో వచ్చుట. —

కాలుఁడు మునిమూర్తిఁ గైకొని వచ్చి, చాలఁ గార్యముగల్గి చనుదెంచినాఁడ
సౌమిత్రి యో మునీశ్వరు దూత నేను, రామచంద్రునకు నా రాక వినుపింపు
మనుఁడు నా లక్ష్మణుం డవనీశుకడకు, జని యొక్కముని దూత చనుదెంచినాఁడు
వాకిట నున్నాఁడు వసుధీశ యనిన, వేగొనిరమ్మని వేడ్కతోఁ బలుక
వచ్చి తోడ్కొని వేగ వచ్చిన రాముఁ, డచ్చుగాఁ బూజాదు లతిభక్తిఁ జేసి
యెవ్వరు పుత్తెంచి రెయ్యది కార్య, మెవ్వఁ డంపినవాఁడు నెఱిఁగింపు మనిన
నాకార్య మేకాంత మెవ్వరుఁ గూటను, నేకాంతవేళ యందే తెంచిరేని
ప్రాణించంపెదవేని భూపాల నీకు, నేనెఱిఁగించెద నీకార్యమనిన
కొనలోఁ దలపోసి ధరణీశుఁ డెల్ల, జనుల వీడ్కొలుపుదు సౌమిత్రిఁ బిలిచి
వాకిట నీవుండి వారింపు జనుల, నేకాంతమని చెప్పి యుండుమా నీవు
మని పంచి యేకాంతమై యున్నయంత, మనుజేంద్రుఁ జూచి యా మహితాత్ముఁ డనియె
వనితరాస్యంపుఁ జనుదెంచినాఁడ, క్షితిప ధాతాదేవికిని నే సుతుఁడ
కాలుండ నే నీవు గరుడవాహనుఁడ, వీలోకజాలంబు లేక దేవుఁడవు
తూఁ నల్వ నాతోడ నన్న వాక్యములు, మానవాధిప నీవు మానుగా వినుము
క్షీరసాగరమున శేషాహిమీఁద, నారంగఁ గనుమోడ్చి యోగనిద్రఁ దలిసి
పాలుపైని నాభిఁ బుట్టినపేము, నలినంబులో మున్ను నన్నుఁ బుట్టించి
యేను వేఁడిన నాకు నెవ్వరుఁ డైవేము, దానవాదుల నెల్ల దండింపఁ దలఁచి
యసురులు వచ్చి వీరు లందుద్భవించి, మసఁగి నాపై వచ్చు మధుకైటభులను
దునుమాడి కీర్తన స్తోత్రంబు గనుల, నేనయామోదంబు సకల మిలగాఁ జేసి
నరహితముగ వాని నఖిలలోకములు, విదితంబుగాఁ జేయు విజ్ఞానమిచ్చి
యాసురులు మర్దించి యఖిలలోకముల, నెసగంప నాకనాఁ డెల్లదేవతలు
లోకబాధలు తమలో విచారించి, లోకేశ మము గావు లోకముల నిలుపు
సాధుల రక్షింపు సజ్జనోత్తముల, బాధింపు దుష్టులఁ బట్టి శిక్షింపు
మొగి వర్ణధర్మంబు లొప్పుగా నిలుప, యుగయుగంబున మీరు నుదయింపఁ బ్రతిన
దేవమానుషులకు దేవకంటకుఁడు, రావణుఁడనియెడు రాక్షసేశ్వరుఁడు
కడుఁ గ్రొవ్వి లోకముల్ గాల్చుచున్నాఁడు, వడి వాని వధియింప వలయు మీ రనిన

కాలుఁడేటికివచ్చె కడునాఁడెప్రతిన, యేనేమిబలుకుదు నేమందునింక
నట్టితమ్మునిమీఁద నలుగంగమనసు, నెట్లకోనాకంచు నిట్టూర్పుఁబుచ్చి
సంతాపమొందనా సౌమిత్రిఁజూచి, ...
నాకొఱకేచింత నరనాథవలదు, నీవిటుధర్మంబు నెరపంగవలయు
నేకాలమెవ్వరి కెయ్యదిప్రాప్త, మాకాలమతనికి నదిగాకపోదు
దేవనన్విడిచి ప్రతిజ్ఞఁబాలింపు, నావెంటధర్మంబు నడుపకయున్న
నరకంబుప్రాపించు నన్నట్లుఁగాన, గరుణించుదుర్గతి గాకుండఁజేయు
మనితెంపుగాఁబల్కు ననుజుమాటలకు, తనలోనఁబొగులుచుఁ దలపోసిచూచి

శ్రీరామచంద్రుఁడు వసిష్ఠాదులతో కాలునివృత్తాంతమును, దూర్వాసుని యాగమనమును జెప్పుట.

యనఘువసిష్ఠుని యఖిలార్థవిదుల, జననాయకులమంత్రి జనులరప్పించి
వారితోఁగాలుఁడు వచ్చినపనియు, నారయనతనితో నాడినప్రతిన
యప్పుడుదూర్వాసుఁ డరుగుదెంచుటయుఁ, జెప్పినవినియావశిష్ఠుండుఁ బలికె
ననఘాత్మసత్యవాక్యము విచారింపు, మనుజుఁడుసౌమిత్రి యనివిచారించి
విడువఁజాలకయున్న విధమెల్లఁగాన, బడియెడునీమనః పరితాపమరయ
నిర్మలమాగాల నియతిచింతించి, ధర్మంబునిక్కంబు దక్కెల్లఁబోయి
నైకొన్నపలుకవు గావింపకున్న, కాకుత్స్థధర్మంబు కడతేరిపోవు
సుచరిత్రధర్మంబు శూన్యమైనపుడు, సచరాచరములైన జగములుగ్రుంగు
జగములుఁబొలియంగ సౌమిత్రియేల, జగదీశవిడువుము సత్యంబుపూని
తనవాక్యనిష్ఠకై దశరథేశ్వరుఁడు, నినుఁబుచ్చఁడేమున్న నిష్ఠురాటవికి
యదిగానసౌమిత్రి నవనీశవిడిచి, పదిలుండవైకీర్తిఁ బాలింపుమనిన
నావాక్యములువిని యాస్థానమెల్ల, దైవంబుదూరగఁ ధైర్యంబునూని
నీయట్టియుత్తము నిర్మలాచారు, నేయొగ్గువచ్చిన నేఁజంపఁజాల
ననఘాత్ములకుఁ బరిత్యాగంబుచావు, నినునేఁడువిడిచితి నీవేగుమనిన
నడలుచుసౌమిత్రి యన్నపాదములకుఁ, బడినసభాసదుల్ పార్థివేశ్వరుఁడు

— లక్ష్మణుని నిర్యాణము. —

తనుఁజూచియెడల నాస్థానంబువెడల, చనికృతస్నానుఁడై సరయువునందు
వి నుతనిశ్చలయోగవిజ్ఞానదృష్టి, తనపూర్వభాగంబు తగిలిగైకొనిన

[illegible]దివ్యులు పుష్ప వర్షముల్ గురియ, సురనాథుఁడారాజ సుతు మేనితోడ
గొని నాకమునకేగెఁ గూడి దేవతలు, మునులును నేతెంచి ముదమారఁగాంచి,
విష్ణు నాలకపాలు వేంచేసినంగ, విష్ణులోకమునకు వేంచేసెనట
నంత రాముఁడు వసిష్ఠాదులఁ జూచి, చింతయైయున్నది విశ్వంబు నాకు.
ధరణియేటికి నాకుఁ దను వేటికింక, భరతునయోధ్యకుఁ బట్టంబుగట్టి
సౌమిత్రి వెతుకను జనియెద ననిన, నామాటలకు నోడె నారాజసుతుఁడు.
రాజేంద్ర సురలోక రాజ్యంబె గాదు, రాజిల్లు సురలోక రాజ్యమే నొల్ల
మిముఁ బాసియే నుండ మీపాద సేవ, సముచితస్థితి నాకు సకలరాజ్యంబు.
తిరముగాఁ గోసల దేశంబు గుశుఁడు, గురుకీర్తి నుత్తర కురుభూమి లవుఁడు
సరి నేలవనుపుమి శత్రుఘ్నుఁ బిలువ, నరనాథ బుధుఁడు నావసిష్ఠుండు
రాముఁ గనుగొని రఘుకులాధీశ, నీమాట వినియట్లు నిర్విణ్ణులైన
ధరణిజనులు దిక్కు దగుచున్నఁ జూచి, నరులార యేమేలొ నర్తుమీకనుఁడు.
నంత నా ముకుళిత హస్తులై నిలిచి, యొందును మాకు నేయొగ్గును లేదు
మీయడి నేసి మిముఁ బాసియుచట, నేరుతుమే కిత్త నేలపైనిలువ
ననఘ [illegible] బాంధుంతోడఁ, గొడుకులతోఁ గూడ గొల్చివచ్చెదము.
కరుణించి [illegible]ము నాకాలుని పలుకు, లరసియల్లన నవ్వి యాగాకయనుచు.
కొడుకుల వీక్షించి కుశునకునందు, నడగొండలనవొప్పు నాగముల్ వేయు
నిరవొందు రథము లిరువది వేలు, నరుదారు తురగంబు లిరువది వేలు
గనక [illegible] గలధౌత హేమ, మణిభూషణాదులు మనసారనిచ్చి
లవునకు నట్లుగా లవినొప్పనిచ్చి, ప్రవిమలమతి రాజ్య పట్టముల్ గట్టి
మీదేశములకింక మీరేగుడనిన, నాదాశరథికి వారర్థిమై మ్రొక్కి
[illegible] రాముఁడు శత్రుఘ్ను కడకు, బనిచె నొక్కని వాఁడు పయనమై వెడలి
మనుజుఁడు వేగంబె మధురకు నేగి, తెఱగొప్ప లక్ష్మణు తెఱఁగెఱిఁగించి
జననాథు ప్రీతియు జననాథుతోడ, జనను న్నయాపుర జనుల సంతసము
తెలువాఱ పట్టాభిషేకముల్ జేసి, లలిభూములకుఁ గుశలవులఁ బంచుటయు
నొప్పుగ నెఱిఁగి పురము న్న చందంబుఁ, జెప్ప శత్రుఘ్నుండు చిత్తంబు గలఁగి
[illegible] దైన్యముఁ జాల గతి విచారించి, తడయక యున్న చో దానెగుదేర
నింటి బిడ్డలుఁ బురోహితుల రావించి, యతివేగమున వారి కార్తఁ జెప్పి
తనయుల [illegible] సుబాహుండు మధుర, బరవసుకర్తంబునఁ బాలింపనిచ్చి

ఘునిపంపి తనపుత్రుఁ డైనసుబాహు, ననురాగమున బట్టమర్థితోఁగట్టి
వశత్రులుభీతిల్ల జనులఁ బాలింపు. శత్రుఘాతికి వైదిశాపురంబమర
నిపంపి బలముల నఖిలవస్తువుల, జనులమంత్రులనొక్క సరిగాఁగఁబంచి
పరిపాటితోనిచ్చి పట్టముల్గట్టి, వరుసవీడ్కొని యెల్లవారినందునిచి
రథమెక్కి యొక్కఁడు రయముతో వచ్చి, పృథివీశునకు మ్రొక్కి ప్రియమారఁబలికె.
కర మొప్పఁబట్టముల్ గట్టిరిసుతుల, పరిణతనీతిమైఁ బ్రజలఁ బాలింప
రేనిటమిముఁగొల్చి రే తెంచువాఁడ, నానతియిండన్న నంగీకరించి
నంతఋష్యాదులు నఖిలదానవులు, సర్వగంధర్వులు సంయమీశ్వరులు
నురుతేజుఁడగురాము డూర్ధ్వలోకమున, కరుగుటకనుగొంద మనివచ్చినారు.
యనిరాముఁ డెంతయు నర్థితమ్మునకుఁ, గొనకొనిచూపిన కోర్కెతో వారు
వసుధీశ నీవెంట వచ్చెదమనఁగ, నెసగంగ సుగ్రీవుఁ డేతెంచి మ్రొక్కి
యచ్చోటనంగదు నభిషిక్తుఁ జేసి, ...
యనుమతిగైకొన్న నటవిభీషణుఁడు, సమ్మదంబున మ్రొక్కి జననాథుఁడనియె.
ఘనులు చంద్రార్కులు గలయంతఁదాఁక, ననుపమస్థితిలంక నమరంగనేలు
నక్తంచరోత్తమ నాయాజ్ఞగాన, నుక్తు నేమియుఁజెప్పకుండుము నీవనుచు
ననుకంపితాత్ముఁడై యంజనాతనయుఁ, గనుగొని నాకథల్ గలుగునందాఁక
నిత్యుండవై వీర నీవుండుమనుచు, నత్యంతమధురంబులైనవాక్యముల
వారింపుచును జాంబవంతుని వీక్షించి, నీరజాసనపుత్ర నీవుండుమనుచు
తోనమైంధద్వివిధుల జూచి యమృత, పానంబుఁజేసిన బల్లిదుల్ మీరు
గారవంబున నుర్విఁ గలుగునందాఁక, గోరి మా సంతతిఁ గొలిచియుండుండు
చను దెండు తక్కిన జనులెల్లననుచు, మనమునమరునాఁడు మనుజేంద్రుఁడలరి
యనఘుతేజోమూర్తి నమరువసిష్ఠు, గనుఁగొని యిటమీఁదఁ గదలంగవలయు
నతిరాత్రి వాజపేయాశ్వమేధాది, వితతనామంబుల వెలయుజన్నములు
సితుతాగ్నిహోత్రముల్ నిజమూర్తులమర, గయికొని ముందటఁ గదలిపోనిండు
ప్రమదంబుతో మహాప్రస్థానకర్మ, మమరఁగఁజేయింపు మన్ననమ్మునియు
నామహానుష్ఠాన మమరఁజేయించి, కనకాంబరంబులు గట్టియావిభుఁడు
జనమతంబగు బ్రహ్మచర్యవ్రతంబు, మనమారఁగైకొని మానంబుతోడ
కలితదర్భాంకుర కరపద్ముఁడగుచు, నొలసినవేడ్క నయోధ్యవెల్వడఁగ
లలితాబ్జహస్తయై లక్ష్మి డాపలను, వలపటహ్రీయును వామలోచనయు

యుండటమధ్యానమును నెక్కవిండ్లు, పొందుగానమ్మ్రల పురుషులైకొలువ
సావిత్రియునుమునుల్ సకలదేవతలు, దౌవారికులు భృత్య దాసవర్గములు
దాసీజనము లంతఃపురాంగనలు, భూసురోత్తములును పురిమంత్రిజనులు
ధరణీసురాకృతుల్ ధరియించిరాగ బరగునాగమవర ప్రణవమంత్రములు
భరతశత్రుఘ్నులు బంధువుల్ ప్రజలు, హరినామకీర్తన మమరగాయకులు
పశుబంధములు నేఁడు బాసెమాకనుచు, పశుపక్షివాహన ప్రముఖజంతువులు
పరువడిలనదృష్టి పథమునఁబడిన, తరులతాదులుఁగూడి తనతోడనడువ
వామడయునుమీఁద నటసామునడచి, కోమలమగుపుణ్య కూలదేశమున
నారయఁజల్లనై యధ్వరశ్రమంబు, వారింపఁబశ్చిమ వాహినియైన
సరయువుఁజొచ్చునా సమయంబునందు, సరసిజాసనుఁగూడి సకలసంయములు
ఇనసుధాధాములు నెల్లదేవతలు, ననిమిషాంగనలు దోనరుగుదేరంగఁ
గూడబుష్పకములు కోటానకోటి, వేడుకతోవచ్చి వినువీథినిలిచి
నరనాథనీవాది నారాయణుఁడవు, పరికించినీమూర్తి భావింపుమనిన
విరుసపైపుష్ప వర్షముల్ కురియ, సురదుందుభులుమ్రోయ సారిదివిన్వీధి
వసుధీశుఁడమ్మహా వాహినినడుమ, నసమానగతినప్పు డనుజులుదాను
వెలుఁగుమేనులతోడ విష్ణుఁడైపొలిచె గలిసెసుగ్రీవుండు కమలాప్తునందు

— శ్రీరామచంద్రుని నిర్యాణము. —

చూడవచ్చినమహీశుల్ మొదలుగాగ, వేడుకసరయూ ప్రవేశంబుచేసి
దివ్యరూపంబులఁ దేజంబులెసఁగ, దివ్యయానములెక్కి తెరగొప్పవెలువ
నురమునగౌస్తుభ మొప్పారనాభి, పరమేష్ఠిగాంచిన పంకజంబమర
గరుడాధిరూఢుఁడై కరపంకజముల, సరిసుదర్శనపాంచ జన్యంబులమర
ననిమిషగంధర్వ యక్షసిద్ధాదు, లనురాగమును బొందియందందమ్రొక్క
నరవిందభవుఁజూచి యారమావిభుఁడు, కరుణార్ద్రచిత్తుఁడై కడుఁబ్రీతిఁబలికె
పరమేష్ఠివారిక ప్రజలుప్రాణములు, కరములుప్రియమున గదలినావెనుక
శాశ్వతస్థితిగోరి చనుదెంచినారు, పశ్వాదులునువచ్చె బంధముల్బాసి
యొగిఁబుణ్యలోకంబు లొసఁగునీవనిన, తగవిచారించియా ధాతచిత్తమున
వొనరసాలోకంబు నుపరిభాగమున, దనరుచునున్న సంతాన లోకమున
నిమ్ముగజరియింప నిడెంచుఁబలికె, సమ్మదంబలరనా జలజసంభవుఁడు
తరుచరాదులతోటి తమమూర్తులమర, సరినేగిరయ్యె నిజస్థానములకు

ననిమిషావళినెల్ల నంతవీటఁ గ్రోలిపి, దనుజారి వేంచేసెఁ దనలోకమునకు
రాజన్యవిభుఁడైన రాము తేజమున, రాజిల్లుచున్న యీ రామాయణంబు
నెవ్వరుపఠియించి రెవ్వరువినిరి, యెవ్వరువ్రాయించి రెవ్వరువ్రాసి
రెవ్వరుపూజించి రెవ్వరుదలఁచి, రెవ్వరానందించి రెలమిఁజిత్తముల
నత్యంతశుద్ధాత్ము లైవారుబ్రహ్మ, హత్యాదులైనమహా పాతకములు
నాదవినగోపదా ద్యుపపాతకములు, మొదలుగాఁగల పాపపుంజంబుఁబాసి
పితృదేవతాగురు ప్రియతర్పణములు, నతిథిపూజలు మహాయాగకర్మములు
బహుతీర్థములు వేదపారాయణములు, విహితవ్రతంబులు వివిధదానములు
జపములుతపములు సత్యశౌచములు, నుపవాసనియతులు నాదపుణ్యములు
సతతంబునొప్పార సంతోషమెసఁగ, సతులుబుత్రులుహితుల్ సకలబాంధవులు
ధనధాన్యములుగల్గి ధర్మముల్ గల్గి, వినుతకీర్తులుగల్గి విజయంబుగల్గి
యారోగ్యములుగల్గి యాయువుల్ గల్గి, శూరత్వములుగల్గి శుభములుగల్గి
సౌభాగ్యములుగల్గి సంపదల్ గల్గి, వైభవంబులుగల్గి వర్ధిష్ణులగుచు
నిలలోనసుఖియించి యిందిరాలోకమున, వలయుభోగంబులు వారుభోగించి
వసుధఁగ్రమ్మఱఁజక్రవర్తులై పుట్టి, రసికులై గైకొంద్రు రాజ్యసంపదలు
యనిచంద్రచందన హారనీహార, ఘనసారసన్నిభ ఘనకీర్తిధనులు
భూనుతుఁడగు కోనబుద్ధభూవిభుని సూను లుదారులు సుగుణభూషణులు
ఘనుఁడుమీసరగండ కాచభూవిభుఁడు, వినుతపుణ్యుండగు విఠ్ఠభూపతియు
రచియించిరుత్తర రామాయణంబు, రుచిరమై నిత్యమై రూఢిఁ బెంపెసఁగ
నాచక్రవాళ శైలావనియందు, నాచంద్రతారార్క మైయొప్పుగాత.

శ్రీరామచంద్రార్పణమస్తు.

సంపూర్ణము.